అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 25-09-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 267 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50



శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య

ప్రమాణం చేయించిన దేశాధ్యక్షుడు దిసనాయకే

కొలంబో : శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య (54) మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. తొలి ప్రధాని సిరిమావో బండారునాయకె తర్వాత 24ఏండ్ల సుదీర్ఘ విరామం అనంతరం మళ్లీ ప్రధాని పదవిని ఒక మహిళ చేపట్టారు. అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాజీనామా చేసిన ప్రధాని దినేష్ గుణవర్ధనె స్థానంలో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) నాయకురాలైన హరిణితో అధ్యక్షుడు దిసనాయకె ప్రమాణ స్వీకారం చేయించారు. తనతోపాటు మరో ముగ్గురిని క్యాబినెట్ మంత్రులుగా నియమించారు. న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి శాఖలను ప్రధానికే అప్పగించారు. హక్కుల కార్యకర్త, యూనివర్శిటీ లెక్చరర్ అయిన అమరసూర్య దేశ 16వ ప్రధానిగా, దేశ చరిత్రలో మూడో మహిళా ప్రధానిగా రికార్డు సృష్టించారు. ఎన్‌పీపీ పార్లమెంట్ సభ్యులు విజిత హేరత్, లక్ష్మణ్ నిపునరాచ్చి క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తాత్కాలిక కేబినెట్‌గా వీరు పనిచేస్తారు. పార్లమెంట్‌ను రద్దు చేసి, తక్షణ ఎన్నికలకు పిలుపివ్వనున్నారు. నవంబరు చివరిలో ఎన్నికలు జరగవచ్చని అధికారులు తెలిపారు. అలాగే 15 కీలక మంత్రిత్వ శాఖలకు కొత్త కార్యదర్శులను కూడా నియమించారు. వీరిలో ప్రధాన మంత్రి కార్యదర్శిగా జీపి సపుతంత్రి, క్యాబినెట్ కార్యదర్శిగా డబ్ల్యూఎండీజే ఫెర్నాండో ఉన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు యూఎన్‌పీ నేత రణిల్ విక్రమ సింఘె పోటీ చేయరని ఆ పార్టీ ఉప నాయకుడు రువాన్ జయవర్దనే ప్రకటించారు.

లెబనాన్‌లో మారణకాండ

ఇజ్రాయిల్ దాడుల్లో 558కి పెరిగిన మృతులు

ఆరోగ్యమంత్రిత్వ శాఖ వెల్లడి

ప్రపంచ నేతల ఆందోళన 7లో..



అలాంటి వ్యక్తి గవర్నరా..?

రవి లౌకికత్వం వ్యాఖ్యలపై బృందాకరత్ ఆగ్రహం

కాంగ్రెస్, డీఎంకే, సీపీఐ మండిపాటు

న్యూఢిల్లీ : 'లౌకికతత్వం' ఐరోపా వాడి భావనని తమిళనాడు గవర్నర్ రవి చేసిన వ్యాఖ్యలపై సీపీఐ (ఎం) నాయకురాలు బృందా కరత్ మండిపడ్డారు. తమిళనాడు వంటి ముఖ్యమైన రాష్ట్రానికి అలాంటి వ్యక్తిని నియమించడం సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. రవి వ్యాఖ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అది ఆర్ఎస్ఎస్ అవగాహన అని అన్నారు. రాజ్యాంగం కూడా విదేశీ భావనేనని ఆయన రేపు అనవచ్చునని ఎత్తి పొడిచారు. బృందా కరత్ ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ ...15లో

ఆ టైంలో సెలవులివ్వాలి

నెలసరి సమయంలో వేతనం చెల్లించాలి

ఐరాస వేదికలో సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని





జెనీవా : నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని అన్నారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని ఐక్యరాజ్యసమితి సమావేశంలో వెల్లడించారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో నిర్వహించిన 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలు తొలగించేందుకు కృషి చేస్తున్నట్టు ...15లో

ప్రచారం జాస్తి ఎఫ్‌డీఐలు నాస్తి

కఠిన నిబంధనలు...పన్ను వడ్డింపులతో ఇన్వెస్టర్లు బేజారు

వేధిస్తున్న నిపుణుల కొరత



మేక్ ఇన్ ఇండియాకు పదేండ్లు

తయారీ రంగంపై దృష్టి కేంద్రీకరించే దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. భారత్‌ను అంతర్జాతీయ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయడమే దీని ఉద్దేశం. భారత్‌కు వచ్చి ఉత్పత్తులు చేపట్టాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని మోడీ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. అయితే 2014 సెప్టెంబరులో చేపట్టిన ఈ కార్యక్రమం గత దశాబ్ద కాలంలో ఏ మాత్రం పురోగతి సాధించలేకపోయింది. మరో మాటలో చెప్పాలంటే విఫలమైంది. అనుకూలంగా ఉన్న అంతర్జాతీయ పరిస్థితులను సైతం సొమ్ము చేసుకోలేకపోయింది. తయారీ రంగంలో పెట్టుబడులను పెంచలేకపోయింది.



వివరాలు 15లో

ఎన్నో అవరోధాలు

భారత తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయని వ్యాపారవేత్తలకు తెలియంది కాదు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో భూసేకరణ మొదలు పన్ను నిబంధనల వరకూ అన్నీ అడ్డంకులే. వీటిని పాలకులు సులభంగా తొలగించవచ్చు. మైక్రాన్, యాపిల్ సరఫరాదారుల విషయంలో అదే జరిగింది. అయితే మొత్తంగా చూస్తే పరిశ్రమ ఇప్పటికీ సవాలక్ష నిబంధనలు ఎదుర్కొంటూ వ్యాపారాలు కొనసాగిస్తోంది. పైగా మన దేశంలో నిపుణుల కొరత అధికంగా ఉంది. తయారీ రంగానికి అవసరమైన నిపుణులు మన దేశంలో లేరు. విదేశీ పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలలో ఇది కూడా ఒకటి. విధానపరమైన అవరోధాలను తొలగించి స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సమానావకాశాలు కల్పించినప్పుడే మేక్ ఇన్ ఇండియా విజయవంతం అవుతుంది. అదొక్కటే అడ్డంకన్నట్టు కార్మిక చట్టాలను ఇష్టారాజ్యంగా సవరించేశారు. అయినా పెట్టుబడులు వచ్చింది లేదు. ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలొచ్చింది లేదు. వెరసి మేకిన్ ఇండియా నినాదంగా మిగిలింది తప్ప దేశానికి ఒరిగింది ఏమీ లేదు.



సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

ఔటర్ రింగ్‌రోడ్డుకు లోపల ఉన్న చెరువుల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూంకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. మంగళవారంనాడాయన తన నివాసంలో మూసీ రివర్ ఫ్రంట్, మెట్రోరైల్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

చెరువుల చుట్టూ సీసీ కెమెరాలు

కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం వివరాలు 3లో

● ఔటర్ లోపలి ఆక్రమణల నమోదు ●అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూంలు : మూసీ రివర్‌ఫ్రంట్ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య

గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ



నవతెలంగాణ-మియాపూర్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం జరిగిన ఉద్యమమే.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. సభకు ముందు ఇటీవల మృతిచెందిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.. దేశ చరిత్రలోనే అత్యంత విలువైన పోరాటమని అన్నారు. దేశంలోని పేద ప్రజలకు భూమి కావాలనే నినాదాన్ని పార్లమెంట్ వరకు తీసుకెళ్లిన ఏకైక పోరాటం సాయుధ పోరాటమని గుర్తు చేశారు. ఈ పోరాటంలో కుల, మత ప్రాంతాలకు అతీతంగా ...15లో



పేదోళ్లను రోడ్డున పడేస్తున్నారు

హైడ్రా పేరుతో హైదరాబాద్ జనాలపై పగబట్టారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన

శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక ఖాయమంటూ హెచ్చరిక

వివరాలు 7లో

రూల్స్ మార్పు ప్రభావాన్ని వివరించండి

గ్రూప్-1పై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-1 నియామకాల్లో నిబంధనలను సవరించడం వల్ల అభ్యర్థులపై ఎలాంటి ప్రభావం ఉంటుందో చెప్పాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత నిబంధనల సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ప్రయోజనాలు ఉండేవి, సవరణ తరువాత జరిగిన మార్పులపై పట్టిక రూపంలో ఇవ్వాలని పేర్కొంది. పీహెచ్‌సీ రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ 2018, 2019లో జారీ చేసిన జీవోలతో పాటు ఈ ఏడాది జారీ చేసిన జీవో 29లను రద్దు చేయాలంటూ నల్లగొండ జిల్లాకు చెందిన పి.రాంబాబు ఇతరులు వేసిన పిటిషన్లను జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వరరావుతో కూడిన ధర్మాసనం విచారించింది. గత నిబంధనల ...15లో

అప్రమత్తంగా ఉండాలి

మతోన్మాదులకు అవకాశం ఇవ్వొద్దు



యువత సన్మార్గంలో నడిచేలా అవగాహన కల్పించండి

ఆదివాసీ చట్టాలను గౌరవించాలి : మంత్రి సీతక్క

త్వరలో ఆదివాసీ, ముస్లింల మధ్య ఉమ్మడి సమావేశం : షబ్బీర్ అలీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతి విషయానికీ మతం రంగు పులిమి రాజకీయ లబ్ది పొందే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. దుష్టశక్తులు పేట్రేగే అవకాశాలివ్వొద్దన్నారు. అన్ని మతాలు, సామాజిక తరగతులకు చెందిన పెద్దలు యువత సన్మార్గంలో నడిచేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆదివాసీ చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. జైనూరు ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజల మధ్య ఐక్యత పెంచేందుకు త్వరలో ఆదివాసీలు, ముస్లిం పెద్దలతో ఉమ్మడి సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. జైనూరులోని ఆదివాసీలు, మైనార్టీల మధ్య సయోధ్య కుదుర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం విదితమే. రెండు రోజుల క్రితం ఉట్నూర్‌లో ఆదివాసీ సంఘాలతో ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ చర్చలు జరిపిన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మైనార్టీ పెద్దలతో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి సమావేశమయ్యారు. సమస్య మూలాలతో పాటు పరిష్కార మార్గాలను సూచించాలని కోరగా మైనార్టీ పెద్దలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యక్తిగత విభేదాలకు మతం రంగు పూస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొన్ని రాజకీయ పక్షాలు ప్రయత్నిస్తున్నాయని ...15లో

38 కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ కోర్సు

దేశంలోనే వినూత్న ప్రయోగానికి ప్రభుత్వం శ్రీకారం | నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈ ఏడాది డిగ్రీ, ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రెగ్యులర్ డిగ్రీతోపాటు మినీ డిగ్రీ కోర్సుగా బీఎఫ్ఎస్ఐ ద్వారా విద్యార్థులకు నైపుణ్య శిక్షణను అందించే వినూత్న కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం హైదరాబాద్‌లో ఈ కోర్సును ప్రారంభిస్తారు. ఉన్నత విద్యామండలి గుర్తించిన 18 ఇంజినీరింగ్ కాలేజీలు, 20 డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న 10 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణను అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మేలు జరిగేలా ఈ కాలేజీలను ఎంపిక చేసింది.

బీఎఫ్ఎస్ఐ కోర్సుకు ఎంపిక చేసిన కాలేజీలు

20 డిగ్రీ కాలేజీలు

1. పింగళి ప్రభుత్వ మహిళా కాలేజీ, వడ్డేపల్లి, హన్మకొండ 2. ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, ఖమ్మం, 3. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ



కాలేజీ, నల్లగొండ 4. ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, హైదరాబాద్ 5. భవన్స్ డిగ్రీ, పీజీ కాలేజీ, హైదరాబాద్ 6. ప్రభుత్వ సిటీ కాలేజీ, హైదరాబాద్ 7. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సిద్దిపేట 8. ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, బేగంపేట 9. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఖైరతాబాద్ 10. ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కాలేజీ, నాంపల్లి 11. నిజాం కాలేజీ, హైదరాబాద్ 12. ఆర్‌బివిఆర్ఆర్ డిగ్రీ కాలేజీ, హైదరాబాద్ 13. సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కాలేజీ, మెహిదీపట్నం 14. సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా డిగ్రీ కాలేజీ, హైదరాబాద్ 15. సెయింట్ పియస్ ఎక్స్ మహిళా డిగ్రీ కాలేజీ, నాచారం 16. తారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సంగారెడ్డి 17. ఎంవిఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, మహబూబ్‌నగర్ ...7లో

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా కౌన్సిలింగ్ కోసం

- ప్రొవిజినల్ మెరిట్ లిస్టు విడుదల :

డాక్టర్ కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా కౌన్సిలింగ్ కోసం ప్రొవిజినల్ మెరిట్ లిస్టు విడుదల చేసినట్టు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. దీనిపై ఏమైనా అభ్యంతరాలుంటే బుధవారం సాయంత్రం 5 గంటలలోగా తెలపాలని విద్యార్థులకు సూచించారు. వాటిని పరిశీలించి తుది మెరిట్ జాబితాను ఈ నెల 26న విడుదల చేసి, అదే రోజు వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను ప్రారంభించనున్నట్టు తెలిపారు.

బీఆర్ఎస్‌పై కోపంతో పనులు ఆలస్యం చేయొద్దు

- మాజీమంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్‌పై కోపంతో నీటిపారుదల పనులను ఆలస్యం చేయొద్దని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వి.శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల పనుల్లో పురోగతి జరిగిందనీ, ఆ విషయం తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలుసని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికైనా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కదలడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. 90 శాతం పనులు కేసీఆర్ హయాంలోనే పూర్తయ్యాయనీ, గత ప్రభుత్వం పిలిచిన టెండర్లను కొనసాగించి ఉంటే ఇప్పటికే ఆ ప్రాజెక్టు పూర్తై వానాకాలం పంటలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. కనీసం ఈ పంటలకైనా నీళ్లివ్వాలని ఆయన కోరారు. బీసీ రిజర్వేషన్ల అధ్యయనానికి తమ పార్టీ బృందం త్వరలోనే తమిళనాడును సందర్శించనున్నట్టు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు

- అందుకే అమృత్ స్కాంపై మౌనం :

బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. అందుకే రాష్ట్రంలో అమృత్ స్కాంపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరు మెదపడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్‌ను కాపాడే పనిలో వారున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి నోరు ఎందుకు మూగబోయిందని ప్రశ్నించారు.

కర్నాటకలో బీజేపీ అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై ఉద్యమిస్తుంటే అందుకు భిన్నంగా తెలంగాణలో ఎందుకు వ్యవహరిస్తున్నదో చెప్పాలని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డితో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారనీ, అందుకే ఎమ్మెల్యే బొజ్జు బీజేపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినా మౌనంగానే ఉంటున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు స్కాంపై విచారణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.



ఐదో తరగతి మార్కుల లిస్టు చూసి నిర్ధారించారట

ప్రధాన నిందితుడు మైనరట!

అయోధ్య సామూహిక లైంగికదాడి కేసులో కొత్త ట్విస్ట్

కేసును నీరుగార్చేందుకు ఖాకీల ప్రయత్నం

బీజేపీ నాయకుడి కుమారుడు అయినందునే...

అయోధ్య : ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య జిల్లా సోహావల్ తాలూకా లో గత నెల ఓ దళిత యువతిపై జరిగిన సామూహిక లైంగికదాడి ఘటన నుంచి ఆ కుటుంబం ఇప్పటికీ తేరుకోలేపోతోంది. తాము సర్వస్వం కోల్పోయామని యువతి తల్లి రోదిస్తోంది. కుటుంబ సభ్యులెవ్వరూ ఇంటి నుంచి బయటికి రావడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో పాఠశాలకు వెళ్లిన చిన్న కుమార్తెకు వేధింపులు తప్పడం లేదు. జరిగిన దారుణం నుంచి ఆ కుటుంబం ఇప్పట్లో తేరుకునే పరిస్థితులు కన్పించడం లేదు. గత నెల 16-25 తేదీల మధ్య దళిత యువతిని అతిథి గృహంలో, గ్యారేజీలో నిర్బంధించి ఆమెపై పలుమార్లు సామూహిక లైంగికదాడి జరిపిన ఉదంతం సంచలనం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆమె స్నేహితుడు సహా ఐదుగురిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడైన బాధిత యువతి స్నేహితుడు స్థానిక బీజేపీ నేత కుమారుడు. నాలుగేండ్ల నుంచి ఆమెకు తెలుసు. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే అయోధ్య పోలీసులు అతనిని బాల నేరస్థుడిగా పేర్కొంటూ కేసు పెట్టారు.

వివాహం చేసుకుంటానని నమ్మించి అతను తనతో శారీరక సంబంధం ఏర్పరచుకున్నాడని బాధిత యువతి తెలిపింది. యువతి ఫిర్యాదును స్వీకరించేందుకు తొలుత పోలీసులు నిరాకరించారు. ప్రధాన నిందితుడు బాల నేరస్థుడుకాదని ఆమె చెబుతున్న మాటలను వారు నమ్మడంలేదు. పైగా అతనిపై నమోదు చేసిన అభియోగాలు ప్రశ్నార్థకంగా ఉన్నాయి. మొత్తం తొమ్మిది మంది నిందితుల్లో ముగ్గురిపై మాత్రమే సామూహిక అత్యాచారం కేసు నమోదు చేశారు. మరో ముగ్గురిపై లైంగిక వేధింపుల కేసు పెట్టారు. ప్రధాన నిందితుడిని బాల నేరస్థుడిగా ఎందుకు పరిగణించారని డీఎస్పీ శైలేంద్ర సింగ్‌ను ప్రశ్నించగా అతని ఐదోతరగతి మార్కుల జాబితా ఆధారంగా ఆ నిర్ధారణకు వచ్చామని బదులి చ్చారు. నేరం రుజువైతే బాల నేరస్థుడికి మూడేండ్లకు మించి జైలు శిక్ష పడదు.

సీనియర్ అధికారులను కలిసి, పరిస్థితిని వివరించిన తర్వాతే స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారని బాధిత యువతి కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రధాన నిందితుడి కుటుంబ సభ్యులు అతని వయసును తక్కువగా చెప్పారని బాధితురాలి తల్లి తెలిపారు. 'అతను నాలుగేండ్లుగా నా కుమార్తెకు తెలుసు. నా కుమార్తె 12వ తరగతి చదువుకునేటప్పుడు అతను కలిశాడు. ఆమెకు 20 సంవత్సరాల వయసు ఉంటే అతనికి పదహారున్నర సంవత్సరాలు ఎలా ఉంటాయి? అతని తండ్రి బీజేపీ నాయకుడు. అందుకే ఆ పార్టీ వారెవ్వరూ మా ఇంటికి రావడం లేదు. మిగిలిన పార్టీల వారందరూ వచ్చి సాయం అందిస్తామని చెబుతుంటే బీజేపీ నుంచి ఎవరూ రాలేదు' అని తెలిపారు.

ప్రధాన నిందితుడి తండ్రి అయోధ్య బీజేపీ విభాగం సమావేశాలకు హాజరయ్యేవాడని ఆయన ఫేస్‌బుక్ ప్రొఫైల్ చెబుతోంది. అయోధ్య ఎంపీ లల్లూ సింగ్, మాజీ ఎమ్మెల్యే వేద్ ప్రకాష్ గుప్తాతో అతను దిగిన ఫొటోలు కూడా ఉన్నాయి. అయితే వాటిని ఆ తర్వాత తొలగించారు.

చెరువుల చుట్టూ సీసీ కెమెరాలు

కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం

- ఔటర్ లోపలి ఆక్రమణల నమోదు
- అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూంలు : మూసీ రివర్‌ఫ్రంట్ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఔటర్ రింగ్‌రోడ్డుకు లోపల ఉన్న చెరువుల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూంకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. మంగళవారంనాడాయన తన నివాసంలో మూసీ రివర్ ఫ్రంట్, మెట్రోరైల్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో పాటు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు, మూసీ పరివాహక ప్రాంతాలను గుర్తించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని చెప్పారు. ప్రతి చెరువు, నాలాల ఆక్రమణల వివరాలు సేకరించి, దానిపై సాధ్యమైనంత త్వరగా పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కోరారు. ఆక్రమణల గుర్తింపు సందర్భంగానే అర్హులైన పేదలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని చెప్పారు. పేదల జోలికి మాత్రం వెళ్లొద్దని అధికారుల్ని ఆదేశించారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రోరైల్ మార్గంపై పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని కోరారు. ఓల్డ్‌సిటీ మెట్రో విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. మెట్రో మార్గాలకు భూసేకరణ, ఇతర అడ్డంకులు ఏమైనా ఉంటే వాటిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిపెట్టి, పరిష్కరించాలని చెప్పారు. ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్, ఎమ్‌జీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ అంశాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్‌కు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని ఆదేశించారు.

నేడు జమ్ముకాశ్మీర్ రెండో దశ ఎన్నికలు


బరిలో ఒమర్‌సహా పలువురు ప్రముఖులు




రాజౌరి : జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నిక రెండో దశ పోలింగ్ బుధవారం జరగనుంది. ఈ నెల 18న మొదటిదశ పోలింగ్ జరగ్గా, అక్టోబర్ 1న మూడో దశ పోలింగ్ జరగనుంది. ఆరు జిల్లాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు బుధవారం పోలింగ్ ప్రారంభం కానుంది. ఎన్నికలు జరిగే ప్రాంతాలకు భద్రతా దళాలు మోహరించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. కంగన్ (ఎస్‌టీ), గందర్‌బల్, హజ్రత్‌బాల్, ఖన్యార్, హబ్బకదల్, లాల్ చౌక్, చన్నపోరా, జదిబాల్, ఈద్గా, సెంట్రల్ షాల్టెంగ్, బుద్గామ్, బీర్వా, ఖాన్ సాహిబ్, చ్రార్-ఇ-షరీఫ్, చదూరా, గులాబ్‌గఢ్ (ఎస్‌టి) వంటి కీలక స్థానాలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి.

రెండో దశలో పలువురు ప్రముఖులు పోటీ చేస్తున్న స్థానాలు కూడా ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్న రెండు స్థానాలు బుద్గామ్, గందర్‌బల్ స్థానాలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. జమ్ముకాశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా బరిలో నిలిచిన నౌషెరా స్థానానికి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తారిఖ్ హమీద్ కర్రా పోటీ చేస్తున్న సెంట్రల్ - షాల్ టెంగ్ స్థానానికి బుధవారం పోలింగ్ జరగనుంది.

జమ్ముకాశ్మీర్‌పై నిరుద్యోగ పడగ



డిగ్రీలు ఉన్నా దినసరి కూలీలుగా జీవనం
రోజుకు రూ.300 కూడా గగనమే..



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో పరిశ్రమలు లేకపోవడంతో వృత్తి నిపుణులు, పట్టభద్రులు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఎక్కువగా ప్రభుత్వోద్యోగాలపై ఆధారపడుతున్నారు. ఫలితంగా యువతలో నిరుద్యోగం ప్రబలుతోంది. పెద్దగా చదువు లేని వారు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీతో పొట్ట పోసుకుంటున్నారు. కర్నాటకలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో 2010లోనే బీడీఎస్ పూర్తి చేసిన రెయాజ్ ఖాన్ ఇప్పటికీ ఉద్యోగం సంపాదించలేకపోయారు. గత 14 సంవత్సరాలలో ప్రభుత్వం రెండు సార్లు మాత్రమే డెంటల్ సర్జన్ల నియామక ప్రక్రియ నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు.

జమ్ముకాశ్మీర్‌లో ప్రతి ఏటా 226 మంది డెంటల్ సర్జన్లు విద్యాభ్యాసం పూర్తి చేసుకుంటున్నారు. కాశ్మీర్ వెలుపల దాదాపు అంతే సంఖ్యలో బీడీఎస్ ఉత్తీర్ణులవుతున్నారు. వైద్య నిపుణులు, ఇంజినీర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు జమ్ముకాశ్మీర్‌లో ఉద్యోగాలు దొరకడం కష్టమేనని అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. 2023-24 తొలి త్రైమాసికంలోనే 3.52 లక్షల మంది యువత ఉపాధి కల్పన విభాగంలో పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో 1.09 లక్షల మంది పట్టభద్రులు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు. నిరుద్యోగులలో మూడో వంతు వీరే ఉండడం గమనార్హం.

గత సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ మధ్యకాలంలో 99,322 మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే అధికారిక, అనధికారిక గణాంకాల మధ్య చాలా వ్యత్యాసం కన్పిస్తోంది. జమ్ముకాశ్మీర్‌లో నిరుద్యోగ రేటు అత్యధికంగా 23.1 శాతంగా ఉన్నదని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ గత ఏడాది ఏప్రిల్‌లో తెలిపింది. అయితే గత సంవత్సరపు జమ్ముకాశ్మీర్ ఆర్థిక సర్వే మాత్రం నిరుద్యోగం తగ్గిందని చెబుతోంది.

జమ్ముకాశ్మీర్‌లో తయారీ యూనిట్లు లేవు. ప్రయివేటు రంగం కేవలం వ్యవసాయం, ఆతిథ్యం, ఆరోగ్య రంగాలకు సేవలు అందించడానికే పరిమితం అయింది. పరీక్షా పత్రాల లీకేజీలు, ముడుపుల ఆరోపణల కారణంగా జమ్ముకాశ్మీర్‌లో నియామక ప్రక్రియలు ఆలస్యమవుతున్నాయి. 2022లో 1,200 ఎస్ఐ పోస్టుల భర్తీ కోసం పరీక్ష నిర్వహించగా 97,793 మంది హాజరయ్యారు. అయితే ఆరోపణల కారణంగా ఆ పరీక్ష రద్దయింది. తిరిగి నియామక ప్రక్రియ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ తీసుకున్న నిర్ణయం ఎంపికైన అభ్యర్థుల పాలిట శాపంగా మారింది. రాష్ట్రంలో స్టార్టప్‌ల నమోదు కూడా పేలవంగానే ఉంది. కేవలం 835 సంస్థలు మాత్రమే నమోదయ్యాయి. జమ్ముకాశ్మీర్‌లో 60 వేలకు పైగా ప్రభుత్వ దినసరి కార్మికులు పనిచేస్తున్నారు.

వీరికి రోజుకు రూ.300 వేతనం లభిస్తోంది. వీరంతా గత పదిహేను సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతి పైనే పని చేస్తున్నారు. విద్యుత్, ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ వంటి ప్రభుత్వ విభాగాలలో సేవలు అందిస్తున్నారు. వందలాది మంది కార్మికులు గత 20 సంవత్సరాలుగా వన్యప్రాణుల విభాగంలో పనిచేస్తున్నా వారిని క్యాజువల్ కార్మికులుగా కూడా గుర్తించడం లేదు. వారిని సీజనల్ వర్కర్లుగా పిలుస్తున్నారు.

ప్రమాదకరస్థాయికి నిరుద్యోగం

జమ్మూ కాశ్మీర్‌లో నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఇక్కడ ఉన్నత చదువులు చదివిన యువతకు ఉపాధి కరువైంది. ప్రభుత్వ , ప్రయివేట్ రంగాలలో పరిమిత అవకాశాలే ఉన్నాయి. ఈ కారణంగా వేలాది మంది యువత నిరాశాజనక పరిస్థితిలో ఉన్నారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం నుంచి ఇదే విధమైన నిరాశ కథనమిది. ఇక్కడ నివసించే డాక్టర్ మంజూర్ ఉల్ హసన్ పొలిటికల్ సైన్స్‌లో పీహెచ్‌డీ స్కాలర్ పట్టా తీసుకున్నాడు. కానీ అతను తన కుటుంబాన్ని పోషించుకోవడానికి బండిపై డ్రైఫ్రూట్స్ అమ్ముకోవాల్సి వస్తుంది. ఉద్యోగం కోసం అనేక ప్రయత్నాలు చేశాడు. ప్రభుత్వ శాఖలో 13 ఏండ్లుగా కాంట్రాక్టుపై పనిచేసినా రెగ్యులరైజ్ కాకపోవడంతో ఉద్యోగంలోనుంచి తీసేశారని హసన్ వాపోయారు. మంజూర్ కథ తనలాంటి వేలాది మంది నిరుద్యోగుల ఆవేదన ఇది. ఉన్నత చదువులు చదివినా ఎక్కడికీ వెళ్లలేక కుటుంబాన్ని పోషించుకోవడానికి చిన్న చిన్న ఉద్యోగాలు చేయవలసి వస్తుంది అని మంజూర్ కథనం వైరల్‌గా మారింది . నిరుద్యోగ సమస్య ఓటరు నాడిని తాకు తుంది.ఆర్టికల్ 370ని తొలగించాక.. ఇప్పుడు లోయలో పెట్టుబడులు పెరుగుతాయని చాలా వాదనలు జరిగాయి. ప్రయివేటు, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు పెరుగుతాయి. చాలా కంపెనీలు వస్తాయి, కానీ గ్రౌండ్ పరిస్థితి భిన్నంగా సూచిస్తోంది.

పీహెచ్‌డీలు చేసినా ఉద్యోగాల్లేవ్

రోడ్లపై డ్రైఫ్రూట్స్ వెండర్, చిన్న చితకా పనులతో యువత జీవనం..

జమ్ముకాశ్మీర్ ఎన్నికలపై నిరుద్యోగ ప్రభావం

మ్యానిఫెస్టోల్లో కానరాని ఉపాధి అంశం

జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశలో భారీ ఓటింగ్ జరగడంతో అట్టహాసంగా ప్రారంభమైంది. 24 స్థానాల్లో 61 శాతం ఓటింగ్ జరిగింది. పదేండ్ల తర్వాత జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు జమ్మూ కాశ్మీర్ ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి హామీలు గుమ్మరిస్తూ మ్యానిఫెస్టోలను విడుదల చేశాయి. అందులో రోడ్లు, విద్యుత్, నీరు నుంచి ఆర్టికల్ 370 వరకు వాగ్దానాలు చేశాయి. కానీ ప్రతి విజన్ డాక్యుమెంట్‌లో లేనిది నిరుద్యోగ సమస్యకు పరిష్కారమే.



వీర తెలంగాణ వారసులు కమ్యూనిస్టులే

ఎర్ర జెండా సాగించిన పోరు వల్లే నిజాం పీడ వదిలింది

- సాయుధ పోరుకు మతం రంగు పులమడం దుర్మార్గం
- జోగిపేట గడ్డపైనే తొలి ఆంధ్ర మహాసభ
- అమరుల త్యాగాలను ముందుకు తీసుకెళ్లేందుకే 'శౌర్యయాత్ర'
- స్ఫూర్తినింపిన 'వీర తెలంగాణ వీధి నాటిక'

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం.. సాగిన వీర తెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాటానికి కమ్యూనిస్టులు తప్ప మరెవ్వరూ వారసులు కాలేరని, ఎర్ర జెండా సాగించిన పోరాటం వల్లనే నిరంకుశ నిజాం ప్రభువు పీడ విరగడైందని పలువురు వక్తలు తెలిపారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన "శౌర్య యాత్ర" మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట, సంగారెడ్డి పట్టణాలకు చేరుకుంది. 1930లో తొలి ఆంధ్రమహాసభ జరిగిన జోగిపేట గడ్డలో శౌర్యయాత్ర కొనసాగింది. జోగిపేటలోని క్లాక్‌టవర్, సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన శౌర్యయాత్ర సభల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు మాట్లాడారు. జోగిపేటలో జరిగిన తొలి ఆంధ్రమహాసభ స్ఫూర్తితో తెలంగాణ పరగణంతా పోరాట క్షేత్రాలుగా మారాయన్నారు. నిజాం నిరంశ పాలనలో ప్రజల్ని బానిసలుగా భావించి వెట్టి చేయించారన్నారు. సకల వృత్తిదారులు, శ్రమజీవులంతా కూడా దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాముల ఆగడాలతో చితికిపోయే పరిస్థితుల్లో కమ్యూనిస్టులు సంఘం పెట్టి పోరాడాల్సి వచ్చిందని తెలిపారు. విస్నూరు రామచంద్రారెడ్డి సాగించిన దురాఘతాలను పాలకుర్తిలో ఐలమ్మ, కడవెండిలో దొడ్డి కొమరయ్య ప్రతిఘటించి తిరగబడి పోరాటం చేశారని గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య బలిదానంతో తెలంగాణ అంతటా సామాన్యులే సాయుధులై బంధూకులు, బడిసెలు, ఒడిసేలలు చేతబట్టి దొరలకు వ్యతిరేకంగా తిరుగుబాటు పోరాటం సాగించిన ఫలితంగా నిజాం ప్రభు లొంగిపోయాడన్నారు. ఎర్ర జెండా నాయకత్వంలో వేలాది గ్రామాలు విముక్తిని సాధించడమే కాకుండా లక్షలాది ఎకరాల భూముల్ని భూమిలేని పేదలకు పంపిణీ చేయబడిందని చెప్పారు. రాజరిక నిజాం నిరంకుశ పాలన పోయినప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థలో నయా నిజాంలు మనల్ని పాలిస్తున్నారన్నారు. మతోన్మాదంతో బీజేపీ వీర తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పులమడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. నిజాంకు వ్యతిరేకంగా బందగీ, సోయబుల్లాఖాన్ లాంటి మైనార్టీలు సైతం పోరాడి ప్రాణాలర్పిం చిన చరిత్రను బీజేపీ విస్మరిస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమరులు అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న నేటి పాలకులకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం, జిల్లా కమిటీ సభ్యులు విద్యాసాగర్, ఎం.యాదగిరి, పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యక్షులు ఏర్పుల వెంకన్న, రాష్ట్ర నాయకులు వినోద్, గంటెపాక శివ, చంద్రమౌళి నాగభూషణం, ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిని నింపిన వీర తెలంగాణ వీధి నాటిక

శౌర్యయాత్ర సందర్భంగా జోగిపేట, సంగారెడ్డిలో పీఎన్ఎం కళా బృందం ప్రదర్శించిన 'వీర తెలంగాణ వీధి నాటిక' ఎంతో స్ఫూర్తి నింపింది. నిజాం కాలంలో సాగిన నిరంకుశ పాలన, పన్నుల భారాలు, వెట్టి చాకిరి, అత్యాచారాలు, హత్యలకు సంబంధించిన సంఘటనలను కండ్లకు కట్టినట్టుగా కళా రూపంలో ప్రదర్శించారు. ఐలమ్మ చాటిన తెగువ, దొడ్డి కొమరయ్య బలిదానం వంటి సన్నివేశాలు సభికుల్ని ఉత్తేజితుల్ని చేశాయి. వెట్టిని భరించలేక తెగింపుతో సంఘంగా ఏర్పడిన సామాన్యులే తుపాకులు బట్టి తిరగబడిన తెగువ, "బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో పోతవ్ కొడుకో నైజాం సర్కరోడా.." అనే పాట, సన్నివేశాలు పోరాట చైతన్యాన్ని తెలియజేశాయి. నాటి పోరాట ఘట్టాలను ఆటా-పాటా-మాట రూపంలో ప్రదర్శించారు.



లండన్‌లో ఏచూరికి ఘన నివాళి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మార్క్సిస్ట్ నేత సీతారాం ఏచూరికి లండన్‌లో ఘన నివాళి అర్పించారు. ఎస్ఎఫ్ఐ యునైటెడ్ కింగ్‌డమ్ ఆధ్వర్యంలో లండన్‌లోని మార్క్స్ మెమోరియల్ లైబ్రరీలో మంగళవారం కామ్రేడ్ సీతారాం ఏచూరిని స్మరించుకుంటూ సంతాప సభ జరిగింది. ఎస్ఎఫ్ఐ మాజీ అఖిల భారత అధ్యక్షుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి జీవితం, వారసత్వాన్ని కొనసాగిస్తామని, అదే ఆ మహానేతకు మనమిచ్చిన ఘనమైన నివాళి అని నేతలు పేర్కొన్నారు. ఈ సభలో ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్, ఇండియన్ వర్కర్స్ అసోసియేషన్ (జీబీ) వైస్ ప్రెసిడెంట్ హర్సేవ్ బెయిన్స్, నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్, మారిటైమ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ నేషనల్ ప్రెసిడెంట్ అలెక్స్ గోర్డాన్, క్యూబా ఎంబసి నుంచి ఎకనామిక్ కౌన్సెలర్ కామ్రేడ్ మార్టా కాస్టిల్లో ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ యుకే సెక్రెటరీ నిఖిల్ మాథ్యూ, యంగ్ కమ్యూనిస్ట్ లీగ్ ఆఫ్ బ్రిటన్ లండన్ సెక్రెటరీ బెన్ వుడ్‌వర్డ్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ బ్రిటన్ లండన్ సెక్రెటరీ రాబిన్ టాల్బోట్, సోషలిస్ట్ చైనా ఫ్రెండ్స్ కో-డైరెక్టర్ కార్లోస్ మార్టినెజ్ తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభ అనంతరం ఎస్ఎఫ్ఐ, వైసిఎల్ మధ్య ద్వైపాక్షిక చర్చ జరిగింది. రెండు సంస్థల మధ్య అంతర్జాతీయ సంఘీభావ తక్షణ ఆవశ్యకతపై మార్క్స్ మెమోరియల్ లైబ్రరీలో వైసిఎల్ ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ ప్రసంగించారు, విద్య కేంద్రీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా మిలిటెంట్ ఆందోళనలను నిర్వహించిన ప్రగతిశీల భారతీయ విద్యార్థి ఉద్యమం అనుభవం గురించి వివరించారు.

కాలేజీల్లో ఎన్‌ఆర్‌ఐ కోటా పెద్ద మోసం

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పంజాబ్ ప్రభుత్వ అప్పీల్ కొట్టివేత



న్యూఢిల్లీ : కాలేజీల్లో ఎన్‌ఆర్‌ఐ కోటా కింద అడ్మిషన్లు అనేది పెద్ద మోసమని, దీన్ని వెంటనే ఆపాల్సి వుందని సుప్రీం కోర్టు మంగళవారం వ్యాఖ్యానించింది. పంజాబ్ రాష్ట్రంలో అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు ఎన్‌ఆర్‌ఐ కోటా నిర్వచనం పరిధిని విస్తరించాలని పంజాబ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీల్ చేసింది. ఆ అప్పీల్‌ను మంగళవారం సుప్రీం కోర్టు కొట్టివేసింది.

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో ప్రవేశాల కోసం ఎన్‌ఆర్‌ఐల అంకుల్స్, ఆంటీలు, కజిన్లతో సహా దూరపు బంధువులందరినీ 15శాతం ఎన్‌ఆర్‌ఐ కోటా కిందకు చేరుస్తూ ఆగస్టు 20న ఆప్ ప్రభుత్వం తీసుకున్న చర్యను పంజాబ్, హర్యానా హైకోర్టు సెప్టెంబరు 10న కొట్టివేసింది. 'ఇది డబ్బు సృష్టించే యంత్రం తప్ప మరొకటి కాదు.' అని ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది.

"అన్ని పిటిషన్లను కొట్టివేయాలి. ఈ ఎన్‌ఆర్‌ఐ బిజినెస్ అంతా మోసం తప్ప మరొకటి కాదు. దీనికి వెంటనే ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఇకపై చట్టానికి ప్రాధాన్యతనివ్వాలి." అని బెంచ్ స్పష్టం చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనదని పేర్కొంది. మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులకు వీరి వల్ల కాలేజీల్లో అడ్మిషన్లు దొరకవని పేర్కొంది. విదేశాల్లో స్థిరపడిన వారి బంధువులనే ఒకే ఒక కారణంతో మెరిట్ అభ్యర్థులను పక్కకు తోసి వారికి ప్రవేశాలు కల్పించడాన్ని ఇక ఎంత మాత్రమూ అనుమతించరాదని చంద్రచూడ్ స్పష్టం చేశారు. ఈ ఎన్‌ఆర్‌ఐ కోటా వ్యాపారాన్ని తక్షణమే నిలుపుచేయాలన్నారు.

పంజాబ్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్‌న్యాయవాది షాదాన్ ఫరాసత్ మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాలు కూడా ఎన్‌ఆర్‌ఐ కోటా నిర్వచనానికి విస్తృత భాష్యం చెబుతున్నాయని అన్నారు. పైగా 15శాతం ఎన్‌ఆర్‌ఐ కోటాను ఎలా మంజూరు చేయాలో నిర్ణయించే అధికారం రాష్ట్రాలకు వుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఈఅంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని బెంచ్ సూచించింది.

అక్టోబర్ 9న సింగరేణి కార్మికులకు బోనస్ చెల్లింపు

కాంట్రాక్టు కార్మికులకు చెల్లింపుపై విధివిధానాలు

- దానితోపాటే పండుగ అడ్వాన్స్ రూ.25వేలు
- అధికారులకు సీఎమ్‌డీ ఎన్ బలరాం ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్‌ను అక్టోబర్ 9వ తేదీ చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరాం అధికారుల్ని ఆదేశించారు. మంగళవారంనాడాయన అమెరికా నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాలు, కార్పొరేట్ కార్యాలయం జనరల్ మేనేజర్లు దీనిలో పాల్గొన్నారు. ప్రస్తుతం ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి అమెరికా, జపాన్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాల్లో రూ.796 కోట్లను (33 శాతం) లాభాలవాటా బోనస్‌గా ప్రకటించింది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తాము పనిచేసిన పని దినాల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు దాదాపు రూ. లక్షా తొంభై వేలు చొప్పున లాభాల వాటా బోనస్‌ను పొందే అవకాశం ఉంది. అయితే సంస్థలో పనిచేస్తున్న దాదాపు 25వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా తొలిసారిగా ఈ బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన విధివిధానాలపై కసరత్తు చేయాలని ఈ సందర్భంగా సీఎమ్‌డీ అధికారుల్ని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి వివరాలు, పూర్తిగా సేకరించి, దసరా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే ఈ నెల జీతంతోనే పండుగ అడ్వాన్సుగా ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున చెల్లించాలని చెప్పారు. దీనికోసం సంస్థ రూ.95 కోట్లను కేటాయించిందన్నారు. సెప్టెంబరు నెల జీతాలతోపాటే పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.



అడవి ఆర్తనాదం

సంపాదకీయం



పచ్చని పైరుని తలపించే స్వచ్ఛమైన వికారాబాద్ అడవి ఆపదలో పడింది. ఆదుకోమంటూ ఆర్తనాదం చేస్తోంది. మూడు వేల ఎకరాల దామగుండం రిజర్వు ఫారెస్టులో 900 ఎకరాల భూమిని కేంద్ర నేవీ నిర్మించే రాడార్ కేంద్రం కోసం గత ప్రభుత్వాలు కేటాయించాయి. దీని కోసం 12 లక్షల పచ్చని చెట్లను నరికేసేందుకు నేవీ వారు సిద్ధమయ్యారు. సహజసిద్ధ అడవిని నరికేసి పర్యావరణాన్ని సర్వనాశనం చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందించారు. అభివృద్ధి పేరిట వినాశనం మొదలుపెట్టారు. అడవిలోకి నరమానవులెవరూ ప్రవేశించకుండా కంచెల నిర్మాణమూ ప్రారంభించారు.

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవిని హైదరాబాద్ మహానగరానికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు అందించే నేచురల్ ఆక్సిజన్ సిలిండర్‌గా చెప్పుకుంటాం. అటువంటి అడవిని ధ్వంసం చేసేందుకు ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. అక్కడ నేవీ అధికారులు, సిబ్బంది ఉండేందుకు టౌన్‌షిప్ కట్టబోతున్నారు. పచ్చని అడవి స్థానంలో 2027 నాటికి స్కూళ్లు, హాస్పిటల్స్, మార్కెట్, బ్యాంకు, పెద్ద రోడ్లు పూర్తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇక్కడ నరికేయబోయే చెట్లకు బదులుగా దేశంలో ఏదో ఒక చోట ఇంకో 12 లక్షల చెట్లు నాటుతామని నేవీ అధికారులు పబ్లిక్ నోటీసు ఇచ్చారు. ఎన్ని చెట్లు నాటినా ఇంత పెద్ద సహజమైన, ఔషధ మొక్కల అడవిని తిరిగి నిర్మించగలరా అనేది ఓ శేష ప్రశ్న.

> ఒకపక్క మూసీ ప్రక్షాళన చేస్తామంటున్నారు. మరోపక్క సహజ సందపను నాశనం చేస్తూ మూసీని కనుమరుగు చేయబోతున్నారు. ఇలాంటి వినాశనకర చర్యల వల్ల హైదరాబాద్ పకృతి వైపరీత్యాల నుంచి ఎలా తప్పించుకోగలదు? వాస్తవానికి రివర్ కేచ్‌మెంట్ ఏరియాలో ఇలాంటి డెవలప్మెంట్ ప్రాజెక్టులు చేపట్టడం హైడ్రా చట్టానికి కూడా విరుద్ధం. అలాంటిది ఇంతటి విధ్వంసానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం అత్యంత విషాదం.

ఇప్పటికే అడవుల నరికివేతకు అధికారికంగా పర్మిషన్ ఇచ్చిన రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉంది. 2014 అంటే, రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కేవలం ఐదేండ్లలో తెలంగాణలో అధికారికంగా 12,12,753 చెట్ల నరికివేతకు అనుమతి ఇచ్చినట్లు 2020లో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, తెలంగాణ (పీసీసీఎఫ్) స్వయంగా హైకోర్టుకు చెప్పింది. ఇప్పుడు ఒకే అడవిలో 12 లక్షల చెట్లతో పాటు, 150 ఎకరాల్లో లక్షలాదిగా ఉన్న ఔషధ మొక్కల్ని సైతం సర్వనాశనం చేయబోతున్నారు. భవిష్యత్‌లో రాడర్ నుండి వెలువడే రేడియేషన్లతో పక్షులు, వన్యప్రాణులు కనుమరుగయ్యే ప్రమాదమూ ఉంది.

అన్నింటికీమించి ఈ రాడార్ కేంద్రం మూసీ నదికి మరణశాసనం కాబోతోంది. దీనిపై పర్యావరణవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీరి ఆందోళనలో నిజముంది. ఎందుకంటే మూసీ పుట్టింది ఈ వికారాబాద్ అడవుల్లోనే. నది పుట్టిన చోట ఇటువంటి ప్రాజెక్ట్ నిర్మిస్తే భవిష్యత్తులో మూసీ ఎండిపోయే ప్రమాదం ఉంది. ఒకపక్క మూసీ ప్రక్షాళన చేస్తామంటున్నారు. మరోపక్క సహజ సందపను నాశనం చేస్తూ మూసీని కనుమరుగు చేయబోతున్నారు. ఇలాంటి వినాశనకర చర్యల వల్ల హైదరాబాద్ పకృతి వైపరీత్యాల నుంచి ఎలా తప్పించుకోగలదు? వాస్తవానికి రివర్ కేచ్ మెంట్ ఏరియాలో ఇలాంటి డెవలప్మెంట్ ప్రాజెక్టులు చేపట్టడం హైడ్రా చట్టానికి కూడా విరుద్ధం. అలాంటిది ఇంతటి విధ్వంసానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం అత్యంత విషాదం.

అలాగే తెలంగాణలో ఉన్న అతిపెద్ద నేచురల్ ఫారెస్ట్ ఈ దామగుండం అడవులు. నల్లమలలో కూడా ఐదు శాతం మాత్రమే న్యాచురల్ ఫారెస్ట్ ఉంది. హైదరాబాద్‌కు 80 కిలోమీటర్ల దూరంలో ఇంత అద్భుతమైన నేచురల్ ఫారెస్ట్ ఉండటం రాజధాని నగరానికి అతిపెద్ద సంపద. అంతే కాదు ఈ అడవి చుట్టూ ఉన్న 20 గ్రామాల్లో ఉన్న 60 వేల మందికి ఈ అడవే అమ్మతల్లి. రైతులు తమ పశువులు మేపుకోవడానికి ఈ అడవే ఆధారం. పచ్చటి పొలాలన్నీ రియల్ ఎస్టేట్‌లా మారిపోతున్న నేటి పరిస్థితుల్లో ఈ అడవే వాళ్లకు నెలవు. అటువంటి అడవిని నరికి వారి పొట్టకొట్టబోతున్నారు. రాడార్ కేంద్రం కోసం ఈపాటికే అడవి చుట్టూ భారీ ప్రహరీ కట్టడం మొదలుపెట్టారు. దీంతో స్థానికులెవరినీ ఇక అడవిలోకి పోనివ్వరు. అలాగే ఇదే అడవిలో 500 ఏండ్ల చరిత్ర ఉన్న పురాతన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు ఏడాది మొత్తం నీటి ఊటలూరే సహజమైన గుండం కూడా ఉంది. ఇవన్నీ అడవితో పాటే కనుమరుగుకానున్నాయనే భావనే గుండెలను పిండేస్తున్నది.

ఇప్పటికే పెరిగిపోతున్న కాలుష్యం వల్ల నగర ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ఇక జనావాసానికి సమీపంలో రాడార్ కేంద్రం నిర్మిస్తే అనతి కాలంలోనే స్థానిక జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉంది. ఇది వదిలే రేడియేషన్స్ వల్ల హైదరాబాద్‌లో మన తర్వాతి తరానికి స్వచ్ఛమైన గాలి అందకుండా పోతుంది. ప్రకృతి విపత్తులకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశమూ ఉంది. ప్రజలపై మరిన్ని రోగాలు దాడి చేసే ప్రమాదమూ ఉంది. ఢిల్లీలోవలె మన హైదరాబాద్‌లో కూడా మాస్క్ లేకుండా బయటకి రాలేని స్థితి వచ్చినా ఆశ్చర్యపోవల్సింది లేదు. ఇంతటి విధ్వంసాన్ని సృష్టించబోయే ఈ అభివృద్ధి అవసరమా? జరగబోయే ఈ వినాశనానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాడార్ కేంద్ర నిర్మాణంపై పునరాలోచించాలి. పర్యావరణానికి, ప్రజలకు హానిలేని ప్రదేశాన్ని దీని కోసం కేటాయించాలి. లేదంటే ఈ మహా విధ్వంసాన్ని ఆపేందుకు ప్రజలు మరో చిప్కో ఉద్యమానికి సన్నద్ధమవ్వడం ఖాయం.

ఫార్మసిస్టులకు గుర్తింపేది?



భూమండలంలో మనిషి జీవితకాలంలో ఏదో ఒక సమయంలో రోగాల బారినపడటం వాస్తవం. ఆ జబ్బు నయం చేసేందుకు కావాల్సింది ప్రధానంగా ఔషదం. ఆ ఔషదాల తయారీలో కీలకంగా వ్యవహరించేవారే ఫార్మసిస్టు.కోవిడ్-19 బారిన పడి ప్రపంచంలోని కోట్లాది ప్రజలు తమ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని భయ బ్రాంతులకు లోనై లక్షలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనల నుంచి కుటుంబాలు నేటికీ తేరుకోనేలేదు. మానవ సమాజాన్ని అల్లకల్లోలం చేసిన ఈ మహమ్మారిని రూపుమాపేందుకు కృషిచేసిన వారిలో నిపుణులు "ఫార్మసిస్టులు". వ్యాక్సిన్స్ తయారు కావడానికి అహర్నిశలు కృషి చేసి కోట్లాదిమంది ప్రజల ప్రాణాలని కాపాడిన ఘనత వారికే దక్కుతుంది. వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ భాగస్వామియైన ఇంటర్నేషనల్ ఫార్మసూటికల్ ఫెడరేషన్ (ఎఫ్ఐపి)వ్యవస్థపాక దినోత్సవాన్ని 25 సెప్టెంబర్, 2009 నుండి ప్రపంచ ఫార్మసిస్ట్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాము.

ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ పెరిగిపోతున్న కొత్త కొత్త రోగాలకు దానికి తగ్గట్టుగా వైరస్లను దృష్టిలో పెట్టుకొని కొత్త ఔషధాలు తయారు చేయడం, నివారణ మార్గాలను కనుగొనడంలో ఫార్మసిస్ట్స్ పాత్ర కీలకమైనది. పేషెంట్లకు సరైన మోతాదులో ట్రీట్మెంట్ ఎలా ఇవ్వాలో తెలిసినటువంటి వైద్య ప్రయోక్త. ప్రజారోగ్య పరిరక్షనే ధ్యేయంగా 1948సంవత్సరంలో పార్లమెంటులో చట్టం చేయబడింది. ఫార్మసిస్టుల పర్యవేక్షణలోనే మెడిసిన్ పంపిణీ చేయాలని పేర్కొంది. ఔషధ తయారీ వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట, వ్యాధిగ్రస్తులకు మంచి మందులు వినియోగం, తగు సూచనలు, సలహాలు ఇవ్వడం, వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టుల పాత్ర వెలకట్ట లేనిది.కానీ ఫార్మసిస్టులకు మన దేశంలోని పాలకవర్గాలు సరైన గుర్తింపు ఇవ్వడం లేదు. దీంతో వారి సేవల్ని ప్రజలు నియోగించుకోలేకపోతున్నారు. ఫలితంగా రోగులకు సరైన పద్ధతిలో, మోతాదులో వైద్యమందకపోవడంతో ప్రతి ఏటా లక్షలాది మంది ప్రాణాలు పోతున్నాయి. ఫార్మసిస్టు రోగికి డాక్టర్‌కు మధ్య వారధి లాంటి వాడు. వ్యాధిని గుర్తించి తగిన మందులు సూచించేవాడు వైద్యుడైతే ఔషధ ఎంపిక, మోతాదు వినియోగం సమస్తం అవగాహన కల్పించేది ఫార్మసిస్ట్ మాత్రమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్ లేనప్పుడు పేషెంట్‌కు ట్రీట్మెంట్ చేసేది ఫార్మసిస్టే. కేంద్ర ఆరోగ్య శాఖ జాతీయ ఆరోగ్య విధానం-2017 ఫార్మసిస్టుల విశిష్టతను గుర్తించింది. అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన ఏర్పాటైన స్టడీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కమిటీ చిన్నపాటి వైద్యశాలలో కూడా ముగ్గురు ఫార్మసిస్టులు ఉండాలని 1966 సంవత్సరంలోనే సిఫారసు చేసింది.

ఫార్మసిస్టు డ్రగ్ ఎక్స్పర్ట్, అభివృద్ధి చెందిన దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్,ఇటలీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ దేశాలు, సౌదీ అరేబియా దేశాల్లో ఫార్మసిస్టులకు పెద్దపీట వేస్తున్నారు. ఆయా దేశాల వైద్యులు పరీక్షల అనంతరం వ్యాధిని గుర్తించి ఆ వ్యాధికి ఫలానా మందు అని నిర్ధారణ చేస్తారు.ఆ వ్యాధికి ఏ ఔషధం సరిపోతుందో, అది ఏ సమయంలో ఎంత మోతాదులో, ఏ విధంగా వినియోగించాలో రోగికి ఫార్మసిస్ట్ మాత్రమే సూచిస్తాడు. కొన్ని యూరప్ దేశాల్లో రోగి వ్యాధిని గుర్తించి ఔషధాన్ని సిఫారసు చేసే అధికారం ఫార్మసిస్టు మాత్రమే ఉంది. తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఫార్మసిస్టులకు సరైన గుర్తింపు దక్కడం లేదు. అతి తక్కువ వేతనాలిచ్చి ఫార్మసిస్ట్స్‌తో పని చేయించుకోవడం, ఫార్మసిస్ట్స్‌కు సరైన ప్రమోషన్స్ లేకపోవడం వల్ల వారు ఆవేదనలో ఉన్నారు. పనిభారంతోనే విధులు నిర్వహిస్తున్నారు. 1985 సంవత్సరంలో జనాభా ప్రాతిపదికన ఫార్మసిస్టుల నియామకం చేస్తే మళ్లీ ఇంతవరకు దాన్ని విస్తరించలేదు. నాటి నుంచి నేటివరకు అన్ని రంగాల్లో మార్పులు రావడంతో పాటు జనాభా కూడా పెరిగింది. గత 30ఏండ్ల క్రితం ఉన్నట్టుగానే ఇప్పటివరకు ఒక్క ఫార్మసిస్టు చేతనే పని చేయించుకోవడం వారి శ్రమకు సరైన గుర్తింపునివ్వకపోవడమే అవుతుంది.

ఫార్మసిస్టులకు గత 35సంవత్సరాలుగా ప్రతీ పి.ఆర్.సిలో కూడా వేతనాలు తగ్గుతూ వస్తున్నవి. ఫార్మసిస్టు బ్రాంచ్ వన్ మెడికల్ పరిధిలోకి వస్తారు. కానీ ప్రభుత్వాలు పారామెడికల్ కింద చూస్తున్నాయి. ఫార్మసిస్టులకు రాష్ట్రస్థాయిలో సపరేటు డైరెక్టర్ ఏర్పాటు చేయాలి. ఇన్ సర్వీసు ఫార్మసిస్టులకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్, డ్రగ్ అనలిస్ట్, డైటీషియన్ పోస్టులలో 30శాతం కోటా కేటాయించాలి. ఆర్‌బిఎస్‌కే, 104, యూ పిహెచ్‌సి, ఎన్‌హెచ్ఎం, ఇతర అన్ని స్కీమ్‌లు, ఇతర ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్న ఫార్మసిస్టులు అందరికీ సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనమివ్వాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఫార్మసిస్టులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలి. ప్రతి జిల్లా కార్యాలయంలో ఫార్మసీ సూపర్‌వైజర్ పోస్ట్, ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. అన్ని బస్తీ, పల్లె దవాఖానాలలో ఫార్మసిస్టులను నియమించి ఆరోగ్య భారతానికి పాలకులు కృషి చేయాలి.

నేడు "ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం"

- బత్తిని సుదర్శన్ గౌడ్, 9849086033

శ్రీలంకలో కమ్యూనిస్టు ప్రభుత్వం - ముందున్న సవాళ్లు!



ఎం కోటేశ్వరరావు
8331013288

శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనుర కుమార దిశన్నాయకే సోమవారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. 1948లో బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన లంకలో ఒక కమ్యూనిస్టు పాలనాబాధ్యతలు చేపట్టడం చరిత్రలో మరో అధ్యాయ ప్రారంభం. ఐదేండ్ల క్రితం నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) అభ్యర్థిగా కేవలం 3.16శాతం ఓట్లు తెచ్చుకున్న వామపక్ష నేత 42.3శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో నిలవటం, రెండవ ప్రాధాన్యతా ఓట్లలెక్కింపులో 55.89శాతం ఓట్లతో విజయం సాధించటం చిన్న విషయమేమీ కాదు. సోవియట్ యూనియన్, తూర్పు ఐరోపా సోషలిస్టు రాజ్యాల పతనం తరువాత ప్రపంచంలో కమ్యూనిస్టులకు ఎదురుగాలి వీచిందన్నది వాస్తవం. కమ్యూనిస్టులపై ప్రచ్ఛన్న యుద్ధంలో విజేతలం తామే అని ప్రకటించుకున్న వారి కలలు కల్లలే అని తరువాత జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. వాటిలో తాజాగా శ్రీలంక చరిత్రకెక్కింది. అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు పేర్లు మార్చుకున్నాయి, కొన్ని చోట్ల దుకాణాలను మూసివేసి వేరే పార్టీల్లో చేరిపోయారు. వీటన్నింటిని చూసి అనేక మంది ఇంకేముంది కమ్యూనిస్టులు, వామపక్ష శక్తులపని అయిపోయింది, తిరిగి కోలుకునే అవకాశం లేదంటూ నిస్తేజంగా ఉన్న వారిని శ్రీలంకలో అరుణోదయం మేల్కొలిపింది.

తాజా ఎన్నికలలో ఎన్‌పిపి అభ్యర్థి తొలిరౌండ్‌లో 42.3శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ ఎస్ఎల్‌బి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76శాతం, ప్రస్తుత అధ్యక్షుడు రానిల్ విక్రమ సింఘే 17.27శాతం ఓట్లతో మూడవ స్థానంలో ఉన్నారు. మిగిలిన ఓట్లను 35 మంది ఇతర అభ్యర్థులు తెచ్చుకున్నారు. అక్కడి విధానం ప్రకారం ప్రతి ఓటరూ ముగ్గురికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయవచ్చు. సగానికిపైగా ఓట్లు తెచ్చుకున్నవారినే విజేతగా ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో మొదటి ఇద్దరిని మినహాయించి మిగిలిన వారిని పోటీ నుంచి తొలగిస్తారు. వారికి వచ్చిన ఓట్లలో రెండవ ప్రాధాన్యతా ఓట్లు ఎవరికి వేశారో వారికి కలిపి 50శాతంపైగా తెచ్చుకున్నవారిని విజేతగా నిర్ధారిస్తారు. ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం రావటంతో ఎన్నికైనట్లు ప్రకటించారు. శ్రీలంక నూతన రాజ్యాంగం ప్రకారం 1982 తరువాత జరిగిన ఎన్నికలన్నింటిలో గెలిచిన వారందరూ మొదటి రౌండులోనే గెలిచారు. తొలిసారిగా ఈ దఫా రెండవ ప్రాధాన్యత ఓటును పరిగణనలోకి తీసుకొని విజేతను నిర్ణయించారు.

ప్రపంచం నిరంతరం మారుతూ ఉంటున్నపుడు ప్రతిదీ మార్పుకు గురవుతుందన్నది నమ్మకం కాదు, ఒక శాస్త్రీయ భౌతిక వాస్తవం. ఎక్కడైతే కమ్యూనిజం విఫలమైందని విజయగీతాలాపన చేశారో అదే అమెరికాలో, ఇతర అలాంటి దేశాల్లో ఇప్పుడు పెట్టుబడిదారీ విధానం విఫలమైందని వినిపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయంగా సోషలిజం గురించి ఆసక్తి వ్యక్తమౌతున్నది. కమ్యూనిజం అంటేనే ఏదో జబ్బు మాదిరిగా చూసిన అమెరికాలో ఇప్పుడు కోట్లాది మంది యువత 'మేం సోషలిస్టులం' అని సగర్వంగా చెప్పుకొనే పరిస్థితి ఉంది. అనేక భావజాలాలు కలిగిన వారందరికీ అవకాశం ఇచ్చిన జనం తగిన సమయం వచ్చినపుడు వామపక్ష శక్తులకు మాత్రం ఎందుకివ్వరు? అంటూ అనేక మంది తగిలిన ఎదురుదెబ్బలను తట్టుకొని అరుణపతాకను అలాగే సమున్నతంగా ఎగరేస్తూ అచంచెల విశ్వాసంతో అనేక మంది ఉన్నారు. అలాంటి వామపక్ష శక్తులు లంకలో జన సమ్మతిని పొందాయి. అనేక రకాలుగా విష ప్రచారం చేస్తున్నప్పటికీ లాటిన్ అమెరికా దేశాల్లో అనేక చోట్ల వామపక్ష శక్తుల మీద జనం విశ్వాసం ఉంచారు. దక్షిణాఫ్రికా అధికార కూటమిలో కమ్యూనిస్టులు ఒక ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. నేపాల్‌లో తిరుగులేని శక్తిగా వామపక్షాల ఉన్నాయి. ఇప్పుడు వాటి సరసన శ్రీలంక చేరింది. దాని గురించి



ఇరుగుపొరుగు దేశాలన్నింటా ముఖ్యంగా మనదేశంలో దీని గురించి చర్చ జరగటం అనివార్యం.

తప్పుడు విధానాలు అనుసరించి శ్రీలంకను దివాలా తీయించిన పాలకులను రెండేండ్ల క్రితం లంకేయులు తరిమికొట్టారు. ఆ పరిణామాల గురించి ఎంతో చర్చ జరిగింది. అలాంటి చోట కమ్యూనిస్టులను ఎలా ఎన్నుకున్నారబ్బా అని అదేమాదిరి జనం ఇప్పుడు ఆలోచిస్తారు. అలాంటి మధనం మనదేశంతో సహా ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రతిదేశ పాలకుల్లో వణుకు పుట్టించటం అనివార్యం. మార్క్సిజం-లెనినిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం. దాన్ని అన్ని చోట్లా రూళ్ల కర్రలా ఒకే మాదిరి వర్తింపచేయాలని చూసిన కొన్ని పార్టీలకు ఎదురుదెబ్బలు తగిలాయి. ప్రతిదేశ విప్లవం తనదైన పద్ధతిలో ఉంటుంది తప్ప ఏదో ఒకనమూనాలో జరగదు. చైనా మార్గంలోనో రష్యా మాదిరో వస్తుందని భావించిన వారు దుందుడుకు, మితవాద చర్యలకు పాల్పడటంతో అనేక చోట్ల ఉద్యమం దెబ్బతిన్నది. అలాంటి దేశాలలో శ్రీలంక ఒకటి. యూనిఫాం అంటే ఏకరూపం ఉండాలి తప్ప అందరికీ ఒకే కొలతలని కాదు. అలాగే మార్క్సిస్టు శాస్త్రీయ సిద్ధాంతాన్ని కమ్యూనిస్టు పార్టీలు తమ దేశాలు, పరిస్థితులకు అన్వయించు కోవాల్సి ఉంది. ఆ అవగాహనపై వచ్చిన తేడాలే పలు కమ్యూ నిస్టు, వామపక్ష పార్టీల ఏర్పాటుకు దారితీశాయి. అలాంటిదే శ్రీలంకలో జనతా విముక్తి పెరుమన(సంఘటన). దానితో పాటు మరో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజాసంఘాలు కలసి నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) పేరుతో ఒక కూటమిగా పోటీ చేశాయి.

ఏడున్నర దశాబ్దాలుగా వివిధ పార్టీలను చూసిన జనం వాటి మీద విశ్వాసం కోల్పోయి వామపక్ష అభ్యర్థికి ఓట్లు వేశారు. గతంలో తుపాకి చేతపట్టి విప్లవాన్ని తీసుకువచ్చేందుకు రెండుసార్లు జనతా విముక్తి పెరుమున విఫలయత్నం చేసింది. ఇప్పుడు బాలట్‌ద్వారా అధికారాన్ని పొందింది. తాజా విజయం దాని చరిత్రలో ఒక ప్రధాన మలుపు. శ్రీలంకలో కమ్యూనిస్టు ఉద్యమ తీరుతెన్నులను క్లుప్తంగా చెప్పాలంటే.. బ్రిటీష్ పాలనా కాలంలో 1935లో తొలి వామపక్ష లంక సమ సమాజ పార్టీ(ఎల్ఎస్ఎస్‌పి) ఏర్పడింది. 1943లో దీని నుంచి విడివడిన వారు శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ(సిపిఎస్ఎల్)గా ఏర్పడ్డారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన సైద్ధాంతిక సమస్యల కారణంగా 1960దశకంలో సోవియట్, చైనా మార్గాలను అనుసరించే పార్టీలుగా విడిపోయాయి. సోవియట్‌ను అనుసరించే పార్టీ, ఎల్ఎస్ఎస్‌పి రెండూ 1964లో సిరిమావో బండారు నాయకే మంత్రివర్గంలో చేరాయి. తరువాత వాటి బలం క్రమంగా క్షీణించింది.చైనా మార్గాన్ని అనుసరిస్తున్నట్లు చెప్పుకున్న పార్టీలో తరువాత సైద్ధాంతిక విభేదాలు తలెత్తటంతో కొంత మంది కొత్త పార్టీ ఏర్పాటుకు పూనుకున్నారు. ఆక్రమంలో ఉద్భవించిందే జనతా విముక్తి పెరుమన(జెవిపి). అది పార్టీ రూపం సంతరించుకోక ముందే (మన దేశంలో నక్సల్స్ మాదిరి) విద్యార్థులు, కార్మికులు, ఇతర తరగతుల్లో పనిచేయటం ప్రారంభించింది. 1970 మే నెలలో లంక ఫ్రీడమ్ పార్టీ అధికారంలోకి వచ్చింది, దానిలో కమ్యూనిస్టు పార్టీ భాగస్వామిగా ఉంది. అదే నెల 12న తరువాత కాలంలో జెవిపి నేతగా ఎన్నికైన రోహన్ విజెవీర అరెస్టయ్యాడు. వీరి కార్యకలాపాలను నాటి ప్రభుత్వం చేగువేరా ఉద్యమంగా వర్ణించి అణచివేసేందుకు పూనుకుంది. జూలై 9న విజెవీర విడుదలయ్యాడు. ఆగస్టు పదిన కొలంబోలో నిర్వహించిన తొలి ప్రదర్శన సభలో జెవిపి ఏర్పాటును ప్రకటించారు.

6 మార్చి1971లో అధికారంలో ఉన్న పార్టీల కొందరు మద్దతుదారులు వియత్నాంలో అమెరికా జరుపుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికా రాయబార కార్యాలయం ముందు ప్రదర్శన నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రదర్శకులలో ఒకడు రాయబార కార్యాలయ ప్రాంగణంలోకి ఒక పెట్రోలు బాంబు విసిరాడు. వెంటనే దేశంలో అత్యవసర పరిస్థితి విధించారు. ఈ ఉదంతం వెనుక జెవిపి ఉందంటూ ఆ పార్టీ నేత విజెవీరను పదమూడో తేదీన అరెస్టు చేశారు. తరువాత మరో ఐదువందల మందిని అరెస్టు చేసి వివిధ జైళ్లలో నిర్బంధించారు. ఏప్రిల్ ఒకటవ తేదీన జెవిపి నాయకత్వం సమావేశమై ఆత్మరక్షణ కోసం ఆయుధాలు పట్టాలని నిర్ణయించింది. ఏప్రిల్ ఐదున దాదాపు వంద పోలీస్‌స్టేషన్ల మీద దాడులు చేసింది. అయితే ఒక నెలలోనే ప్రభుత్వం తిరుగుబాటును అణచివేసింది. దాదాపు పదివేల మంది జెవిపి సభ్యులు, మద్దతుదార్లను చంపివేసినట్లు తేలింది. మరో ఇరవైవేల మందిని అరెస్టు చేసింది. అణచివేత చర్యలకు 14దేశాలు మద్దతు తెలిపాయని, భారత్ తన వైమానికదళ పైలట్లు, మిగ్ విమానాలను పంపినట్లు జెవిపి ప్రకటించింది. నిషేధాన్ని ఎత్తివేసిన తరువాత 1976లో చట్టబద్ధ రాజకీయ పార్టీగా బహిరంగ కార్యకలాపాలను ప్రారంభించింది.1978లో తొలి జాతీయ మహాసభ నిర్వహించింది.తరువాత ఎన్నికల్లో పాల్గొన్నది.1987లో శ్రీలంక-భారత్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని జెవిపి వ్యతిరేకించింది.లంక సార్వభౌమత్వాన్ని రక్షించాలంటూ మరోసారి పెద్ద ఎత్తున సాయుధ పోరాటానికి దిగింది.ఈ పోరులో దాదాపు 60వేల మంది మరణించారు. జెవిపి కేంద్ర నాయకత్వంలో ఒకరు తప్ప మిగతావారందరినీ అరెస్టు లేదా చంపివేయటమో జరిగింది. తప్పించుకున్న పొలిట్‌బ్యూరో సభ్యుడు అమరసింఘ విదేశాల్లో తలదాచుకొని రహస్యంగా పార్టీ నిర్మాణానికి కృషి చేశాడు. మరోసారి చట్టబద్ధ పార్టీగా ముందుకు వచ్చి 1994 ఎన్నికల్లో పోటీచేసింది. మరుసటి ఏడాది మహాసభ జరిపి కొత్త కేంద్ర కమిటీని ఎన్నుకుంది.2004లో కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా చేరింది.కొంతకాలం తరువాత బయటకు వచ్చింది.1968లో జన్మించిన అనుర కుమార దిశన్నాయకే విద్యార్థి దశలోనే జెవిపి కార్యకలాపాల్లో పాల్గొన్నారు. 1987 తిరుగుబాటు సమయంలో విశ్వవిద్యాలయ విద్యార్థిగా ఉన్నారు. తరువాత 1995లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాడు.2000 సంవత్సరం నుంచి ఎంపీగా కొనసాగుతున్నారు. 2004లో చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేశారు. ఉగ్రవాద సంస్థ ఎల్‌టిటిఇని వ్యతిరేకించిన కారణంగా కొంత మంది జెవిపిని తమిళ వ్యతిరేక పార్టీగా, సింహళజాతీయవాద పార్టీగా ఆరోపిస్తారు.

అధ్యక్షపదవిలో కొలువు దీరిన వామపక్ష కూటమి పార్లమెంటులో కూడా ఆధిక్యతను సంపాదించాల్సి ఉంది. లాటిన్ అమెరికాలో అధికారానికి వచ్చిన వామపక్షాలు అధ్యక్ష, ప్రధాని పదవులు పొందుతున్నప్పటికీ పార్లమెంట్లలో మెజారిటీ తెచ్చుకోలేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. అంతకు ముందున్న వ్యవస్థపునాదుల మీదనే అవి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. అయితే వాటికి ఉన్న పరిమితుల కారణంగా కొన్ని చోట్ల ఎన్నికల్లో ఎదురుదెబ్బలు కూడా తగిలాయి. వాటి నుంచి లంక వామపక్ష ఎన్‌పిపి తగిన పాఠాలు తీసుకోవాలి.2022లో అధికారానికి వచ్చిన ప్రభుత్వం ఐఎంఎఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థల షరతులన్నింటికీ తలవూపి రుణాలు తీసుకుంది. దాని వలన పౌరసంక్షేమానికి నిధుల కోత ఒకటైతే భారాలు మరొకటి. ఐఎంఎఫ్ ఒప్పందాల నుంచి తక్షణమే వైదొలిగితే మరోసారి లంక చెల్లింపులతో పాటు ఇతర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటుంది. దాని షరతుల నుంచి ఉపశమనం కలిగించకపోతే జనంలో అసంతృప్తి తలెత్తటం అనివార్యం. ఈ పరిస్థితిని వామపక్ష ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందనేది ఆసక్తికరంగా మారింది. మనదేశంలో బీజేపీ రెండు సీట్ల నుంచి మూడువందలకు పైగా సీట్లతో అధికారం పొందామని గర్వంగా, ఘనతగా చెప్పుకుంటున్నది. దానికి ఆ పార్టీకి మూడు దశాబ్దాలు పట్టింది, జెవిపి ఐదేండ్లలోనే అలాంటి అధికారాన్ని పొందింది. రాజకీయాల్లో బండ్లు ఓడలు, ఓడలు బండ్లవుతాయి.సింహళ హృదయ సామ్రాట్టులుగా పేరు తెచ్చుకున్న రాజపక్సే సోదరులు 2019 ఎన్నికల్లో 52.25శాతం ఓట్లు తెచ్చుకున్నారు. వారిని 2022లో జనం ఇండ్ల నుంచి తరిమికొట్టారు. తాజా ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఓట్లు కేవలం 2.57శాతమే. అందువలన జనానికి దూరమైతే ఎవరికైనా ఇదే గతి అని లంక జనాలు చెప్పారు. మన దేశంలోని పార్టీలు దీన్ని గుణపాఠంగా తీసుకుంటాయా? ■

> తప్పుడు విధానాలు అనుసరించి శ్రీలంకను దివాలా తీయించిన పాలకులను రెండేండ్ల క్రితం లంకేయులు తరిమికొట్టారు. ఆ పరిణామాల గురించి ఎంతో చర్చ జరిగింది. అలాంటి చోట కమ్యూనిస్టులను ఎలా ఎన్నుకున్నారబ్బా అని అదేమాదిరి జనం ఇప్పుడు ఆలోచిస్తారు. అలాంటి మధనం మనదేశంతో సహా ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రతిదేశ పాలకుల్లో వణుకు పుట్టించటం అనివార్యం. మార్క్సిజం-లెనినిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం. దాన్ని అన్ని చోట్లా రూళ్ల కర్రలా ఒకే మాదిరి వర్తింపచేయా లని చూసిన కొన్ని పార్టీలకు ఎదురుదెబ్బలు తగిలాయి. ప్రతిదేశ విప్లవం తనదైన పద్ధతిలో ఉంటుంది తప్ప ఏదో ఒకనమూనాలో జరగదు. చైనా మార్గంలోనో రష్యా మాదిరో వస్తుందని భావించిన వారు దుందుడుకు, మితవాద చర్యలకు పాల్పడటంతో అనేక చోట్ల ఉద్యమం దెబ్బతిన్నది. అలాంటి దేశాలలో శ్రీలంక ఒకటి.

> మనదేశంలో బీజేపీ రెండు సీట్ల నుంచి మూడువందలకు పైగా సీట్లతో అధికారం పొందామని గర్వంగా, ఘనతగా చెప్పుకుంటున్నది. దానికి ఆ పార్టీకి మూడు దశాబ్దాలు పట్టింది, జెవిపి ఐదేండ్లలోనే అలాంటి అధికారాన్ని పొందింది. రాజకీయాల్లో బండ్లు ఓడలు, ఓడలు బండ్లవుతాయి.సింహళ హృదయ సామ్రాట్టులుగా పేరు తెచ్చుకున్న రాజపక్సే సోదరులు 2019 ఎన్నికల్లో 52.25శాతం ఓట్లు తెచ్చుకున్నారు. వారిని 2022లో జనం ఇండ్ల నుంచి తరిమికొట్టారు. తాజా ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఓట్లు కేవలం 2.57శాతమే. అందువలన జనానికి దూరమైతే ఎవరికైనా ఇదే గతి అని లంక జనాలు చెప్పారు. మన దేశంలోని పార్టీలు దీన్ని గుణపాఠంగా తీసుకుంటాయా?

భావితరానికి ఆదర్శం...ఏచూరి జీవితం



ఎస్.పుణ్యవతి

ఎమర్జెన్సీ ఎత్తివేశాక 1977లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా విధానంపై ఒక జాతీయ సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఆ సదస్సుకి మన రాష్ట్రం నుండి అనేకమంది విద్యార్థులతో పాటు నేను కూడా హాజరయ్యాను. అప్పుడే కామ్రేడ్ సీతారాంని చూశాను. ముఖ పరిచయం మాత్రమే. అప్పటికే జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో వామపక్ష విద్యార్థి ఉద్యమం, ఎస్ఎఫ్ఐ బలంగా ఉన్నాయి. ప్రకాశ్ కరత్, సీతారాం ఏచూరి, సోహైల్ హష్మి (సఫ్దర్ హష్మీ సోదరుడు) వంటి కేంద్ర నాయకులతో పాటు ఎంతోమంది జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు ఈ సదస్సు నిర్వహణలో ప్రధాన పాత్ర తీసుకున్నారు. ఇంద్రాణి మజుందార్, అశోక్ లతా జైన్, శక్తి కాక్ వంటి నేతలను నేను అప్పుడే కలుసుకున్నాను. ఆ తరువాత కాలంలో కాసీతారాం ఏచూరి ఇంద్రాణి మజుందార్‌లు, మనందరికీ పరిచితమైన ప్రబీర్ పురకాయస్థ, అశోక్ లతా జైన్‌లు భార్యాభర్తలు కావడం, ఉద్యమంలో కొనసాగటం యాధృచ్ఛికం కాదు ఆ కాలంలో విద్యార్థి ఉద్యమంతో మమేకమైన అనేక మంది ఆ తదనంతర కాలంలో అభ్యుదయ భావాల ప్రచారం లో వారి మేధా శక్తిని ఉపయోగించారు. మూఢ నమ్మకాలతో కూరుకు పోతున్న దశలో దేశాన్ని శాస్త్రీయ భావాల వైపు నడిపించడంలో గాని, ప్రభు త్వం ప్రజల పక్షాన నిలబడే విధాన నిర్ణయాలు చేయడంలో గాని అప్పటి విద్యార్థి ఉద్యమంలో పని చేసిన మేధావుల పాత్ర అమోఘం. సీతారాం, ప్రకాశ్ కరత్ వంటి నేతలు కొంతమంది ప్రత్యక్షంగా పలు ఉద్యమాల నిర్వహణలో ఉన్నారు.



పాట్నాలో 1979లో జరిగిన ఎస్ఎఫ్ఐ మహాసభకు నేను, రమాదేవి ప్రతినిధులుగా హాజరయ్యాం. విద్యార్థినుల సమస్యలపై ఆ మహాసభలోనే తీర్మానం పెట్టారు. ఆ తీర్మానాన్ని అచ్చువేసి మన రాష్ట్రంలో అనేక విద్యాసంస్థల్లో పంచాం. ఆ తీర్మానం ఒక దిక్సూచి. ఆడపిల్లల సమస్యల్ని ముఖ్యంగా పేద కుటుంబాల నుంచి వచ్చిన ఆడపిల్లలు ఎట్లా విద్యకు దూరమవు తున్నారో ప్రభుత్వాలు ఏం చేయాలో చెప్పింది. ఈ తీర్మానం అనేక కోణాల్లో స్త్రీల అణిచివేత సమస్యను ఎత్తి చూపించింది. ఇది 46 ఏండ్ల కిందట విద్యార్థి ఉద్యమానికి ఉన్న దూరదృష్టికి నిదర్శనం. విద్యార్థులుగా ఉన్న అప్పటి నాయకుల ఉన్నతమైన ఆలోచనలకు ఇది నిదర్శనం. ఇందులో సీతారాం పాత్ర, ఇంద్రాణి మజుందార్, అశోక్ లతా జైన్ వంటి వారి పాత్ర నేను ప్రత్యక్షంగా చూశాను.సీతారాం వామపక్ష తాత్విక చింతనకు మూలం ఆయన కుటుంబంలో కూడా ఉన్నదనుకుంటాను. బయట సాగుతున్న ఉద్యమాల ప్రభావం ఒకటైతే, కుటుంబ తాత్విక ఆలోచనలు కూడా వ్యక్తిని ప్రభావితం చేస్తాయేమో అనిపిస్తుంది. సీతారాం అమ్మమ్మ కంద పాపాయమ్మ. ఆమె తెలుగు వారందరికీ చిరపరిచిత మైన దుర్గాబాయి దేశ్‌ముఖ్ సహచరి. దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మద్రాసులోనూ, హైదరాబాద్‌లోనూ, అట్లాగే ఢిల్లీలోని ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ నిర్మాణంలోనూ ఆమెది ప్రధాన పాత్ర. అప్పట్లో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. సీతారాం తల్లి కల్పకం కూడా చిన్న వయసులో దేశ స్వాతంత్ర్యం కోసం బాల సంఘాల్లో పనిచేశారు. ఢిల్లీకి మకాం మార్చిన తర్వాత ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీని అభివృద్ధి చేయడంలో ప్రధానమైన పాత్ర తీసుకున్నారు. ఆ విధంగా వ్యక్తి స్వార్థం కోసం లేదా కులపరమైన, మతపరమైన మూర్ఖత్వంలో మునిగిపోవడం కాకుండా దేశం కోసం, దేశాన్ని అభ్యుదయంగా నడపడం కోసం ఆయన ఆలోచనలు మళ్లించటానికి అమ్మ అమ్మమ్మల పరోక్ష ప్రేరణ కూడా ఉపయోగపడిందేమో!

కొంతమంది సీతారాం గురించి, ఆయన ఆస్తుల గురించి రోత పుట్టే రాతలు, మాటలు మాట్లాడుతున్నారు. కానీ ఆయన జీవితం ఎంతమందికి తెలుసు? సీతారాం దీర్ఘకాలం విఠల్ భారు పటేల్ హౌస్‌లోని సింగిల్ బెడ్ రూమ్ క్వార్టర్‌లో ఉన్నారు. భార్యాభర్తలు ఇద్దరు ఉద్యమంలో మునిగి వున్నప్పుడు పిల్లల పరిస్థితి ఎంత మందికి అర్థమవుతుంది? ఇంద్రాణి ఉదయం వెళ్లి ఏ సాయంత్రానికో వస్తే ఆవురావురుమంటూ ఉండే పిల్లల ఆలనా పాలన చూసేది ఎవరనేది సమస్య. ఆ క్వార్టర్స్‌లోనే పోస్టల్ యూనియన్ నాయకులు కామ్రేడ్ ఆదినారాయణ కుటుంబం ఉండేది. ఆ ఇంటి పక్కనే పిల్లలందరికీ ఒక చిన్న క్రెచ్ ఏర్పాటు చేశారు. పిల్లల్ని క్రెచ్‌లో వదిలి వెళ్ళేవాళ్ళు. అప్పుడప్పుడు ఆదినారాయణ గారి ఇంటికెళ్లి 'అమ్మమ్మా ఆకలేస్తోంది..' అని కరోనా కాలంలో చనిపోయిన సీతారాం కొడుకు ఆశిష్ అడిగేవాడట. పిల్లల ఆలనా పాలనా, అచ్చట ముచ్చట, ఆరోగ్యాలు ఎవరూ సంపాదించి పెట్టలేరు. ఇంకో విధంగా మాట్లాడే వాళ్ళు కూడా ఉన్నారు. సీతారాం రాజకీయాల్లోకి రాకుండా ఉండి ఉన్నట్టయితే బహుశా ప్రపంచ బ్యాంకు అధిపతి అయ్యేవాడేమో అని. కానీ ఈ దేశప్రజలు, ముఖ్యంగా యువత అర్థం చేసుకోవాల్సింది ఒక్కటే. 'ఒక్కరోజైనా, ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బతుకు నేస్తమా. ఆ బతుకు విలువ తెలుస్తుంది మిత్రమా' అని. ఆ బతుకు విలువ తెలిసిన, తెలిపిన కమ్యూనిస్టు, మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి. అదే ప్రజలకు యువతరానికి, భావితరానికి ఆదర్శం. దోపిడీ వర్గాలకు ఊడిగం చేయటమా? దేశ ప్రజలకు సేవ చేయడమా? ఏది మన దారి? సీతారాం జీవితం నుండి నేర్చుకోవాల్సిన పాఠం ఇది. ■

> సీతారాం దీర్ఘకాలం విఠల్ భారు పటేల్ హౌస్‌లోని సింగిల్ బెడ్ రూమ్ క్వార్టర్‌లో ఉన్నారు. భార్యాభర్తలు ఇద్దరు ఉద్యమంలో మునిగి వున్నప్పుడు పిల్లల పరిస్థితి ఎంత మందికి అర్థమవుతుంది? ఇంద్రాణి ఉదయం వెళ్లి ఏ సాయంత్రానికో వస్తే ఆవురావురుమంటూ ఉండే పిల్లల ఆలనా పాలన చూసేది ఎవరనేది సమస్య. ఆ క్వార్టర్స్‌లోనే పోస్టల్ యూనియన్ నాయకులు కామ్రేడ్ ఆదినారాయణ కుటుంబం ఉండేది. ఆ ఇంటి పక్కనే పిల్లలందరికీ ఒక చిన్న క్రెచ్ ఏర్పాటు చేశారు. పిల్లల్ని క్రెచ్‌లో వదిలి వెళ్ళేవాళ్ళు. అప్పుడప్పుడు ఆదినారాయణ గారి ఇంటికెళ్లి 'అమ్మమ్మా ఆకలేస్తోంది..' అని కరోనా కాలంలో చనిపోయిన సీతారాం కొడుకు ఆశిష్ అడిగేవాడట. పిల్లల ఆలనా పాలనా, అచ్చట ముచ్చట, ఆరోగ్యాలు ఎవరూ సంపాదించి పెట్టలేరు.

సుస్థిర అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా ఉంటున్నాయని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో జరుగుతున్న 10వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో "సుస్థిరమైన అభివృద్ధిలో శాసన వ్యవస్థల పాత్ర" అనే అంశంపై మాట్లాడారు. పేదరికం, అసమానత్వం, వాతావరణ మార్పులపై 2015లో ఐక్యరాజ్య సమితి రూపొందించిన నియమాలు పార్లమెంట్‌తో పాటు రాష్ట్రాల శాసన వ్యవస్థలకు మార్గదర్శకాలుగా ఉన్నాయని అన్నారు. సుస్థిరమైన అభివృద్ధి కోసం తెలంగాణ శాసనసభ రూపొందించిన చట్టాలు జాతీయ, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉన్నాయని గుర్తు చేశారు. విద్య, ఆరోగ్యం, సమానత్వం, పరిశుభ్రమైన త్రాగునీరు, వంటి రంగాల్లో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో ఉండడానికి దోహదం చేశాయని వివరించారు. రాష్ట్రంలో డిసెంబర్ 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. 2030 సంవత్సరానికి దేశ సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో చట్టసభలు నిర్మాణాత్మకమై, క్రియాశీల పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటి చైర్మెన్ బండ ప్రకాష్, లేజిస్లేటివ్ సెక్రెటరీ డా.వి నరసింహా చార్యులు, జాయింట్ సెక్రెటరీ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయండి :

నితిన్ గడ్కరీకి స్పీకర్ వినతి

వికారాబాద్ నియోజకవర్గంలోని మూడు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే మరో ఏడు రోడ్లకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ స్కీం కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. గడ్కరీని కలిసిన వారిలో చేవెళ్ల, చెన్నూర్ ఎంపీలు కొండా విశ్వేశ్వరరెడ్డి, గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీరాల బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ -01009), చీరాల
బాపట్ల జిల్లా, పిన్ కోడ్ : 523155

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు దిగువ వారికి

ఫ్యాక్టరీ/షాప్ చిరునామా : మెస్సర్స్ రామతీర్థం ఎంటర్‌ప్రైజస్, అర్.ఎస్.నెం. 25/3, 25/4, అక్కాయపాలెం మెయిన్ రోడ్, ఒంగోలు హైవే, చీరాల, బాపట్ల జిల్లా, పిన్‌కోడ్ : 523165.
మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నల్లబోలు రమేష్, తండ్రి : బుచ్చయ్య
పార్ట్‌నర్ : శ్రీమతి కారుమంచి నాగేంద్రమ్మ, కేరాఫ్ : వెంకటేశ్వర్లు
పార్ట్‌నర్ : శ్రీ నాగనబోయిన తేజ, తండ్రి : సాంబశివరావు
పార్ట్‌నర్ : శ్రీమతి గుత్తికొండ స్వర్ణ, తండ్రి : గుత్తికొండ శివన్నారాయణ, భర్త : బొప్పన అజయ్, ప్రాతినిధ్యం వహిస్తున్న జి.పి.ఎ.ఏజెంట్ గుత్తికొండ శివన్నారాయణ, తండ్రి : గోపాలరావు.
రిజిష్టర్డు కార్యాలయం చిరునామా : మెస్సర్స్ రామతీర్థం ఎంటర్‌ప్రైజస్, డి.నెం.9-710/2, రజక కాలనీ, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, పిన్‌కోడ్-522616.
మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నల్లబోలు రమేష్, తండ్రి : బుచ్చయ్య
పార్ట్‌నర్ : శ్రీమతి కారుమంచి నాగేంద్రమ్మ, కేరాఫ్ : వెంకటేశ్వర్లు
పార్ట్‌నర్ : శ్రీ నాగనబోయిన తేజ, తండ్రి : సాంబశివరావు
పార్ట్‌నర్ : శ్రీమతి గుత్తికొండ స్వర్ణ, తండ్రి : గుత్తికొండ శివన్నారాయణ, భర్త : బొప్పన అజయ్, ప్రాతినిధ్యం వహిస్తున్న జి.పి.ఎ.ఏజెంట్ గుత్తికొండ శివన్నారాయణ, తండ్రి : గోపాలరావు.
ఋణగ్రహీతలు/హామీదారుల చిరునామాలు : 1) శ్రీ నల్లబోలు రమేష్, తండ్రి : బుచ్చయ్య
మేనేజింగ్ పార్ట్‌నర్ : మెస్సర్స్ రామతీర్థం ఎంటర్‌ప్రైజస్, డి.నెం.5-59, పసుమర్రు (గ్రామం), చిలకలూరిపేట (మండలం), పడమర బజార్, పల్నాడు జిల్లా, పిన్‌కోడ్-522616.
2) శ్రీమతి కారుమంచి నాగేంద్రమ్మ, కేరాఫ్ : వెంకటేశ్వర్లు
పార్ట్‌నర్ : మెస్సర్స్ రామతీర్థం ఎంటర్‌ప్రైజస్, డి.నెం.5-59, పసుమర్రు (గ్రామం), చిలకలూరిపేట (మండలం), చెరువుకట్ట బజార్, పల్నాడు జిల్లా, పిన్‌కోడ్-522616.
3) శ్రీ నాగనబోయిన తేజ, తండ్రి : సాంబశివరావు
పార్ట్‌నర్ : మెస్సర్స్ రామతీర్థం ఎంటర్‌ప్రైజస్, డి.నెం.5-59, అచ్చంపేట, పెదపాలెం, పల్నాడు జిల్లా, పిన్‌కోడ్-522410.
4) శ్రీమతి గుత్తికొండ స్వర్ణ, తండ్రి : గుత్తికొండ శివన్నారాయణ, భర్త : బొప్పన అజయ్, ప్రాతినిధ్యం వహిస్తున్న జి.పి.ఎ.ఏజెంట్ గుత్తికొండ శివన్నారాయణ, తండ్రి : గోపాలరావు.
పార్ట్‌నర్ : మెస్సర్స్ రామతీర్థం ఎంటర్‌ప్రైజస్, డి.నెం.36-136/19, ప్లాట్ నెం.734, డిఫెన్స్ కాలనీ, భవన్స్ స్కూల్ దగ్గర, సైనిక్‌పురి పోస్టు, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, పిన్‌కోడ్-500094

మీరు ఈ దిగువ ఉదహరించిన అస్తులను తనఖా ఉంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **చీరాల బ్రాంచ్, చీరాల, బాపట్ల జిల్లా** నుండి **EB-MSME-TL ఖాతా నెం. 41926117004**, సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది.04.09.2024** నాటికి **రూ.4,12,70,480/- (అక్షరాల నాలుగు కోట్ల పన్నెండు లక్షల డెబ్బై వేల నాలుగు వందల ఎనభై రూపాయలు మాత్రమే)** సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలు బకాయి ఉన్నవి.

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1 : రిజిష్టర్డు అమ్మకపు దస్తావేజు నెం.2633/2020, తేది.29.07.2020, రిజిష్టర్డు ఎస్.ఆర్.ఓ., చీరాల వారి ప్రకారం పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల సబ్-జిల్లా, వేటపాలెం మండలం, అక్కయపాలెం గ్రామ పంచాయితీ, కొత్తపేట గ్రామం, సమీప డి.నెం.4-4-2, అసెస్‌మెంట్ నెం.1505, సర్వే నెం.25/3 లో ఎకరా.0-31 సెంట్లు మరియు సర్వే నెం. 25/4 లో ఎకరా.0-60 సెంట్లు, మొత్తము ఎకరా.0.91 సెంట్లలో 294.19 చ॥గ॥లు లేదా 245.94 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందుగల "రామతీర్థం ఎంటర్‌ప్రైజస్" అను పేరుతో పిలువబడే ఏసిసి షీట్ రూఫ్‌డ్ షెడ్ యావత్తు అస్తి **శ్రీ నల్లబోలు రమేష్, తండ్రి : బుచ్చయ్య** గారికి చెందినది.
హద్దులు : తూర్పు : నల్లబోలు శ్రీలత్ గారి స్థలం-50-06 అ॥లు, **దక్షిణం** : పులి పాండయ్య గారి స్థలం-52-06 అ॥లు, **పడమర** : పాలేటి గోపి గారి స్థలం-50-03 అ॥లు, **ఉత్తరం**: 18 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-52-08 అ॥లు.

పైన తెలిపిన హద్దులలో ఎకరా.0.91 సెంట్లలో 294.19 చ॥గ॥లు లేదా 245.94 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందుగల "రామతీర్థం ఎంటర్‌ప్రైజస్" అను పేరుతో పిలువబడే డి.నెం.4-4-2తో గల ఏసిసి షీట్ రూఫ్‌డ్ షెడ్.

ఐటమ్ నెం.2 : రిజిష్టర్డు అమ్మకపు దస్తావేజు నెం.6982/1993, తేది.22.11.1993, రిజిష్టర్డు ఎస్.ఆర్.ఓ., విజయవాడ వారి ప్రకారం కృష్ణా జిల్లా, విజయవాడ సబ్ జిల్లా, ప్రస్తుతం పటమట సబ్ జిల్లా, కానూరూ గ్రామ పంచాయితీ బోర్డ్ ఏరియా, కానూరు గ్రామం, సర్వే నెం.66/4 లో ఎకరా.0.47 సెంట్లు లేదా 2274.59 చ॥గ॥లు లేదా 1901.84 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు అస్తి **శ్రీమతి గుత్తికొండ స్వర్ణ, తండ్రి : గుత్తికొండ శివన్నారాయణ, భర్త : బొప్పన అజయ్, ప్రాతినిధ్యం వహిస్తున్న జి.పి.ఎ.ఏజెంట్ గుత్తికొండ శివన్నారాయణ, తండ్రి : గోపాలరావు** గారికి చెందినది.
హద్దులు : తూర్పు : త్రిపురమల్లు అన్నపూర్ణమ్మ గారి ఆస్తి, **దక్షిణం** : పొట్లూరి గాంధీ మొ॥వారి ఆస్తి, **పడమర** : ముదిగొండ పిచ్చయ్య మొ॥వారి భూమి, **ఉత్తరం** : నైనవరావు సంపూర్ణమ్మ గారి భూమి

పైన తెలిపిన హద్దులలో సర్వే నెం.66/4 లో ఎకరా.0.47 సెంట్లలో 2274.59 చ॥గ॥లు లేదా 1901.84 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం మాత్రమే.

మీరు బ్యాంకునకు బాకీవున్న మొత్తమునకు పైన ఉదహరించిన మీకు చెందిన అస్తులను తనఖా పెట్టినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసును తే.05.09.2024** న బ్యాంకు మీకు జారీచేసినది. కాని మీకు పంపినట్టి నోటీసులు మీకు చేరక తిరిగి వెనుకకు వచ్చినది.

అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం **తేది.03.09.2024**న ఎన్.పి.ఎగా వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడలా ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులౌతారు.

ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

ప్రదేశం : చీరాల
తేది : 05.09.2024

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

COURT NOTICE BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-III,
5th FLOOR, CHANDRA VIHAR COMPLEX, TELANGANA, AT. HYDERABAD
E.A NO. 26 OF 2023
IN
C.C.No. 447 OF 2021

Between:
Mr. Akhilesh Washikar
....Petitioner/Complainant
AND
Mr.Farid Ahmed
.....Respondents/Opposite Parties

TO,
Mr. Farid Ahmed, The Proprietor Cosmic Cars R/o. 8-1-284/OU/241, O.U. Colony, Shaikpet, Hyderabad-500008, Telangana State.

Take notice that the above EA is filed by the Petitioner/ Complainant directing you to comply with order passed in C.C.No. 447 of 2021. The above EA is posted for your appearance on 17.10.2024 at 10.30 AM in the above Commission-III either in person(s) or through an Advocate, failing which the matter will be heard and decided in your absence.

(By Order Of The Hon'ble District Commission)
Akhilesh Washikar
H.No 2-2-1132/IIA, Flat No 102,
SriBalajiconstructions, Shivam Road,
Hyderabad - 500044, Cell : 9949700611
Date: 25/09/2024
Place: Hyderabad

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరీ కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబయి-400059
బ్రాంచ్ ఆఫీస్ : 2వ అంతస్తు యొక్క పార్ట్ ఎ, ఎంజిఆర్, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072.

ఏదైతే, క్రింది సంతకందారులు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తము తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలకుడిమాండ్ నోటీసులు జారీచేయ బడినవి.

ఋణగ్రహీత మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ప్రధానంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	వెంకటసుబ్బరాజు రుద్రరాజు (ఋణ గ్రహీత), రుద్రరాజు కృష్ణంరాజు (సహ-ఋణగ్రహీత), LHKKY00001401992.	ఆర్‌సిసి పైకప్పుతో పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.301, ఇంటి నెం. 5-301, కాసా ఎన్‌క్లేవ్ యొక్క మూడో అంతస్తులో, ప్లాట్ నెంబర్లు: 88 పార్ట్ (ఉత్తర భాగం), దక్షిణ భాగం 89/ఏ మరియు 89/బి పైన, సర్వే నెంబర్లు : 165 మరియు 166లో, 1000 చ. అడుగుల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో కలిపి), అవిభాజ్య భూమి వాటా 24 చ.గజాలతోపాటు, శ్రీ కృష్ణానగర్ వద్ద ఉన్నది, కిష్టారెడ్డిపేట గ్రామం, అమీన్‌పూర్ మండలం, హైదరాబాద్, తెలంగాణ-502000 (Ref.LAN No.LHKKY00001401992)., సరిహద్దులు:- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.302, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 7 అడుగుల కారిడార్../స్వాధీనతా తేదీ:20-సెప్టెంబర్-24	12-06-2024 Rs. 30,46,801/-	హైదరాబాద్-కూకట్‌పల్లి-బి
2.	అంబటి విజయకుమారి (ఋణ గ్రహీత), అంబటి యాదమ్మ (సహ-ఋణగ్రహీత)., LHKKY00001484666.	ఫ్లాట్ నెం.812, సి06 టవర్ 8వ అంతస్తులో, 761 చ.అడుగులు, సి బ్లాక్, సద్భావనా టౌన్‌షిప్, రాజీవ్ స్వగృహ హౌసింగ్, పోచారం, సికింద్రాబాద్-500088, తెలంగాణ., (Ref.LAN No.LHKKY00001484666)../స్వాధీనతా తేది:21-సెప్టెంబర్-24	12-06-2024 Rs. 15,77,632/-	హైదరాబాద్-కూకట్‌పల్లి-బి

ఇందుమూలంగా పైన పేర్కొన్న ఋణగ్రహీత(లు)/హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: సెప్టెంబర్ 25, 2024, ప్రదేశం: హైదరాబాద్, సికింద్రాబాద్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

Can Fin Homes Ltd

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీస్: నెం. 1-7-96/2, 1వ అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్ట్, ఎ.ఎస్. రావు నగర్, హైదరాబాద్-500062, టి.ఎస్.
Tel No : 7625079248. Email: asraonagar@canfinhomes.com, CIN No : L85110KA1987PLC008699.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ తెలిపిన ఋణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం వసూలయ్యే తేది వరకు ఒప్పంద రేట్ల ప్రకారం తదుపరి వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు ఋణగ్రహీతలు ఋణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన తేదీన స్వాధీనము చేసుకోవడమైనదని ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

క్ర. సం.	ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు	స్థిరాస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేది	ఋణ బకాయి	స్వాధీనత తేది
1	శ్రీమతి అడెల్లి అశ్విని భర్త శ్రీ అడెల్లి అశోక్ కుమార్ మరియు శ్రీ అడెల్లి అశోక్ కుమార్ తండ్రి శ్రీ అడెల్లి గంధయ్య	తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, అబ్దుల్లాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్ద సర్వే నెం. 72, 76 మరియు 77లలో 200 చ.గజాలు లేదా 167.23 చ.మీ.ల విస్తీర్ణంలో ప్లాట్ నెం. 26 కలిగిన గృహం యావదాస్తి. ఇంటి యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 27, దక్షిణం: 25'-0 వెడల్పు రోడ్డు, తూర్పు: 25'-0 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 25.	03-07-2024	రూ. 23,94,059/-	21-09-2024
2	శ్రీమతి మట్టా అనురాధ భర్త శ్రీ రాంబాబు గౌడ్ మరియు శ్రీ మట్టా కౌషిక్ గౌడ్ తండ్రి శ్రీ రాంబాబు గౌడ్	తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, రామంతపూర్ గ్రామం, శ్రీ శారద నగర్ వద్ద సర్వే నెం. 36, (530 చ.గ.లలో 20.86 చ.గ.ల లేదా 17.43 చ.మీ.ల అవిభాజ్య వాటాగాగల భూమి)లో 930 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో విక్రమాదిత్య కాంప్లెక్స్‌లోని రెండవ అంతస్తులో (పిటిఐఎన్ నెం.: 1020304135) కలిగిన ఇం. నెం. 3-9-52/203, ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-203 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కామన్ కారిడార్, తూర్పు: ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-204, పడమర: ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-202.	03-07-2024	రూ. 18,00,111/-	21-09-2024

ఆసదరు చట్టములోని సెక్షన్ 13 ఉపసెక్షన్ (8)లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని ఋణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము. కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే సిఎఫ్‌హెచ్‌ఎల్ వారి ఛార్జీకి లోబడి రావలసిన బకాయి దానిపై వడ్డీ క్రింద వర్తించును.

తేది: 24-09-2024, ప్రదేశము: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

TCI LEADERS IN LOGISTICS

TRANSPORT CORPORATION OF INDIA LIMITED

Corporate Identity Number (CIN): L70109TG1995PLC019116
Registered Office: Flat No. 306 & 307, 1-8-271 to 273, 3rd Floor, Ashoka Bhoopal Chambers, S P Road, Secunderabad, Telangana, 500 003
Tel.: +91 40 2784 0104; **Fax:** +91 40 2784 0163
Website: www.tcil.com; **Email:** secretarial@tcil.com
Contact Person: Archana Pandey, Company Secretary and Compliance Officer

POST BUYBACK PUBLIC ADVERTISEMENT FOR THE ATTENTION OF THE EQUITY SHAREHOLDERS/ BENEFICIAL OWNERS OF EQUITY SHARES OF TRANSPORT CORPORATION OF INDIA LIMITED

This post buyback public advertisement ("**Post Buyback Public Advertisement**") is being made in compliance with Regulation 24(vi) and other applicable provisions of the Securities and Exchange Board of India (Buy-Back of Securities) Regulations, 2018, as amended ("**Buyback Regulations**") regarding completion of the Buyback. This Post Buyback Public Advertisement should be read in conjunction with the Public Announcement dated Monday, August 26, 2024 published on Tuesday, August 27, 2024 ("**Public Announcement**"), the Letter of Offer dated Friday, September 06, 2024 ("**Letter of Offer**"), the advertisement dated Friday, September 06, 2024, that was published on Saturday, September 07, 2024, in certain newspapers ("**First Advertisement**") and the advertisement dated September 16, 2024, that was published on September 17, 2024, in certain newspapers ("**Second Advertisement**") issued in connection with the Buyback.

Unless specifically defined herein, capitalised terms and abbreviations used herein have the same meaning as ascribed to them in the Public Announcement and the Letter of Offer.

1. THE BUYBACK

1.1 Transport Corporation of India Limited (**"Company"**) had announced the Buyback of up to 13,33,333 (thirteen lakh thirty three thousand three hundred and thirty three only) fully paid-up equity shares, each having a face value of INR 2/- (India Rupees two only) (**"Equity Shares"**), representing 1.72% of the total number of Equity Shares in the paid-up equity share capital of the Company, at a price of INR 1,200/- (Indian Rupees one thousand two hundred only) per Equity Share (**"Buyback Price"**), payable in cash, for an aggregate amount of INR 159,99,99,600/- (Indian Rupees one hundred and fifty nine crore ninety nine lakh ninety nine thousand and six hundred only) (**"Buyback Size"**) from all of the Equity Shareholders/ Beneficial Owners, including members of the Promoter Group, who hold Equity Shares as of the Record Date i.e., Wednesday, September 04, 2024, on a proportionate basis through the "Tender Offer" route as prescribed under the Buyback Regulations, Companies Act, rules framed thereunder including the Share Capital Rules and Management Rules, to the extent applicable, and the Listing Regulations (**"Buyback"**). The Buyback Size does not include any expenses incurred or to be incurred for the Buyback viz. brokerage costs, fees, turnover charges, applicable taxes such as buyback tax, securities transaction tax, goods and services tax, stamp duty, etc., expenses incurred or to be incurred for the Buyback like filing fees payable to the SEBI, advisors/ legal fees, public announcement publication expenses, printing and dispatch expenses and other incidental and related expenses, etc. (**"Transaction Costs"**). The Buyback Size constitutes 9.11% and 8.24% of the aggregate of the fully paid-up equity share capital and free reserves of the Company as per the audited standalone and consolidated financial statements of the Company as at March 31, 2024, respectively (i.e., the last audited financial statements available as on the date of Board Meeting recommending the proposal of the Buyback).

1.2 The Company adopted the Tender Offer route for the purpose of the Buyback. The Buyback was implemented using the "Mechanism for acquisition of shares through Stock Exchange" notified by the Securities and Exchange Board of India (**"SEBI"**) vide SEBI circular no. CIR/CFD/POLICYCELL/1/2015 dated April 13, 2015 and SEBI circular CFD/DCR2/CIR/P/2016/131 dated December 9, 2016 and SEBI circular no. SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021, and such other circulars or notifications, as may be applicable, including any amendments or statutory modifications for the time being in force.

1.3 The tendering period for the Buyback opened on Tuesday, September 10, 2024, and closed on Tuesday, September 17, 2024.

2. DETAILS OF THE BUYBACK

2.1 The total number of shares bought back by the Company under the Buyback were 13,33,333 (Thirteen Lakh Thirty Three Thousand Three Hundred and Thirty Three only) Equity Shares, at a price of INR 1,200/- (Indian Rupees one thousand two hundred only) per Equity Share.

2.2 The total amount utilized in the Buyback is INR 1,59,99,99,600 /- (Indian Rupees One Hundred Fifty Nine Crores Ninety Nine Lakhs Ninety Nine Thousand Six Hundred only) excluding Transaction Costs.

2.3 The Registrar to the Buyback i.e., KFin Technologies Limited ("**Registrar**"), considered 18,926 valid bids for 5,29,59,024 Equity Shares in response to the Buyback, resulting in the subscription of approximately 39.72 times the maximum number of Equity Shares proposed to be bought back.

2.4 The details of the valid bids considered by the Registrar are as follows:

Category of Shareholders	Number of Equity Shares reserved in the Buyback	No. of valid bids received in the category	Total no. of Equity Shares validly tendered	Response (x)
Reserved Category for Small Shareholder	2,00,000	16,609	2,37,376	1.19
General Category for other Eligible Shareholders	11,33,333	2,317	5,27,21,648	46.52
Total	**13,33,333**	**18,926**	**5,29,59,024**	**39.72**

2.5 All valid bids were considered for the purpose of Acceptance in accordance with the Buyback Regulations and the Letter of Offer. The communication of acceptance/rejection has been dispatched by the Registrar via email to the relevant Eligible Shareholders (who have their e-mail IDs registered with the Company or the Depositories) on Monday, September 23, 2024. In cases where email IDs were not registered with the Company or Depositories, physical letters of acceptance/ rejection were dispatched to the Eligible Shareholders on Tuesday, September 24, 2024 by the Registrar. Where emails bounced back, the dispatch of physical letters of acceptance/ rejection shall be completed on or before Tuesday, September 24, 2024.

2.6 The settlement of all valid bids was completed by the Clearing Corporation on Monday, September 23, 2024. The Clearing Corporation has made direct funds payout to Eligible Shareholders whose Equity Shares have been accepted under the Buyback. If bank account details of any Eligible Shareholders were not available or if the funds transfer instructions were rejected by RBI or relevant bank, due to any reason, then the amounts payable to the Eligible Shareholders were transferred to the concerned Seller Member for onward transfer to such Eligible Shareholders.

2.7 Equity Shares held in dematerialized form accepted under the Buyback were transferred to the Company's Demat Account on Monday, September 23, 2024. The unaccepted Equity Shares in dematerialized form have been returned to the respective Eligible Shareholders/lien removed by the Clearing Corporations on Monday, September 23, 2024. The unaccepted physical share certificates have been dispatched to the registered address of the respective Eligible Shareholders on Monday, September 23, 2024.

2.8 The extinguishment of 13,33,333 Equity Shares accepted under the Buyback, comprising of 13,33,284 Equity Shares in dematerialized form and 49 Equity Shares in physical form, is currently under process and shall be completed in accordance with the Buyback Regulations, on or before Friday, October 04, 2024.

3. CAPITAL STRUCTURE AND SHAREHOLDING PATTERN

3.1 The capital structure of the Company, pre and post Buyback, is as under:

SR. NO.	PARTICULARS	AMOUNT (IN INR)
A	**AUTHORISED SHARE CAPITAL**	
	18,00,00,000 Equity Shares of INR 2/- each	36,00,00,000
	5,00,000 preference shares of INR 10/- each	5,00,00,000
B	**ISSUED, SUBSCRIBED AND FULLY PAID UP SHARE CAPITAL PRE BUYBACK**	
	7,78,76,205 Equity Shares of INR 2/- each	15,57,52,410
C	**ISSUED, SUBSCRIBED AND FULLY PAID UP SHARE CAPITAL POST BUYBACK***	
	7,65,42,872 Equity Shares of INR 2/- each	15,30,85,744

** Subject to extinguishment of 13,33,333 (Thirteen Lakh Thirty Three Thousand Three Hundred and Thirty Three) Equity Shares accepted in the Buyback*

3.2 Details of the Eligible Shareholders from whom Equity Shares exceeding 1% of the total Equity Shares have been bought back under the Buyback are as mentioned below:

Sr. No.	Name of the Eligible Shareholder	No. of Equity Shares accepted under the Buy Back	Equity Shares accepted as a % of the total Equity Shares bought back	Equity Shares accepted as a % of the total post Buy Back Equity Share capital of the Company*
1	BHORUKA SUPPLY CHAIN SOLUTIONS HOLDINGS LIMITED	659,961	49.5	0.86
2	DHARMPAL AGARWAL	95,377	7.15	0.12
3	HDFC MUTUAL FUND - (Through its multiple schemes)	84,555	6.34	0.11
4	VINEET AGARWAL	58,238	4.37	0.08
5	DHARAM PAL AGARWAL	39,105	2.93	0.05
6	URMILA AGARWAL	35,477	2.66	0.05
7	CHANDER AGARWAL	35,165	2.64	0.05
8	DHARMPAL AGARWAL	15,887	1.19	0.02

** Subject to extinguishment of 13,33,333 (Thirteen Lakh Thirty Three Thousand Three Hundred and Thirty Three) Equity Shares accepted in the Buyback*

3.3 The shareholding pattern of the Company, prior to the Buyback (i.e., as on the Record Date, being September 04, 2024) and post the completion of the Buyback, is as follows:

Category of Shareholder	Pre Buy Back#		Post Buy Back*	
	No. of Equity Shares	% of total outstanding Equity Shares	No. of Equity Shares post Buyback*	% of total outstanding Equity Shares
Promoter & Promoter Group and persons acting in concert (A)	5,35,93,516	68.82	52,647,361	68.78
Shareholding of non-promoters (B)				
Foreign Investors (OCBs/ FIIs/ NRIs/ Non-residents/ Non-domestic companies)	28,20,099	3.62	23,895,511	31.22
Indian Financial Institutions/ Banks/ Mutual Funds/ Government Companies	95,80,460	12.30		
Others (Individuals, Bodies Corporate, Employees, etc.)	1,18,82,130	15.26		
Total (A+B)	**7,78,76,205**	**100.00**	**76,542,872**	**100.00**

As on the Record Date

** Subject to extinguishment of 13,33,333 (Thirteen Lakh Thirty Three Thousand Three Hundred and Thirty Three) Equity Shares accepted in the Buyback*

4. MANAGER TO THE BUYBACK

AMBIT Acumen at work

Ambit Private Limited
Address: Ambit House, 449, Senapati Bapat Marg, Lower Parel, Mumbai - 400 013, Maharashtra, India
Tel. no.: +91 22 6623 3030
Contact person: Raghav Choudhary / Siddhesh Deshmukh
Email: TCIL.Buyback@ambit.co
Website: www.ambit.co
SEBI Registration No.: INM000010585
CIN: U65923MH1997PTC109992

5. DIRECTOR'S RESPONSIBILITY

In terms of Regulation 24(i)(a) of the Buyback Regulations, the Board of Directors of the Company accepts full responsibility for the information contained in this Post Buyback Public Advertisement and confirms that this Post Buyback Public Advertisement contains true, factual and material information and does not contain any misleading information.

This Post Buy Back Public Announcement is issued under the authority of the Board in terms of the resolution passed by the Board on Saturday, August 24, 2024 and by the Buyback Committee on September 24, 2024.

For and on behalf of the Board of Directors of
Transport Corporation of India Limited

Sd/-	Sd/-	Sd/-
Mr D P Agarwal	**Mr Vineet Agarwal**	**Ms Archana Pandey**
Chairman and Managing Director	Managing Director	Company Secretary and Compliance Officer
DIN: 00084105	**DIN:** 00380300	**Membership No.:** A23884

Date: September 24, 2024
Place: Gurugram

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సాగర్
- రేపు పాడి రైతుల ధర్నా



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాడిరైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి. సాగర్ డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం గురువారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ పాలఉత్పత్తిదారుల సంఘం, టీజీ విజయ డెయిరీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున పాడిరైతులు తరలిరావాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్‌తో కలిసి ఆయన అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ పాడిరైతులకు ఐదు నెలల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం లీటర్‌కు ఐదు రూపాయలివ్వాలని డిమాండ్ చేశారు. 15రోజుల కొకసారి రైతుల ఖాతాలలో జమచేయాలని కోరారు.

పాడి సంరక్షణ, మందులు, 50 శాతంతో గడ్డి విత్తనాలను ఇవ్వాలన్నారు. పాల టెస్టర్లు, చాప్‌కట్టర్లు, మిల్క్ అనల్యైజర్లు సరఫరా చేయాలని కోరారు. పశుపోషణ పథకాన్ని అమలు చేస్తూ ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. మొబైల్ వ్యాన్‌ల ద్వారా రైతుల ఇంటి వద్ద పశువైద్య సౌకర్యం అందించాలన్నారు. పాడి రైతుల పిల్లల చదువులకు స్కాలర్ షిప్‌లు ఇవ్వాలని కోరారు. పశుసంవర్థక శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రూ. 150 కోట్ల పెండింగ్ బిల్లులకు గానూ కేవలం రూ. 50కోట్లు విడుదల చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

మొగిలయ్యకు ఇంటి స్థల పత్రాలందించిన సీఎం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రముఖ కిన్నెర వాయిద్యకారుడు పద్మశ్రీ దర్శనం మొగిలయ్యకు హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో 600 చదరపు గజాల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. సంబంధిత ధృవపత్రాలను అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం మొగిలయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీ పదవికి ఆర్ కృష్ణయ్య రాజీనామా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైసీపీ రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఆమోదిస్తూ రాజ్యసభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కాగా కృష్ణయ్య బీజేపీలో చేరనున్నట్టు తెలుస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిన నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకే రాజీనామా చేస్తున్నట్టు ఆయన మీడియాకు తెలిపారు. వందకు పైగా బీసీ సంఘాలతో చర్చించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు.

బీఆర్‌కే ఛానల్ అధినేత ఇంట్లో ఐటీ దాడులు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదరాబాద్‌లో మరోసారి ఐటీ అధికారుల సోదాలు కలకలం రేపాయి. మొత్తం 8 బృందాలు బషీర్‌బాగ్‌లోని స్టార్ ఫైనాన్స్ కంపెనీతో పాటు, కూకట్‌పల్లి రెయిన్‌బో విస్టా అపార్ట్‌మెంట్లలోని బీఆర్‌కె ఛానల్ అధినేత బొల్లా రామకృష్ణ నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు. బొల్లా రామకృష్ణ నివాసం, కార్యాలయాలు, బంధువుల ఇండ్లను గుర్తించి ఈ సోదాలను నిర్వహించినట్టు తెలిసింది. ఇటీవల సీఎం పెళ్ళాం' మూవీకి బొల్లా రామకృష్ణ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించినట్టు అధికారులు తెలిపారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్టు ఫిర్యాదులు అందడంతో సోదాలు నిర్వహించి కీలకమైన పత్రాలు, ఫైళ్లు, దస్తాలు, నగదును ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయండి

- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో బాధిత రైతులు ఆయనను కలిసి తమ సమస్యను విన్నవించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, తర్వాత మాట తప్పిన వైఖరిని వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు బాధితులకు ధైర్యం చెప్పారు. దక్షిణ వైపు ఎలాగైతే 40 కిలోమీటర్లను పరిగణనలోకి తీసుకుంటున్నారో, ఉత్తరం వైపు కూడా 40 కిలోమీటర్లు పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీగా ఉన్నప్పుడు బాధితులతో కలిసి అలైన్‌మెంట్ మార్చాలని ధర్నాలు చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అధికారం చేపట్టిన తర్వాత 28 కిలోమీటర్ల పరిధి వరకే అలైన్‌మెంట్ చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీని కోరారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బీఆర్ఎస్ బాధితులకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం దిగిరాకుంటే వారి పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

టీశాక్స్‌లో ఒకే సంఘంగా అసోసియేషన్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీశాక్స్)లో వివిధ క్యాడర్ల అసోసియేషన్లు అన్ని కలిసి ఒకటే సంఘంగా ఏర్పడ్డాయి. ఈ మేరకు మంగళవారం తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు టి.శివ ప్రసాద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రంజిత్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంతకు కౌన్సిలర్ ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్, బ్లడ్ బ్యాంక్ యూనియన్, తెలంగాణ స్టేట్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఏఆర్టీ అసోసియేషన్ తదితర అసోసియేషన్లుండగా ఒక్కటే సంఘంగా డిమాండ్లు సాధించుకోవాలని నిర్ణయానికి వచ్చారు. కొత్త యూనియన్ ప్రధాన కార్యదర్శిగా సి.శ్రీదేవి, కోశాధికారిగా ఈ.రవి నియమితులు కాగా, ఏడు జోన్లకు ఏడుగురు సభ్యులను ఇన్‌చార్జీలుగా నియమించినట్టు తెలిపారు. అదే విధంగా 33 కొత్త జిల్లాలకు ఇన్‌చార్జీలను నియమిస్తున్నట్టు చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఒకే సంఘంగా ప్రాతినిథ్యం చేయనున్నట్టు పేర్కొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో వ్యవస్థల ప్రక్షాళన



బయోమెట్రిక్‌ను పర్యవేక్షించాలి : మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వాస్పత్రుల్లో శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. వారికి బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి చేయాలని ఆదేశించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లతో పాటు, డీఎంఈ, డీహెచ్, వీవీపీ కమిషనర్ కూడా తమ పరిధిలోని హాస్పిటళ్లలో పని చేస్తున్న వారి బయోమెట్రిక్ అటెండెన్స్‌ను పర్యవేక్షించాలని సూచించారు. పేషెంట్లతో ఎలా మాట్లాడాలో కింది స్థాయి సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీసులో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. డైట్, శానిటేషన్ సెక్యూరిటీ, పేషెంట్ కేర్ విభాగాలకు ప్రతి నెలా సకాలంలో నిధులు మంజూరు చేయాలనీ, సిబ్బందికి వేతనాలు చెల్లించాలని మంత్రి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

శానిటేషన్, సెక్యూరిటీ విషయంలో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్స్, కార్పొరేట్ హాస్పిటల్స్ అవలంబిస్తోన్న విధానంపై అధ్యయనం చేయాలనీ, ఇందుకోసం ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించాలని హెల్త్ సెక్రటరీని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ విభాగాల పనితీరు, హెచ్‌ఆర్, జాబ్‌చార్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, పది రోజుల్లో తనకు కమిటీ నివేదిక అందజేయాలని కోరారు. రోగుల రద్దీకి తగ్గట్టు టాయిలెట్స్ ఉండాలని మంత్రి సూచించారు.

దవాఖాన్ల వారీగా పేషెంట్ లోడ్, టాయిలెట్స్ సంఖ్య వంటి వివరాలతో నివేదిక తయారు చేయాలనీ, అవసరమైన చోట టాయిలెట్ల సంఖ్య పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని టీచింగ్ హాస్పిటల్స్‌లో సెక్యూరిటీ అవుట్ పోస్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ల వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రెటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతే మా బ్రాండ్.. రైతులే మా అంబాసిడర్లు

విజయ డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి

- పాడి రైతుల అభ్యున్నతికి కృషి
- ప్రభుత్వ సంస్థలకు పాలు, ఆలయాలకు నెయ్యి సరఫరా
- రూ.50 కోట్లు విడుదల చేసిన సీఎంకు ధన్యవాదాలు



నవతెలంగాణ-ఓయూ

నాణ్యత, తమకున్న పాడి రైతులే తమకు బ్రాండ్ అని రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య (విజయ డెయిరీ) చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లాలాపేట్‌లోని విజయ డెయిరీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో నిర్వహించిన చిట్ చాట్‌లో మాట్లాడారు. తన కుటుంబ నైపథ్యం డెయిరీకి సంబంధం ఉందని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకొని డెయిరీని అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. ర్యావిర్యాలలో నిర్మాణం చేసిన మేఘ డెయిరీలో ప్రస్తుతానికి ట్రయల్స్ నడుస్తున్నాయని, త్వరలోనే పూర్తిస్థాయిలో దాన్ని అందుబాటులో తీసుకొస్తామని అన్నారు. డెయిరీలో ఖర్చులు తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టామని, అదే సమయంలో నాణ్యత విషయంలో రాజీపడ బోమన్నారు. ప్రస్తుతం 50 ఏండ్ల నాటి టెక్నాలజీని జోడించి నిర్మించిన లాలాపేట్ విజయ డెయిరీని కొంత మేరకు నూతన టెక్నాలజీని జోడించి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మార్కెటింగ్‌లో ఇంకా ముందుకు పోవాల్సిన అవసరం ఉందని, దానికి అనుగుణంగా కొన్ని ప్రణాళికలు తయారు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే జీఓ నెంబర్ 45ను విడుదల చేసిందని, దాని ద్వారా పలు ప్రభుత్వ సంస్థలకు పాలు సరఫరా చేస్తూ ఇక తెలంగాణలో పలు ప్రముఖ దేవాలయాలకు నెయ్యిని సరఫరా చేసేందుకు సన్నాహాలు జరుగుతు న్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలు కూడా విజయ పాలు కొనుగోలు చేసి డెయిరీని, పాల రైతులను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.50 కోట్లతో జులై, ఆగస్టు నెలల పాల బిల్లులు ఇచ్చామని, మిగతా బిల్లులు కూడా త్వరలోనే ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో పలు ప్రయివేటు డెయిరీల నిర్వహణ, వాటి గురించి పలు అంశాలపై ప్రస్తావించారు. పోటీ ప్రపంచంలో ప్రయివేటు డెయిరీల పోటీని తట్టుకుంటూ ప్రభుత్వ సహకారాన్ని తీసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. పాల కొరతను అధిగమించి ఉత్పత్తిని పెంచేందుకు 2022 ఫిబ్రవరిలో, 2023 నవంబర్‌లో మూడు సార్లు పాల సేకరణ ధరను పెంచినట్టు చెప్పారు. దేశంలో అత్యధిక ధరను చెల్లిస్తున్నది విజయ డెయిరీనే అని అన్నారు.

నేడు, రేపు భారీ వర్షాలు

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక
- మంగళవారం కురిసిన భారీ వర్షం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బుధ, గురు వారాల్లో పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. 25వ తేదీకి సంబంధించి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాలకు, 26న ఆదిలాబాద్, కొమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. అదే సమయంలో రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లోనూ గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో మోస్తరు వానలు అక్కడక్కడా పడే అవకాశముందని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పలుచోట్ల కురిసే అవకాశముందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 500కి పైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. జనగామ, నల్లగొండ, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, రాజన్నసిరిసిల్ల, వికారాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. జనగామ జిల్లా దేవరుప్పలలో అత్యధికంగా 11.4 సెంమీటర్ల వాన పడింది.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

లేదంటే సమ్మె తప్పదు :హాస్టల్ వర్కర్ల ధర్నాలో సీఐటీయూ నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖ పోస్టుమెట్రిక్ పీఎంహెచ్ హాస్టల్ వర్కర్ల 20 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ముందు పీఎంహెచ్ హాస్టల్ ఔట్‌సోర్సింగ్, డైలీవెజ్ వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర నోడల్ ఆఫీసర్ దివ్య, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో డైలీవేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 నెలలుగా గిరిజన కార్మికులు చేసిన కష్టానికి వేతనాలు ఇవ్వకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు.తంతజజ మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జూలై రెండున ప్రజాభవన్‌లో ధర్నా చేయటంతో చెక్కులను ఆర్థిక శాఖకు పంపించారనీ, రాష్ట్రవ్యాప్తంగా వర్కర్లకు రావాల్సిన రూ. 12 కోట్ల చెక్కులు ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. వాటిని వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతినెలా 1న లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్నారనీ, గిరిజన కార్మికులకు ఇచ్చే రూ. పదివేల జీతం కూడా సక్రమంగా ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఆసిఫాబాద్ జిల్లాలో 36 మంది కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా రూ. 10వేలు మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. దీంతో ప్రతి కార్మికుడు రూ. 8 వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వేతనాలు పెరిగేలా జిల్లా కలెక్టర్ గెజిటను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న చెక్కులను క్లియర్ చేపిస్తాం

ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న చెక్కులను క్లియర్ చేయించి జీతాలు ఇప్పిస్తామని సమస్యలపై వినతిపత్రం స్వీకరించిన ప్రజాపాలన నోడల్ ఆఫీసర్ దివ్య , ప్రజాపాలన ఇన్‌చార్జి జి.చెన్నారెడి హామీ ఇచ్చారు. సమ్మె చేయవద్దని కార్మికులను కోరారు. అదే విధంగా గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శితో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్, కార్యదర్శి కె బ్రహ్మాచారి, నాయకులు కృష్ణమాచారి, హీరాలాల్, జలందర్, జయ, తిరుపతమ్మ, ముత్తయ్య, శ్యామ్‌రావ్, సీతారాం, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.త

రాష్ట్ర వేడుకలుగా ఐలమ్మ, కొండా లక్ష్మణ్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వీరనారి చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతులను రాష్ట్ర వేడుకలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26వ తేదీ చాకలి ఐలమ్మ జయంతి, 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. దీనికి అవసరమైన బడ్జెట్‌ను బీసీ సంక్షేమ శాఖ నుంచి కేటాయించుకోవాలని చెప్పారు.

భార్యను 'పరాన్నజీవి' అనడం

స్త్రీజాతికే అవమానం

- ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ: ఆర్థికంగా నిలదొక్కుకునే సామర్థ్యం భార్యకు ఉన్నంత మాత్రాన భరణం నుంచి భర్త మినహాయింపు పొందలేరని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా భార్యను 'పరాన్నజీవి' అని పేర్కొనడం ఆమెతోపాటు మహిళా లోకానికే అవమానకరమని అభిప్రాయపడింది. ఓ విడాకుల కేసులో భరణం ఇవ్వాలంటూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ విచారణ సమయంలో ఢిల్లీ ఉన్నత న్యాయస్థానం ఈ విధంగా వ్యాఖ్యానించింది.

ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి తన భార్య పిల్లలను వదిలి వేరే మహిళతో జీవిస్తున్నాడు. ఇందుకు సంబంధించి నమోదైన కేసులో తీర్పు ఇచ్చిన ట్రయల్ కోర్టు.. మానసిక హింస, కుంగుబాటు, ఆమె పడిన క్షోభకుగాను రూ.5లక్షల పరిహారంతోపాటు నెలకు రూ.30వేలు చొప్పున చెల్లించాలని ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ సదరు భర్త ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. తన భార్య ఓ దుకాణంలో పనిచేస్తుందని, తన మనుగడకు అవసరమైన ఆర్థిక సామర్థ్యం ఆమెకు ఉందని పిటిషన్‌లో పేర్కొన్నాడు. అంతేకాకుండా చట్టాన్ని దుర్వినియోగం చేసి ఆమె 'పరాన్నజీవి'గా మారడాన్ని అనుమతించవద్దని కోరాడు.

భర్త వాదనలను తప్పుపట్టిన న్యాయస్థానం.. పిల్లల రక్షణ, భర్త, అత్తామామలు.. ఇలా కుటుంబ బాధ్యతలు చూసుకునేందుకు భారతీయ మహిళ తన ఉద్యోగాన్నే వదులుకుంటుందని పేర్కొంది. అటువంటి వ్యక్తికి సంపాదించే సామర్థ్యం ఉండటం ఆమెకు హాని కలిగించేది కాకూడదని అభిప్రాయపడింది. ఈ క్రమంలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ అందులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. భార్యకు నెలకు రూ.30వేల భరణం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది.

పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయండి

- పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు టీఎస్‌సీపీఎస్‌ఈయూ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ నూతన అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ నేతృత్వంలో కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో సీపీఎస్ ఉద్యోగుల మద్దతు గురించి వివరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏకీకృత పెన్షన్ స్కీం (యూపీఎస్) విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దుచేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి మిగిలే ఆదాయాన్ని వివరించారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్, గడ్డం వెంకటేష్, బాలస్వామి, చంద్ర కాంత్, కృష్ణ రావు, భూమన్న, లక్ష్మీ నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ-2008 అభ్యర్థులకు కాంట్రాక్టు ఉద్యోగం

- ఉమ్మడి జిల్లా డీఈవో కార్యాలయాల్లో 27 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ-2008)లో బీఈడీ అభ్యర్థులకు కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ మినహా మిగిలిన ఉమ్మడి జిల్లాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలను ఇస్తామని తెలిపారు. 2009, జనవరి 29న నాటి ప్రభుత్వం విడుదల చేసిన జీవోనెంబర్ 28 ప్రకారం 30 శాతం ఎస్జీటీ పోస్టులు డీఎడ్ అభ్యర్థులకే కేటాయించబడ్డాయి. దీంతో బీఎడ్ అభ్యర్థులు నష్టపోయారు. ధ్రువపత్రాల పరిశీలన కోసం అవసరమైన పత్రాన్ని www.schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామనీ, డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు అంగీకారపత్రాన్ని సంబంధిత జిల్లా డీఈవో కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. డీఎస్సీ-2008 బీఈడీ అభ్యర్థులకు ఈనెల 27 నుంచి ధ్రువపత్రాల పరిశీలన ఉమ్మడి జిల్లా డీఈవో కార్యాలయాల్లో జరుగుతాయని తెలిపారు. వచ్చేనెల ఐదో తేదీ వరకు ఈ ప్రక్రియను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత దరఖాస్తులను, విజ్ఞప్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. డీఎస్సీ-2008లో నష్టపోయిన బీఈడీ అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా 2,367 మంది ఉన్నట్టు విద్యాశాఖ గుర్తించింది. వారికి కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం రానుంది.

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు

రూ.6,500 కోట్లు విడుదల చేయాలి

- తెలంగాణ వృత్తి, డిగ్రీ కాలేజీల యాజమాన్యాల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వృత్తి విద్య, డిగ్రీ కాలేజీలకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ వృత్తి, డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఫార్మసీ కాలేజీల యాజమాన్యాల సంఘం అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాల సంఘం అధ్యక్షులు నాగయ్య, డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, బీఈడీ కాలేజీ యాజమాన్యాల సంఘం అధ్యక్షులు రామ్‌దాస్, నర్సింగ్ కాలేజీ యాజమాన్యాల సంఘం అధ్యక్షులు పరమేశ్వర్‌రెడ్డి, ఎంబీఏ, ఎంసీఏ కాలేజీ యాజమాన్యాల సంఘం అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ 2021-22 విద్యాసంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దసరా, బతుకమ్మ పండుగలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో సిబ్బంది, ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. అద్దెలు, పన్నులు, ఈఎంఐలు కట్టడానికి, క్రెడిట్ కార్డులు, కుటుంబ అవసరాల కోసం అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని అన్నారు. బ్యాంకుల వద్ద తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోవడంతో నోటీసులు వస్తున్నాయని వివరించారు. ఫీజు బకాయిలు విడుదల చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కాలేజీ యాజమాన్యాల సంఘం ప్రధాన కార్యదర్శి రమేష్, డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సంఘం ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, నాయకులు నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ

- పెండింగ్ డీఏలను విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశాన్ని ఏర్పాటు చేయాలి
- 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి : తెలంగాణ ఉద్యోగ జేఏసీ డిమాండ్
- 101 మందితో కార్యవర్గం ఏర్పాటు
- కోదండరామ్‌కు ఆత్మీయ సన్మానం
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్సీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అన్ని జిల్లా కేంద్రాల్లో 15 రోజుల్లో సమావేశాలను నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపింది. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ)ను విడుదల చేయాలని కోరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ జేఏసీ నాయకులను పిలిచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ విస్తృతస్థాయి సమావేశాన్ని చైర్మెన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. 205 భాగస్వామ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. 101 మందితో ఉద్యోగుల జేఏసీ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎన్నికైన కోదండరామ్‌ను ఆత్మీయ సన్మానం చేశారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా కోదండరామ్ పనిచేయాలని కోరారు. అనంతరం ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు సమావేశంలో చేసిన తీర్మానాలను మీడియాకు విడుదల చేశారు. 2022, జులై ఒకటి నుంచి పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, ఈ ఏడాది జులై ఒకటి నుంచి కలిపితే మొత్తం ఐదు డీఏలను విడుదల చేయాలనీ, బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని కోరారు. ఈ-కుబేర్ వ్యవస్థను రద్దు చేయాలనీ, ట్రెజరీ శాఖ ద్వారా బిల్లులను మంజూరు చేసే పాత విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగులకు ఇవ్వాలని తెలిపారు. అన్ని ఉద్యోగుల సంఘాలతో సంప్రదింపులు, చర్చలు ఇప్పటికే పూర్తయిన దృష్ట్యా ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీ నివేదికను తెప్పించుకుని అమలుకు చర్యలు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం, లబ్దిదారులు/ఉద్యోగులు, పెన్షనర్ల సమాన సహకారంతో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)ను అమలు చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలనీ, పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలని వివరించారు. 317 జీవోను సమీక్షించి బాధితుల బదిలీల కోసం ఉద్యోగులు కోరుకునే ఖాళీల లభ్యత కోసం అడగకుండా, వీలైనంత త్వరగా వెబ్‌సైట్ ద్వారా లేవనెత్తిన అన్ని ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల జేఏసీ జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

101 మందితో ఉద్యోగ జేఏసీ కార్యవర్గం

తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మెన్‌గా మారం జగదీశ్వర్, కోచైర్మెన్‌గా చావ రవి, వి రవీందర్‌రెడ్డి, జి సదానందంగౌడ్, జి జ్ఞానేశ్వర్, మణిపాల్‌రెడ్డి, పి మధుసూదన్‌రెడ్డితోపాటు సచివాలయ ఉద్యోగుల సంఘం నుంచి ఒకరు, వైస్ చైర్మెన్లుగా 21 మంది, సెక్రెటరీ జనరల్‌గా ఏలూరి శ్రీనివాసరావు, అడిషనల్ సెక్రెటరీ జనరల్‌గా పి శ్రీపాల్‌రెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్‌గా ముగ్గురు, ఫైనాన్స్ కార్యదర్శిగా కె వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి బి శ్యామ్, కార్యదర్శులుగా 22 మంది, సంయుక్త కార్యదర్శులుగా 12 మంది, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఇద్దరు, కార్యవర్గ సభ్యులుగా 29 మందిని కలిపి మొత్తం 101 మంది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా : కోదండరామ్

ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. 'తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులతోపాటు అన్ని వర్గాలు ఐక్యంగా పోరాడాయి. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పదేండ్ల పాలనలో గత ప్రభుత్వం ఉద్యోగులతోపాటు ప్రజలను వంచించింది. సమస్యలను చెప్పుకునే పరిస్థితులు కూడా లేని నిర్బంధ వాతావరణం కల్పించింది. బలిదానాలు, త్యాగాలను కనుమరుగు చేసేందుకు గత పాలకులు ప్రయత్నించారు. అయినా ప్రజలు వారిని తరిమి కొట్టి కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో నిర్బంధాలు లేవు, ఫోన్ ట్యాపింగ్‌లు లేవు. ప్రజాస్వామ్య వాతావరణం ఉంది. అయితే ప్రభుత్వం కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. లక్షల కోట్ల అప్పులు మెడపై ఉన్నాయి. రూ.40 వేలకు కోట్లకు పైగా వివిధ రకాల పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. వాటన్నింటిని సమన్వయం చేసుకుంటూ అందరికీ న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తా. ఉద్యోగులు సైతం మంచి వాతావరణంలో న్యాయబద్ధమైన డిమాండ్లను సర్కార్ ముందుంచాలి. ప్రభుత్వంతో మధ్యవర్తిగా చర్చలు జరిపి, వాటి పరిష్కారానికి తన వంతు పాత్ర పోషిస్తాను'అని కోదండరామ్ అన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలి : మారం జగదీశ్వర్

కొత్త ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లోనే ఉద్యోగులకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కరించిందనీ, అదే క్రమంలో పెండింగ్‌లో ఉన్న మిగతా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్ కోరారు. 317 జీవో వల్ల ఉద్యోగులు చిన్నాభిన్నమయ్యారనీ, వారికి న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులు రాక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, దాదాపు రూ.నాలుగు వేల కోట్లు రావాల్సి ఉందని చెప్పారు. వాటిని దశల వారీగా ఇప్పించాలని సూచించారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేస్తామంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఉద్యోగులు తమ సామాజిక బాధ్యతగా ఒక రోజు మూల వేతనం రూ.130 కోట్లు విరాళంగా ఇచ్చారని గుర్తు చేశారు.

అర్హులందరికీ పరిహారమందాలి

- ఖమ్మం వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మున్నేరు వరదముంపు ప్రాంతాలైన ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, జలగం నగర్ ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పర్యటించారు. వరద బాధితులను పరామర్శించి వారి సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. వరద సహాయక చర్యలు, ప్రభుత్వ సాయం గురించి ఆరా తీశారు. కొందరు వరద బాధితులు తమకు ప్రభుత్వం నుంచి ఇచ్చే సాయం అందలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అధికారులను పిలిచి వాస్తవంగా ఇండ్లు నీట మునిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందాలని, మరోసారి ఇంటింటి సర్వే చేపట్టి అర్హులను గుర్తించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనర్హులకు ఒక్కరికి కూడా పరిహారం అందడానికి వీలులేదని హెచ్చరించారు. వీధులన్నీ శుభ్రం చేసి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లాలని సూచించారు. వరద ముంపు ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడటమే కాకుండా ప్రభుత్వ సాయం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మదుసూదన్‌నాయక్, ఆర్డీఓ గణేశ్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఎంపీఓ రాజారావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

38 కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ కోర్సు

(మొదటిపేజీ తరువాయి)

18. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, కరీంనగర్ 19. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి, 20. గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ, నిజామాబాద్

18 ఇంజినీరింగ్ కాలేజీలు

1. బివిఆర్ఐటి హైదరాబాద్ ఇంజినీరింగ్ కాలేజీ (జేఎన్టీయూహెచ్), 2. జి నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జేఎన్టీయూహెచ్), 3. గోకరాజు రంగరాజు ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (జేఎన్టీయూహెచ్), 4. జెబి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (జేఎన్టీయూహెచ్), 5. జేఎన్టీయూ కూకట్‌పల్లి ప్రధాన ప్రాంగణం (జేఎన్టీయూహెచ్), 6. కేశవ్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జేఎన్టీయూహెచ్), 7. మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జేఎన్టీయూహెచ్), 8. వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీ (జేఎన్టీయూహెచ్), 9. వల్లూరుపల్లి నాగేశ్వరరావు విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (జేఎన్టీయూహెచ్), 10. కిట్స్ వరంగల్ (కేయూ), 11. చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఓయూ), 12. మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీ (ఓయూ), 13. మాటూరి వెంకట సుబ్బారావు ఇంజినీరింగ్ కాలేజీ (ఓయూ), 14. మెథడిస్ట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (ఓయూ), 15. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కాలేజీ (ఓయూ), 16. స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (ఓయూ), 17. ఆర్జీయూకేటీ బాసర, 18. బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నర్సాపూర్ (జేఎన్టీయూహెచ్).

పిడుగుపాటుకు భద్రాద్రిలో ఇద్దరు మృతి

- ఒకరి పరిస్థితి విషమం
- పలు జిల్లాల్లో పశువులు మృత్యువాత



నవతెలంగాణ-దమ్మపేట/విలేకరులు

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుండటంతో పిడుగులుపడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇద్దరు మృతిచెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో గేదెలు, లేగదూడలు మృత్యువాతపడ్డాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని జగ్గారం గ్రామంలో అరటితోటలో పనిచేస్తున్న కూలీలపై పిడుగుపడటంతో ఇద్దరు మృతిచెందారు. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో కౌలు రైతు రవిరాజు తోటలో వ్యవసాయ పనులకు పలువురు గిరిజన కూలీలు వెళ్లారు. కాగా, మధ్యాహ్న సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుండటంతో కూలీలు బయటకు పరుగులు తీశారు. రోడ్డుపై ఆటో కోసం వేచిచూస్తుండగా వారి సమీపంలో పిడుగు పడడంతో కట్టం రాజు-వెంకటమ్మ దంపతుల కమార్తె కట్టం నాగశ్రీ(16), సున్నం వెంకటేష్-సుశీల దంపతుల కుమార్తె సున్నం అనూష(23) అక్కడికక్కడే మృతిచెందారు. రాజమ్మ, సీతమ్మ, రత్తమ్మ అనే ముగ్గురు మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సీతమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తరలించారు. రంగారెడ్డి జిల్లాలో పిడుగుపాటుకు మూడు పాడి ఆవులు మృత్యువాత పడ్డాయి. యాచారం మండలం మాల్ అనుబంధ గ్రామం కిషన్‌పల్లిలో రైతు కలకొండ నరసింహ తన పొలం వద్ద ఆవులను కట్టేశాడు. సోమవారం అర్ధరాత్రి పిడుగు పడటంతో రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. వాటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని రైతు తెలిపారు. కొందుర్గు మండలం తంగళ్లపల్లి గ్రామంలో పశువుల కొట్టం పైన పిడుగుపడి పాడి ఆవు మృత్యువాత పడింది. రూ.లక్ష వరకు నష్టం జరిగిందని బాధిత రైతు గొల్ల లింగం తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా లోకేశ్వరం మండలంలో పిడుగుపడి రెండెద్దులు, లేగదూడ మృత్యువాతపడ్డాయి.

చింతల్ నార్ అడవుల్లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టులు మృతి

నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని చింతల్‌నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతవాగు నది ఒడ్డున ఉన్న అటవీ-కొండల్లో పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్‌నార్ పోలీస్ స్టేషన్ క్యాంప్ ముకరం నుంచి డిస్ట్రిక్ట్ ఫోర్స్, డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్, 206 కోబ్రా వాహిని సంయుక్తంగా.. మావోయిస్టు పార్టీ వ్యతిరేక ఆపరేషన్ కోసం కర్కన్‌గూడ పరిసర ప్రాంతాలకు బయలుదేరింది. చింతవాగు నది ఒడ్డున ఉన్న అటవీ-కొండల్లో తారసపడిన మావోయిస్టులతో పోలీసులకు మధ్య సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందగా, సంఘటనాస్థలంలో భారీ మొత్తంలో మావోయిస్టు డంప్‌ను పోలీసులు గుర్తించారు. భద్రతా దళాల పెట్రోలింగ్ పార్టీ సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చిందని సుకుమా ఎస్పీ కిరణ్ చౌహాన్ తెలిపారు.

లెబనాన్‌లో మారణకాండ

- ఇజ్రాయిల్ దాడుల్లో 558కి పెరిగిన మృతులు
- ఆరోగ్యమంత్రిత్వ శాఖ వెల్లడి
- ప్రపంచ నేతల ఆందోళన

బీరుట్, గాజా : సోమ, మంగళవారాల్లో లెబనాన్‌పై ఇజ్రాయిల్ సాగించిన రాక్షస దాడుల్లో మృతుల సంఖ్య 558కి పెరిగింది. వీరిలో 50మంది చిన్నారులు, 94మంది మహిళలు వున్నారు. మరోవైపు ఖాన్ యూనిస్ నగరంలో జరిపిన తాజా దాడిలో ఏడుగురు మరణించారని గాజాలోని పాలస్తీనా అధికారులు తెలిపారు. గాజాలో హమాస్‌పై దాడులు ఆరంభించినప్పటి నుండి లెబనాన్‌తో కూడా ఇజ్రాయిల్ ఘర్షణ పడుతూనే వస్తోంది. సోమవారం దక్షిణ, తూర్పు లెబనాన్‌ల్లో వందలాది స్థావరాలపై వైమానిక దాడులకు తెగబడింది. లెబనాన్ ఆరోగ్య శాఖ మంత్రి ఫిరాజ్ అబిద్ విలేకర్లతో మాట్లాడుతూ, సోమవారం తెల్లవారు జామునుండి కొనసాగుతున్న దాడుల్లో ఇప్పటివరకు 1835మంది గాయపడ్డారని, వారందరినీ 54 ఆస్పత్రుల్లో చేర్పించినట్లు తెలిపారు. దాడుల నేపథ్యంలో దక్షిణ లెబనాన్ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్న వేలాది నిర్వాసిత కుటుంబాలు బీరుట్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శిబిరాల్లో రాత్రి తలదాచుకున్నారు.

అక్కడ కూడా ఆశ్రయం దొరకని వారు కారుల్లో, పార్కుల్లో రోడ్ల పక్కనా, బీచ్‌ల్లో పడుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బీరుట్‌లో ఖాళీగా వున్న గ్యాస్ స్టేషన్ వద్ద నిర్వాసితుల కోసం వలంటీర్లు వండి పెట్టారు. తమ ఇళ్లలో తల దాచుకోవాల్సిందిగా కోరుతూ అనేకమంది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. మంగళవారం కూడా దాడులు చోటు చేసుకున్న నేపథ్యంలో నిత్యావసరాల కొరత ఏర్పడుతుందనే భయంతో తూర్పు ప్రాంత నగరమైన బాల్‌బెక్‌లో బేకరీలు, గ్యాస్ స్టేషన్ల వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు బారులు తీరి నిలుచోవడం కనిపిస్తోంది.

మరోవైపు ఇజ్రాయిల్‌లో 8చోట్ల తాము క్షిపణులను, రాకెట్లను ప్రయోగించామని హిజ్బుల్లా తెలిపింది. సరిహద్దుకు 60 కిలోమీటర్ల దూరంలో గల పేలుడు పదార్ధాల ఫ్యాక్టరీపై కూడా దాడి చేసినట్లు తెలిపింది. ఉత్తర ఇజ్రాయిల్‌పై ఉదయం నుండి వంద వరకు రాకెట్లు పడ్డాయని ఇజ్రాయిల్ మిలటరీ మంగళవారం ప్రకటించింది.

ప్రపంచ నేతల భయాందోళనలు

మధ్య ప్రాచ్యంలో తాజా పరిణామాల పట్ల ప్రపంచ నేతలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేశారు. వీటివల్ల అనూహ్యమైన పర్యవసానాలు తలెత్తే ప్రమాదముందని హెచ్చరించారు. తక్షణమే ఉద్రిక్తతలు సమసిపోయేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. లెబనాన్, ఇజ్రాయిల్ మధ్య గల విభజన రేఖ బ్లూ లైన్ పొడవునా, ఆక్రమిత గోలన్ హైట్స్‌లో నెలకొన్న పరిస్థితుల పట్ల ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో అమాయకులు మరణించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దౌత్య మార్గాలకు మళ్లాల్సిన అవసరం వుందని గుటెరస్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ పేర్కొన్నారు. పూర్తి స్థాయి యుద్ధాన్ని ప్రస్తుత తరుణంలో ఏ దేశమూ, ప్రజలు భరించలేరని అన్నారు.

ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం ప్రతినిధి రవీనా షామ్‌దాసాని మాట్లాడుతూ, పౌర లక్ష్యాలు, సైనిక లక్ష్యాల మధ్య తేడాను గుర్తించాలని అంతర్జాతీయ మానవతా చట్టాలు స్పష్టంగా చెబుతున్నాయని, కానీ వాటిని ఎక్కడా ఎవరూ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యునిసెఫ్ డైరెక్టర్ కేథరిన్ రౌసెల్ మాట్లాడుతూ ఈ ఘర్షణల్లో లెక్కలేనంత మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

బొడిగె లక్ష్మయ్య భౌతికకాయం బీబీనగర్ ఎయిమ్స్‌కు అప్పగింత

- నివాళులర్పించిన నవతెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్, ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్, ఇతర సిబ్బంది





నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో,రామన్నపేట

అనారోగ్య కారణాలతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లో మరణించిన సీనియర్ న్యాయవాది, ఐలు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొడిగె లక్ష్మయ్య భౌతికకాయాన్ని ఆయన కుమారులు సుందరయ్య, బసవపున్నయ్య, కుమార్తె ఉదయం, ఇతర కుటుంబ సభ్యులు బీబీనగర్‌లోని ఎయిమ్స్‌కు అందజేశారు. మంగళవారం ఉదయం ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన భువనగిరి జిల్లా శోభనాద్రిపురానికి తరలించారు. బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం మధ్యాహ్నం ఒంటి గంట వరకు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా నవతెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్, ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ లక్ష్మయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐలుకు ఆయన అందించిన సేవలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బసవపున్నయ్యను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో నవతెలంగాణ ఎడిటోరియల్ బోర్డు సభ్యులు, సీనియర్ ఫొటో జర్నలిస్ట్ కె.నరహరి, జనరల్ మేనేజర్లు లింగారెడ్డి, రఘు, నరేందర్ రెడ్డి, ఉపేందర్, స్టేట్ బ్యూరో చీఫ్ బీ.వీ.ఎన్.పద్మరాజు, స్టేట్ బ్యూరో రిపోర్టర్లు గుడిగె రఘు, ఎస్.వెంకన్న, ఎ.ప్రశాంత్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సైదులు, ఐఎఫ్‌డబ్ల్యూజే సీనియర్ నేత బి.ఆనందం, టీడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తదితరులున్నారు. అనంతరం భౌతికకాయాన్ని బీబీనగర్ ఎయిమ్స్‌కు చెందిన అంబులెన్స్‌లో అక్కడి వైద్య కళాశాలకు తరలించారు. కాగా లక్ష్మయ్య రెండో కుమారుడు బసవపున్నయ్య నవతెలంగాణ ఎడిటోరియల్ బోర్డు మెంబర్‌గా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన కోడలు కల్పన టీఎస్‌యూటీఎఫ్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.

ఐలు రాష్ట్ర కమిటీ సంతాపం

బొడిగె లక్ష్మయ్య మరణం పట్ల ఐలు రాష్ట్ర కమిటీ సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు విద్యాసాగర్, రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి పార్థసారథి ఒక ప్రకటన విడుదల చేశారు. చనిపోయిన తర్వాత లక్ష్మయ్య భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు అప్పజెప్పడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఇలాంటి నిర్ణయాన్ని న్యాయవాదులు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు.

పేదోళ్లను రోడ్డున పడేస్తున్నారు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేయలేదనే కారణంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇక్కడి జనాలపై పగబట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే హైడ్రా పేరుతో పేదోళ్లను రోడ్డున పడేస్తున్నారని ఆయన వాపోయారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా పేరిట హడావుడి చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో సీఎం అన్నకు ఒక న్యాయం? పేదోళ్లకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై ముఖ్యమంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందు వాటికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అలాంటి నిర్మాణాలకు అసలు పర్మిషన్ ఇచ్చిందే కాంగ్రెస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నాగార్జున ఎన్ కన్వెన్షన్‌కు అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. నిబంధనల పేరిట పేదోళ్ల ఇండ్లను కూల్చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక ఖాయమని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

బీసీ నేతలతో భేటీ...

బీఆర్ఎస్‌కు చెందిన పలువురు బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ మంగళవారం భేటీ అయ్యారు. తమిళనాడులో బీసీల సంక్షేమం, వారి అభివృద్ధికి అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై అధ్యయనానికి పార్టీకి చెందిన నాయకులు త్వరలోనే ఆ రాష్ట్రంలో పర్యటిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంటులో బీఆర్ఎస్ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మండలిలో ఆ పార్టీ నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు శ్రీనివాసగౌడ్, జోగు రామన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ప్రజల సమస్యలు పట్టవా..?

- విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలి
- రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి
- అర్హులైన వారందరికీ రుణమాఫీ చేసి ఇండ్ల స్థలాలివ్వాలి :సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ- మిర్యాలగూడ

రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు.. ఆచరణలో మాత్రం ప్రజలెదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, పారిశుధ్యం లోపించి విష జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాల బారినపడి అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలని, ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్య దోపిడీని అరికట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ వైద్య బృందాలను పంపించి పేద ప్రజలకు వైద్య సేవలందించాలని కోరారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సురక్షితమైన మంచినీరు అందించాలని, పంటలు ఎండిపోకుండా సాగునీరు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్‌లను ఉపసంహరించుకునేలా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. కనీస వేతన చట్టం అమలయ్యేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతోందని, రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఇవ్వకపోవడంతో అప్పుల కోసం రైతులు ప్రయివేటు వడ్డీవ్యాపారులను ఆశ్రయిస్తున్నారని, వెంటనే ఆర్థిక సాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వృథాగా ఉన్నాయని, వాటిని లబ్దిదారులకు అందజేయాలని కోరారు. మిర్యాలగూడ, నల్లగొండ ప్రాంతాల్లో అంతర్గత డ్రయినేజీ అస్తవ్యస్తంగా ఉందని, దాని ఫలితంగా మురుగునీరు రోడ్లపై చేరి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, తక్షణమే డ్రయినేజీ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అరులైన వారందరికీ, జర్నలిస్టులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, ఎండీ అంజాద్, లక్ష్మీనారాయణ, దయానంద తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన మధ్యాహ్న భోజన కార్మికులు



నవతెలంగాణ - ముస్తాబాద్

రాష్ట్రంలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి సీతక్కను కలిసి విన్నవించినట్టు సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షురాలు సంతోషి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలంటే మార్కెట్‌లో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతి విద్యార్థిపై డబ్బులు పెంచాలని, నెలనెలా గౌరవ వేతనం వచ్చేలా చూడాలని కోరారు. హరే రామ హరే కృష్ణ ట్రస్ట్‌కు మధ్యాహ్నం భోజనం అప్పగించవద్దని మంత్రిని కోరినట్టు తెలిపారు. సమస్యలన్నింటినీ పరిష్కరించేలా చేసేలా కృషి చేస్తానని మంత్రి మాట ఇచ్చినట్టు చెప్పారు.

పార్టీ ఫిరాయింపులా..ఇప్పటి నుంచి కాదు

- కోర్టులో ఉన్న అంశంపై నేను స్పందించలేను : స్పీకర్ గడ్డం ప్రసాద్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్టీ ఫిరాయింపులు అనేది 15-20 ఏండ్లుగా నడుస్తోన్న ప్రాక్టీస్ అని స్పీకర్ గడ్డం ప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉన్నందున తాను ఆ అంశంపై మాట్లాడలేనని స్పష్టం చేశారు. ఎవరైతే పార్టీ ఫిరాయిస్తారో వారినే ఈ విషయాలు అడిగితే బాగుంటుందని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో నిర్వహించిన సీపీఏ సదస్సుకు హాజరయ్యేందుకు ఢిల్లీ వచ్చిన స్పీకర్, పార్లమెంట్ ఆవరణలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ ఫిరాయింపులపై స్పందిస్తూ... పై విధంగా వ్యాఖ్యానించారు. తాను వివాదాస్పద విషయాల్లోకి వెళ్లనన్నారు. స్పీకర్‌గా తాను... ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు అనుసంధానంగా తన విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు.

ఐసెట్‌లో 31,842 మందికి సీట్ల కేటాయింపు

- ఎంబీఏలో 25,747 మంది, ఎంసీఏలో 6,095 మంది
- సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు 27

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్ తుదివిడత కౌన్సెలింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐసెట్‌లో 71,647 మంది అర్హత సాధించారని తెలిపారు. 39,647 మంది ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారనీ, వారిలో 22,153 మంది వెబ్ ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. రాష్ట్రంలో 266 ఎంబీఏ కాలేజీల్లో 28,345 సీట్లు, 89 ఎంసీఏ కాలేజీల్లో 6,966 సీట్లు కలిపి 35,311 సీట్లు న్నాయని తెలిపారు. ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్‌లో ఎంబీఏలో 25,747 మంది, ఎంసీఏలో 6,095 మంది కలిపి 31,842 (90.2) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఎంబీఏలో 2,598 సీట్లు, ఎంసీఏలో 871 సీట్లు కలిపి మొత్తం 3,469 (9.8 శాతం) సీట్లు మిగిలాయని వివరించారు. 99 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 1,308 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసేందుకు ఈనెల 27 వరకు గడు వుందని తెలిపారు. కేటాయించిన కాలేజీల్లో ఈనెల 28 వరకు రిపోర్టు చేయా లనీ, ఒరిజినల్ టీసీ, ఇతర ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. ఇతర వివరాల కోసం https://tgicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరే ఉంచాలి

- కోలేటి దామోదర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చడం భావ్యం కాదనీ, పొట్టి శ్రీరాములు పేరే ఉంచాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ కోలేటి దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఒక ప్రాంతానికో లేక ఒక సామాజిక వర్గానికో చెందినవారు కాదని పేర్కొన్నారు. ఆయన గాంధీజీకి ప్రత్యక్ష శిష్యుడని తెలిపారు. అసాధారణ వ్యక్తిత్వం ఉన్న ఆయన పేరు తొలగించటం సమంజసం కాదని విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయం పేరు మార్చితే ఇప్పటి వరకు యూనివర్సిటీ జారీ చేసిన సర్టిఫికెట్ల గతేంటని ప్రశ్నించారు. అందుకే విశ్వవిద్యాలయానికి పేరు పెట్టిన తర్వాత దానిని మార్చే ప్రయత్నం చేయబోరని గుర్తు చేశారు. ఈ అంశాలన్నీ పరిగణనలోకి తీసుకుని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

మహబూబాబాద్ లోనే ఆర్‌సీవో కార్యాలయం

- ఈ విషయంలో తప్పుడు ప్రచారం మానుకోవాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ (ఆర్‌సీవో) కార్యాలయం మహబూబాబాద్‌లోనే ఉంటుందనీ, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సబ్ రీజనల్ కోఆర్డినేటర్ కార్యాలయాన్ని ములుగులో ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి సీతక్క మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీనిపై తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ములుగు, మహబూబాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఆర్‌సీవో సబ్ కార్యాలయం ఏర్పాటుతో భూపాలపల్లిజిల్లాతో పాటు, ములుగు ప్రాంత ప్రజలకు ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులు పని కట్టుకుని మహబూబాబాద్ నుంచి ఆర్‌సీవో కార్యాలయాన్ని ములుగు తరలిస్తున్నారంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనీ, ప్రజలెవ్వరూ దీన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- 30న ఇందిరా పార్కు వద్ద రైతు హామీల సాధన దీక్ష
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల హాజరు : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతు హామీల సాధన దీక్ష పేరుతో ఈ నెల 30న ఉదయం 11 గంటల నుంచి 24 గంటల పాటు దీక్ష చేయనున్నట్టు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రకటించారు. అందులో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి అసెంబ్లీలో కనీసం చర్చకు పెట్టలేదన్నారు. రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరం కాగా..మాఫీ చేసింది రూ.17 వేల కోట్లే అని చెప్పారు. రుణమాఫీ చేశామని సీఎం చెబుతుంటే కాలేదని మంత్రులు అంటున్నారనీ, దీనిలో ఏది నిజం అని ప్రశ్నించారు. రైతు భరోసా రూ.15 వేలు ఏమయ్యాయని నిలదీశారు. కౌలురైతులకు రూ.15 వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకే అని మాటమార్చడం దుర్మార్గమన్నారు. సన్నవడ్లు కొన్ని నియోజకవర్గాల్లోనే పండుతాయనీ, తెలంగాణ అంతటా ఎక్కువ పండించేది దొడ్డు వడ్లేనని చెప్పారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ తత్కాల్ ఫీజు గడువు 26

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తత్కాల్ ద్వారా ఫీజు చెల్లింపు గడువు ఈనెల 26 వరకు ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) డైరెక్టర్ పివి శ్రీహరి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధ, గురువారాల్లో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తత్కాల్ పద్ధతిలో ఫీజు చెల్లించాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఏప్రిల్ లేదా మేలో ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులు రూ.500, ఇంటర్మీడియెట్ విద్యార్థులు రూ.వెయ్యి తత్కాల్ ఫీజును అదనంగా చెల్లించాలని కోరారు.

శాంతిభద్రతలు సవ్యం

- మాజీ ఐజీ ప్రభాకర్‌రావు కోసం సాగుతున్న రెడ్‌కార్నర్ నోటీసు ప్రక్రియ
- రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలు అంతంతే
- గణేశ్ నిమజ్జనం ప్రశాంతం : మీడియా సమావేశంలో డీజీపీ వెల్లడి



నవతెలంగాణ- ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో శాంతిభద్రతలు సవ్యంగా ఉన్నాయనీ, గణేశ్ నిమజ్జనోత్సవం, మిలాద్-ఉన్-నబీ పండుగలు కూడా ప్రశాంత వాతావరణంలో జరిగాయని రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. మంగళవారం డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా సాగటంలో పోలీసు శాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో జరిపిన కృషి మంచి ఫలితాలనిచ్చిందని డీజీపీ మెచ్చుకున్నారు. గతంలో కంటే ఈ సారి భారీ సంఖ్యలో 1,38,658 గణపతి విగ్రహాల నిమజ్జనం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆయన చెప్పారు. కాగా, చార్మినార్ ప్రాంతంలో నిమజ్జనం సందర్భంగా ఒక వాహనంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాన్ని వెంటనే అదుపు చేసినట్టు తెలిపారు. నిమజ్జనం కంటే ముందు నిర్మల్‌లో చోటు చేసుకున్న మత ఉద్రిక్తతల కారణంగా ఆందోళనాకారులు కొన్ని వాహనాలను ధ్వంసం చేయటం జరిగిందనీ, ఈ సందర్భంగా 38 మంది నిందితులను గుర్తించి అరెస్ట్ చేశామని జితేందర్ తెలిపారు.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడైన మాజీ ఐజీ ప్రభాకర్‌రావును తీసుకురావటానికి సంబంధించి జారీ చేసిన రెడ్‌కార్నర్ నోటీసు ప్రక్రియ సీబీఐ ద్వారా కొనసాగుతున్నదనీ, అంతర్జాతీయంగా ఇంటర్‌పోల్ ద్వారా రెడ్‌కార్నర్ నోటీసు కొనసాగుతున్న ప్రక్రియలో కొంత జాప్యం చోటు చేసుకుంటున్నదని ఆయన తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ కోర్టులో కొనసాగుతున్నందున దానిపై ఎక్కువగా మాట్లాడటం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తు కోసం తాము అదనంగా 12వేల మంది ట్రెనీ కానిస్టేబుళ్ల సేవలను కూడా వినియోగించామని ఆయన తెలిపారు. మావోయిస్టుల కార్యకలాపాలు రాష్ట్రంలో సాగే ప్రసక్తే లేదనీ, వారి కార్యకలాపాలు ఎక్కువగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయని ఆయన ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. అప్పుడప్పుడు సరిహద్దులను దాటి రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నప్పటికీ.. గట్టి ఎదురుదెబ్బలు తింటున్నారని ఆయన స్పష్టం చేశారు. మావోయిస్టులు తమ హింసాయుత మార్గాన్ని వీడి ప్రజాస్వామ్య ప్రక్రియలోకి ప్రవేశించి ప్రజలకు సేవ చేయటానికి చక్కటి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తున్నదనీ, దానిని ఉపయోగించుకోవాలని డీజీపీ పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ మహేశ్ భగవత్, మల్టీజోన్ ఐజీలు సత్యనారాయణ, తరుణ్ జోషి, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ ఐజీ రమేశ్‌లు కూడా పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో సునీల్ యాదవ్‌కు బెయిలివ్వొద్దు

హైకోర్టులో సిబిఐ వాదనలు, తీర్పు వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏపీకి చెందిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్‌కు బెయిల్ మంజూరు చేయరాదని తెలంగాణ హైకోర్టులో సీబీఐ వాదించింది. విచారణలో జాప్యం జరుగుతుందన్న కారణంగా బెయిల్ ఇవ్వడానికి వీల్లేదంది. ఆర్థిక నేరాల విచారణలో జాప్యం జరిగినపుడు బెయిలు మంజూరు చేయవచ్చునీ, క్రిమినల్ కేసులో విచారణ జాప్యం పేరుతో బెయిల్ మంజూరుకు వీల్లేదని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తు చేసింది. వివేకా హత్య కేసులో రెండో నిందితుడైన యాదాటి సునీల్ యాదవ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. ఇదే కేసులో పలువురు నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందనీ, పిటిషనర్‌కు కూడా బెయిల్ ఇవ్వాలని కోరారు. గతంలోనే బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందనీ, అప్పటికి ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు లేనందున బెయిల్ ఇవ్వరాదని సీబీఐ వాదనల తర్వాత హైకోర్టు తీర్పును తర్వాత ప్రకటిస్తామని చెప్పి రిజర్వు చేసింది.

న్యాయవాదులుగా నమోదు తేదీలు ప్రకటించండి

లా పూర్తి చేసిన అభ్యర్థులు న్యాయవాదులుగా ఎన్‌రోల్ అయ్యేందుకు వీలుగా రాష్ట్ర బార్ కౌన్సిల్ తేదీలను ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జులై 31న రాసిన లేఖకు అనుగుణంగా స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్‌రోల్‌మెంట్ ఆపేయడాన్ని సవాల్ చేసిన పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భాస్కర్‌రెడ్డి విచారణ పూర్తి చేశారు. వెంటనే అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి ఎన్‌రోల్‌మెంట్ తేదీని ఖరారు చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్‌ను ఆదేశించి పిటిషన్లపై విచారణను ముగించారు.

మెడికల్ అడ్మిషన్లల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు : రాష్ట్ర ప్రభుత్వం

ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ కోర్సుల్లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్లను కల్పిస్తామని రాష్ట్ర సర్కార్ హైకోర్టుకు హామీ ఇచ్చింది. ఆ మేరకు అమలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలిచ్చింది. 2024-25 విద్యా సంవత్సరానికి మెడికల్ అడ్మిషన్లల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయడం లేదంటూ కామారెడ్డి బీజేపీ శాసనసభ్యుడు కె.వెంకటరమణారెడ్డి వేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల విచారణ పూర్తి చేసింది. ప్రభుత్వ హామీతో పిటిషన్‌పై విచారణను మూసేసింది.

130 కిలోమీటర్లకుపై గాలులు.. మేఘ విస్ఫోటనమే కారణం

- తాడ్వాయి పర్యావరణ విపత్తుపై వర్క్‌షాపులో శాస్త్రవేత్తలు, నిపుణులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ములుగు జిల్లా ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యం తాడ్వాయి అటవీ ప్రాంతంలో 130 కిలోమీటర్లకుపైగా గాలులు వీయడం, మేఘ విస్ఫోటనం వల్ల కుండపోత వర్షం కురవడంతో పర్యావరణ విపత్తు నెలకొందని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. తాడ్వాయి అటవీప్రాంతంలో జరిగిన పర్యావరణ విపత్తుపై మంగళవారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో పీసీసీఎఫ్(హెఓఎఫ్ఎఫ్) ఆర్ఎం.డోబ్రియల్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. అందులో అటవీ శాఖ ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులు, ఎన్ఆర్ఎస్‌సీ, ఎన్ఏఆర్ఎల్, ఎన్‌జీఆర్ఐ, ఐఎండీ శాస్త్రవేత్తలు, ఎన్ఐటీ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు పాల్గొని శాస్త్రీయ ఆధారాల గురించి చర్చించారు. ములుగు డీఎఫ్ఓ రాహుల్ కిషన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అక్కడ జరిగిన నష్టాన్ని కూలంకషంగా వివరించారు. విపత్తు జరిగిన రోజు అక్కడ విపరీతమైన గాలులు, భారీ వర్షం ఒకే చోట కురవడం వలన కేవలం ఆ ప్రాంతంలోనే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో రెండు ప్రాంతాల్లో ఒకేసారి వాయుగుండం సంభవించడం వల్ల ఇక్కడ గంటకు 130-140 కిలోమీటర్ల వేగంతో గాలి వీచిందని వాతావరణ నిపుణులు తెలిపారు.. గాలి వీచే దిశ ఈ ప్రాంతంలోనే బలంగా ఉండడం వల్ల ఈ విపత్తు జరిగి ఉండవచ్చు అని వివరించారు. దాంతో పాటుగా బలమైన మేఘాలు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమై విస్ఫోటనం చెందటంతో అత్యంత భారీ వర్షం కురిసిందనీ, దీనివల్లనే అక్కడ విపత్తు నెలకొందని వాతావరణ నిపుణులు తెలిపారు. ఆ ప్రాంత నేలలో చెట్లు త్వరగా ఎదగటం, చెట్ల వేర్లు లోతుగా కాకుండా అడ్డంగా విస్తరించడం కూడా చెట్లు త్వరగా పడిపోవడానికి కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభావిత ప్రాంతం దాదాపు 332 హెక్టార్లుగా ఉందనీ, దాదాపు 50వేల చెట్లు నేలకొరిగాయని తెలిపారు. పీసీసీఎఫ్ డోబ్రియల్ మాట్లాడుతూ.. సంఘటన జరిగిన ప్రదేశాన్ని స్థానిక ప్రజల నుంచి పశువుల నుంచి, నిప్పు నుంచి పూర్తిగా సంరక్షించాలనీ, తద్వారా ఆ ప్రాంతంలో పెరిగే వృక్ష జాతులను సంరక్షించడం సాధ్యమవుతుందని తెలిపారు. విపత్తు జరిగిన ప్రాంతంలో ఉండే వన్యప్రాణుల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అధికారులను ఆదేశించారు. చెట్లు నేలకొరిగిన ప్రాంతంలో కలుపు మొక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్‌సీ నుంచి ఎమ్‌వీ రమణ, ఎన్ఏఆర్ఎల్ నుంచి డాక్టర్ అమిత్ పి.కేసర్కర్, ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు డాక్టర్ తన్వి ఆరోరా, షకీల్ అహ్మద్, పీసీసీఎఫ్ (చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్(కంపా) సువర్ణ, పీసీసీఎఫ్(అడ్మిన్) సునీతా భగవత్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.



'శాంతి'కి అర్థం మారుతోంది

హంగేరియన్ విదేశాంగ మంత్రి

అంతర్జాతీయ రాజకీయాల్లో "శాంతి" అనేది శాప పదంగా మారడం తప్పు అని హంగేరియన్ విదేశాంగ మంత్రి పీటర్ స్జిజార్టో నొక్కి చెప్పాడు. రష్యా, ఉక్రెయిన్ మధ్య పోరాటం, మధ్యప్రాచ్యంలోని సంఘర్షణ తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. అది "ఏ క్షణంలోనైనా ప్రపంచ భద్రతకు ప్రమాదకరంగా మారవచ్చు" అని సోమవారంనాడు న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమ్మిట్ ఆఫ్ ఫ్యూచర్ సందర్భంగా స్జిజార్టో తన ప్రసంగంలో అన్నాడు. ఉద్రిక్తతలు పెరుగుతూ ఉంటే మానవాళి రెండు "విచారకరమైన" దృశ్యాలను ఎదుర్కొంటుంది: మూడవ ప్రపంచ యుద్ధం లేదా ప్రపంచం మళ్లీ కూటములుగా విభజించబడుతుందని ఆయన హెచ్చరించాడు.

అటువంటి పరిణామాలను నివారించవచ్చా అనేది ఇప్పుడు ప్రశ్న. "శాంతి అనుకూల మెజారిటీ అంతర్జాతీయ రాజకీయాల్లో 'శాంతి' అనే పదాన్ని ఒక బూతుపదంగా ఉపయోగించకుండా చూసుకోగలదా" అని విదేశాంగ మంత్రి నొక్కిచెప్పాడు. "యూరోపియన్ రాజకీయ నాయకులు సాధారణంగా ఐరోపాకు దూరంగా ఉంటే కొన్ని యుద్ధాలకు దౌత్యం, శాంతియుత పరిష్కారాలకు అనుకూలంగా వాదిస్తారు. కానీ వర్తమానంలో దురదృష్టవశాత్తు ఐరోపాలో యుద్ధం జరుగుతోంది. శాంతికి అనుకూలంగా వాదించే వారిపైన కళంకాన్ని ఆపాదించటం, దాడి చేయటం జరుగుతోంది" అని అతను చెప్పాడు. స్జిజార్టో ప్రకారం, ఒకవైపు ఐరోపా సంఘర్షణకు ఆజ్యం పోస్తూ, మరోవైపు సంక్షోభానికి దౌత్యపరమైన పరిష్కారం కోసం పిలుపునిచ్చే వారిని "రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆడిస్తున్న తోలుబొమ్మలుగా, రష్యన్ గూఢచారులుగా బ్రాండ్ చేస్తున్నారు".

ప్రస్తుత సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థ తప్పనిసరిగా ప్రాథమిక మార్పుకు లోనవాలని, ఇందులో ఐక్యరాజ్య సమితి "ప్రధాన పాత్ర"ను పోషించాలని ఆయన వాదించాడు. "దౌత్యం అంతర్జాతీయ విధాన రూపకల్పనకు సాధనాలను అందించాలి. ఇది చర్చలపై ఆధారపడి ఉండాలి... శాంతి కోసం వాదించే వారిని అప్రతిష్టపాలు చేసే ప్రయత్నాలను మనం నిలిపివేయాలి" అని ఆయన నొక్కి చెప్పాడు. చాలా యూరోపియన్ యూనియన్ సభ్య దేశాల మాదిరిగా కాకుండా, రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేయడానికి హంగేరీ నిరాకరించటమే కాకుండా మాస్కోపై నాటో కూటమి ఆంక్షలను విమర్శించింది. సంక్షోభానికి దౌత్యపరమైన పరిష్కారం కోసం స్థిరంగా పిలుపునిచ్చింది.

జూలైలో, బుడాపెస్ట్ యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన తర్వాత, హంగేరియన్ ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్ మాస్కో, కీవ్‌ల మధ్య వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నంలో 'శాంతి మిషన్'ను ప్రారంభించాడు.



ఉక్రెయిన్, రష్యా, చైనాలను సందర్శించిన ఆయన, అమెరికాలో రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యాడు. ఐరోపాలో నాటో విస్తరణకు సంబంధించి రష్యా భద్రతావసరాలను పరిగణలోకి తీసుకోవలసి ఉంటుందని ఆయన భావిస్తున్నాడు. అయితే ఇలా తన భద్రతను పట్టించుకోకపోవటాన్ని ఫిబ్రవరి 2022లో రష్యా సైనిక చర్యను ప్రారంభించడానికి ప్రధాన కారణాలలో ఒకటిగా మాస్కో పేర్కొంది.

అయితే ఓర్బన్ చొరవ బ్రస్సెల్స్ లో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. హంగేరియన్ ప్రధాని "యూరోపియన్ యూనియన్ కి ఏ రూపంలోనూ ప్రాతినిధ్యం వహించడం లేదు"అని నాటో కూటమి విదేశాంగ విధాన చీఫ్ జోసెప్ బోరెల్, విక్టర్ ఓర్బన్ ప్రతిపాదించిన శాంతి మిషన్‌ను "ఒక సమస్య" అని, ఇది "ఆమోదయోగ్యం కాదు" అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు చార్లెస్ మిచెల్ ప్రకటించాడు.

ప్రపంచ గమనం

లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలువకుండా.. శాశ్వత పరిష్కారం చేయాలి

- అక్రమంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జరిమానా : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలువకుండా శాశ్వత పరిష్కారం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో అడిషనల్, జోనల్ కమిషనర్లు, ఇతర విభాగాల హెచ్ఓడీలతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలిచి కాలనీవాసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి శాశ్వత పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ కమర్షియల్‌గా ఉండి, గృహ రెసిడెన్షియల్ ట్యాక్స్ చెల్లిస్తున్న కమర్షియల్ ఆస్తులకు నోటీసులు జారీ చేసి ట్యాక్స్ రివిజన్ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మాపప్ రౌండ్ నిబంధనలు అమలు చేయాలి

- మంత్రి దామోదరకు టీపీహెచ్‌డీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇన్‌సర్వీస్ కోటాకు సంబంధించిన అన్ని సీట్లను ఆ డాక్టర్లకే వచ్చేలా మాపప్ రౌండ్ విత్ కన్వర్షన్ నిబంధనలను అమలు చేయాలని తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ (టీపీహెచ్ డీఏ) కోరింది. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ నాయకత్వంలో ప్రతినిధులు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా తెలంగాణ స్థానికత కలిగి ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన తెలంగాణ ఇన్ సర్వీస్ వైద్యులకు పీజీ అడ్మిషన్లలో స్థానికులుగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్లకు వెహికిల్ అలవెన్స్ మంజూరు చేయాలని వారు కోరారు.

ప్రజావాణికి 306 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 360 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ సమస్యలకు సంబంధించి 138, విద్యుత్ శాఖకు సంబంధించి 38, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 36, ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి 26, మున్సిపల్ శాఖకు సంబంధించి 17, ఇతర శాఖలకు సంబంధించి 105 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మండలానికో ఎంఈవో నియామకం

- 609 మండలాలకు ఇన్‌చార్జీ మండల విద్యాధికారులు
- 16 మండలాల్లో రెగ్యులర్ ఎంఈవోలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి, పర్యవేక్షణను పెంచడానికి సర్కారు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మండలానికో మండల విద్యాధికారుల (ఎంఈవో)ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 632 మండలాలున్నాయనీ, 16 మండలాల్లోనే రెగ్యులర్ ఎంఈవోలున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 609 మండలాల్లో ఇన్‌చార్జీ ఎంఈవోలుగా సీనియర్ గెజిటెడ్ హెడ్మాస్టర్లకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించామని వివరించారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంతోపాటు పర్యవేక్షణ మెరుగుపడుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలతోపాటు యూనిఫారాల పంపిణీ వంటి పథకాలను పటిష్టంగా అమలు చేసేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హాజరు, సెలవుల మంజూరు ఇంక్రిమెంట్ల చెల్లింపు వంటివి సులభతరమవుతుందని వివరించారు. ఎంఈవో పోస్టులు సుదీర్ఘకాలంగా ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కోర్టు కేసులతో భర్తీ కాలేదని పేర్కొన్నారు. ఏడు మండలాలకు ఇన్‌చార్జీ ఎంఈవోలను నియమించలేదు.

విద్యారంగానికి శుభపరిణామం : టీఆర్టీఎఫ్

రాష్ట్రంలో 20 ఏండ్ల తర్వాత మండలానికి ఒక ఎంఈవోను నియమించడం ప్రాథమిక విద్యారంగానికి శుభపరిణామమని టీఆర్టీఎఫ్ అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి తెలిపారు. ఇదే విధంగా పూర్తిస్థాయి పదోన్నతులు కూడా కల్పించాలని కోరారు. ప్రాథమిక విద్య బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఇది కోర్టు ధిక్కరణ : ఎల్సీజీటీఏ

పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇచ్చిన ఉత్తర్వులు కోర్టు ధిక్కరణ కిందికి వస్తాయని లోకల్ క్యాడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్సీజీటీఏ) అధ్యక్షులు ఎం వీరాచారి తెలిపారు. గతంలో కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని పోస్టులకూ పదోన్నతులను ప్రభుత్వ ఉపాధ్యాయులకే ఇస్తామంటూ రాతపూర్వకంగా ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ అఫిడవిట్‌కు వ్యతిరేకంగా ఇప్పుడు సంచాలకులు ఇచ్చిన ఉత్తర్వులు కోర్టును ధిక్కరించడమే అవుతుందని వివరించారు. తక్షణమే ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని పదోన్నతులనూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఇచ్చి కోర్టు తీర్పులను గౌరవించాలని కోరాడు.

లెబనాన్‌పై దాడులు అమానుషం

ఇజ్రాయెల్‌ను ఖండించిన నాటో స్పెయిన్



ఇజ్రాయెల్ బీరుట్, దక్షిణ లెబనాన్‌పై సోమవారం బాంబు దాడి చేసింది. ఇది సీనియర్ హిజ్‌బుల్లా కమాండర్‌ను, ఆయన అనుచరుల ఆయుధ డిపోలు, రాకెట్ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్టు పేర్కొంది. షియా మిలీషియా ఉత్తర ఇజ్రాయెల్‌పై క్షిపణులను పేల్చడం ద్వారా ప్రతిస్పందించింది. "వారాంతంలో ఇజ్రాయెల్‌పై హిజ్‌బుల్లా దాడులకు ప్రతిస్పందనగా, ఈ రోజు దక్షిణ, తూర్పు లెబనాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడి చేయడంపై స్పానిష్ ప్రభుత్వం తీవ్ర నిరాశ, ఖండనను వ్యక్తం చేసింది. "ఇది వందలాది మందిని చంపింది" అని మాడ్రిడ్‌లోని విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం సాయంత్రం తెలిపింది. "పౌర జీవితాలను, అంతర్జాతీయ మానవతా చట్టం ప్రాథమిక సూత్రాలను గౌరవించాలని" ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం 1701ని పూర్తిగా అమలు చేయాలని స్పెయిన్ అన్ని పార్టీలకు పిలుపునిచ్చింది.

"యుద్ధాన్ని అన్ని విధాలుగా నివారించాలి" అని స్పానిష్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. "ప్రాంతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి గాజాలో తక్షణ, శాశ్వత కాల్పుల విరమణ ఖచ్చితంగా అవసరం." గత వారం ఇజ్రాయెల్, హిజ్‌బుల్లా మధ్య నెలల తరబడి సాగిన వివాదాలు, లెబనీస్ సమూహం ఉపయోగించే వేలాది పేజర్లు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలు ఏకకాలంలో పేలడంతో కనీసం 37 మంది మరణించారు, పిల్లలతో సహా 3,000 మంది గాయపడ్డారు. శుక్రవారం, ఇజ్రాయెల్ జెట్‌లు బీరూట్‌లో బాంబు దాడి చేసి సీనియర్ హిజ్‌బుల్లా కమాండర్ ఇబ్రహీం అకిల్‌ను చంపాయి. ఇజ్రాయెల్ జెట్‌లు బీరుట్, బెకా లోయపై దాడి చేయడంతో హిజ్‌బ్లా ఆదివారం ఉత్తర ఇజ్రాయెల్‌లోకి, సోమవారం మధ్యాహ్నం మరొక క్షిపణితో ప్రతిస్పందించింది. సోమవారం జరిగిన ఇజ్రాయెల్ దాడుల్లో 350 మందికి పైగా మరణాలు, 1,200 మందికి పైగా గాయపడినట్లు లెబనీస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. మృతులలో 42 మంది మహిళలు, 24 మంది పిల్లలు ఉన్నారని అధికారులు తెలిపారు.

గత అక్టోబర్ నుంచి తక్కువ-తీవ్రత కలిగిన క్షిపణి కాల్పులు, పరస్పర వైమానిక దాడులకు ఇజ్రాయెల్, హిజ్‌బుల్లా పాల్పడుతున్నాయి. అయితే ఇజ్రాయిలీ సైన్యం గాజాలో హమాస్‌ను "నిర్మూలన" చేయడంపై తన ప్రధాన ప్రయత్నాన్ని కేంద్రీకరించింది. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడులలో దాదాపు 1200 మంది ఇజ్రాయిలీలు మరణించారు. అప్పటి నుంచి గాజాలో 41,000 మందికి పైగా పాలస్తీనియన్ను

'గడ్డి అన్నారం' చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ- ఎల్బీనగర్

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్, యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్స్ బండి మధుసూదన్ రావు, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, గణేష్ నాయక్‌లను మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. తర్వాత వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చిలుక నరసింహా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, లింగ స్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, వంగాల శ్రీకాంత్ రెడ్డి, గోవిందు భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచారం కేసులో ఇద్దరు అరెస్ట్

నవతెలంగాణ-హయత్ నగర్



వ్యభిచారం కేసులో ఇద్దరు వ్యక్తులను ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మన్సూరాబాద్‌లోని హిమపురి కాలనీలో నివాసం ఉంటున్న రవిశెట్టి దయాకర్...ఇతని స్వస్థలం సిద్దిపేట జిల్లా. గజ్వేల్ వాస్తవ్యులు. బతుకు దెరువు కోసం నగరానికి వలస వచ్చి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ భారమై గత్యంతరం లేక అతను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే కస్టమర్‌లను తెచ్చి మహిళలతో వ్యభిచారం చేయించే వాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని రవిశెట్టి దయాకర్‌తో పాటుగా ఉప్పల్‌కు చెందిన కస్టమర్ అయిన సుదర్శన్ కూడా అదుపులోకి తీసుకున్నారు. మహిళను హెూమ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి



- పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి
- కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ ఆమ్రపాలి కాట ఎల్బీనగర్ జోన్‌లోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ నిర్వహణ, రోడ్లపై పాట్ హెూల్స్, రోడ్ల స్థితి గతులను పరిశీలించారు. సరూర్ నగర్ నుండి ఎల్బీనగర్, నాగోల్ రోడ్ మీదుగా ఉప్పల్ భగాయత్, ఉప్పల్ స్టేడియం రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి సంబంధిత అధికారులకు రోడ్డు మరమ్మతులు, శానిటేషన్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సరూర్ నగర్, ఉప్పల్, రామంతపూర్ చెరువులను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్స్, ఫాగింగ్ తదితరాలను చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల పై ఏర్పడిన పాట్ హెూల్స్ ను పూడ్చి వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండు గంటల పాటు కురిసిన వర్షం

- భారీగా నిలిచిన వాహనాలు
- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీరు

నవతెలంగాణ-హయత్ నగర్











ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో సుమారు రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. దీంతో విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధి నుండి చింతల కుంట, పనామ, హయత్ నగర్ పుల్లా రెడ్డి స్వీట్ షాప్ వద్ద, అదేవిధంగా మన్సూరాబాద్ నుండి బండ్లగూడకు వెళ్లే దారిలో డబుల్ బెడ్ రూమ్ వద్ద భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపునీరు నిలిచిపోవడంతో వాహనదారులు అందులో నుండి వెళ్లాలంటే భయపడి కొందరు మాత్రం వెనుదిరిగి వెళ్లిపోయారు. ప్రస్తుతం నగర కార్పొరేటర్లు ఏమో వేరే రాష్ట్రంలో పర్యటనలో ఉండగా మాన్ సూన్ టీమ్, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది మాత్రం చూద్దామన్నా కానరావడం లేదని వాహన దారులు మండి పడుతున్నారు. మన్సూరాబాద్‌లోని వీకర్ సెక్షన్ కాలనీలో ఓ

ఇంట్లోకి చేరిన వర్షపు నీటిని భయటికి తీస్తున్నాడు.

నవతెలంగాణ- నాగోల్

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాగోలు డివిజన్‌లోని పలు కాలనీల రోడ్లు జలమయంగా మారాయి. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి బండ్లగూడలోని శ్రావణ శ్రీ ఎన్ క్లౌ కాలనీలోని రోడ్లపై వరద నీరు నదిల ప్రవహిస్తుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి



- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, పేద రైతును ధనికుడిగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో టెస్కాబ్ వైస్ చైర్మెన్, డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన రైతు సేవా సహకార సంఘం 51వ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు పథకాల అమలుకు శ్రీకారం చుట్టామని అన్నారు. అందులో రైతు శ్రేయస్సే ధ్యేయంగా రుణమాఫీ చేశామన్నారు. ప్రతి రైతుకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్‌ది అని కొనియాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. అలాగే రైతు సేవా సహకార సంఘాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం ఎఫ్ఎస్‌సీఎస్ అనేక కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. అందులో భాగంగానే రైతులకు టార్పాలిన్లు, స్ప్రేర్ పంప్స్ అందజేస్తున్నట్లు వెల్లడించారు. కోహెడలో ఉన్న సంఘం గోడౌన్లను రైతుల కోసం వినియోగిస్తామన్నారు. ఇప్పటికే ఉన్న రెండు గోడౌన్లతో పాటు మరో గోడౌన్‌ను నిర్మించి రైతులకు ధాన్యం, కూరగాయలు, పండ్లు సహా ఇతర సామాగ్రి నిల్వ ఉంచుకునేందుకు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మెన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, కుతాడి నర్సింగరావు, కొంద్రు స్వప్నశ్రీనివాస్, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మనర్సింహ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు కొశికె ఐలయ్య, కాకుమాను సునీల్, నక్క శివలింగం గౌడ్, గుండా భాగ్యమ్మధన్‌రాజ్, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, వస్పరి బాబయ్య, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రభుత్వం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 1వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 1వ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మనకు అంటువ్యాధులు రావని అన్నారు. డెంగ్యూ, మలేరియా ఇతర అంటు వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ సునీత, డా.గాయిత్రి, సూపర్వైజర్ కమల, రాజేందర్, ఎం.పి హెచ్ ఏ.ప్రవీణ్, శానిటేషన్ అధికారి వి.యాదగిరి, జవాన్లు జగదీశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిని కలిసిన బీసీ నేతలు

నవతెలంగాణ-హయత్‌నగర్

బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రతినిధులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సోషల్ జస్టిస్ పార్టీ నేతలు మంగళవారం దీపాదాస్ మున్షీని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో కులగణన అంశంపై మాట్లాడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఆ ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



అనంతరం దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని కూడా కూడా చెప్పారు. ఆమెను కలిసిన వారిలో ఫోరమ్ ప్రతినిధులు ప్రొ.ఇనుకొండ తిరుమలి, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కేవి గౌడ్, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, బిక్కి ప్రధాన కార్యదర్శి దాసరి కిరణ్, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ జేఏసీ అధ్యక్షుడు అవ్వారు వేణు, బత్తిని కీర్తిలత గౌడ్, గౌలికర్ నర్సింగ్, మురళీ తదితరులు ఉన్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో స్వచ్ఛతా హీ సేవా హై కార్యక్రమం



నవతెలంగాణ - ధూల్ పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్ లో స్వచ్ఛతా హీ సేవా హై కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలలో భాగంగా, భారతదేశంలో స్వచ్ఛతా హీ సేవా హై అనే థీమ్‌పై రెండు వారాల సుదీర్ఘ కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులలో అటవీ సంపద, వన్య ప్రాణుల పరిరక్షణ, పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అత్తాపూర్‌లోని ప్రీమియా అకాడమీ స్కూల్‌కు నుండి గ్రేడ్ 1, 2కి చెందిన సుమారు 250 మంది విద్యార్థులు సందర్శించి జూ పార్క్ గోల్డెన్ జూబ్లీ పైలాన్‌లో స్వాహాత ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. జూ పార్క్స్ డైరెక్టర్ (ఎఫ్ఎసి), డైరెక్టర్ (ఎఫ్ఎసి), క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్ వన్యప్రాణుల సంరక్షణలో జూ పాత్ర గురించి వివరించారు. అనంతరం బయోస్కోప్ హాలులో ప్రదర్శించిన వన్యప్రాణుల చిత్రాన్ని విద్యార్థులు తిలకించారు. సరీసృపాల గృహంలో జరిగిన పాముల అవగాహన ప్రదర్శనలో విద్యార్థులకు పాములపై క్లుప్తంగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ ఎం బర్నోభ, అసిస్టెంట్ క్యూరేటర్-2 అమృత, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మాధవిలత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకట్ రావు, పీఆర్ఓ హెచ్ ఎం హనిఫుల్లా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు

పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో అవగాహన

24గంటల్లో వివరాలు అందిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా నియంత్రించడంలో జీహెచ్ఎంసీ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ల సమన్వయంతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు ప్రబలకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారు. ప్రతి పీ.హెచ్.సీ, బస్తీ దవాఖానా, ప్రభుత్వ ఆస్పత్రులలో డెంగ్యూకు సంబంధించిన పరీక్షలు చేసి 24 గంటల్లో పాజిటీవ్/నెగిటీవ్ వివరాలను ప్రజలకు అందిస్తున్నారు. సంబంధితుల ఫోన్లకు వాట్సప్ మెసేజ్ పంపిస్తున్నారు. గుర్తించిన కేసులకు చికిత్సలు అందిస్తున్నారు. నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు యాంటీ లార్వా ఆపరేషన్‌లు, ఫాగింగ్, పైరెత్రమ్ రసాయనాలను స్ప్రే చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి కాలనీలలో ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం చేయడంతో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు.

వారానికి ఒక సారైనా తొలగించాలి

గత మూడు సంవత్సరాల నుండి డెంగ్యూ కేసులను గుర్తించిన ఏరియాలను హాట్ స్పాట్‌గా గుర్తించి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమల వ్యాప్తిని నివారించడంలో భాగంగా ఇళ్లలో నీరు నిల్వ ఉండే డ్రమ్‌లు, కుండలు, ఓవర్ హెడ్ ట్యాంక్‌లలో ఉండే నీటిని కనీసం వారానికి ఒక సారి తొలగించి శుభ్రంగా కడిగి ఆరబెట్టిన తర్వాత నీటిని నింపుకొని వాడుకున్నట్లైతే డెంగ్యూ, మలేరియా మొదలగు జబ్బులు రాకుండా నివారించవచ్చని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా పూల కుండీలు, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మంచి పౌష్టికాహారం, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలి. ప్రజలు పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్స్ తదితర వ్యాధులకు గురైతే ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేసుకుని తగిన చికిత్సలు పొందాలని జీహెచ్ఎంసీ వైద్యాధికారులు నగర ప్రజలను కోరారు.

ఏఎంఎస్‌ను కొనసాగించండి

- ఎండీ అశోక్ రెడ్డికి కాంట్రాక్టర్ల వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాన్యువల్ మెయింటెనెన్స్ సిస్టం (ఏఎంఎస్) కొనసాగించాలని ఏఎంస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇనామ్ ఉల్ హక్ కోరారు. ఈ మేరకు ఎండీ అశోక రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాము ఏఎంస్ కింద జలమండలి పరిధిలోని అన్ని డివిజన్లలో ఎమర్జెన్సీ పనులు మొదలు ఎంసీసీ ఫిర్యాదుల్లో వచ్చే పొల్యూషన్, లీకేజీలు, చోకేజీలు, డ్యామేజ్ అయిన సీవరేజి మ్యాన్ హెూళ్లు, పైపు లైన్ల మరమ్మతులు, సివిల్ వర్కులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ వరకు అన్ని పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఎస్ఎస్ఆర్ పద్ధతి అమల్లో ఉన్నప్పుడు చాలా తక్కువ మొత్తంలో పని కేటాయించే వారని, దీని వల్ల అంతే స్థాయిలో పనులు జరిగేవన్నారు. కానీ తర్వాత వచ్చిన ఏఎంస్ వల్ల తక్కువ కాలంలో అన్ని రకాల పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గత వ్యవస్థలో 12 శాతం జీఎస్టీ ఉంటే ఇప్పుడు 18 శాతం జీఎస్టీ కడుతున్నామన్నారు. అంతే కాకుండా మెటీరియల్ ఖర్చు కూడా పెరిగిందన్నారు. అయినప్పటికీ జలమండలి అధికారుల ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ఇందుకు థర్డ్ పార్టీ నుంచి క్వాలిటీ ధ్రువపత్రాల్ని సైతం అందుకుంటున్నామని చెప్పారు. అంతే కాకుండా ఈ ఏఎంస్ వల్ల తాము చేసిన పనులకు నిర్ణీత గడువులోగా బిల్లులు కూడా అందుకుంటున్నామన్నారు. ఇందుకోసం ఎండీ అశోక్ రెడ్డికి, బోర్డు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కానీ కొన్ని కాంట్రాక్టర్ల అసోసియేషన్లు ఏఎంస్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని.. బోర్డు పాలసీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. కానీ తమ మద్దతు మాత్రం ఏఎంఎస్ కే ఉందని స్పష్టం చేశారు. ఈ ఏఎంఎస్ వ్యవస్థను భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగించాలని, అందుకు తమ అసోసియేషన్ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

మహిళలకు రక్షణ కల్పించాలి : లక్ష్మమ్మ



నవతెలంగాణ - ధూల్ పేట్

మహిళల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా సౌత్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మమ్మ అన్నారు. చార్మినార్, బహదూర్పుర ఐద్వా జోన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ అబ్దుల్ సత్తార్‌తో కలిసి ఆమె మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెచ్చరిల్లిపోతున్నాయన్నారు. వయసుతో సంబంధం లేకుండా దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. దౌర్జన్యాల పై పోరాటాలు చేయాల్సిన అవసరం అస్సన్నమైందని ఆమె చెప్పారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేయబోతున్న ఈ కమిటీ రాబోయే రోజుల్లో చార్మినార్ బహదూర్ ప్రాంతంలో మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగిన, గొడవలు, కుటుంబ కలహాలు ఏర్పడిన ఐద్వా మీకు తోడుగా, నీడగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై మేమందరం కలిసి పోరాటం చేద్దామన్నారు. ఐద్వాని బలపరుచుకుందాం అని ఆమె చెప్పారు. అనంతరం జోన్ నాయకులు అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఐద్వా కమిటీని బలుపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేయాలని, దానికి మేమందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. తర్వాత నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా అఖ్తర్ బేగం, ఉపాధ్యక్షురాలుగా నసీబ్ జాన్, కార్యదర్శిగా జహీదాబేగం, సహాయ కార్యదర్శిగా యూనుస్ బేగం, కోశాధికారిగా ముంతాజ్ ఖాతూన్, సభ్యులుగా ఎగ్బాల్ బేగం, పర్వీన్ బేగం, నూర్జహా బేగం, ఎండి పర్వీన్ తదితరులను ఎన్నుకున్నారు.

విల్లాలో చోరీకి యత్నం

నవతెలంగాణ - నాగోల్

గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన విల్లాలో చోరీకి ప్రయత్నించారు. విలువైన వస్తువులు దొరక్కపోవడంతో వచ్చిన దారినే వెళ్లిపోయారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు.. నాగోలు డివిజన్ పరిధిలోని ఫతుల్లాగూడ గోల్డెన్ విల్లాస్ విల్లా నంబరు 179 యజమాని మహేందర్ ఇటీవల కుటుంబంతో అమెరికా వెళ్లాడు. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో పక్కనున్న అటవీ ప్రదేశం నుంచి అయిదుగురు గోడ దూకి లోనికి ప్రవేశించారు. మహేందర్ ఇంటి కిటికీ గ్రిల్స్ తొలగించి లోపలికి ప్రవేశించారు. అంతటా వెతికినా విలువైన వస్తువులు దొర కృపోవడంతో పక్కనే ఉన్న 178 నంబరు విల్లా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆ ఇంటి యజమాని గమనించి అరవడంతో గోడ దూకి అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, నాగోలు ఠాణా ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కృష్ణ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మంగళవారం కూడా సీఐ ఆధ్వర్యంలో మూసీ పరివాహక ప్రాంతం, నాగోల్ అటవీప్రాంతం లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు.

తిరుపతి లడ్డు ప్రసాదంపై సీబీఐ విచారణ జరిపించాలి

- మాజీ ఎంపీ వి.హెచ్.హనుమంతరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తిరుపతి లడ్డు ప్రసాదంపై సీబీఐ చేత విచారణ జరిపించాలని మాజీ ఎంపీ వి.హెచ్.హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్ నగర్, టీటీడీలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంపై సీబీఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. తిరుమలలో జరుగుతున్న ఘటన తీవ్రంగా కలిచివేసిందన్నారు. ప్రపంచంలోనే వెంకన్న లడ్డుకు పవిత్రత ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి పవిత్రమైన లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం దారుణమన్నారు. ప్రపంచ దేశాలలో వెంకన్న భక్తులు ఉన్నారన్నారు. గతంలో వైసీపీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉందని, తిరుమలలో దేవుడిపై ఒట్టు వేస్తూ రాజకీయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తాను చేస్తున్న దీక్షతోనైనా కేంద్ర ప్రభుత్వంలో చలనం రావాలన్నారు.

ఈ సమస్య తొందరగా పరిష్కరించాలని, లేకపోతే ప్రజల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. భగవంతుడి దగ్గర అవినీతికి పాల్పడటం దౌర్భాగ్యం అన్నారు. సీబీఐ ఎంక్వైరీ త్వరగా చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

అనారోగ్యంతో బాధపడుతూ సూర్య హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుంటున్న లక్ష్మీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పబ్బుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామానికి అందరూ సహకరించాలి

- పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్



నవతెలంగాణ-శామీర్‌పేట

స్వచ్ఛ గ్రామమే తమ ధ్యేయమని, దీనికి గ్రామస్తులందరూ సహకరించాలని మజీద్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శామీర్‌పేట మండలం మజీద్‌పూర్‌లో పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్ సిబ్బందితో డ్రయినేజీ క్లీనింగ్, రోడ్లకు ఇరువైపులా చెత్త చెదారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీంతో రోగాలు దరిచేరవని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ వీరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు

ఐక్యంగా పోరాడాలి



- నిస్వార్థ ప్రజా సేవకులు కమ్యూనిస్టులే
- సీపీఐ(ఎం) మహాసభలో మండల కార్యదర్శి ఎన్. సబిత

నవతెలంగాణ-ఘట్‌కేసర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజలు ఐక్యమత్యంతో పోరాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్. సబిత పిలుపునిచ్చారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) రెండో శాఖ మహాసభకు హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందు సీపీఐ(ఎం) జెండాను ఆమె ఎగురవేశారు. అనంతరం సీతారాం ఏచూరికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం మినహాయిస్తే మిగతా ఐదు గ్యారంటీలు అమలుకు నోచుకోవటం లేదన్నారు. రైతు రుణమాఫీ అందరికీ అందలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ వినియోగదారుల బ్యాంక్ అకౌంట్‌లలో జమకావడం లేదన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న నిరుపేదలకు కరెంటు బిల్లులు వస్తున్నాయని పేర్కొన్నారు. కరెంటు బిల్లు మాఫీ కాలేదని చెప్పారు. ప్రభుత్వ అధికారులు ఇంటింటికీ తిరిగి ఆ బిల్లులు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెద్దలు ఆక్రమించిన స్థలాలను హైడ్రా పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని సీపీఐ(ఎం) సమర్థిస్తుందని తెలిపారు. కానీ నిలువ నీడలేని పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాజీవ్ గృహకల్పలో కరెంటు కోసం ఐదు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగించాలని కోరారు. రాజీవ్ గృహకల్ప పరిధిలో అత్యధికలు భవన నిర్మాణ కార్మికులుగా, ఆటో నడిపే కార్మికులుగా, ఇండ్లలో పనిచేసే గృహ కార్మికులుగా జీవిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి ధరిచేరటం లేదన్నారు. ఎంపీడీవో, తహశీల్దార్ ఆరు గ్యారెంటీలు కాలనీవాసులకు వర్తింపచేసే విధంగా ప్రత్యేక సభలు నిర్వహించాలన్నారు. నిస్వార్థంగా పేదల సమస్యలపై పని చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. నిరుపేదలు కమ్యూనిస్టుల పక్షాన చేరితేనే పేదల బతుకులు మారుతాయని చెప్పారు. ఇటీవల శ్రీలంకలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం అక్కడి సంక్షోభం నుంచి బయట వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు కే.అలివేల, నాగమణి, సిహెచ్ అరుణ, కే. అనసూర్య, రాజేశ్వరి, ఉమారాణి, రాజేష్, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా కే అలివేలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఐజీ కాలనీ ప్రధాన రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-కాప్రా

సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఐజీ కాలనీ వంతెన దగ్గర ఉన్న రోడుకు ఇరువైపులా కల్వర్టులో నీటి ప్రెషర్ తట్టుకోలేక పైనుంచి నీరు రోడ్డుపైకి ప్రవహిస్తున్నదని స్థానికులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె స్థానిక నాయకులు, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ, యూజీడీ బృందంతో కలిసి మంగళవారం మరమ్మతు పనులు చేపట్టారు. రోడ్డు 50 నుంచి 100 మీటర్ల రోడ్డు నదిలాగా మారి ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టులోని చెత్తాచెదారం జేసీబీ సాయంతో క్లీన్ చేయించి చుట్టుపక్కల ఉన్న చెట్లు, మట్టి వ్యర్థాలను తొలగించి నాలాలో నీరు సాఫీగా పోవడానికి పనులు చేపట్టారు. అదేవిధంగా వాహనదారులకు రోడ్డు దాటే సమయంలో ఇబ్బంది కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. నీటి ఉధృతి తగ్గిన తర్వాత రోడ్డుకు ప్యాచ్ వర్క్ వేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వర్షాలు భారీగా కురుస్తుండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



నవతెలంగాణ-కాప్రా

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ అన్నారు. మంగళవారం ఐజీ కాలనీలో (50) బ్లాక్ దగ్గర చెత్తాచెదారాన్ని జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బందితో దగ్గర ఉండి క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ అనారోగ్యాలకు గురికాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏ నరేష్, ఐజీ కాలనీ అధ్యక్షుడు ముత్యాలు, నజీర్, వెంకటరెడ్డి, వెంకటేష్ గౌడ్ నాయకులు బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రాజు గౌడ్, గోపాల్, హీరోలాల్ నాయక్, గణేష్ గౌడ్, సదానంద్, భానుచందర్, శీను, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్‌లపై దుకాణాలు తొలగింపు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ నాచారం డివిజన్‌లో రోడ్డుకి ఇరువైపులా ఫుట్ పాతులపై ఏర్పాటు చేసిన వ్యాపార దుకాణాలను, వ్యాపార సముదాయాలను జీహెచ్‌ఎంసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య మంగళవారం జేసీబీతో తొలగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఎన్నో ఏండ్లుగా రోడ్లపైనే జీవిస్తున్నామని, దుకాణాల తొలగించడంతో తమ కుటుంబాలు రోడ్లపై పడతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా ఏసీపీ గిరిరాజ్, యోగి, గంగాధర్, రాజు, తదితరులున్నారు.

నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవం

- 28న హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్న సందర్భంగా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత శాఖల అధికారులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి రానున్నట్టు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుగా రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారనీ, అక్కడ అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నల్సార్ యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి విభాగానికి అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కీసర ఆర్డీఓను ఆదేశించారు. రోడ్ల మరమ్మతులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్, పుష్పలంకరణ, వైద్య శిబిరాలు, అంబులెన్స్, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ సకాలంలో పనులను పూర్తి చేయాలని సూచించారు. యూనివర్సిటీ అధికారులను సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటూ రాష్ట్రపతి తిరిగి వెళ్ళే వరకూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ సమావేశంలో కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, ఆర్అండ్‌బీ జిల్లా అధికారి శ్రీనివాసులు, పోలీస్, వైద్య, విద్యుత్, పర్యాటక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆమ్రపాలిని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యలపై మంగళవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయం లో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్య లు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్స్ బల్దియా అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీలకు డ్రైన్ ఔట్లెట్ లేక ఏడు కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దానిని వెంటనే పరిష్కరించా లని కోరారు. సరైన డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండానే బహుళ అంతస్తుల బిల్డింగ్ నిర్మాణాలకు అనుమతులివ్వడం, పాత డ్రయినేజీ వ్యవస్థలోనే కలపడం ద్వారా చాలా ప్రాంతాల్లో డ్రయినేజీ మురుగు నీరు రోడ్లపైకి ప్రవహిస్తుందన్నారు. తుర్కపల్లి ప్రాంతం లోని మడుకట్ల బస్తీ, శ్రీదామ్ ఎంక్లేవ్ ప్రాంతాలకు హకీంపేట ఎయిర్ ఫోర్స్ లోపలి నుండి వర్షపు నీటి ప్రవాహం చేరడంతో వర్షాకాలంలో రోడ్లు నదులను తలపిస్తున్నాయని వాపోయారు. ఇటీవలి ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హకీంపేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వర్మను ఈ సమస్యపై కలిశామని, వారు సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పైప్‌లైన్ ద్వారా నీటిని బయటకు పంపుతామని తెలిపారని చెప్పారు. జీహెచ్‌ఎంసీ కూడా సపోర్ట్ చేసి నాలా నిర్మిస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, కరంచంద్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, హనుమంతరావు, అనిల్ కిషోర్, రమేష్, వెంకటేష్ యాదవ్, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై అఘాయిత్యాలు అరికట్టడంలో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



నవతెలంగాణ-ఉప్పల్

దేశంలో మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఐద్వా మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. సృజన, ఎం. వినోదలు అన్నారు. మంగళవారం ఉప్పల్ జోన్ 3వ మహాసభ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ ప్రారంభించి వారు మాట్లాడుతూ.. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలు పెరుగుతున్నాయని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలన్నారు. మహిళలు ప్రయణించడానికి బస్సుల సంఖ్య పెంచాలన్నారు. జీరో కరెంట్ బిల్లు అందరికీ రావడం లేదని, అర్హులైన వారందరికీ జీరో బిల్లు ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలిండర్ల డబ్బులు బ్యాంకులలో పడక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 2500 ఊసే ఎత్తడం లేదన్నారు. కొత్త పింఛన్లు రాక, పెంచిన పెన్షన్లు అమలు చేయకపోడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం హామీలను అమలు చేసిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐద్వా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఆర్. ఊర్మిళ, ప్రధాన కార్యదర్శిగా ఎస్. పద్మ, కోశాధికారిగా డి. గాయత్రి, ఉపాధ్యక్షురాలిగా జె. సుగుణ, ఎం. అంజమ్మ, సహాయ కార్యదర్శులుగా జి. విజయభాను, వి. అనసూర్య, కమిటీ సభ్యులుగా డి. మేరీ, కేసీదేవి, ఎం. విజయలక్ష్మి, కో ఆప్షన్ మెంబర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం



- ఆదాయ పెంపు, ఖర్చులకు సంబంధించి అధికారులకు ఎంపీ ఈటల రాజేందర్ పలు సూచనలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని మున్సిపల్ ఆదాయ వ్యయాలను అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంపు, ఖర్చులకు సంబంధించి మున్సిపల్ పాలకవర్గానికి, అధికారులకు పలు సూచనాలు చేశారు. కౌన్సిల్ సమావేశంలో వాటర్ సప్లై, ఎలక్ట్రిసిటీ, రోడ్లు, డ్రయినేజీ మరమత్తులు, మున్సిపల్ సిబ్బందికి జీవిత బీమా కల్పించడం వంటి అంశాలను చర్చించారు. 23వార్డులలో రాబోయే బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు చేయుటకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కమిషనర్ బి.నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



మృతుడు వినీత్ (ఫైల్)

నవతెలంగాణ-మేడ్చల్

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నూతనకల్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి సురేష్ గుప్తా, సరిత దంపతుల పెద్ద కుమారుడు తాళ్లపల్లి వినీత్ (18) కొంపల్లి శివ శివాని కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాగా మంగళవారం ఉదయం 7.15గంటలకు తన ఇంటి ఫస్ట్ ఫ్లోర్ బాల్కనీలో ఉన్న ఇనుప రాడును కిందికి తీసుకువస్తుండగా పక్కనే ఉన్న 11కేవీ కరెంటు వైర్లకు తాకి విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు మెడినోవా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే వినీత్ చనిపోయాడని ఆరోపించారు. గత కొన్ని రోజుల నుండి తమ ఇంటి బాల్కనీ పక్క ఉన్న 11 కేవీ కరెంట్ వైర్ల వల్ల ఎర్త్ వస్తుందని దానివల్ల తమకు ప్రమాదం ఉందని చెప్పినప్పటికీ విద్యుత్ సిబ్బంది, ఆర్టిజన్ నాగిరెడ్డి పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై అనిత వర్మ, సిబ్బందితో కలిసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోవాలి : సీఐ



నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రజలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జవహర్ నగర్ సీఐ నాగరాజు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 28న అన్ని న్యాయస్థానాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షణికావేశంలో చేసిన తప్పు ఒప్పులకు కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్‌లో కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచించారు.

స్థానిక సంస్థలకు ప్రభుత్వం వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలి

- హైడ్రా పేరిట హైడ్రామా కాకుండా మురికి కూపలుగా మారిన చెరువులపై దృష్టి సారించాలి
- ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించిన సాధార ణ సర్వసభ్య సమావేశానికి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ మున్సిపాలి టీలలో ఉండే సమస్యలు కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలిసినంతగా ఎమ్మెల్యేలకు, ఎంపీలకు తెలిసే అవకాశం ఉండదని ఎంపీ అన్నారు. స్థానిక సంస్థలకు నిధులు లేకపోవడం వల్ల అనుకున్న స్థాయిలో ప్రజా సమస్యలు తీర్చలేక పోతున్నారని తెలిపారు. నిధులు ఖర్చు పెట్టినప్పటికీ బిల్లులు రాక కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రావడంలేదని గుర్తు చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిధుల కొరత ఉందని, చేసిన పనులకు కాంట్రాక్టర్లకు డబ్బులు రాక పనులు ఆలస్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టెండర్లు పిలిచినా ఎవరూ వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే దీని మీద దృష్టి పెట్టి స్థానిక సంస్థలకు పాత బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రూపాయి ఖర్చు కాకుండా మున్సిపాలిటీలు అద్దంలాగా మారే పరిస్థితి లేదన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల పట్టణం విస్తరిస్తున్న క్రమంలో చెరువులు పొల్యూట్ అయ్యాయని చెప్పారు. డ్రయినేజీ పైపుల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల..ఉన్న డ్రయినేజీ అంతా చెరువుల్లోకి వదులుతున్నార న్నారు. మంచినీళ్లలా ఉన్న చెరువులు మురికి కూపాలుగా మారి ఈగలు, దోమలు, గుర్రపుడెక్కలతో దుర్గంధమైన వాసనతో విలవిల లాడుతున్నా యని వాపోయారు. ప్రభుత్వం హైడ్రా మీద పెట్టిన దృష్టి కాలుష్య కోరలో కొట్టుమిట్టాడుతున్న చెరువులపై దృష్టి పెట్టాలని కోరారు.

మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో హిందీ భాషా దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ భాషాధికారి సంతోష్ హాజరై మాట్లాడారు. 1949 సెప్టెంబర్ 14 రాజ్యాంగంలోని 343 ఆర్టికల్ 8 షెడ్యూల్‌లో హిందీ భాషను కేంద్ర ప్రభుత్వాధికార భాషగా గుర్తించినట్టు తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14 నుంచి 15 రోజులపాటు పక్వాడ కార్యక్రమం జరుపుకోవడం అన వాయితీగా వస్తుందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. హిందీ అధ్యాపకులు డాక్టర్ గోపి మాట్లాడుతూ దేశంలో 80శాతం ప్రజలు హిందీ భాషను మాట్లాడి అర్థం చేసుకోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చు అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో హిందీ ప్రాముఖ్యత పెరుగుతుందని చెప్పారు. హిందీ భాషా జాతీయ సమైక్యత సమగ్రతను చాటి చెప్పే భాష అనే కాదనీ, స్వాతంత్ర సమరయోధుల గొంతుకైన భాష అని చెప్పారు. భారత పౌరులుగా హిందీ భాషను నేర్చుకోవడం మన కర్తవమన్నారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బందం పాల్గొంది.

డ్రయినేజీ సమస్యను

పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా డ్రయినేజీ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మైనంపల్లి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు డ్రయినేజీ వ్యవస్థను పరిశీలించాలని అధికారులను కోరారు. మంగళవారం వాటర్ వర్క్స్ అధికారులు, మున్సిపల్ అధికారులు, స్థానిక కాలనీవాసులతో కలిసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రయినేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రాజు, ఏఈ కృష్ణ ప్రసాద్, మున్సిపల్ ఏఈ సృజన, స్థానిక కాలనీ వాసులు మధుసూదన్, మనోజ్, నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు చెన్నారెడ్డి, కుట్టి శ్రీను, యాది, ఎస్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తప్పనిసరి



- ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుష్మా

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జవహర్ నగర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుష్మా అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ప్రభుత్వ దవాఖానాలో పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్పా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవపై సమీక్షా సమావేశం



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి దిలీప్ కుమార్ అన్నారు. మంగళవారం మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ మిషన్ పదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పక్షోత్సవాలు 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 వరకు దేశమంతట నిర్వహించబడుతున్నావని తెలిపారు. తడి, పొడి చెత్త సేకరణ కార్యక్రమాలపై అన్ని పాఠశాలల్లో ర్యాలీలు, ఉపన్యాస, వ్యాసరచన పోటీల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహకార సంఘాల ద్వారా గ్రామాల్లో చెత్త సేకరణ, తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ సాంబశివరావు, డీపీఓ వెంకయ్య, ఎంపీడీఓ వత్సలాదేవి, ఎంపీఓ మంగతాయారు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

మృతురాలికి కార్పొరేటర్ శాంతి నివాళి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ 27 అల్వాల్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న కల్యాణి మూడు రోజులుగా అస్వస్థతకు గురై సోమవారం మరణించింది. విషయం తెలుసుకున్న అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రతి ఒక్క పథకం అందేలా కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. కాగా మృతురాలి భర్త సతీష్ ఎస్‌ఎఫ్‌ఏగా అల్వాల్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఎస్‌ఎఫ్‌ఏలు, పారిశుధ్య కార్మికులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

ఎమ్మెల్యేకు వినతులు, ఆహ్వానపత్రికలు..



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో కాలనీలలో పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.

ప్రసూతి మరణాలను నివారించాలి : అదనపు కలెక్టర్

- మాతా శిశుమరణాలపై సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రసూతి మరణాలను తగ్గించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి అధ్యతన మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మాతాశిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాటాడుతూ కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. యాంటెనాటల్ చెక్-అప్‌ల సమయంలో గైనకాలజిస్టులు సకాలంలో స్పందించేలా చూడాలని తెలిపారు. అధిక ప్రమాదం ఉన్న గర్భిణుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది చురుకుంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాలు ఉన్నారు.

సీవరేజి సమస్యల నివారణపై ఫోకస్

- జలమండలి ఎండీ క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభం





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సీవరేజి సమస్యల నివారణపై ఫోకస్ పెట్టిన ఎండీ అశోక్ రెడ్డి ఆ దిశగా చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. రెండో రోజు ఓ అండ్ ఎం డివిజన్ నం.6 పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎండీ పర్యటించారు. ముందుగా కష్ణా నగర్ సి'బ్లాక్ ప్రాంతానికి వెళ్లిన ఆయన అక్కడున్న సీవరేజి నెట్ వర్క్ పైపులైన్ ను పరిశీలించారు. ఇది 30 ఏళ్ల క్రితం నిర్మించిన పైపులైన్ కావడంతో పాటు, జీహెచ్ఎంసీ నాలాకు అనుసంధానమై ఉంది. దీంతో ఎల్లారెడ్డి గూడ సెక్షన్ పరిధిలో తరుచూ సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన గుర్తించారు. ఈ ప్రాంతంలో వర్షం పడితే చాలు సీవరేజీ మొత్తం పొంగడం, జలమండలి 10 మంది కార్మికులు, రెండు ఎయిర్ టెక్ మిషన్లు మూడు రోజులు పనిచేసినా సమస్య తీరేది కాదు. అత్యధిక సీవరేజీ సమస్యల ఫిర్యాదులు కూడా ఇదే ప్రాంతం నుంచి వచ్చేవి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి అధికారులు చర్చించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అంతేకాకుండా ఈ సెక్షన్ పరిధిలో నిర్వహించే పనుల్ని సైతం పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. అనంతరం అమీర్ పేట్ మెయిన్ రోడ్, శ్రీ నగర్ కాలనీ ఆటో స్టాండ్ జంక్షన్ ప్రాంతంలోని మురుగు నీటి సమస్యను పరిశీలించారు. సీవరేజీ ఓవర్ ఫ్లోతో ఆ నీరంతా స్థానికుల సెల్లార్ లోకి వస్తున్నాయని స్థానికులు ఎండీ దృష్టికి తీసుకొచ్చారు.

స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీ పరిశీలించిన ఎండీ

నగరంలో నీటి సరఫరా భాగంగా వేలాది వాల్వ్‌లను నిర్వహించడం తప్పనిసరి. దాదాపు అధిక శాతం వాల్వులు రహదారులపై ఉండటం, నీరు సరఫరా చేయడానికి, ఆ సరఫరాను ఆపడానికి వాల్వును తిప్పడం తప్పదు. ఈ సందర్భంలో వాహనాల రాకపోకల వల్ల పలువురు లైన్ మెన్లు ప్రమాదానికి గురవుతూ ఉంటారు. కొన్ని సార్లు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలూ ఉన్నాయి. ఇలాంటి దుర్ఘటనలు నివారించడానికి స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో (ఆటోమేటిక్ వాల్వ్ ఆపరేషన్ పద్ధతి) ప్రయోగాత్మకంగా సనత్ నగర్ లో ఏర్పాటు చేశారు.

మొబైల్ యాప్‌తో వాల్వులను నిర్వహించే వెసులుబాటు

ఈ స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో లైన్ మెన్లు క్షేత్ర స్థాయిలో తిరగాల్సిన అవసరం లేకుండానే మొబైల్ యాప్‌తో వాల్వులను నిర్వహించే వెసులుబాటు ఉంటుందని ఏండీ అశోక్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన వివరాలను వెల్లడించారు. ఇంటర్ నెట్ ఆధారిత కమ్యూనికేషన్‌తో స్మార్ట్ వాల్వ్‌ను ఆపరేట్ చేయొచ్చన్నారు. దీని వల్ల వాల్వ్ ఆపరేషన్ తో పాటు వాటర్ క్వాలిటీ, క్వాంటిటీ, క్లోరిన్ శాతం వివరాల్ని తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీ పూర్తిగా సోలార్ ఎనర్జీని ఉపయోగించుకుని పనిచేస్తుందని తెలిపారు. బ్యాటరీ బ్యాకప్ సైతం ఉండటంతో నిర్వహణలో పవర్ సమస్యలు ఉండవన్నారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ విధానం ఇప్పటివరకు సమర్థంగానే పనిచేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఈ పద్ధతి విజయవంతమైతే మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని ఎండీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం హరిశంకర్, మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల, కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్ర జెండానే

- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేద ప్రజల కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాడేది కేవలం ఎర్ర జెండానే అని సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల శాఖ మహాసభల సందర్భంగా మంగళవారం సూరారం డివిజన్ షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో జి. వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా పార్టీ శాఖ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. దాంట్లో భాగంగానే కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఉన్న శాఖ మహాసభలు జరిగాయని తెలిపారు. ఈ మహాసభలలో సంజయ్ గాంధీ నగర్ శాఖ కార్యదర్శిగా పసుల అంజయ్య, షాపూర్ నగర్ శాఖ కార్యదర్శిగా స్వాతి, అసంఘటిత రంగం శాఖ కార్యదర్శులుగా దేవదానం కరుణాకర్, గాజులరామారం శాఖ కార్యదర్శిగా జాకీర్ హుస్సేన్, చింతల్ శాఖ కార్యదర్శిగా బి. సత్యంను ఆయా శాఖ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన శాఖ కార్యదర్శులు తమ శాఖ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. గతంలో షాపూర్ నగర్ ప్రాంతంలో పార్టీ ఆధ్వర్యంలో రోడ్లు, మంచినీటి పైపులైన్ల కోసం రిలే నిరాహార దీక్షలు చేసి సమస్యలను పరిష్కరించామని తెలిపారు. రేషన్ కార్డులు, వితంతు, వికలాంగుల వృద్ధాప్య పెన్షన్లను పారదర్శకంగా ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పేదలకు పంచాలని, పేదల, కార్మికుల, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టు లేనని చెప్పారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజల సమస్యలు గాలికొదిలేసి వ్యక్తిగత దూషణలకే ఎక్కువ సమయం ఇస్తున్నారని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చడం తగదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైసయ్య రామారావు, సంజీవరాజు, నాగమణి, జమున, కృష్ణ, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఘనంగా జాతీయ సేవా దినోత్సవం (ఎన్ఎస్ఎస్) సందర్భంగా పలు సేవా కార్యక్రమంలో స్వచ్ఛత హీ సేవా 2024 భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని, దుండిగల్ గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసీ, ఇంజనీరింగ్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛతపై బాధ్యత తీసువాలని తెలుపుతూ అవగాహన కల్పించారు. దుండిగల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన, పోస్టర్, డిజైయిన్, క్విజ్ కంపిటీషన్, స్వచ్ఛతపై సెమినార్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు సేవాధృక్పథం పెరుగుతుందన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ విజయసింహ, డాక్టర్ వరలక్ష్మి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్ వద్ద స్వచ్ఛత హీ సేవ




నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపల్ పరిధిలో "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ టాయిలెట్స్, షీ టాయిలెట్ల వద్ద నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో 6 పబ్లిక్ టాయిలెట్లు, 6 షీ టాయిలెట్ నిర్మించారు. ప్రజలందరూ బహిరంగ మల మూత్ర విసర్జనను వీడి ఈ టాయిలెట్స్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. వికలాంగులకు సౌకర్యార్థం టాయిలెట్ల వద్ద ర్యాంపులను, ఇతర సౌకర్యాలను కల్పించారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచందర్, మున్సిపల్ జవాన్లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భగత్ సింగ్ జయంతిని జయప్రదం చేయాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భగత్ సింగ్ 117వ జయంతిని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థులు, యువజనులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ తెలిపారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..1904 సెప్టెంబర్ 28న లాహోరు పట్టణంలో జన్మించిన భగత్ సింగ్ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని చంద్రశేఖర్ అజాద్‌తో కలిసి హిందూస్తాన్ సోషలిస్ట్ పార్టీ స్థాపించి యువకులను స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనే చేశారని తెలిపారు. బ్రిటిష్ వాడికి వణుకు పుట్టేలా చేసిన గొప్ప విప్లవకారుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ పేరు చెబితేనే రోమాలు నిక్కబొడుస్తాయని, ఆయనలా ఉండాలని నాటి ప్రజలు వాళ్ల పిల్లలకు భగత్ సింగ్ పేరు పెట్టుకున్నారని తెలిపారు. అలాంటి మహానుభావుడి జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు. భగత్ సింగ్ జయంతి వర్ధంతి నిర్వహిస్తే సోషలిస్టు భావజాలం ప్రజలకు చేరితే తమ పప్పులు ఉడకవని అందుకు అధికారికంగా నిర్వహించట్లేదని విమర్శించారు. భగత్ సింగ్ ఏ లక్ష్యం కోసమైతే పోరాడాడో ఆ లక్ష్యాల వైపు నడవాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో హరినాథ్, శ్రీనివాస్, సహదేవ్ రెడ్డి,రాములు కౌన్సిల్ సభ్యులు సామేల్, రవి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేయాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ అన్నారు. మంగళవారం హైదర్ నగర్ పార్టీ శాఖ మహా సభ రాజారావు అధ్యక్షతన జరిగింది. హెచ్ఎంటి హిల్స్ ఎల్ డి ప్రసాద్ ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఆయనతో పాటు మండల నాయకులు కే.కృష్ణ నాయక్, శాఖా కార్యదర్శి వి. శివ ప్రసాద్, రాజారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరులకు కామ్రేడ్ సీతారాం ఏచూరికి, కామ్రేడ్ లక్ష్మీదేవికి, కామ్రేడ్ లక్ష్మయ్య, కామ్రేడ్ బాలరాజులకు నివాళులర్పించి సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శాఖ పరిధిలో పార్టీ విస్తరించడానికి చాలా అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు కాలంలో అన్ని బస్తీల్లోకి పార్టీని విస్తరింపజేసి నిర్మాణం చేపడతామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వామ పక్షాలు, ప్రజాతంత్ర వాదులు పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి అధికారంలోకి వస్తున్నారన్నారు. శ్రీలంకలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు అధికారంలోకి వచ్చారని వారికి జేజేలు తెలిపారు. కార్యక్రమంలో శాఖ సభ్యులు వీరయ్య ,సత్య, నాగేశ్వరావు , ఎల్‌డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే నా ప్రథమ కర్తవ్యం : ఎమ్మెల్యే కేపీ



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో రూ.93 కోట్లతో వివిధ అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు రూ. 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్ష నిర్వహించారు.

లింక్ రోడ్లతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం

నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్ , సూరారం జంక్షన్ నుంచి మెట్కానీగూడ మీద ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు, స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు, ఫాక్స్ సాగర్ రోడ్డు, హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

చెరువుల సుందరీకరణ...

చెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు, పరికిచెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువులను అభివృద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలి.

వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్ది ఉద్యానవనంలా తీర్చిదిద్దాలి

వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా, ఉద్యానవనంలా మాదిరి తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాల అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేజ్ -2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలి.

వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టాలి

వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా, నాలాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు నిల్వకుండా కాలువల నిర్మాణం చేపట్టాలి.

క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచాలి యువతను ప్రోత్సహించాలి

యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడాలు ఎంతగానో ఉపయోగపడతాయి. క్రీడాభివృద్ధిలో భాగంగా గాజులరామారం, ఎస్.ఆర్.నాయక్ నగర్, గోదావరి హోమ్స్ (బ్యాడ్మింటన్ కోర్ట్) గాయత్రి నగర్, ఆర్.కె. లేఅవుట్, మిథిలా నగర్ లలో (బాస్కెట్ బాల్, వాలీబాల్) లను నిర్మించడంతోపాటు వీలైనన్ని క్రీడా మైదానాలలో వాకింగ్ వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలి.

పార్కుల సుందరీకరణతో మెరుగైన జీవనం

నియోజకవర్గంలోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి. ఇందులో భాగంగా పార్కులలో వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్ముల నిర్మాణంతోపాటు పాత పార్కుల నిర్వహణకు చర్యలు చేపట్టండి.

జంక్షన్ల అభివృద్ధితో రహదారులకు ఆహ్లాదకరమైన రూపం

బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్ నగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలి.

బతుకమ్మ ఘాట్‌ల నిర్మాణంతో మరింత పూల పండుగ...

మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ బండలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి బతుకమ్మ ఘాట్లను నియోజకవర్గంలోని వీలైనన్ని చోట్ల నిర్మించి అందుబాటులో తీసుకురావాలి.

రహదారుల అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధికి సూచిక...

రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్, రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని, రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సూచిస్తుందని నియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట - షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని, సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు, కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపాదేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కల్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కార్పొరేటర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి ప్రాంతంలో స్థానిక శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న (దసరా) శ్రీదేవీ శరన్నవరాత్రి వేడుకలకు హాజరుకావాలని మంగళవారం స్థానిక కార్పొరేటర్ బి.విజయశేఖర్ గౌడ్‌ను చింతల్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను సంఘం పెద్దలు అందజేశారు.

మేడం వచ్చేశారు..!

- విధుల్లో చేరిన మేడ్చల్ తహశీల్దార్
- దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన శైలజ
- మళ్లీ రావడం పట్ల చర్చనీయాంశం
- సదురు అధికారిపై విధి నిర్వాహణ ఆరోపణలు
- కాంగ్రెస్ కీలక నేత అండదండలు ఉన్నట్టు చర్చ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ తహశీల్దార్ వచ్చేశారు. దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన సదురు అధికారి ఇటీవలే తిరిగి విధుల్లో చేరారు. విధి నిర్వాహణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న శైలజ, జిల్లా నుంచి బదిలీ చేయించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు అప్పట్లో వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో మళ్లీ రావడం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్‌కు చెందిన ఓ కీలక నేత అండదండలతోనే సస్పెన్షన్ నుంచి తప్పించుకుని మళ్లీ అదే స్థానానికి వచ్చినట్టు చర్చ నడుస్తోంది.

దీర్ఘకాలిక సెలవుపై అనుమానాలు

విధి నిర్వాహణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మేడ్చల్ తహశీల్దార్ శైలజ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లటం పట్ల అప్పట్లో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. తనపై వస్తున్న ఆరోపణల పట్ల ఉన్నతాధికారులకు సమాధానం ఇవ్వలేకనే ఆమె లాంగ్ లీవ్ పెట్టినట్టు కార్యాలయ సిబ్బంది మొదలు మండలంలో గుసగుసలు వినిపించాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు మేడ్చల్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శైలజపై ఈ మధ్యకాలంలో అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆమెపై కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు సైతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమె ఉన్నతాధికారులకు జవాబు ఇవ్వలేక బదిలీ కోసం యత్నిస్తున్నట్టు వారం రోజుల క్రితం వరకు చర్చ జరిగింది.

ఉన్నతాధికారులు, సీఎంకు ఫిర్యాదు

మేడ్చల్ తహశీల్దార్‌పై సీఎం, ఉన్నతాధికారులకు పలువురు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మండలం గిర్మాపూర్‌కు చెందిన బాసువాది ఉమ ప్రజా పాలనలో, సీఎంకు సైతం తహశీల్దార్‌పై ఫిర్యాదు చేశారు. తమ గ్రామంలోని సర్వే నెంబర్ 41లో ఉన్న 8 గుంటల భూమిని తన ముగ్గురు కొడుకులకు కాకుండా ఒక్కరికే మొత్తం భూమిని పట్టా చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరికొందరు సైతం తహశీల్దార్ విధి నిర్వాహణ లోపాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

విధి నిర్వాహణ ఆరోపణలు ఇలా..?

మేడ్చల్ తహశీల్దార్‌పై పలు రకాల విధి నిర్వాహణ ఆరోపణలు వెలువడ్డాయి. ముగ్గురికి చెందాల్సిన భూమిని ఒకరికే పట్టాగా చేయడం, ఒకరి భూమిని మరొకరికి మ్యూటేషన్ చేయడం, భూదాన్ యజ్ఞ బోర్డుకు రాసిచ్చిన భూమిని భూదాన్ యజ్ఞ బోర్డు అథార్టీ నుంచి క్లారిఫికేషన్ తీసుకోకుండానే నిషేధిత జాబితాలో ఉన్న 5.04 ఎకరాల భూమిని పట్టాగా మార్చేందుకు ప్రయత్నించడం వంటి ఆరోపణలు ఉన్నాయి.

విచారణ ఏమైనట్టు..?

మేడ్చల్ తహశీల్దార్ విధి నిర్వాహణలో వచ్చిన ఆరోపణలపై పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. విధి నిర్వహణలో తప్పు చేసినట్టు తేలితే సస్పెండ్ చేసే ఆస్కారాలు లేక పోలేదని కొందరు రెవెన్యూ అధికారులు అప్పట్లో పేర్కొనడం గమనార్హం. కానీ సదురు అధికారి ఎలాంటి సస్పెన్షన్‌కు గురి కాకుండా తిరిగి విధుల్లో చేరడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎలాంటి తప్పు చేయకపోవడంతోనే మళ్లీ వచ్చారని ఓపైపు గుసగుస వినిపిస్తుంటే.. కాంగ్రెస్‌లోని ఓ కీలక నేత అండదండలు పుష్కలంగా ఉండటంతోనే తిరిగి వచ్చినట్టు జోరుగా చర్చ నడుస్తోంది.


ఫతేనగర్ డివిజన్, అమృత్ నగర్ తండావాసులకు ఇండ్లు కేటాయించాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-బాలానగర్

ఫతేనగర్ డివిజన్, అమృత్‌నగర్ తండావాసులకు ఇండ్లు కేటాయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ డివిజన్ ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండాలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు కూకట్ పల్లి నాలా పక్కన కూలి పనులు చేసుకుంటూ గుడిసెల్లో జీవనం సాగిస్తున్న తండా వాసులు ప్రాంతాన్ని వారు పరిశీలించారు. కేసీఆర్ ప్రభుత్వంలో 130 మంది కుటుంబాలలో కొంత మందికి లాటరీ ద్వారా ఇండ్లు మంజూరు చేసిందని, నాలా పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి ఇండ్లు కేటాయిచినట్టుగా తండావాసులో మిగిలిన 60 మంది కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలని గతంలో కూకట్‌పల్లి నియోజక వర్గంలో ఉన్న కైతలాపూర్ లో తండా వసూలకు ఇండ్లు కేటాయించారు. తండాలో మిగిలిన కుటుంబాలకు కైతలాపూర్ లో ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, సురేందర్ నాయుడు, కన్నయ్య, సాగర్, మోత్యా నాయక్, గౌడ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు బోధనాభ్యసన ప్రక్రియలు అమలు పరచాలి



ఎంఈవో హరిశ్చంద్ర

నవతెలంగాణ-కూకట్‌పల్లి

గణితం సులభ పద్ధతిలో బోధించి విద్యార్థులకు గణితం పట్ల అభిరుచి పెంపొందించేలా బోధించాలని తెలిపిన కూకట్ పల్లి నూతన ఎంఈఓ హరిశ్చంద్ర అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని, కూకట్‌పల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, బాచుపల్లి మండలాల, గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే (ఎన్ఎఎస్) లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపీ)పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహింసచారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ హరిశ్చంద్ర హాజరై మాట్లాడుతూ.. గణిత శాస్త్రాన్ని సులభ పద్ధతుల ద్వారా బోధించి, గణితం పట్ల విద్యార్థుల అభిరుచి పెంపొందించే విధంగా బోధనాభ్యసన ప్రక్రియలు అమలు పరచాలన్నారు. తద్వారా జాతీయ స్థాయిలో జరిగే నేషనల్ అచీవ్మెంట్ సర్వే నందు విద్యార్థుల ఫలితాలు మెరుగ్గా ఉండేలా, విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కిషన్, కాంప్లెక్స్ నోడల్ అధికారి నరేందర్ రెడ్డి, గణిత శాస్త్ర రిసోర్స్ పర్సన్స్ హరిణి, పర్మగళ్ళ నర్సింహులు, 67 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మఒడి - అంగన్వాడీ బడి : కార్తీక్ గౌడ్

నవతెలంగాణ -జగద్గిరిగుట్ట

అమ్మ ఒడి - అంగన్వాడి బడి అని నందానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.కార్తీక్ గౌడ్ అన్నారు.పోషణ్ మహా ప్రోగ్రాం'కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి,రంగారెడ్డినగర్ సెక్టార్ నందనగర్ అంగన్వాడి కేంద్రంలో" అన్నప్రాసన తోపాటు అక్షరాభ్యాసం, గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు" కార్యక్రమానికి బస్తీ దవాఖాన డాక్టర్ డానియల్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్వాడీల్లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కే.లలిత, జ్ఞానేశ్వరి, ప్రభావతి కే.రాధ,వి.నాగలక్ష్మి, బి.నరసమ్మ,ఆశ వర్కర్లు, ఏఎన్ఎం ఉన్నారు.

12

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

తాగునీటి సరఫరాపై ఆరా



- ఆనంద్ నగర్‌లో ఈడీ పర్యటన

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ 6 పరిధిలోని ఆనంద్ నగర్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ పర్యటించారు. ఆ ప్రాంతంలోని తాగునీటి సరఫరా, నాణ్యత, సప్లై లెవల్స్, మురుగు నీటి నిర్వహణ తదితర పనుల్ని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులను సాధ్యమైన త్వరగా పరిష్కరించాలన్నారు. ఈడీ వెంట సీజీఎం ప్రభు, జీఎం, డీజీఎం, మేనేజర్ తదితరులున్నారు.

జోగులాంబ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు డీజీపీకి ఆహ్వానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగే దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ డీజీపీ జితేందర్‌కు దేవస్థానం ఆధ్వర్యంలో ఆహ్వానం అందించారు ఈ మేరకు మంగళవారం ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ దిండిగల్ ఆనంద్ శర్మ డీజీపీని, అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐజీపీ ఎం. రమేష్‌లను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా దేవస్థానం ప్రసాదంతో పాటుగా అమ్మవారి శేష వస్త్రాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.

ఎఫ్‌ఎల్‌ఎన్‌లో జిల్లాను అగ్రస్థానంలో ఉండేలా కృషి చేయాలి

- తరగతి గది పరిశీలన రికార్డును యాప్‌లో నమోదు చేయాలి
- డిప్యూటీ ఈవో, ఐవోఎస్, ఎంఎంవో, సీఎన్‌వోల ఒరియంటేషన్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి కోసం సంవత్సరానికి లక్ష రూపాయలు పైగా ఖర్చు చేస్తున్నందున పిల్లలకు సరళమైన రీతిలో నాణ్యమైన విద్య బోధన అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ ప్రభుత్వ మోడల్ ఉన్నత పాఠశాల ఆలియా గోదావరి హాల్‌లో డిప్యూటీ ఈవో, డిప్యూటీ ఐవోఎస్, ఎంఎన్‌వోస్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి పై సంవత్సరానికి లక్ష రూపాయల పైగా ఖర్చు చేస్తుందన్నారు. గతంలో హైదరాబాద్ జిల్లాలో పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం(ఎఫ్ఆర్ఎస్), విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉండేదని ప్రత్యేక దృష్టి సాధించడం వల్ల విద్యార్థుల నమోదు శాతం పెరిగిందన్నారు. చదవడం రాయడం, అభ్యాస మెరుగుదల కోసం ప్రతి విద్యార్థిని సాన బెట్టి ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రతిఒక్కరూ చదవాలి, రాయాలి ప్రాథమిక అవగాహన ఉండాలన్నారు. లెర్నింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్లాస్ రూమ్ పరిశీలనకు వెళ్లినప్పుడు నిర్మాణాత్మకమైన విశ్లేషణ చేయాలని, పరిశీలన స్నేహ పూర్వకంగా ఉపాధ్యాయులతో ఉండాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్‌లో హైదరాబాద్ జిల్లా ఉన్నత స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. క్లాస్ రూమ్ పరిశీలనకు వెళ్లినప్పుడు ఏమైనా సమస్యలుంటే తెలపాలన్నారు. పరిశీలన రిమార్కులను అకాడమిక్ గార్డెన్స్ రిజిస్టర్‌లో, యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణి, స్టేట్ రిసోర్స్ పర్సన్ జి.విశ్వనాథ్ గుప్తా, సెక్టోరల్ అధికారి ఉమాదేవి, ఎస్పీఈఆర్టీ కె.శ్రీధర్ ఆచార్యులు, డిప్యూటి ఈవో, డిప్యూటీ ఐవోఎస్‌లు, ఎంఎన్‌వోలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో విద్యా కమిషన్ చైర్మెన్ సమీక్ష

- పలు అంశాలపై సుదీర్ఘ చర్చ..
- ప్రిన్సిపాల్స్ అభిప్రాయాల సేకరణ..
- పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసిన ప్రిన్సిపాల్స్
- నిధులు ఇవ్వకుంటే, ఖాళీలు భర్తీ చేయకుంటే మనుగడ కష్టం..
- ఓయూకు రావాల్సిన 60 కోట్లు,మెస్ బకాయిలు, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వండి..
- విద్యా కమిషనర్‌తో ఓయూ అధికారులు



నవతెలంగాణ-ఓయూ

ఇటీవలే తెలంగాణ విద్యాకమిషన్ చైర్మెన్ గా పదవీబాధ్యతలు తీసుకున్న విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలు, విద్యారంగ సవాళ్లు, పరిష్కారాలు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. మంగళవారం క్యాంపస్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఓయూ పరిపాలనా భవనంలో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై చర్చించారు. ప్రత్యేకంగా ఓయూలో మౌలిక వసతులు, ఆర్థిక వనరులు, అడ్మిషన్లు, మెస్ బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్, పరిశోధన, నిధుల కొరత, సీపీఎస్ బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు, నియామకాలపై విస్తృతంగా చర్చించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ తాము ఎదుర్కొంటున్న వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వాస్తవ పరిస్థితిని వివరించారు. జిల్లాల్లోని పీజీ కళాశాలలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలు, ఉద్యోగాల భర్తీపై మాట్లాడారు. ఆయా కళాశాలల్లో జరుగుతున్న పరిశోధనలు, అకడమిక్ ప్రచురణలపై ఆకునూరు మురళి ఆరా తీశారు. పరిమితమైన వనరులతో అద్భుతాలు సృష్టించేలా ఆలోచనలు ఉండాలని, విద్యార్థులు, యువతలో నైపుణ్యాల ద్వారానే ఇది సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని పాటించేలా ఉద్యోగుల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాలని సూచించారు. ఫలితంగా విద్యా నైపుణ్యాలను మెరుగు పరచవచ్చని అన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం ఖర్చు పెడుతున్న మొత్తంలో మూడో వంతు కూడా ప్రయివేటు పాఠశాలల్లో సగటున ఒక్కో విద్యార్థిపై ఖర్చు జరగటం లేదని, అయినప్పటికీ ప్రభుత్వ విద్యావ్యవస్థ కుంటుపడిందని గుర్తు చేశారు. ఉస్మానియా సహా ఉన్నత విద్యలో విద్యార్థులకు నైపుణ్యాలు నేర్పాల్సిన బాధ్యతను గుర్తించారు. సత్వరమే అకడమిక్ కరికులంతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, ఎంఎస్ ఎక్సల్, ఎంఎస్ వర్డ్ లాంటి కనీస నైపుణ్యాల శిక్షణ ప్రారంభించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. అప్పుడే తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు.

క్యాంపస్, అనుబంధ కళాశాలల నుంచి ప్రిన్సిపాల్స్ వారి సంబంధిత సంస్థలపై వివరణాత్మక నివేదికలను సమర్పించారు. 4 గంటలపాటు కొనసాగిన ఇంటరాక్టివ్ సెషన్ లో విశ్వవిద్యాలయాల్లో తక్షణ ఉద్యోగ నియామకాల అవసరాన్ని ఏకాభిప్రాయంతో ప్రిన్సిపాల్ చెప్పారు.

ఈ అంశాలపై ప్రధాన చర్చ..

ఓయూ దాని అనుబంధ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మెస్ బకాయిలు, ఫిజు రియంబర్స్ మెంట్ సుమారు రూ.60 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని ప్రిన్సిపాల్స్ తెలిపారు. దానితో వసతి గృహాల నిర్వహణ తలకు మించిన భారంగా ఉందన్నారు. పూర్తిస్థాయిలో మెస్ బిల్స్ ప్రభుత్వం చెల్లించాలని, పీహెచ్డీ విద్యార్థులకు ఫెలోషిప్స్ ఇవ్వాలని, బోధన, బోధనేతర ఖాళీలు వెంటనే భర్తీ చేయకుంటే మనుగడ ప్రశ్నార్థకం అని అన్నారు. పాత ల్యాబ్స్, వసతి గృహాల నిర్వణకు నిధులు ఇవ్వాలని, నూతన వసతి గృహాలు నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక సీపీఎస్ అంశంపై యూజీసీ డీన్ ప్రధాన ఫోకస్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పప్పుల. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ బి. రెడ్యానాయక్, యూజీసీ డీన్ ప్రొ.గడ్డం. మల్లేశం, ప్రిన్సిపల్స్ ప్రొఫెసర్ బి. వీరయ్య, ప్రొ.శ్రీరాములు, ప్రొఫెసర్ జె. రవి కుమార్, ప్రొ. పి. చంద్రశేఖర్, ప్రొ. రవీంద్రనాథ్ మూర్తి, ప్రొ.శ్రీనివాసులు, ప్రొ. భీమా, ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్, ప్రొ. సయ్యదా తలత్ సుల్తానా, ప్రొ.రమేష్, ప్రొఫెసర్ రాధికా యాదవ్, డాక్టర్ జి. అనురాధ, డాక్టర్ బి. రామ్ షెపర్డ్ పాల్గొన్నారు.

విద్యా కమిషన్ చైర్మెన్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర తొలి విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళికి మంగళవారం ఓయూలో రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలలో దాదాపు 30 సంవత్సరాల నుండి బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులుగా విధులను నిర్వహిస్తున్నామని ఇకనైనా మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అందుకు చైర్మెన్ సాను కూలంగా స్పందించి త్వరలో మీకు న్యాయం జరుగుతుందని తెలియజేసారని చెప్పారన్నారు. రాష్ట్ర నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ సూర్యచందర్, వైస్ చైర్మెన్ డాక్టర్.ఎడ్ల.అంజయ్య, అధ్యక్షుడు కట్టా.వెంకటేష్, కన్వీనర్ డాక్టర్.కె.వీరేశం, కో. కన్వీనర్ చేర్యాల.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి అరుణ్ కుమార్,ఉపాధ్యక్షులు యారాల.రాజేష్ , ఎం. రాము, ఎల్. సంతోష్ కుమార్, పి.సురేష్ కుమార్, ఎండీ మెహర్, సెక్రెటరీలు ఎం. వెంకటేష్,టి. ఉదయ్ కుమార్, ఎం. శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, లింగం, శేఖర్, అతియా సుల్తానా, సుజాత, వినోద్ కుమార్, సుమన్, పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు మీ ఆరోగ్య పరిరక్షణ పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సీనియర్ సిటిజన్స్‌ను కోరారు. ఎస్ఆర్ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వారి యోగ క్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెల 4న తమ కౌన్సిల్ కార్యాలయంలో నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరు కావాలని ఎమ్మెల్యేను సీనియర్ సిటిజన్స్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించారు. మొదటి నుంచి తాము నిర్వహించే అనేక కార్యక్రమాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు మాణిక్ రావ్ పాటిల్, ప్రధాన కార్యదర్శి మాణిక్ రావ్, కార్యదర్శి యాదగిరి, మాజీ అధ్యక్షుడు పార్థసారథి, ఆర్‌సీ. కుమార్, కృష్ణ దేవ్ గౌడ్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



- నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

నవతెలంగాణ-కంటోన్మెంట్

పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని కంటోన్మెంట్ బోర్డ్ సభ్యుడు జన్యావుల రామకష్ణ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ 7లో గల బంజారా నగర్ హౌసింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల శుభ్రత పాటించక పోతే అపరిశుభ్రం పెరిగి దోమలు, ఇతర కీటకాల వ్యాప్తితో రోగాలు ప్రబలి అనారోగ్యానికి గురవుతామని పేర్కొన్నారు.అందుకే అందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి హర్ష సూపరింటెండెంట్ దేవేందర్, కాలనీ ప్రెసిడెంట్ అన్వర్, సెక్రటరీ వైవి రావు, బీజేపీ వార్డ్ 7 ప్రెసిడెంట్ ప్రశాంత్ , శ్రీధర్ రెడ్డి, నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల దేవస్థానంలో ప్రజా ఆహార ఆడిట్ అత్యవసరం



నవతెలంగాణ-బేగంపేట్...

తిరుమల దేవస్థానంలో ప్రసాదం, పుణ్యాహారాలకు సంబంధించిన పదార్థాల నాణ్యతను పర్యవేక్షించడం, ప్రజా సూపర్‌విజన్‌తో పాటు ఆహార ఆడిట్ నిర్వహించడం అత్యవసరం అని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు. మంగళ వారం వారు మాట్లాడుతూ "తిరుమల దేవస్థానం అనేది ప్రజల సమిష్టి కృషితో అభివృద్ధి చెందినది. ఈ ఆలయం ప్రజలకే చెందింది. ప్రాచీన కాలం నుంచీ వేల సంవత్సరాల నాటి సంప్రదాయం ఇది. దీనిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ప్రధానమైనది. ఈ సంప్రదాయాన్ని మళ్లీ పునరు ద్ధరించాల్సిన అవసరం ఉంది," అని ఆమె అన్నారు. ఆమె మరో అంశాన్ని ప్రస్తావిస్తూ, "భద్రత పేరుతో ఆలయంలో జరుగుతున్న పుణ్య కార్యకలాపాలు ప్రజల చూపునకు దూరంగా ఉండకూడదు. పారదర్శకతతో ప్రసాదం, ఇతర ఆలయ కార్యాలు నిబంధనలకు అనుగుణంగా, ఆలయ గౌరవాన్ని నిలబెట్టేలా నిర్వహిస్తారు" అని అన్నారు. తిరుమల తిరుపతి ఆలయంపై రెండు పుస్తకాలు రచించిన డాక్టర్ నీలిమ మాట్లాడుతూ తన మొదటి పుస్తకం తిరుపతి, ఒక జీవన విధానం' వివిధ భాషల్లోకి అనువాదం చేసినట్టు తెలిపారు. ఈ పుస్తకం స్కంద మహా పురాణంలోని రాసిన దక్కోణాల ఆధారంగా ఆలయ ఉత్పత్తి చరిత్రను అన్వేషిస్తుందన్నారు. ఈ పుస్తకంలో ఆమె ఆల యానికి సంబంధించిన శాసనాలను విశ్లేషిస్తూ, వాటి చరిత్రను వివరించారు.డాక్టర్ నీలిమ రెండవ పుస్తకం 'సేక్రేడ్ ఫుడ్స్ ఆఫ్ గాడ్'లో తిరుమలలో స్వామివారికి నివేదించబడే నైవేద్యాలు, ప్రసాదాల పునాది సంప్రదాయాలను వివరించారు.

మోటార్ వెహికల్ యాక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలి



- సామాజికవేత్త రమణ్ జీత్ సింగ్..

నవతెలంగాణ-బంజారాహిల్స్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మోటార్ వెహికల్ యాక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని కోర్టులో కేసు వేసినట్టు సామాజికవేత్త రమణ్ జీత్ సింగ్ తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో న్యాయవాది మహమ్మద్ ఖైరియా పాష, డాక్టర్ మ్యాక్స్ వెల్ ట్రేవర్ లతో కలిసి మాట్లాడారు. ఒక వ్యక్తి డ్రగ్స్ తీసుకొని వాహనాన్ని నడుపుతున్నాడో లేదో టెస్ట్ చేయడానికి సరైన టెస్ట్ కిట్ అనేది లేదన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో దొరికిన వారి డాటా కూడా ప్రభుత్వం మెయింటైన్ చేయడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సామాజిక బాధ్యతతో న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు. న్యాయస్థానం ప్రభుత్వంలో పని చేస్తున్న ఆ మూడు డిపార్ట్మెంట్లకు ఎనిమిది వారాల గడువు ఇచ్చిందని, 2023 సెప్టెంబర్ 29న న్యాయస్థానాన్ని ఆశ్రయించిన తమకు తీర్పుతో ప్రజలకు అవగాహన కల్పించే అవకాశం కల్పించినట్టు అయిందని తెలిపారు.

ప్రభుత్వ స్థలంలో నిర్మాణాల కూల్చివేతలు..



నవతెలంగాణ-బంజారాహిల్స్...

బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను రెవెన్యూ శాఖ అధికారులు బుధవారం కూల్చివేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టినట్టు తాసిల్దార్ అనిత రెడ్డి తెలిపారు. ఇటీవల ప్రజా పాలనలో భాగంగా అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి ఎదురుగా ఉన్న భూమిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను తొలగించాలని ఫిర్యాదు అందిందని చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న స్థలాల్లో రెవెన్యూ అధికారులు వచ్చి కూల్చివేతలు చేపట్టడం చట్టాన్ని గౌరవించడం లేదనే విషయానికి నిదర్శనమని బంజారా హౌసింగ్ సొసైటీ,సర్వే నంబర్ 120,షేక్పేట్ విలేజ్ షేక్పేట్ మండలం,బంజారా కుంజ్ హౌసింగ్ సొసైటీ సర్వేనెంబర్ 120/4/2 హకీంపేట్ విలేజ్ షేక్‌పేట్ మండలం సభ్యులు అన్నారు.ఈ విషయంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తమకు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సబాబు కాదన్నారు. ఎంత బతిమిలాడినా వినకుండా కూల్చివేతలు చేపట్టారని ఆవేదన వ్యక్తపరిచారు.



మూతపడుతున్న స్పెన్సర్స్ మార్కెట్‌లు

నవతెలంగాణ-కంటోన్మెంట్

నగరంలోని స్పెన్సర్స్ సూపర్ మార్కెట్‌లు మాల్స్ మూతపడుతున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే కంటోన్మెంట్‌లోని ఆరో వార్డు మారుతి నగర్‌లో ఉన్న స్పెన్సర్ మార్కెట్, అలాగే బాపూజీ నగర్ చౌరస్తాలో ఉన్న మార్కెట్ కూడా మూతపడ్డాయి. మిగతా మార్కెట్లను కూడా మూసివేసేందుకు యజమాన్యం రంగం సిద్ధం చేసిందని సమాచారం. ఆ యాజమాన్యం మార్కెట్ మిగిలి ఉన్న సరుకులను భారీ డిస్కౌంట్లతో క్లియరెన్స్ సేల్ చేస్తున్నారు. కంటోన్మెంట్‌లో మూడు స్పెన్సర్ మార్కెట్‌లు ఉండేవి. గత నెల నుండి ఒక్కొక్కటి దశలవారీగా మూసేశారు. ఇదిలా ఉంటే కంటోన్మెంట్ లో ఉన్న రిలయన్స్ ఫ్రెష్ మార్కెట్ మూతపడ్డాయి. మారేడ్‌పల్లిలో ఉన్న రెండు మార్కెట్‌లు మూసివేశారు.



ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-ఓయూ

చిలకల గూడ దూద్ బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సౌజన్యంతో, పుష్ప గిరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థుల కు స్టాఫ్‌కు, తల్లిదండ్రులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ లక్ష్మి, సతీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పుష్ప గిరి ఆస్పత్రి డా.చందు, డా.యస్వంత్ పాల్గొన్నారు. చిన్నప్పుడే కంటి పరీక్షలు చేసుకొని చికిత్స చేసుకుంటే కంటి చూపు సరిగా ఉంటుందని, కంటి లోపాలను గుర్తించిన వారికి ఉచితంగా కంటి అద్దాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో టీచర్స్ జకీయా, సుల్తాన, మల్లీశ్వరి, హసీనా బేగం, నాగశతి విద్యార్థులు పాల్గొన్నారు.



బోరబండ మధుర నగర్‌లో జావేద్ ఆధ్వర్యంలో నిర్వయించిన, ఈద్ మిలాప్ కార్యక్రమానికి కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ హాజరై అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టి దేవెందర్, గౌద నరసింహ, ముత్యాల మహేష్, బాబ్జీ, జహంగీర్, ఖాన్ సాబ్, బాష, ప్రతాప్, ఖయ్యుమ్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ- జూబ్లీహిల్స్



మాజీ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని బోరబండ కార్పొరేటర్. మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసిఉద్దీన్ మంగళవారం, హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు బోరబండ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, ప్రణీత్, చారి, శ్రావణ్, కవిత, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ- జూబ్లీహిల్స్

షిల్లాంగ్ పర్యటనలో డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

మెఘాలయలో అధ్యయన పర్యటనలో భాగంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఇతర కార్పొరేటర్లు షిల్లాంగ్ మున్సిపల్ బోర్డును సందర్శించి, అక్కడి పరిపాలన, సేవల గురించి సమగ్రంగా తెలుసుకున్నారు. షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు నగర శుభ్రత, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా, రహదారి అభివృద్ధి, మురుగజలాల నిర్వహణ, పచ్చదనం పెంపుదల, తక్కువ ఆదాయ గహ నిర్మాణ వంటి పలు ముఖ్యమైన సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. డిప్యూటీ మేయర్ , షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రఫుల్ల బోరో, ఇంజనీర్ సిబ్బంది ద్వారా వివిధ సేవల అమలు పద్ధతులు, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్రజలతో మున్సిపల్ సంస్థల అనుసంధానం వంటి అంశాలపై వివరాలను సేకరించారు. అధ్యయన పర్యటన ద్వారా మెఘాలయలోని వివిధ మున్సిపల్ సంస్థలు అనుసరిస్తున్న పాలన నమూనాలు, పట్టణ ప్రణాళికా వ్యూహాలు, ప్రజా సేవల విభజన పద్ధతులను గమనించడం, అవి తమ సొంత నగర పాలనలో అమలు చేయడానికి తగిన మార్గదర్శకాలు అనుసరించడం ముఖ్య ఉద్దేశ్యం. ఈ పరస్పర చర్చలు, హైదరాబాద్ నగర మునిసిపల్ పాలనలో సేవా ప్రమాణాలను మెరుగుపరచడంలో, తద్వారా పౌరులకు మెరుగైన సేవలు అందించడంలో సహాయపడతాయని ఆమె అన్నారు.

అధికారులతో కార్పొరేటర్ సమీక్ష



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బోరబండలోని ఎస్ఆర్ఆర్ పురం సైట్-2 లోగల కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసివుద్దీన్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులను వీధిదీపాలు సక్రమంగా నిర్వహించాలని, డెబ్రిస్ లిఫ్ట్ చెయ్యాలని, శానిటేషన్ విధిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్ట్రీట్‌లైట్ మల్లికార్జున్, ఈఈఎస్ఎల్ జోనల్ ఇంచార్జి షఫియుద్దీన్, సూపర్ వైజర్ చంటి, బొరబండ వార్డ్ లెవల్ ఆఫీసర్ విశ్వపతి, టౌన్ ప్లానింగ్ సెక్షను ఆఫీసర్ నరేశ్, ఎస్‌పీసీ ఇంజినీర్ అభినవ్, ఎస్ఎఫ్ఏలు హేమలత, శ్రీనివాస్, భాస్కర్, అఖిల్, గణేష్, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేనూ.. నా కుటుంబం... నా పరిసరాలు... నా ప్రాంతం..



- స్వచ్ఛతపై ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా సిబ్బంది ప్రమాణం

నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వభావ్ స్వచ్ఛత -సంస్కార్ స్వచ్ఛత ప్రచారంలో భాగంగా భారత ప్రభుత్వ రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో స్వచ్ఛతపై కాలేజ్ సిబ్బందిచే ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్ రావు మంగళవారం ప్రమాణం చేయించారు. మహాత్మాగాంధీ భారత్‌కు కేవలం స్వాతంత్ర్యం మాత్రమే కోరుకోలేదు కానీ వచ్చిన స్వతంత్ర భారతాన్ని అభివృద్ధి పథంలో పయనించడంతో పాటుగా స్వచ్ఛమైన భారత్‌గా పరిశుభ్రమైన భారత్‌గా ఉండాలని కలలుగన్నారని తెలిపారు. ఆయన కలల మేరకు మనమందరం మన భారతదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం అంటూ కాలేజ్ సిబ్బందితో డైరెక్టర్ ప్రమాణం చేయించారు. రోజుకు రెండు గంటల చొప్పున సంవత్సరానికి వంద గంటలు స్వచ్ఛందంగా నా చుట్టూ వున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు కషి చేస్తానని, నేనూ.. నా కుటుంబం... నా పరిసరాలు... నా ప్రాంతం.. నేను పనిచేస్తున్న ప్రదేశం.. అంతా కూడా పరిశుభ్రంగా వుండే విధంగా కషి చేస్తానని సిబ్బంది ద్వారా ప్రతిజ్ఞ చేయిచారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతి గ్రామం, ప్రతి పట్టణం పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తానని, ఈరోజు నేను తీసుకున్న ప్రతిజ్ఞ మరొక వంద మందితో నేను కూడా చేయించడంతోపాటుగా ఆ వంద మంది మరొక వందమందితో ప్రమాణం చేయించడం వలన ఏడాదిలో ఈ విధంగా ప్రతి ఒక్కరూ వంద గంటలు స్వచ్ఛతపై కృషి చేస్తే భారతదేశం స్వచ్ఛంగా పరిశుభ్రమైన దేశంగా ఉంటుందన్నారు. స్వభావ్ స్వచ్ఛత -సంస్కార్ ప్రచారంలో భాగంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో 18 సెప్టెంబర్‌న పరిసరాలను ఊడ్చి శుభ్రం చేయడంతో పాటుగా 20 సెప్టెంబర్ మొక్కలు నాటడం జరిగిందని, ఈ కార్యక్రమంలో కాలేజ్ చీఫ్ లక్ష్మి కాంత రావు, హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్స్ డాక్టర్ ఆదినారాయణ, కృష్ణ మోహన్ రావు, చంద్రకళ, అనిత అగర్వాల్, సయ్యద్, ప్రశాంత్, రాజశేఖర రెడ్డి, సీహెచ్‌తిలక్, ఎం. సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.



కూలిన మోండా మార్కెట్ ఓల్డ్ జైల్ ఖానా గోడ

● 6 షాపులు ధ్వంసం.. ఒకరికి గాయాలు..

నవతెలంగాణ-బేగంపేట్

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం మొండా మార్కెట్ లో ఓల్డ్ జైల్ ఖానా ప్రహరి కూలింది. ఓల్డ్ జైల్ ఖానా గోడ కూలడంతో గోడను ఆనుకుని ఉన్న 6 దుకాణాలు ధ్వంసం కాగా ఒకరికి గాయాలయ్యాయి. ప్రహరిగోడ మట్టిపెల్లలు పడడంతో ఐదు ట్రైలర్ దుకాణాలు, ఒక పూల దుకాణం దెబ్బతిన్నాయి. వర్షాలకు నాని ఓల్డ్ జైల్ ఖానా ప్రహరి గోడలు పూర్తిగా తడిచిపోవడంతో ఈ ఘటన జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ సిబ్బంది, పోలీసులు దుకాణాలను ఖాళీ చేయించారు. భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థకు వచ్చిన భవనాలతో పాటు మట్టి గోడలతో నిర్మించిన పురాతన భవనాలతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.కాగా భవనాన్ని నేలమట్టం చేసేందుకు జీహెచ్ఎంసీ అధికారులు పనులు ప్రారంభించారు. ఈ పనులు అర్ధరాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి..

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బేగంపేట్



భవనం కూలిపోయిన ఘటనలో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. మొండా మార్కెట్ లో ఓల్డ్ జైల్ ఖానా ప్రహరి కూలగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఎన్నో సంవత్సరాల నుండి టైలరింగ్ వృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 20 పేద కుటుంబాలు ఈ ఘటనతో తీవ్రంగా నష్టపోయాయని ఈ ఘటన చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. షాపులు కూలిపోవడం వలన కుట్టు మిషన్ లు ధ్వంసం కావడమే కాకుండా దసరా పండుగ సందర్భంగా కుట్టేందుకు అనేకమంది ఇచ్చిన దుస్తులు కూడా ఎందుకు పనికిరాకుండా పోయాయని బాధితులు ఎమ్మెల్యే ఎదుట కన్నీరుమున్నీరుగా విలపించారు. స్పందించిన ఆయన ఒక్కో బాధిత కుటుం బానికి తన వ్యక్తిగతంగా రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. షాపులు కూలిపోయినందున వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసి ఆదుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ నర్సింగ్ రావు, బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మహేష్, మహేందర్, అమర్, చంద్రప్రకాశ్ తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు నందు మిర్యాలగూడ
G.W.O.P.No.05 OF 2024

మధ్యన:
1.శ్రీమతి వాకుడోతు బుజ్జి, W/o. సైదులు, వయస్సు: 50 సం, వృత్తి: గృహిణి.
2. శ్రీ వాకుడొతు సైదులు, S/o.మీటయ్య, వయస్సు: 54 సం, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి.
ఇరువురి నివాసం: బాలాజీనగర్ తండ, దామరచర్ల మండలం, నల్గొండ జిల్లా.
...పిటీషనరులు

మరియు
1. ఎవ్వరికి సంబంధించితే వారు,
2. రూపవత్ రమేష్, S/o. చందు, వయస్సు: 40 సం॥లు,వృత్తి:ప్రభుత్వ ఉద్యోగి, Pharmacist in E.S.I. Hospital,నాచారం.
3. రూపవత్ చందు, S/o.రాములు, వయస్సు: 60 సం, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: H.No.18-656/1, సంతోష్ నగర్, మిర్యాలగూడ పట్టణం మరియు మండలం, నల్గొండ జిల్లా.
4. శ్రీమతి రూపవత్ కమలా,W/o. చందు, వయస్సు: 55 సం, వృత్తి: గృహిణి,
రెస్పాండెంట్స్ నెం.2 మరియు 4, నివాసం: ప్రస్తుతం నివాసం: H.No.4-9-4/GC/ Flat No. 67, రోడ్ నెం.9, ఆకాష్ నగర్ కాలనీ, హయత్ నగర్, హైదరాబాద్.
....రెస్పాండెంట్స్

ఇందుమూలముగా, యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, వాకుడొతు బుజ్జి మరియు వాకుడొతు సైదులు పిటీషనర్లు. రూపవత్ నవీన్ చంద్ర మరియు రూపవత్ త్రివిక్రం చంద్ర వయసు 9 మరియు 6 సం,లు అనువారు రెస్పాండెంటు నంబరు 2 యొక్క కుమారులు మరియు రెస్పాడెంట్ నంబరు 3,4 యొక్క మనవళ్ళు అయివున్నారు. పిటీషనర్లకు కూడ మనవళ్ళు (బిడ్డ కొడుకులు) అయివున్నారు. ఇట్టి రూపవత్ నవీన్ చంద్ర మరియు రూపవత్ త్రివిక్రం చంద్రల యొక్క బాగోగులు చూసుకొనుటకు మరియు వీరు చదువుతున్న స్కూల్ కు వెళ్ళి చూచుటకు అలాగే రెస్పాడెంట్ నంబరు 2 నుండి 4 గార్లు స్కూల్ సెలవుల సమయంలో, పండగల సెలవులలో మరియు కుటుంబ ఫంక్షన్ లలో, పిటీషనర్లుకు ఒప్పచెప్పుటకు గాను పై కోర్టును వారిని ఆశ్రయించి పిటీషన్ ను దాఖలు పరచినారు. ఇట్టి విషయంలో ఎవ్వరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.24-10-2024 వ తారీఖున పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనగలరు. లేని పక్షంలో కోర్టు వారు తమవద్ద వున్న ఆధారముల ప్రకారము న్యాయ పరిధిలో పరిష్కరించెదరు.
(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
కంభం శ్రీనివాసరెడ్డి
మారం కిరణ్ కుమార్‌రెడ్డి
అడ్వకేట్స్,మిర్యాలగూడ.
సెల్:9849482677,9885771369.
తేది:24.09.2024,
మిర్యాలగూడ.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No.3862 of 2024

Between:
1.Kamala Venkataraman W/o Late.P.Venkataraman Aged about 91Yrs, Occ: House Hold
2.Krishna Venkataraman, S/o.Late Venkataraman Panchpakesan aged about 62 yrs, Occ: Retired Bank Employee.
3.Smt.Gomathi Vishwanath, W/o Late.Venkatraman Vishwanath, Aged about 60 Years, Occ: House Wife, 1 to 3 are R/o:H.No.8-3-1115, Keshavanagar, Srinagar Colony Road, SBI Yellareddyguda Branch, Hyderabad-500073
4.Sriram Vishwanath S/o Late. Venkatraman Vishwanath Age: 34Yrs, Occ:Private Service, R/o. of U.S.A and rep.by his Mother cum G.P.A holder Smt. Gomathi Vishwanathan, R/o:H.No.8-3-1115 Keshavanagar, Srinagar Colony Road, SBI Yellareddyguda, Branch, Hyderabad-500073,
...Plaintiffs

And
1.The Thahisildar/MRO Ameerpet Mandal, Ameerpet Hyderabad.
2. All Concerned
...Defendants

To
All Concerned
Whereas, the above named Plaintiffs have filed the above Suit against the Defendants to declaration of the legal heirs of late Venkataraman Panchapakesan who was died 02-08-2006. You are hereby summoned to appear before Hon'ble XXI Junior Civil Judge, City Civil Courts at Hyderabad on 04.11.2024 at 10:30 A.M either in person or through an Advocate to answer all material questions relating to this Suit. Please take notice that in default of your appearance the above matter will be heard & determined in your absence.

(By order of the Hon'ble Court)
Sd/-
SUBRAHMANYAM KURELLA
Advocate
FLAT 105, L.B.K. Nivas, Barkatpura, Hyd - 027
Mobile: 98480 28116

IN THE COURT OF THE HON'BLE V ADDL.DISTRICT JUDGE:: R.R.DISTRICT AT: L.B.NAGAR
O.S.NO.1111 of 2018.

Between:
1.Smt.Survi Balamani W/o.late Balaiah, Aged about 70 yrs, Occ: Housewife.
2.Survi Bhaskar S/o late Balaiah, Aged about 51 yrs, Occ: Agril.
3.Survi Raju S/o late Balaiah, Aged about 41 yrs, Occ: Agril.
All are R/o H.No.1-57, Kawadi pally village, Abdullapurmet Mandal, RR District.
...Plaintiffs

AND
The Collector, RR Dist., & another
...Defendants

To
D-1: The Collector, Ranga Reddy District, Office at Kongara Kalan village, Ibrahimpatnam Mandal, RR Dist.
D-2:The Tahasildar,Abdullapurmet Mandal, Ranga Reddy District.
That the plaintiffs have filed the above suit for declaration of title and Perpetual injunction and also rectification of revenue records in respect of suit schedule property. The above suit is posted to 27-9-2024.
Therefore you are hereby informed to appear before the Hon'ble V Addl.District Judge, R.R. District, at LB Nagar, on 27-9-2024 at 10.30 A.M, either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SUIT SCHEDULE PROPERTY
All that agricultural land in Survey No.148/33 (old 148/X) admeasuring Ac.5-00 Gts., known as Devini gutta patta, situated at Kawadi pally Village, Abdullapurmet Mandal, Ranga Reddy District bounded by:
NORTH : Land of Laxma Reddy & others, **SOUTH:**Land of Ranga Chakrapani, **EAST:** Land of Ranga Krishna, **WEST:** Land of Survi Pochaiah & others

(BY ORDER OF THE COURT)
G.SUDHAKAR REDDY
ADVOCATE
Plot No.131, Sar Ram Nagar Colony, Opp: APSEB Sub-station, Champapet, Hyd-79.
Phone: 9848470673

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
O.S.No.499 of 2024

Between:
1.M.SAI KUMAR S/O late. M.CHANDRA BHANU, Aged about :39yrs, Occ: PVT Employee R/o.H.NO.6-12,Ayodhya Nagar Colony, Meerpet, K.V.Ranga Reddy, Telangana,Pin-500097 AADHAR NO.788829955262.
2.CHOLKAR REKHA D/O M.CHANDRA BHANU W/O. CHOLKAR AMRUTHRAJ Aged 45yrs Occ: House Wife, R/O.10-73, Prashanth Nagar, Balapur X Road, Saroor nagar, K.V.Ranga Reddy Aadhar Card No.260758486684,
3.BASATKAR SANDHYA D/O. M.CHANDRA BHANU W/O. AMBU RAO Aged: 37Yrs, Occ: House Wife,R/O.13-125/218, Sreenagr Colony,Shad Nagar Aadhar Card No.234527404984,
...Plaintiffs

And
1.The Tahsildar, Balapur Mandal, R.R.District.
2.All concerned
...Defendants

NOTICE TO CONCEREND PEROSNS
Whereas the plaintiffs have filed the above suit for declaration of legal heirs of LATE MAHINDRAKAR SAKKU BAI@ M.SAKKU BAI W/O M.CHANDRA BHANU.in respect of suit schedule of property If any person or persons have any objection on the above case, please appear before the Hon'ble court **on 30-09-2024 at 10.30 am** either in person or pleader, otherwise the suit will be determined in exparte.

SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of land bearing plot no.80 part, in Survey No.127,128 and 142, admeasuring 148 Sq.Yards or equivalent to 123.74 Sq.Mtrs, Black No.2, situated at Meerpet old Village, Saroor Nagar Revenue Mandal, Ranga Reddy District, under Meerpet Grampanchayathi under registration Sub-District Champapet having purchased the same by way of a Regd. Sale Deed vide Doct.No.4242/1997 dated 17-09-1997 and bounded by: North : Plot No.84 & 85
South : 20' wide Road
East : 40' wide Road
West : Plot No.280 part

//ORDER OF THE COURT//
MEKALA DURGAIAH,
Advocate
OFF;Flot No; 228,2 nd Floor,L.P.T,Market, L.B.Nagar, R.R.District, Telangana-74
Cell:9948668713
Counsel for the Plaintiff

Public Notice Termination of the Sale Agreement dated 20-01-2022

Notice is hereby given to public at large that we **M/s.SHAH ADVOCATES AND ASSOCIATES** having office at Plot No.20, Tiwari Nagar, Madinaguda, Hyderabad under notice dated June 03, 2024, Our client **Sri.Jamalpur Narender Kumar, S/o Prakash** thereby canceled/ terminated the Agreement for Sale dated January 20, 2022 in favour of one Mr.Rudrapati Lingamaiah, S/o.Rudrapati Bakkaiah having address at 16-115/522/G, Rudrapati Rajgruha, Vandanapuri Colony, Beeramgua, Ameenpur, Sangareddy Dist.T.S 502 032. The aforementioned agreement was for the purchase of a newly constructed house (G+1) on a 150 sq. yd. plot situated at H.No.2-75, Old Lingampally, Hyderabad within 45 days from the date of agreement. After multiple reminders and a legal notice sent on June 03, 2024, which provided Mr. Lingamaiah 15 days to respond, he failed to comply with the terms of the agreement. Due to his lack of response within the stipulated time, we were compelled to terminate the agreement. We further inform the public at large that not to deal in any arrangement with the said Mr. Rudrapati Lingamaiah and the same shall not be binding on us. We reserve the right to manage and deal with the property at our discretion.

ATES SHAHNAAZ KHAN
Advocate
Thwari Nagar, Near Miyapur Police Station, Miyapur, Hyderabad-500049. T.S.
Cell: 9666678692

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
A.S.No. 5 of 2023

Between:-
S. Dayanand and others
...Appellants

AND
S. Prameela and others
...Respondents

NOTICE
To
1. Venu S/o. Late Raghu, age Major
2. Anand S/o. Late Raghu, age Major Both R/o. H.No.1-835, Chengicherla Village, Ghatkeshar Mandal, Ranga Reddy District.
...Respondents No.12 and 13

Whereas, appellants filed the above appeal before the Hon'ble IV Addl. District Judge at Sangareddy, aggrieved by the Judgment and decree dated 20-01-2020 passed in O.S.No.117 of 2013 on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy against you and others and the said appeal is now stands posted on 20-11-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble IV Addl. District Judge at Sangareddy on 20-11-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, CHEVELLA, R.R.DISTRICT, AT : CHEVELLA
O.S.NO. 80 OF 2015

Between :-
Jonnada Venkataiah and others
....Plaintiffs

AND
Meenakshi Foundations Pvt.Ltd., Rep.by its Director Sri. C.S. Prasad
....Defendants

To
2. B. Srinivas, S/o. B. Krishna Murthy, Aged about 39 years, occ: Business, R/o. Flat No.302, Plot No.97, Meenakshi's Parkside, Srinagar Colony, Hyderabad.
3. Sri. S. Amara Narayana Reddy, S/o. S. Siva Kumar Reddy, aged about 32 years, occ: Business, R/o. 2C, N.C.B. Towers, No.55, H.U.D.A. Colony, Road No.70, Jubilee Hills, Hyderabad.

Take notice that my clients who are the Plaintiffs in OS No.80 of 2015 pending before the Hon'ble Junior Civil Judge, R.R.District at Chevella, filed the said suit seeking the perpetual injunction in respect of the suit property. You are arrayed as Defendant Nos.2 and 3 in the above suit and the same is posted on 01.10.2024 at 10.30 a.m., before the above said court for your appearance. Hence, you are required to appear before the above said court on the above said date and time in the above said OS No.80 of 2015, either in person or through your advocate. Hence, this notice

//BY ORDER OF THE COURT//
B. BAL REDDY
Advocate
Flat No.302, Devi Mid Town, Sun City, Bandlaguda Jagir Muncipal Corporation, Gandipet Mandal, R.R.District - 500091

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-XIII ADDL. JUDICIAL MAGISTRATE of FIRST CLASS RANGA REDDY DISTRICT AT: RAJENDRA NAGAR
O.S.NO : 514 OF 2024

BETWEEN :
Razia Sultana and Others
...Plaintiffs

AND
All Concerned and another
...Defendants

To,
All Concerned
Please take summons that the above said suit has been filed by the plaintiffs praying the Hon'ble Court to pass a judgement and decree in favour of the plaintiffs and against the defendant by declaring them that the plaintiffs are lawful legal heirs of Late Mohammed Farooq Ali S/o Shaikh Dawood H No:16-11-15/10/1, Saleem Nagar, beside Masjid, Malakpet, Hyderabad. The Hon'ble Court was please to ordered substitute service of summon upon you by way of paper publication and posted the matter to 25-10-2024 at 10.30 a.m. for your appearance.
Hence it is requested you to appear on the above mentioned date and time before the Hon'ble Court, failing which the matter will be decided in your absence upon material available on record.

(BY ORDER OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM XIII ADDL. JUDICIAL MAGISTRATE of FIRST CLASS RANGA REDDY DISTRICT , AT: RAJENDRA NAGAR)
G.SRINIVAS YADAV
ADVOCATE
#23-184/52/A/1, Srinivasa Enclave, Madhuranagar, Ranga Reddy District, TS-501218
Cell No: 8019900899

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD.
I.A.NO. 513 OF 2024.
IN
O.S.NO. 44 OF 2021.

Between :-
Akbaruddin Khan
...Petitioner/Plaintiff

And
Sevamandal (Shanthinikethan) Co-operative Housing Society Rep. by its Secretary Suraj Prasad Agarwari & others.
...Respondents/Defendants.

To,
1. Sevamandal (Shanthinikethan) Co-operative Housing Society having its registered office at Khairthabad, Hyderabad Rep. by its Secretary Sri Suraj Prasad Agarwari S/o.Late. Dalchandji, Aged about 73 years, Occ: Business, R/o.H.No.1-2-398/1, Domalguda, Hyderabad.
2.Trimurthy Weaker Section Co-Operative Housing Society Rep. by its Secretary Dr.P.Venkateshwar Rao, R/o.East Marredpally, Mahindra Hills, Secunderabad.
3. Vimalananda Co-operative Housing Society Rep. by its President K.V.Anjaneyulu, R/o.East Marredpally, Mahindra Hills, Secunderabad.
4.G.Kishore, R/o.Fortune Villas, Society Office Villa No.23, Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
5.Rajiv Kumar, R/o.Fortune Villas, Society Office Villa No.23. Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
6.Deendayal Agarwal, R/o. Fortune Villas, Society Office Villa No.23, Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
7.Y.Veraraju, S/o.Late.Y.Sitaram, Aged about 65 years, Occ: Retd.Service, R/o.Quarter No .347/11, Railway Quarter, Chilkal guda, Secunderabad-71, T.S.
8.Satyabhama, R/o. Fortune Villas, Society Office Villa No.23, Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
9.Rama Agarwal, R/o.Flat No.303, B-Block, SSV Apartments, Indira Park, Hyderabad-29.

Whereas the Petitioner/Plaintiff had filed an Ad-Interim Injunction Petiton in respect of the Petition Schedule property and notices were sent to you No.1 to 9, but you were refused to take the notices, as such the Hon'ble court has directed for publication in the newspaper and you No.1 to 9 are arrayed as Respondent/Defendant No.1, 8, 9, 13 to 18 respectively in the above said petition and the said petition was posted on **15-10-2024** for your appearance before the Hon'ble court, as such you No.1 to 9 may appear in person or through Pleader on **15-10-2024** at 10-30 a.m., failing which the matter will be decide on merits.

//By Order of the Court//
MOHD. MANZOOR NAYEEM
MOHD.HABEEBUDDIN
HIGH COURT ADVOCATES
Counsel for the Plaintiff.
Office at Flat No.203, 2nd floor, A.J.Mansion, Shanthi Nagar, Hyderabad-500 028, T.S.
Cell: 9573378331/ 9849401547

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT , AT SECUNDERABAD.
O.S.No. 44 of 2021.

Between:-
Akbaruddin Khan
...Plaintiff.

And
Sevamandal (Shanthinikethan) Co-operative Housing Society Rep. by its Secretary Suraj Prasad Agarwari & others ....Defendants.

To,
1. Sevamandal (Shanthinikethan) Co-operative Housing Society having its registered office at Khairthabad, Hyderabad Rep. by its Secretary Sri Suraj Prasad Agarwari S/o.Late. Dalchandji, Aged about 73 years, Oce: Business, R/o.H.No.1-2-398/1, Domalguda, Hyderabad.
2. Trimurthy Weaker Section Co-Operative Housing Society Rep. by its Secretary Dr.P.Venkateshwar Rao, R/o. East Marredpally, Mahindra Hills, Secunderabad.
3. Vimalananda Co-operative Housing Society Rep. by its President K.V.Anjaneyulu, R/o.East Marredpally, Mahindra Hills, Secunderabad.
4.G.Kishore, R/o.Fortune Villas, Society Office Villa No.23, Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
5.Rajiv Kumar, R/o.Fortune Villas, Society Office Villa No.23. Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
6.Deendayal Agarwal, R/o. Fortune Villas, Society Office Villa No.23, Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
7.Y.Veraraju, S/o.Late.Y.Sitaram, Aged about 65 years, Occ: Retd.Service, R/o.Quarter No .347/11, Railway Quarter, Chilkal guda, Secunderabad-71, T.S.
8.Satyabhama, R/o. Fortune Villas, Society Office Villa No.23, Near Delhi Public School, Mahendra Hills, Secunderbad-26.
9.Rama Agarwal, R/o.Flat No.303, B-Block, SSV Apartments, Indira Park, Hyderabad-29.

Whereas the Plaintiff had filed a Suit for Pepetual Injunction in respect of the suit schedule property and summons were sent to you No.1 to 9, but you were refused to take the summons, as such the Hon'ble court has directed for publication in the newspaper and you No.1 to 9 are arrayed as Defendant No.1,8,9, 13 to 18 respectively in the above said suit and the said suit was posted on **15-10-2024** for your appearance before the Hon'ble court, as such you No.1 to 9 may appear in person or through Pleader on **15-10-2024** at 10-30 a.m., failing which the matter will be decide on merits.

//By Order of the Court//
MOHD. MANZOOR NAYEEM
MOHD.HABEEBUDDIN
HIGH COURT ADVOCATES
Counsel for the Plaintiff.
Office at Flat No.203, 2nd floor, A.J.Mansion, Shanthi Nagar, Hyderabad-500 028, T.S.
Cell: 9573378331/ 9849401547

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTIRCT, AT: MAHESHWARAM
O.S.NO.169 OF 2024

Between:
1.Smt.B.Chennamma, w/o Late B.Lingaiah, Aged bout 56yrs, Occ: House wife,
2.Sri.Busanamoni Mukesh, S/o Late.B.Lingaiah, Aged about 40yrs, Occ: Business,
3.Smt.B.Hari Krishna, S/o Late. B.Lingaiah, Aged about 40 yrs, Occ: Business, The Plaintiff No.1 to 3 are R/o H-No.7-2, Saraswathi guda Village, Kandukur Mandal, Ranga Reddy Dist, TS-501 359.
4.Gummala Pavani, w/o Venkatesh, Aged about 35 yrs, Occ:Housewife, R/o.1-30, Meerpet Saroornagar, RR District TS-500 097.
5.Tamatala Chandana, D/o Late Manga & Late Anjaiah, Grand daughter of Late B.Lingaiah, Aged about 22 yrs, Occ: Student,
6.Tamatala Spandana, D/o Late Manga & Late Anjaiah Aged about 18 yrs, Occ: Student, The Plaintiff No.5 to 6 are R/o H No.7-13/1, Saraswathiguda Village,Kandukur Mandal, Ranga Reddy Dist, TS-501 359. ...Plaintiffs

And
1.The Tahsildar, Maheshwaram Mandal, Ranga Reddy District.
2.All concerned
...Defendants

To,
All Concern.
Please take Notice that the above plaintiffs have filed a Suit in O.S No 169 of 2024 on the file of the Hon'ble Junior Civil Judge, Maheshwaram to declare the Plaintiffs as the legal heirs of deceased Late Busanamoni Lingaiah, who died on 28-09-2021. If any objection or interest in the above matter may appear before the Hon'ble Addl. Junior Civil Judge Court, at Maheshwaram, either in person or through pleader on 30-09-2024, at 10:30 AM, failing which the Hon'ble court shall proceed with the matter and pass appropriate order/s as per Law.

//By Order of Court//
E.SHIVA KUMAR
ADVOCATE
Grampanchayath Complex, Thukkuguda, Maheshwaram (M), R.R.Dist. Cell: 9949218122

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGERANGA REDDY DISTRICT, AT:RAJEDRANAGAR
O.S.No.481 of 2024

Between :
1)Gundala Rajitha W/o.Late Gundala Muralidhar Reddy Aged about 56 yrs, Occ: Housewife,
2)Gundala Madhanasri D/o.Late Gundala Muralidhar Reddy Aged about 31 years, Occ: Housewife ,
3)Gundala Madhukiran Reddy S/o.Late Gundala Muralidhar Reddy Aged about 30 years, Occ: Pvt Employee, All are R/o. H.No.3-4-162/5/SK/102, Guddiguda RK Nagar, Eshwar theatre, Attapur, Rajendrangar Mandal, R.R.District.
...PLAINTIFFS

AND
1)The Thasildhar cum Joint Sub Register, Mandal Revenue Officer Office at Rajendrangar Mandal, R.R.Dist.
2)All concerned
...DEFENDANTS

To,
2) All concerned
Sir/Madam,
Whereas the plaintiffs herein filed the above case praying the Hon'ble court to declare them as legal heirs and successors of Late Gundala Muralidhar Reddy and the same is posted to 14-10-2024. Now the Hon'ble court doth order any person/s who have objection or the aforesaid relief appear before it on 14-10-2024 at 10-30 A.M either in person or through advocate, failing which the case will be decided as per law.

(BY ORDER OF THE COURT)
B.Vijaya simha Reddy
Advocates
Plot o.175, Mithila Nagar, RCI road, Jillelaguda, Hyd-97.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT:: HYDERABAD AT: HYDERABAD
O.S.No. 4238 OF 2022
BETWEEN:
State Bank of India
PBB Abids Branch,
5-4-5, Padmavathi House, Near GPO,Abids, Hyderabad-500 001.
Rep. by its Authorized Officer,
... PLAINTIFF

AND
Sri. Gnaneshwar Kasula,
S/o.K.Anjaiah, ... DEFENDENT
To,
Sri. Gnaneshwar Kasula,
S/o.K.Anjaiah, Age:56 Yrs,
R/o. Plot No-45, Kalika Nagar, Bandlaguda, Rajendra Nagar, Hyderabad-500086

Take notice that the above-named plaintiff have instituted the above suit against you for recovery of outstanding amount of Rs.1,62,942.88 /- (Rupees One Lakh Sixty Two Thousand Nine Hundred Forty Two and Paise Eighty Eight Only) along with interest from the date of suit till the realization together with subsequent interest. You are hereby directed to appear before the Hon'ble II Junior Civil Judge, City Civil Court Hyderabad at Hyderabad in person or through your counsel on **18.10.2024**, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence as per law.

//By order of the Court//
K.JAYARAJ
ADVOCATE

IN THE COURT OF HON'BLE IST ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XII METROPOLITAN MAGISTRATE AT: RAJENDRA NAGAR
O.S.No.256 of 2024

Between:
1.Gamini Padmavathi, W/o.Late. G.P.C.Sekhar, Aged :67 years, Occupation: Household, R/o.Flat No.102, Chitrapuri colony, Lankohills, Manikonda, Hyderabad-500008.
2.G.Soujanya, D/o.Late.GPC Sekhar, Aged:45Years, Occupation:Employee, R/o.Flat No.102, Chitrapuri Colony, Lankohills, Manikonda, D/o.Late. GPC.Sekhar, Hyd-500 008. .
3.G.Ramya Bhargavi, Aged:43 yrs Occupation: Employee, R/o.Flat No.102, Chitrapuri Colony, Lankohills, Manikonda, Hyderabad - 500 008.
4.G.Divya Sobhna, D/o.Late.GPC Sekhar, Aged:38 years, Occupation: Private Service, R/o. R/o.Flat No.102, Chitrapuri Colony, Lankohills, Manikonda, Hyderabad-500 008.
...PLAINTIFFS

AND
1.The Mandal Revenue Officer/ The Tahsildar Gandipet Mandal, Gandipet, Hyderabad.
2.All Concerned.
...DEFENDANTS

COURT NOTICE
WHOM SO EVER ALL CONCERNED.
Please take notice that the above named Petitioners filled the above Petition seeking Declaration in favour of them as they are only the legal heirs of Late.Late G.P.C. Sekhar S/o.Late.G.Krishna Prasad who died on 31.1.2024 at Hyderabad. The above Petition is posted on 3.10.2024 at 10.30 AM in the above said Court, if any body having any claim or objection may approach this Hon'ble Court with valid documents either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT//
Y.V.S.S.SIVA SARMA,
Y.HARIKA,
C.S.V.L.N.Prasad
V.RADHA KRISHNA
ADVOCATES
12-1-331/35, ASIF NAGAR, DATTATREYA COLONY, HYDERABAD-28

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVL COURT:: AT: HYDERABAD.
O.S.No.66 of 2024

Between:
Jaligam Likitha.
...Plaintiffs.

AND
The Bank Manager and All Concern.
...Defendants.

NOTICE
TO.
1) The Bank Manager, M/s. State Bank of Hyderabad, DS Bhavan, Masab Tank Branch, Door No.10-5-21/23/15, Chacha Nehru, Hyd.
2) All Concern.
...Defendants

Please take notice that, the above said Plaintiffs has instituted Suit against the Defendants under Order VII Rule 1 to 6 R/w. Section 26 C.P.C. Suit FOR "DECELARTION OF LEGAL HEIR". As such you are directed to appear before the said court on 16.10.2024 at 10.30A.M, either in person or through pleader. If you fail to appear before the said court, then the matter will be decided Ex-Parte.

(By Order of Court)
RK ASSOCIATES
B.GANGADHAR RAO
B.VIJAYA LATA, ADVOCATES
address #1-8-855/4/1, Sri Ram Nagar,Nallakunta. Hyderabad. 500 044.
Ph: 9885595065, 9642952795

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 656 OF 2021
IN
O.S.No.218 OF 2021

Between:
Dharavath Sunitha
....Petitioner/ Plaintiff

AND
Dharavath Suguna and others
....Respondents/Defendants

To
5. Bandla Susan Showri, S/o. B. Rajendra Prasad, Age 39 years, Occ: Employee, R/o.H.No.1-19-71/132, Vijaypuri Colony, Near Canara Bank, Kapra, ECIL Post, AS Rao Nagar, Hyderabad.

NOTICE
That the main suit is filed by the petitioner/ plaintiff against the respondents/defendants for Specific Performance of Contract for Registration of Sale Deed in respect of the Suit Schedule Property and the above IA is filed for interim orders and said matter is posted on 14-10-2024 for your appearance. If you fail to appear on 14-10-2024 at 10.30 AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
ADVOCATE: BHONGIR.
Cell: 9391099207.

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT:: AT: KUKATPALLY
S.O.P.NO.3 OF 2024

BETWEEN:-
1.G.Bhargavi, W/o Late G.S. Manikanta Kumar, Indian, aged about 37 years R/o Flat No.205, H.No.15-21-35/205, Sai ram Enclave, Balaji nagar, Kukatpally, Hyderabad, Telangana.
2.Gajulapally Om Kruti, D/o Late G.S.Manikannta Kumar, Indian, aged about 12 years, R/o Flat No.205, H.No.15-21-35/205, Sai ram Enclave, Balaji nagar, Kukatpally, Hyderabad, Telangana
...Petitioners

AND
1.State Bank of India PBB Kukatpally branch,Rep, by its Branch Manager, 121-128 A, Alluri Trade Centre, Bhagyanagar Colony, Kukatpally-500034
2.Life Insurance Corporation of India, represented by Branch Manager, 213, 2nd Floor, Taramandal, Complex Secretariat Roadd, Saifabad- Khairatabad, Hyderabad- 500004
3.All Concerned ...Respondents

To
1.State Bank of India PBB Kukatpally branch,Rep, by its Branch Manager, 121-128 A, Alluri Trade Centre, Bhagyanagar Colony, Kukatpally – 500034
2.All Concerned
Please take notice that above above-named Petitioners have filed the above case for Declaration to grant Succession certificate in respect of the properties owned by Late Sri G.S.Mani kanta Kumar i.e. Life Insurance Corporation of India (LIC) known as Jeevan Anad Policy having policy no.641141959 with an assured sum of Rs.5,00,000/-(Rupees Five Lakhs Only.) and Rs. 15,000/- (Rupees Fifteen Thousand only) in a term deposit with an interest rate of Rs.7.5% per annum for a period of 8 years from value date 11.10. 2009 to maturity date of 11.10. 2017 with SBI which is the Schedule Property in the Petition. Hence you are hereby summoned to appear in the said court either in person or by the counsel on 03.10.2024 at 10:30 AM for filing any objections, if any or else the matter will be decided on merits as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
A.SATYASIRI,
ADVOCATE
Flat No. 101, Rohini Apartments, Srinagar Colony Hyd-500073
Cell No: 9121008120, 9440107559

IN THE COURT OF THE HON" BLE V ADDL.JR.CIVIL JUDGE-CUM-V ADDL. METROPOLITA MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: L.B.Nagar
O.S.No:460 of 2021

Between:
Kavvuri Prasanna Laxmi And Another
...Plaintiffs

And
K.Janardhan & Others
...Defendants

1.K.Janardhan S/o K.Venkat Ramulu Aged about 45 Yrs., Occ: Business, R/o H.No.18-1-29 2/47/B,56, Uppuguda, Hyderabad
2.A.Ashanna S/o A.Bheemaiah Aged about 42 years , Occ: Business, R/o Plot No. 127, KajahBagh, Saidabad, Hyderabad
...Defendant No' 1, 2

WHEREAS the above-named Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2. You are i.e., D1 and D2 hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 1-10- 2024 at 10:30 O' Clock in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined exparty.

(BY ORDER OF THE HON'BLE COURT)
D.Jagdeesh Goud
Advocate
R/o H.No.11-100, Sai Township , Badangpet , Balapur Mandal R.R.District L.B.Nagar, 7416500026

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT & SESSIONS JUDGE CUM FAMILY COURT, AT MALKAJGIRI
M.V.O.P. No 46of 2023

Between
1. Siguru Jayalaxmi Wio. Late Siguru Chandra Sekhar, Aged about 58 years, Occ: Household.
2. Siguru Sirisha Wio Sudhakar, Dio. Late Siguru Chandra Sekhar, Aged about 31 years. Occ: Household,
3. Siguru Suman S/o. Late Siguru Chandra Sekhar, Aged about 29 years, Occ: Student,All are R/o. 3-6-348/45, Chandra Nagar, Basheerbagh. Hyderabad, T.S.
.... Petitioners/Claimants

AND
Gunji Saikumar S/o. Gunji Venkata Narsimha Rao, Aged about 26 years, Occ Business, Rio. 1-4-170/87, Venkataramana Colony. Alwal, 7675912360 & as per Aadhaar Card Rio. 5-70/87, Plot No.87, Venkata Ramana Colony, Old Alwal, Hyderabad, T.S.
...Respondent/ Respondent

NOTICE
Please take notice that in the above matter the Petitionershad filed case against you for compensation for Rs. 30,00,000/- and the same is posted for your appearance on 24-10-2024. You are advised to appear on **24-10-2024** at 10.30 A.M before the said court either in person or through an Advocate failing which, the case will be deiced exparty

(BY THE ORDER OF THE COURT)
CH. THOTAIAH
C. SATYANARAYANA
ADVOCATES
Flat No. 102, Adroit Avenue Jayabheri Park, Near Water Tank Kompally, Secunderabad.
Phone No. 9849548505

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.4216 OF 2024

Between:-
1.Smt.Sridhar Jyothishmati, W/o Late.Srinivasan Sridhar, Aged about 66yrs, Occ:-Pensioner, R/o H.No:-2-2-1105/7/9/A, Tilak Nagar, Hyderabad-44.
2.Divya Sridhar, D/o Late. Srinivasan Sridhar, Aged about 37yrs, Occ:-Housewife, R/o.H.No :-2-2-1105/7/9/A, Tilak Nagar, Hyderabad-44.
3.Sri.Sridhar Dheeraj, S/o Late. Srinivasan Sridhar, Aged about 33 yrs, Occ:-Pvt.Employee, R/o H.No:-2-2-1105/7/9/A, Tilak Nagar, Hyderabad-44.
....Plaintiffs

AND
1.The Tahsildar, Amberpet Mandal, Hyderabad District.
2. All Concerned.
...Defendants

That my clients 1)Smt.Sridhar Jyothishmati, W/o Late.Srinivasan Sridhar, 2)Divya Sridhar, D/o Late. Srinivasan Sridhar, 3.Sri.Sridhar Dheeraj, S/o.Late.Srinivasan Sridhar, Both are R/o H.No:-2-2-1105/7/9/A, Tilak Nagar, Hyderabad-44, have filed the O.S.4216 of 2024 before the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court, Hyderabad. Against Defendants all of you for seeking declaration that the plaintiffs are legal heirs of Late.Srinivasan Sridhar, S/o.M A Srinivasan. The said O.S.No. 4216 of 2024 is posted to 04-10-2024 for your appearance in person or through your advocate before the said Hon'ble court by 10-30 A.M. Otherwise the Hon'ble Court will decide the said suit as per law in your absence.

(BY ORDER OF THE COURT)
K.MALLESWARA RAO
ADVOCATE
#16-2-705/11/2, Mumtaz College Road, New Malakpet Colony, Hyderabad. Cell No. 9912848382

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ

సంజయ్ సింగ్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

వక్ఫ్ చట్టం సవరణపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో మంగళవారం హైదరాబాద్ విచ్చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ పార్లమెంట్ సభ్యుడు సంజయ్ సింగ్‌కు శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, నేతలు డా.అన్సారీ, శివాజీ, ఆఫ్జల్, సోలొమన్ రాజ్, సుధారాణి తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆయనకు శాలువా, పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం ఘనంగా సత్కరించారు.



ఎంపీజే ఆర్థిక సాయంతో నలుగురు ఖైదీల విడుదల

నవతెలంగాణ - ధూల్ పేట్

మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) సంస్థ ఆర్థిక సాయంతో చంచల్‌గూడ సెంట్రల్ జైల్ నుండి నలుగురు ఖైదీలు విడుదలయ్యారని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి సలీముల్ హిందీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఖైదీలు జామీనుపై విడుదలయ్యేందుకు కోర్టు అనుమతించినప్పటికీ, నిరుపేదలైన వారి బంధువులు నిర్ణీత జరిమానా డబ్బులు చెల్లించలేకపోయిన కారణంగా వారు జైల్లోనే మగ్గవలసి వచ్చిందని ఆయన చెప్పారు. ఎంపీజే సంస్థ చొరవ తీసుకుని కోర్టు విధించిన మొత్తాన్ని చెల్లించి, వారి విడుదలకు సాయపడిందన్నారు. ఇప్పుడు ఆ ఖైదీలు జైలు నుండి బయటపడి, తమపై మోపబడిన నేరారోపణ నిరాధారణమైనదని న్యాయస్థానాన్ని ఆశ్రయించి, తమను నిర్దోషులుగా నిరూపించుకునే అవకాశం లభించిందన్నారు. తమ సంస్థ 2005 నుండి రాష్ట్రంలోని వివిధ జైళ్లల్లో మగ్గుతున్న ఖైదీలకు ఆర్థిక సాయంచేసి, సమాజంలో వారు గౌరవప్రదంగా జీవితం గడిపేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ రకంగా తమ సంస్థ సహకారం పొందాలనుకునే వారు 040-24503818, 9010320638లను సంప్రదించాలని సలీముల్ హిందీ సూచించారు.

ప్రాణాలను అడ్డువేసైనా హైడ్రా బుల్డోజర్లను అడ్డుకుంటాం



- గోల్నాక మూసీ పరవాహక ప్రాంత బాధితులతో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ధర్నా

నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రాణాలు అడ్డువేసైనా హైడ్రా బుల్డోజర్లను అడ్డుకుంటామని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పేదల ఇండ్లను కూల్చకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంక, డివిజన్ లోని కృష్ణానగర్, తులసీరాంనగర్, కమలానగర్, అన్నపూర్ణ నగర్, అంబేద్కర్ నగర్ తదితర మూసీ పరివాహక ప్రాంతాలకు చెందిన బాధితులతో కలిసి ఆమె ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గత 30 ఏండ్లుగా పేదలు కష్టపడి ఆ డబ్బుతో చిన్న స్థలాలు కొనుక్కొని ఇండ్లను నిర్మించుకున్నారని తెలిపారు. ఇప్పుడు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హైడ్రా పేరుతో ఇండ్లను కూల్చుతారని బాధితులు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడం ఎంత వరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పేదల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం వారి పొట్టకొట్టాలని చూస్తోందని ఆమె ఆరోపించారు. నిత్యం నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, బస్తీలో ఒకరిద్దరికి గుండెపో టు వచ్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వివరించారు. పేదల ఇండ్ల జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు.

రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రోత్సాహం..

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సూచనల మేరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి దరఖాస్తులు నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ జిల్లా యువజన, క్రీడా అభివృద్ధి అధికారి సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభకు సంబంధించిన వివరాలను, సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను దరఖాస్తుకు జత చేసి వారి కార్యదర్శులు, శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా ధ్రువీకరించి ఈ నెల 25న బుధవారం(నేడు) సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా యువజన, క్రీడా కార్యాలయం జింఖానా గ్రౌండ్స్ హైదరాబాద్ లో సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు ఎస్.రవి మొబైల్ నెంబర్-9293312848, రేయ్ శ్రీనివాస్ మూర్తి మొబైల్ నెంబర్-9985348889 సంప్రదించగలరని ఆయన తెలిపారు.

కోర్టు కేసులన్నీ

వెనక్కి తీసుకొని కలిసికట్టుగా పనిచేస్తాం



- హెబ్రోన్ చర్చిలో సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ చూపారు
- మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, హెబ్రోన్ చర్చి ట్రస్ట్ మెంబర్ జాన్ సుబ్బారెడ్డి

నవతెలంగాణ - ముషీరాబాద్

హెబ్రోన్ చర్చిలో సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ చూపాలని, కోర్టు కేసులన్నీ వెనక్కి తీసుకొని కలిసికట్టుగా పనిచేస్తాం అని మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు,హెబ్రోన్ చర్చి ట్రస్ట్ మెంబర్ జాన్ సుబ్బారెడ్డి అన్నారు. హెబ్రోన్ చర్చి ప్రారంభించిన తేదీ సందర్భంగా చర్చ్ ఫాదర్స్ సభ్యులు మంగళవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు,హెబ్రోన్ చర్చి ట్రస్ట్ మెంబర్ జాన్ సుబ్బారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రోజులుగా చర్చిపై అపోహలు ఉన్నాయన్నారు. చర్చ్ ప్రార్ధనలో ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆటంకం కలిగించే వారిని పక్కకు పెట్టి మేము ముందుకు వెళ్తాం అని తెలిపారు. గతంలో ప్రార్ధనలకు కొద్దిమంది మాత్రమే హాజరయ్యే వారిని ఇప్పుడు ఆ సంఖ్య వేలలోకి చేరింది అన్నారు. హెబ్రోన్ చర్చిలో ఎటువంటి గ్రూపులో లేవు, రాబోయే రోజుల్లో కోర్టు కేసులు అన్నీ వెనక్కి తీసుకుని మేమంతా కలిసి పని చేయాలని అనుకుంటున్నాము అని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చ్ విషయంలో చొరవ తీసుకొని సమస్య సర్దుమనిగేలా చేశారని, ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్ధనలు చేశామని తెలిపారు. ఇకనుంచి చర్చలో ఎటువంటి గొడవలకు తావు లేదని, అందరం కలిసి చర్చ్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెబ్రోన్ చర్చి ట్రస్ట్ మెంబర్స్ చెరుకు సైదులు, జోసెఫ్, చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య గురువుల సమ్మేళనం



నవ తెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో వేదాంతం పార్వతీశం 104వ జయంతి సందర్భంగా.. కూచిపూడి నృత్య గురువుల తెలుగు రాష్ట్రాల సమ్మేళనం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కూచిపూడి గురువు డా. వేదాంతం వెంకటాచలపతి మాట్లాడుతూ కూచిపూడి నృత్య పతాక రూపకర్త అయిన వేదాంతం పార్వతీశం గారి 104వ జయంతి సందర్భంగా మరియు కూచిపూడి పతాకం ఆవిర్భవించి 50 సంవత్సరాల స్వర్ణోత్సవాలు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని సంకల్పించారని అన్నారు. ఒకప్పుడు కూచిపూడి నృత్యం దేవాలయాలకు పరిమితమై అది పురుషులకు మాత్రమే ప్రదర్శించే నాట్యంగా ఉండేదన్నారు. ఈ నాట్యాన్ని కాలానుగుణంగా మార్పులకు గురి చేస్తూ స్త్రీలు కూడా ఈ నాట్యాన్ని అభివృద్ధి చేసి పరిపుష్టం చేశారన్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో డిసెంబర్ 27 నుండి 29 వరకు కూచిపూడి నాట్య క్షేత్రం అయినా మొవ్వ మండలం కృష్ణా జిల్లాలో నిర్వహిస్తున్నామని, మూడు రోజుల ఉత్సవాలు గిన్నిస్ ఆఫ్ రికార్డ్ స్థాయిలో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో గురువులందరూ పాల్గొనాలని కోరారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. అనంతరం కూచిపూడి నాట్యం జగత్కాల్యాణ కాంక్షకు అనుగుణంగా నాట్యం లోకజ్ఞాత కు పాటు పడాలని ఈ సందర్భంగా నాట్య గురువులంతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏలేశ్వరం చలపతి శాస్త్రి, వసుమతి మృత్యుంజయ శర్మ, సత్య ప్రసాద్, భాగవతుల సేతురాం, రామలింగేశ్వర శాస్త్రి, డాక్టర్ సుమిత్ర, రమణి సిద్ధి, ఇందిరా పరాశరం, నృత్య గురువులు పాల్గొన్నారు.



ఉపకార వేతనం.. ప్రచారం నిల్..!

- జిల్లాలో 287 ఉన్నత పాఠశాలలకు 73 స్కూళ్ల నుంచే అప్లికేషన్లు
- 13వేలకుపైగా విద్యార్థులకు 833 దరఖాస్తులే!
- అధికారుల నిర్లక్ష్యంతో 'ఎన్ఎంఎంఎస్'కు విద్యార్థుల దూరం
- పరీక్షలో అర్హత సాధిస్తే.. నాలుగేండ్లపాటు 12వేల స్కాలర్‌షిప్
- ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు నేడు లాస్ట్ డే





నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్కారు బడుల్లో ప్రతిభా చాటే విద్యార్థులను ఉన్నత చదువులకు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రతిభా ఉపకార వేతనం(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కానీ ఈ పథకం గురించి విద్యార్థులకు అవగాహన లేకపోవడంతో కనీసం దరఖాస్తు సైతం చేసుకోలేని పరిస్థితి. ఫలితంగా ప్రతిభ ఉండి, ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్ లక్ష్యం నేరవేడం లేదు. అందుకు సంబంధిత అధికారుల ఆలసత్వంతో పాటు ప్రచారం లోపం కూడా కారణమని విమర్శలు వెలువెత్తున్నాయి.

హైదరాబాద్ జిల్లాలో 776 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలున్నాయి.. అందులో 183 ఉన్నత పాఠశాలలు ఉండగా.. ఎయిడెడ్ 104 వరకు ఉన్నాయి. మొత్తం 287 హైస్కూళ్లలో ఎనిమిదో తరగతిలో సుమారు 13,103 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి జాతీయ ఉపకార వేతనాల కోసం కేవలం 73 స్కూళ్ల నుంచి 833 విద్యార్థులు మాత్రమే ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ఇదిలావుంటే 2023-24లో జిల్లా నుంచి 956 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాయగా.. కేవలం 120 మంది వరకు ఎంపికయ్యారని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. వీరికి ఏడాదికి రూ.12,000 చొప్పున నాలుగేండ్ల పాటు రూ.48 వేలు చెల్లిస్తారు. 9, 10, 11, 12వ తరగతి పూర్తయ్యే వరకు సదరు విద్యార్థికి ఉపకార వేతనం అందిస్తారు. ఏటా ఈ పరీక్షను రాస్తున్న విద్యార్థుల సంఖ్య జిల్లాలో పెద్దగా పెరగకపోగా.. తగ్గుతోంది. ఉపకార వేతనం తీసుకునే వారి సంఖ్య సైతం ఆశించిన స్థాయిలో నమోదు కావడం లేదు.

ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకం..!

వాస్తవానికి ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ, ఓసీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనంగా నిలిచే ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ తగినంత ప్రచారం, అవగాహన కల్పించకపోవడమూ ఒక కారణంగా తెలుస్తోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా చాలావరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకొని పరీక్ష రాసేలా కృషి చేయడం లేదని సమాచారం. దానికితోడు ఆధార్ కార్డు తప్పనిసరి. దానికితోడు క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్స్ తీసుకోవడంలో అనేక ఇబ్బందులకు తోడు బ్యాంకు ఖాతాల విషయంలో నెలకొన్న సమస్యలతోనూ చాలా మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని కోల్పోతున్నారు. దానికితోడు ఈ ఏడాది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రభావం కూడా పడిందని చెబుతున్నారు. అంతేగాక ఉపాధ్యాయులు దగ్గరుండి విద్యార్థులను ఉపకార వేతనాల కోసం ప్రోత్సహించి వారిని పరీక్షకు సన్నద్ధం చేస్తే జిల్లాలోని మెజార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు వచ్చే అవకాశం ఉంటుంది.

డీఈవో సమీక్ష

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి అత్యల్పంగా దరఖాస్తులు రావడంతో జిల్లా విద్యాశాఖ అలర్ట్ అయ్యింది. ఆన్‌లైన్ దరఖాస్తులకు సమయం తక్కువగా ఉండటంతో రెండు రోజుల క్రితం డీఈవో రోహిణీ మండల విద్యాధికారులతో సమీక్షా సమావేశం ‹ర్వహించారు. జిల్లావ్యాప్తంగా 287కుపైగా ఉన్నత పాఠశాలలుండగా.. కేవలం 60-70 స్కూళ్ల నుంచే దరఖాస్తులు రావడంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రతి స్కూల్ నుంచి కచ్చితంగా 20కిపైగా దరఖాస్తులు నమోదు చేయించాలని మండల విద్యాధికారులకు డీఈవో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని సమాచారం. కానీ దరఖాస్తుల నమోదుకు నేటితో గడువు ముగియనుంది.

నవంబర్ 24న పరీక్ష

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించగా.. నేటితో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగుస్తుంది. ఇక గతేడాది ఏడో తరగతిలో 55 శాతం(ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 50శాతం) మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రస్తుతం 8వ తరగతి చదువుతూ ఉండాలి. వారి వార్షిక ఆదాయం రూ.3.50 లక్షల్లోపు ఉండాలి. పాస్‌పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, స్టడీ ధ్రువపత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులను అక్టోబర్ 31లోపు చేయాలి. దరఖాస్తు చేసుకున్న వారికి నవంబర్ 24న పరీక్ష నిర్వహిస్తారు.

పరీక్ష విధానం ఇలా..

మొత్తం 180 మార్కులకు పరీక్షను నిర్వహిస్తారు. మల్టీపుల్‌చాయిస్ పద్ధతిలో ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 90 ప్రశ్నలు మానసిక సామర్థ్యానికి సంబంధించి, మరో 90 ప్రశ్నలు ఏడు, ఎనిమిదో తరగతుల గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రాల నుంచి ఇస్తారు. ఈ పరీక్షలో ప్రతిభ చాటాలంటే విద్యార్థులు ఆయా అంశాలపై సన్నద్ధం కావాలి. ఇందుకోసం ఉపాధ్యాయులు పాఠశాలల్లో కొంత సమయాన్ని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కేటాయిస్తే వారు విజయం సాధించగలరు. గతేడాది కన్నా ఈ ఏడాది మరింత ఎక్కువ మంది ఇందులో అర్హత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి.

పర్యాటక రంగంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు



- కళాశాల విద్యాశాఖ సంచాలకులు ఆచార్య యాదగిరి

నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రపంచ వ్యాప్తంగా వయసులకు అతీతంగా పర్యటకోత్సాహం పెరిగిందని, పర్యటక రంగంలో విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి అన్నారు. సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యటక దినోత్సవం సందర్భంగా సిటీ కళాశాల కామర్స్, మేనేజ్మెంట్ విభాగం ఈ నెల 23 నుండి 27 వరకు నిర్వహించ తలపెట్టిన పర్యటక వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త ప్రదేశాలను చూడటం ద్వారా అక్కడి భౌగోళిక, భాషా, సాంస్కృతిక, చారిత్రక విశేషాలను తెలుసుకోవచ్చునని, అన్ని రకాల సౌకర్యాలు పెరిగినందువల్ల పర్యటనల పట్ల అందరిలో ఆసక్తి పెరుగుతున్నదని అన్నారు. భారతదేశంలో ప్రధానంగా తెలంగాణలో పర్యటక రంగం అభివృద్ధి చెందుతూ విదేశీ పర్యటకులను ఆకర్షిస్తున్నదని అన్నారు. ఈ రంగంలో ఉన్న అవకాశాలను గుర్తించి కళాశాల విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి రెండు కళాశాలలో బీబీఏ టూరిజం హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సును గత సంవత్సరమే ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం టూరిజం శాఖ ఉత్తర్వుల మేరకు అన్ని డిగ్రీ కాలేజీల్లో టూరిజం క్లబ్బులు ఏర్పాటు చేశామని అన్నారు. చారిత్రక కట్టడంలో ఉన్న సిటీ కాలేజీ పర్యటక వారోత్సవాలు నిర్వహించటం సముచితమని అన్నారు. విద్యాశాఖ మరొక సంయుక్త సంచాలకులు డా.రాజేందర్ సింగ్ మాట్లాడుతూ..టూరిజం డిగ్రీలో చేరిన విద్యార్థులను అభినందిస్తూ ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మాట్లాడుతూ.. బీబీఏ టూరిజం పట్ల విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చిందని, కోర్సు కోసం కేటాయించిన సీట్లన్నీ నిండిపోయాయని అన్నారు. డిగ్రీ చదువుతున్నపుడే పర్యటక రంగంలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాల కోసం స్కిల్ కౌన్సిల్, రాష్ట్ర పర్యటక శాఖ తదితర శాఖలతో ఒప్పందాల కోసం సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ఐఆర్సీటీసీ మేనేజర్ కిషోర్ సత్య మాట్లాడుతూ..ఐఆర్సీటీసీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందజేయనుందని, వీటి ద్వారా విద్యార్థులు పర్యటక, ఆతిథ్య రంగంలో క్షేత్ర స్థాయి అనుభవం వస్తుందని అన్నారు. సిక్కిం గ్లోబల్ టెక్నికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పొటుకుచి త్రయంబకం మాట్లాడుతూ.. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వం పట్ల విద్యార్థులు గర్వపడాలని, స్థానిక పర్యటకాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. కామర్స్ విభాగ అధ్యక్షులు డాక్టర్.కె.మల్లికార్జున రావు, పర్యటక వారోత్సవాలలో హైదరాబాద్‌లోని క్లస్టర్ కాలేజీ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ క్విజ్, హెరిటేజ్ వాక్, హైదరాబాద్ చారిత్రక కట్టడాల విశిష్టత, మా ఊరి ప్రత్యేకత, తెలంగాణ ఆట, పాట తదితర పోటీలు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఝాన్సీ రాణి, డాక్టర్. రవీంద్ర బాబు, ఇఫత్ ఉన్నీసా, లలిత, డాక్టర్.కోట్టీశ్వరరావు, డాక్టర్. కె. భాస్కర్ లు పాల్గొన్నారు.

హైడ్రాతో పేదలపై దాడులు సరికాదు

- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి. సూర్యం

నవతెలంగాణ - ముషీరాబాద్

హైడ్రాతో పేదలపై దాడులు సరికాదు అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి. సూర్యం అన్నారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్‌లోని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో చెరువులు, కుంటలు, నాలాల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చి వేయడానికి హైడ్రాను ఏర్పాటు చేసినట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతుందన్నారు. ఇప్పటికే హైడ్రాతో హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నది చెప్పారు. ప్రభుత్వాల, అధికారుల అండతో ప్రభుత్వ, ప్రైవేట్ భూదందాలు జరిగినవని, వీరి మోసానికి గురైన మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలు ప్లాట్లు కొనుక్కున్నారు అని పేర్కొన్నారు. నేడు వీళ్లు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూదందాల నుండి మోసానికి గురైన ఇటువంటి వర్గాల ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. వీరికి ముందుగానే ప్రత్యామ్నాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అయితే అదే సందర్భంలో ఎన్నో ఏళ్లుగా జీవనోపాధి కోసం పేద ప్రజలు పెట్టుకున్న చిన్న షాపులను, వారు నివసిస్తున్న చిన్న ఇళ్లను కూడా కూల్చి వేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం ఈ రకంగా పేద ప్రజలు నివాసముంటున్న ఇండ్లు, వారికి జీవన ఉపాధి కలిగిస్తున్నటువంటి చిన్న షాపులపై దాడులకు దిగడం దుర్మార్గమైనదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేద ప్రజలందరికీ పక్క ఇల్లు కట్టించేలా చర్యలు చేపట్టాలన్నారు. వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని కల్పించాలన్నారు. తరతరాలుగా పేద ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించాలన్నారు. యుద్ధానికి దిగినట్టు పేద, మధ్యతరగతి వర్గాలపై దాడులకు దిగడాన్ని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖండిస్తుంది అని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడకుండా హైడ్రాను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ భూ మాఫియాను పేద, మధ్య తరగతి వర్గాలను ఒకేతీరుగా చూడరాదు అని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ భూమాఫియా ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి కోరారు. వీరి మోసాలకు గురైన వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం కల్పించాలని, పేద, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలకు రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు.

ఈ చిట్కాలు పాటిద్దాం..

వంట చేసే క్రమంలో కొంతమంది పాత్రలపై మూత పెట్టరు. మరికొంతమంది సగం వరకే పెట్టి వదిలేస్తారు. ఇది కూడా వంట ఆలస్యమవడానికి, ఎక్కువ పొగ వెలువడడానికి కారణమవుతుంది. మూత పెట్టకుండా వండుకోవడం వల్ల 20 శాతం అదనంగా ఇంధనం వాడాల్సి వస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.



కొంతమంది స్టౌపై చిన్న పాత్రల్ని ఉపయోగి స్తుంటారు. దీనివల్ల మంట వెలిగించినప్పుడు గ్యాస్.. గిన్నె అడుగు భాగం దాటి పక్కకు రావడం గమనిస్తుంటాం. ఇంధనం వృథా అవడానికి, కిచెన్‌లో కాలుష్యం పెరగడానికి ఇదీ ఓ కారణమే! ఇలా జరగకూడదంటే పెద్ద పాత్రలు ఉపయోగించడం, చిన్న పాత్రల కోసం ఇండక్షన్ స్టౌ వాడడం.. వంటివి చక్కటి ప్రత్యామ్నాయం. తద్వారా కిచెన్‌లో వేడి కూడా తక్కువగా ఉత్పత్తవుతుంది.

కొంతమంది కాయగూరలు త్వరగా ఉడకాలన్న ఉద్దేశంతో.. ముందు వాటిని నీళ్లలో వేసి ఉడికించడం, అవసరం ఉన్నా లేకపోయినా నీళ్ల వేడి చేయడం.. వంటివి చేస్తుంటారు. దీనివల్ల కూడా అటు గ్యాస్ వృథా! ఇటు వాయువులూ వెలువడ తాయి. పైగా ఈ ప్రక్రియ వల్ల కాయగూరల్లోని పోషకాలూ నశిస్తాయి. అలా జరగకూడదంటే వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకొని వండుకోవడం ఉత్తమం. అలాగే నీళ్ల మరిగించడానికి ఎలక్ట్రానిక్ కెటిల్ చక్కటి ప్రత్యామ్నాయం!

ఆహారాన్ని మాటిమాటికీ వేడి చేయడం ఆరోగ్యకరం కాదు! పైగా దీనివల్ల కూడా గ్యాస్ వృథా అవుతుంది. తద్వారా పర్యావరణానికీ నష్టమే!

రన్నింగ్ పూర్తి చేసిన వెంటనే..

శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి రన్నింగ్ చాలా ఉపయోగకరమని నమ్ముతాం. ప్రతి రోజూ ఉదయం పూట పార్కు లేక ఫుట్‌పాత్‌పై పరుగులు తీస్తుంటారు. ఇది అద్భుతమైన వ్యాయామం. మీరు ప్రతిరోజూ 20 నుంచి 30 నిమిషాలు పరిగెత్తినట్ల యితే, అది మీ గుండె, మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనకరం. కానీ ఆ సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే కొన్ని తప్పులు మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.



హాయిగా కూర్చోవడం మానుకోండి

చాలా సేపు పరిగెత్తిన వ్యక్తులు అలసిపోయినట్టు అనిపిస్తే... వెంటనే కూర్చోవడం లేదా మంచం మీద పడుకోవడం, విశ్రాంతి తీసుకోవడం చేస్తుంటారు. కానీ ఇలా అస్సలు చేయకూడదు. పరుగెత్తిన వెంటనే విశ్రాంతి లేదా నిద్రపోకూడదు. లాంగ్ రన్నింగ్ అనేది ఒక రకమైన హై ఇంటెన్సిటీ వర్కవుట్, కాబట్టి రన్నింగ్ తర్వాత శరీరంలో రక్త ప్రసరణ, హృదయ స్పందన రేటు అధికంగా ఉంటుంది. ఇది సాధారణ స్థితికి రావటానికి సమయం పడుతుంది. ఇలా చేయడం వల్ల మైకం లేదా గుండెకు సంబంధించిన వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల, మీరు అకస్మాత్తుగా పరుగును ఆపి విశ్రాంతి తీసుకోకండి. ఇలా కాకుండా నెమ్మదిగా నడవడం.. లేదా తేలికపాటి వ్యాయామం చేయడం వంటివి ప్రారంభించండి.

శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి

పరుగు తర్వాత, శరీరానికి శక్తి, హైడ్రేషన్ రెండూ అవసరం. అందువల్ల తగినంత నీరు తాగాలి. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. లేదంటే.. మీరు ఎలక్ట్రోలైట్ పానీయాన్ని కూడా తీసుకోవచ్చు. ప్రతిరోజూ హై ఇంటెన్సిటీ వర్కవుట్ చేస్తుంటే.. ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ వహించండి. ఆహారంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చండి. ఇది కండరాల పునరుద్ధరణ, శక్తికి సహాయపడుతుంది.

శ్రీలంక నవ ప్రధాని హరిణి



వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వివిధ రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు మన చుట్టూ ఎందరో ఉన్నారు. కొన్ని రంగాల్లో మొదటి అడుగు వేసి భావి తరాల్లో స్ఫూర్తినింపుతున్న వారూ ఉన్నారు. మంచి ఉద్యోగాలను వదులుకొని తమ జీవితాన్ని ప్రజలకే అంకితం చేస్తున్నవారూ ఉన్నారు. ఆ కోవకే చెందుతారు హరిణి అమరసూర్య. శ్రీలంకలో కొత్తగా ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం లో ఆ దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే తర్వాత ఆ దేశానికి మూడో మహిళా ప్రధానిగా, తన పార్టీ తరపున ఎన్నికైన మొదటి మహిళగా చరిత్ర సృష్టించిన ఆమె పరిచయం క్లుప్తంగా నేటి మానవిలో...

శ్రీలంక రాజధాని కొలంబోలో 1970 మార్చి 6న పుట్టిన హరిణి యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ నుండి సోషల్ ఆంత్రోపాలజీలో పీహెచ్‌డీ పట్టా పొందారు. మొదటి నుండి అభ్యుదయ భావాలు కలిగిన ఆమె హక్కుల కార్యకర్తగా శ్రీలంకలో ఎంతో కృషి చేశారు.

గణనీయమైన సేవలు

హరిణి లింగ అసమానతలు, శిశు సంరక్షణ, నిరుద్యోగం, దేశ విద్యావ్యవస్థలో లోపాలు వంటి అనేక అంశాలపై పరిశోధన చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. స్వలింగ సంపర్కుల సమస్యలపై కూడా గళం విప్పారు. అలాగే యువత, రాజకీయాలు, వివక్ష, అభివృద్ధి, రాష్ట్ర - సమాజ సంబంధాలు, పిల్లల రక్షణ, ప్రపంచీకరణ - అభివృద్ధిపై అనేక పుస్తకాలు సైతం రచించారు. చాలా ఏండ్లు పిల్లల రక్షణ కోసం కూడా ఎన్నో సేవలు అందించారు. ఆమె శ్రీలంకలో సామాజిక న్యాయం, విద్యకు గణనీయమైన కృషి చేశారు. శ్రీలంక ప్రభుత్వేతరసంస్థ నెస్ట్ డైరెక్టర్ల బోర్డులో సభ్యురాలిగా కూడా ఈమె ఉన్నారు.



రాజకీయ జీవితం కోసం...

2019లో ఆమె నేషనల్ ఇంటెలెక్చువల్స్ ఆర్గనైజేషన్‌లో చేరారు. అలాగే 2019 శ్రీలంక అధ్యక్ష ఎన్నికల సమయంలో ఎన్‌పీపీ అభ్యర్థిగా అనుర కుమార దిసనాయకే తరపున ప్రచారం చేశారు. శ్రీలంక ఓపెన్ యూనివర్సిటీలోని సోషల్ స్టడీస్ విభాగంలో సీనియర్ లెక్చరర్‌గా పని చేస్తూ 2020లో నేషనల్ పీపుల్స్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆ పార్టీతో కలిసి పని చేశారు. శ్రీలంక 16వ పార్లమెంటులో ప్రవేశించడానికి జేజేబి జాతీయ జాబితా అభ్యర్థిగా నామినేట్ అయ్యారు. దాంతో ఓపెన్ యూనివర్సిటీలో అకడమిక్ సీనియర్ లెక్చరర్‌గా తన సేవను కొనసాగించాలా వద్దా అనే దానిపై తీవ్రంగా ఆలోచించారు. చివరకు సమాజ సేవకే ఆమె అంకితమవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. తన రాజకీయ జీవితాన్ని కొనసాగించేందుకు ఓపెన్ యూనివర్సిటీ సీనియర్ లెక్చరర్ పదవికి రాజీనామా చేశారు.

మహిళా పురోగతికి...

తన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేసిన హరిణి నేడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం రాజకీయాల్లో మహిళలకు పురోగతిని సూచించడమే. అంతే కాకుండా ప్రగతిశీల నాయకత్వం, సంస్కరణపై ఎన్‌పీపీ దృష్టి ఎలాంటిదో రుజువు చేస్తోంది. ఇప్పుడు శ్రీలంకకు మూడో ప్రధానిగా హరిణి నిలిచారు. శ్రీలంక ఫ్రీడమ్ పార్టీకి చెందిన బండారునాయకే తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. మొత్త మూడు సార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ప్రపంచంలో ఆ పదివిని అధిరోహించిన మొదటి మహిళగా ఆమె ఖ్యాతికెక్కారు. ఆ తర్వాత 1994లో చంద్రికా కుమారతుంగ ప్రధానిగా రెండు నెలలు కొనసాగారు.

కీలక బాధ్యతల్లో...

24 సెప్టెంబరు 2024న 54 ఏండ్ల హరిణితో శ్రీలంక 16వ ప్రధానమంత్రిగా అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకే ప్రయాణ స్వీకారం చేయించారు. ఇలా ఆమె తన పార్టీకి మొదటి ప్రధానమంత్రిగా, సిరామావో బండారునాయకే, చంద్రికా కుమారతుంగ తర్వాత ఆ పాత్రను నిర్వహించిన మూడవ మహిళగా రికార్డు బద్దలు కొట్టారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నలుగురు సభ్యులతో కూడిన శ్రీలంక మంత్రి వర్గం నిన్ననే కొలువు తీరింది. ఇందులో హరిణి ప్రధానితో పాటు ఆమెకు న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలకమైన మంత్రిత్వ బాధ్యతలు అప్పగించారు.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం



(మొదటిపేజీ తరువాయి)

కడుపు కాలిన ప్రతి ఒక్క రైతూ, నిరుపేద ప్రజలు అందరూ కలిసికట్టుగా పోరాటం నిర్వహించారని తెలిపారు. ఇంతటి గొప్ప పోరాటాన్ని రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. కేవలం నిజాం నవాబుకు వ్యతిరేకంగా హిందువులు పోరాటం నిర్వహించారని బీజేపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి, ఈ పోరాటానికి ఎలాంటి సంబంధం లేదని, కేవలం ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకే ఇలాంటి వైఖరి బీజేపీ తీసుకున్నదని తెలిపారు. దీన్ని కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలని సూచించారు. ఈ పోరాట దినోత్సవాన్ని కాంగ్రెస్ అధికారికంగా నిర్వహించడంలో తన దొంగ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శేరిలింగంపల్లి నాయకులు శోభన్, కృష్ణ, మధుసూదన్ రావు, సీతారామయ్య, మాణిక్యం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు సాంబశివరావు, అనిల్, విజయ్‌కుమార్, రవి పాల్గొన్నారు.

రూల్స్ మార్పు ప్రభావాన్ని వివరించండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని పిటిషనర్ లాయర్ కోరారు. అదేవిధంగా 1:50 నిష్పత్తిలో ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు పిలవాలని కోరారు. అన్ని దశల్లో ఆర్టిలాంటికల్ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. హైకోర్టు జోక్యం చేసుకుంటూ సర్వీసు వ్యవహారాలపై సింగిల్ జడ్జి విచారించాలనీ, డివిజన్ బెంచ్ వద్దకు పిటిషన్ ఎలా వచ్చిందని ప్రశ్నించింది. విచారణను 25కు వాయిదా వేసింది.

అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

వాపోయారు. అలాంటి శక్తులను కట్టడి చేసేలా బందోబస్తు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంతో కాలంగా సఖ్యతతో నివసిస్తున్న ముస్లిం, ఆదివాసీ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే మూకలపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..ఆదివాసీ, మైనార్టీ ప్రజల మధ్య విభేదాలు తలెత్తడం పట్ల విచారం వ్యక్తం చేశారు. సమస్య మూలాల గుర్తించి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఆదివాసీలకు ప్రత్యేక చట్టాలున్నందున వాటిని మైనార్టీలు గౌరవించాలని సూచించారు. కొంత మంది యువకులు చేస్తున్న చేష్టలను చూపి మైనార్టీల పట్ల వ్యతిరేక భావనను కలిగించేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్న తీరును ఎండగట్టారు. ఇలాంటి విషయాలపై మైనార్టీ యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆదివాసీ చట్టాలను, మహిళలను గౌరవించేలా ప్రార్థనా మందిరాల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఏజెన్సీ ఏరియాల్లో, వెనకబడిన ప్రాంతాల్లో పదేండ్లుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిరుద్యోగ సమస్యను అడ్డంపెట్టుకుని యువతను కొన్ని శక్తులు తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్న తీరును వివరించారు. వాటి పట్ల తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఏదైనా సమస్య తలెత్తితే శాంతియుతంగా నిరసన తెలపాలి తప్ప చట్టాన్ని ఎవ్వరూ చేతుల్లోకి తీసుకోవద్దని హితవు పలికారు. స్థానిక ప్రజల మధ్య సఖ్యతతో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ఆదివాసీలు, ముస్లింల మధ్య నెలకొన్న అపనమ్మకాన్ని పోగొట్టేలా ఇరుపక్షాల పెద్దలతో త్వరలో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. త్వరలో సీఎంతో ఇరు పక్షాలను సమావేశ పరుస్తా మన్నారు. మత రాజకీయాల పట్ల తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఆదివాసీ ఏరియాభివృద్ధిలో, శాంతిని నెలకొల్పడంలో మైనార్టీ సోదరులు సహకరించాలని కోరారు.

అలాంటి వ్యక్తి గవర్నరా..?

(మొదటిపేజీ తరువాయి)

'ఈ గవర్నర్ రాజ్యాంగం పేరిట ప్రమాణస్వీకారం చేశారు. మన రాజ్యాంగంలో లౌకికతత్వం అనేది ఓ భాగమని నేను అనుకుంటున్నాను. రాజకీయాల నుంచి మతాన్ని వేరు చేయడం మన రాజ్యాంగంలో భాగమే. మన రాజ్యాంగం విదేశీ భావన అని రేపు ఆయన చెబుతారు. అది ఆర్ఎస్ఎస్ అవగాహన. తమిళనాడు వంటి ముఖ్యమైన రాష్ట్రానికి అలాంటి వ్యక్తిని గవర్నరుగా నియమించడం సిగ్గుచేటు' అని అన్నారు.

రవి ఏమన్నారు?

లౌకికతత్వం అనేది యూరోపియన్ భావన అని, అది భారత్‌కు చెందినది కాదని తమిళనాడు గవర్నర్ రవి సోమవారం చేసిన వ్యాఖ్య దుమారం రేపింది. కన్యాకుమారిలోని తిరువత్తూర్‌లో జరిగిన హిందూ ధర్మ విద్యా పీఠం సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ 'ఈ దేశంలో ప్రజలకు అనేక మోసాలు జరిగాయి. లౌకికత్వంపై వారికి తప్పుడు అర్థం చెప్పడం అందులో ఒకటి. లౌకికతత్వం అంటే ఏమిటి? అది యూరోపియన్ భావన. భారతీయ భావన కాదు' అని చెప్పారు. దేశంలో లౌకికతత్వం అవసరమే లేదని కూడా అన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తమిళనాడు గవర్నర్ రవికి ఇదేమీ కొత్త కాదు. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్న వ్యక్తులు లౌకికతత్వానికి వక్ర భాష్యం చెబుతున్నారని గతేడాది ఆయన చెప్పారు.

ప్రతిపక్షాల ఆగ్రహం

రవి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత చిదంబరం స్పందిస్తూ ఫెడరలిజం, ఒకే దేశం ఒకే ఎన్నిక, ప్రజాస్వామ్యానికి కూడా ఇదే లాజిక్ వర్తిస్తుందా అని ప్రశ్నించారు. ఇవన్నీ యూరప్ నుంచి వచ్చినవేనని గుర్తు చేశారు. ఫెడరలిజం యూరోపియన్ భావన అని, అలాంటప్పుడు దానికి భారత్‌లో స్థానం లేదని ప్రకటించగలమా అని నిలదీశారు. జమిలి ఎన్నికలు, ప్రజాస్వామ్యం కూడా అక్కడి భావనలేనని, వాటికి కూడా మన దేశంలో చోటులేదని ప్రకటించగలమా అని ప్రశ్నించారు. కాగా గవర్నర్ వ్యాఖ్యలను డీఎంకే కూడా ఖండించింది. లౌకికతత్వం గురించి రవికి ఏం తెలుసని సీపీఐ నేత డి.రాజా మండిపడ్డారు.

ఆ టైంలో సెలవులివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)


తెలిపారు. "రెండోసారి ఐరాస సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే.. ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐరాస సదస్సులో ఈ విషయం గురించి తొలిసారి ప్రస్తావించా" అని ప్రియదర్శిని అన్నారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలుచేసింది. అలాగే కర్నాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. అయితే కర్నాటక ప్రభుత్వ చర్యను అభినందించిన ఆమె.. ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని కోరారు.

తన పోరాటం వెనక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. కాగా ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యంపై చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి.

ఇదిలా ఉంటే.. స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభ వార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెలా తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవు తీసుకునేలా దీన్ని రూపొందించినట్టు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది.

సిద్ధరామయ్యకు ఎదురుదెబ్బ

'ముడా స్కామ్' లో పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు



బెంగళూరు: కర్నాటక రాజకీయాల్లో ముడా స్కామ్ కలకలం రేపుతుండగా హైకోర్టులో సీఎం సిద్ధరామయ్యకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ కుంభకోణానికి సంబంధించి తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడంపై సీఎం హైకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్‌ను తాజాగా కోర్టు కొట్టివేసింది. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్, ముఖ్యమంత్రి, పిటిషనర్ల తరపు వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేయడం తాజాగా సీఎం పిటిషన్‌ను తోసిపుచ్చుతూ.. గవర్నర్ చర్యలు చట్టప్రకారం ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఆయన చర్యల్లో ఎలాంటి లోపాలు లేవని, ఈ కేసులో పేర్కొన్న అంశాలపై విచారణ చేపట్టాల్సి ఉందని స్పష్టం చేసింది. 'ముడా' స్థలాల కేటాయింపుల్లో సీఎం సిద్ధరామయ్య కుటుంబ సభ్యులు లబ్ది పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్టు దాఖలాలతో సామాజిక కార్యకర్త టి.జె.అబ్రహాం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కష్ణ, ప్రదీప్‌కుమార్ సైతం సీఎంపై ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదుల మేరకు ఆగస్టు 16న సీఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఈ ఆదేశాలను రద్దు చేయాలని మంత్రివర్గం తీర్మానించగా.. దానిని గవర్నర్ తోసిపుచ్చారు. దాంతో సీఎం హైకోర్టును ఆశ్రయించారు.మరోపక్క ఈ తీర్పు సిద్ధరామయ్య భవిష్యత్తుకు ఎంతో కీలకమని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆయన విచారణను ఎదుర్కోవాల్సి వస్తే రాజీనామా చేయాలన్న డిమాండ్ విపక్షాల నుంచే కాక స్వపక్షం నుంచీ ఎదురవుతోంది. మరోవైపు ఆయన వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.

ప్రచారం జాస్తి ఎఫ్‌డీఐలు నాస్తి

న్యూఢిల్లీ : మేక్ ఇన్ ఇండియా విఫల ప్రయత్నంగా మారింది. పథకాలకు పేర్లు మార్చటం మినహా ప్రవేశపెట్టిన పాత పథకాలను గాలికి వదిలేస్తోందనటానికి ఈ పథకమే ఉదాహరణగా నిలుస్తున్నది.విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐలు)లో తయారీ రంగానికి సంబంధించిన వాటాను పెంచే విషయంపై పాలకులు పెద్దగా దృష్టి సారించడం లేదు. చారిత్రకంగా చూస్తే ఆగ్నేయాసియా ప్రాంతంలో విదేశీ పెట్టుబడులకు మంచి అనువైన వాతావరణం ఉంది. ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోంది. ప్రాంతీయ ఏకీకరణ నుండి వచ్చిన అవకాశాల కారణంగా ఆగ్నేయాసియాలో విదేశీ పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉన్నదని తెలిపింది.

అవాస్తవ లెక్కలు

'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు దేశీయ కంపెనీలు విముఖత చూపాయి. అయినప్పటికీ గత రెండు దశాబ్దాలలో ఎఫ్‌డీఐలు కుప్పలు తెప్పలుగా వచ్చి పడ్డాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. కానీ అంతర్జాతీయ గణాంక వర్గాలు మాత్రం దీనితో ఏకీభవించడం లేదు. విదేశీ పెట్టుబడులలో హెచ్చుతగ్గులు ఉన్నాయని, 2020 నుండి ఎఫ్‌డీఐలు తగ్గిపోయా యని ఆ వర్గాలు కుండబద్దలు కొట్టాయి. మేక్ ఇన్ ఇండియా సచివాలయం అందించిన సమాచారం ప్రకారం 2020-2023 మధ్య దేశంలోకి 919 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. అయితే వాస్తవానికి గత తొమ్మిది సంవత్సరాల కాలంలో వచ్చిన విదేశీ పెట్టుబడులు 595 బిలియన్ డాలర్లు మాత్రమే.

పెట్టుబడులు ఎక్కడ?

ఇతర రంగాలతో పోలిస్తే తయారీ రంగంలో ఎఫ్‌డీఐలు చాలా తక్కువగానే ఉన్నాయి. 2022-23లో సేవల రంగం (16 శాతం), కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ (15 శాతం), ట్రేడింగ్ (6 శాతం), టెలీకమ్యూనికేషన్ (6 శాతం), ఆటోమొబైల్స్ (5 శాతం) మేర విదేశీ పెట్టుబడులను ఆకర్షించాయి. ఎఫ్‌డీఐలను అత్యధికంగా ఆకర్షించిన రంగాలలో ఇవి తొలి ఐదు స్థానాలను దక్కించుకున్నాయి. ఐరాస ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ అందించిన సమాచారాన్ని బట్టి చూస్తే దేశంలోకి ఎఫ్‌డీఐల ప్రవాహం చాలా స్వల్పంగా ఉంది. 2019-23 మధ్య కాలంలో దేశంలోకి కేవలం 240 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. 2023లో ఇవి మరింత పడిపోయి 28 బిలియన్ డాలర్లకు చేరాయి. అంటే అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఏకంగా 29 శాతం తగ్గాయన్న మాట. 2020-23 మధ్యకాలంలో భారత్‌లో గ్రీన్‌ఫీల్డ్ పెట్టుబడి ప్రాజెక్టులు ఎఫ్‌డీఐలను బాగా ఆకర్షించాయని, ఆ కాలంలో 200 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ప్రాజెక్ట్ ప్రకటనలు వచ్చాయని ఐరాస సంస్థ తెలిపింది.

ప్రభుత్వ పెట్టుబడులు, రాయితీలే అధికం

ఆగ్నేయాసియా మాదిరిగా భారత్‌కు ప్రపంచ శ్రేణి తయారీ సామర్థ్యం ఉన్నదా లేదా అని చిప్ తయారీ సంస్థ మైక్రాన్, స్మార్ట్‌ఫోన్ తయారీదారు యాపిల్ పరీక్ష పెట్టబోతున్నాయి. దేశంలో తొలిసారి మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో డీఆర్ఏఎం -ఎన్ఏఎన్‌డీ (స్టోరేజ్, మెమరీ చిప్స్) అసెంబ్లీ-టెస్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు గత సంవత్సరం జూన్‌లో మైక్రాన్ ప్రకటించింది. రెండు దశలుగా చేపట్టే ఈ ప్రాజెక్టుపై 825 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని ఆ సంస్థ యోచిస్తోంది. తొలి దశను ఈ ఏడాది చివరలో అమలు చేస్తారు. రెండో దశను ఈ దశాబ్దపు ద్వితీయార్థంలో చేపడతారు. ఈ కేంద్రం ద్వారా నేరుగా ఐదు వేల ఉద్యోగాలు, వాటికి అదనంగా మరో పదిహేను వేల కమ్యూనిటీ ఉద్యోగాలు కల్పిస్తామని కంపెనీ ప్రకటించింది. అయితే అమెరికాకు చెందిన ఈ కంపెనీకి ప్రభుత్వం నుండి అవసరమైన ఆర్థిక సహకారం అందుతుందా లేదా అనేది ప్రశ్నార్థకం. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ పథకం ప్రకారం ప్రాజెక్ట్ వ్యయంలో యాభై శాతాన్ని ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. మరో 20 శాతం వ్యయాన్ని అదనపు ప్రోత్సాహకాల రూపంలో గుజరాత్ ప్రభుత్వం సమకూర్చాలి. దీనిని బట్టి చూస్తే మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 2.75 బిలియన్ డాలర్లలో మైక్రాన్ పెట్టేది 825 మిలియన్ డాలర్లు మాత్రమే.

అదే విధంగా దేశంలో యాపిల్ స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తి చుట్టూ కూడా వివాదాలు అలుముకుంటున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్న ముగ్గురు కాంట్రాక్ట్ ఉత్పత్తిదారులు...ఫాక్స్‌కాన్, టాటా గ్రూపునకు చెందిన వెస్ట్రన్, పెగట్రాన్...కేంద్రం నుండి 440 మిలియన్ డాలర్ల ప్రోత్సాహకాలు పొందుతారు.

నిపుణుల పెదవి విరుపు

ప్రభుత్వం ఇవ్వజూపుతున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలపై విధాన నిపుణులు ఇప్పటికే తీవ్ర విమర్శలు సంధిస్తున్నారు. మైక్రాన్ సంస్థకు ఇవ్వాల్సిన ప్రభుత్వ సబ్సిడీలు ఉన్నత విద్యకు కేంద్ర వార్షిక బడ్జెట్‌లో కేటాయించిన మొత్తంలో మూడో వంతుకు పైగానే ఉన్నాయని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ తెలియజేశారు. 'ఇదంతా ఎందుకు? ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ ద్వారా ఐదు వేల ఉద్యోగాలు వస్తాయి. అంటే ఒక్కో ఉద్యోగంపై నాలుగు లక్షల డాలర్ల ఖర్చు. పైగా ఈ ప్లాంటు పరిశోధన, అభివృద్ధికి ఏ మాత్రం దోహదపడదు' అని చెప్పారు. మైక్రాన్‌కు సబ్సిడీల రూపంలో ప్రభుత్వం ఖర్చు చేసే సొమ్మును దేశీయంగా ఉన్నత విద్యపై వెచ్చిస్తే మంచిదని ఆయన సలహా ఇచ్చారు.

పనితీరు పేలవం

మేక్ ఇన్ ఇండియా పనితీరు పేలవంగా ఉండడానికి పలు కారణాలున్నాయని మోడీ ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ తెలిపారు. మోడీ తొలి, రెండవ ప్రభుత్వ కాలాలలో మేక్ ఇన్ ఇండియా విషయంలో అనుసరించిన వైఖరులను ఆయన పోల్చి చూశారు. తొలి ప్రభుత్వ హయాంలో సమస్యలను తగ్గించేందుకు ప్రయత్నించగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడిదారులను నిరుత్సాహపరచే విధంగా విధాన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. దేశంలోని బడా కంపెనీలకే భారీ ప్రాజెక్టులు కట్టబెట్టారని, వాటికి ఆర్థిక, విధానపరమైన ప్రోత్సాహకాలు అందించారని చెప్పారు. స్థానిక, విదేశీ సంస్థలపై రెవెన్యూ అధికారులు పన్నుల భారం మోపారని, కంపెనీలు ముడి పదార్థాలు, విడిభాగాలను విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వచ్చిందని, ఇవన్నీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ప్రతిబంధకాలయ్యాయని వివరించారు.



ఏచూరికి కరత్ నివాళి



మాట్లాడుతున్న మాణిక్ సర్కార్

ఏచూరి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

తద్వారా పార్టీని, ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలి

ఉమ్మడి పని, సమష్టి కృషితోనే సీతారాం లేని లోటు పూడ్చగలం : త్రిపురలో ఏచూరి సంస్మరణ సభలో ప్రకాశ్ కరత్

ప్రజా పోరాటాలే ఆయనకు ఘనమైన నివాళి : మాణిక్ సర్కార్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీతారాం ఏచూరి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీని, ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరత్ పిలుపునిచ్చారు. ప్రజాపోరాటాలే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. మంగళవారం త్రిపురలోని అగర్తలాలో రవీంద్ర శతబర్షికి భవన్‌లో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. తొలుత నేతలంతా ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి పుష్పాంజలితో నివాళులర్పించారు. అనంతరం సభలో సభ్యులంతా మౌనం పాటించి ఏచూరికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌కరత్ మాట్లాడుతూ ఉమ్మడి పని, సమష్టి కృషితోనే సీతారాం లేని లోటును పూడ్చగలమని అన్నారు. "ఐదు దశాబ్దాలకు పైగా కలిసి పనిచేశాం. ఏచూరి గురించి చాలా చెప్పవచ్చు. ఆయన వ్యక్తిత్వం, పని తీరు, సౌమ్యత్వం నేడు దేశం మొత్తం మాట్లాడుకుంటున్నారు. అయితే కమ్యూనిస్టు ఉద్యమానికి, మార్క్సిస్టు భావజాలానికి ఆయన చేసిన విశేష కృషి గురించి నేను చెప్పాలనుకుంటున్నాను. 1991లో సోవియట్ యూనియన్ పతనం తూర్పు ఐరోపా దేశాలలో సోషలిజం పతనానికి దారితీసింది. సోషలిజం ముగిసిపోయిందని, మార్క్సిజం ప్రసక్తి లేదని ప్రచారం జరుగుతోంది. కమ్యూనిస్టులు, మార్క్సిస్టులపై ఈ సైద్ధాంతిక దాడిని ఎలా ఎదుర్కోవాలో పార్టీలో చర్చిస్తున్నాం. సీతారాం చాలా చిన్న వయస్సులో మార్క్సిజాన్ని అర్థం చేసుకోవడంలో, దానిని ఎలా విశ్లేషించాలో, మన సమాజంలో దానిని ఎలా అన్వయించాలో నిపుణుడిగా ఎదిగారని ఆయన ప్రవేశపెట్టిన సైద్ధాంతిక తీర్మానం స్పష్టం చేస్తుంది" అని అన్నారు."కమ్యూనిస్టు పార్టీకి భావజాలం అత్యంత ముఖ్యమైనది. మార్క్సిజం అనుసరించడంతో సీపీఐ(ఎం) విధానాన్ని నిర్ణయిస్తుంది. దాని ఆధారంగా అంతర్జాతీయ స్థాయిలో మనకు ప్రధాన శత్రువు సామ్రాజ్యవాదమని, మన దేశంలో మనకు పెద్ద శత్రువు బడా పెట్టుబడిదారులు, భూస్వాములే అనే నిర్ధారణకు వచ్చాం. ఈ మార్క్సిజం ఆధారంగా, మేము మన దేశంలో ప్రజాస్వామ్య విప్లవం వ్యూహాన్ని అనుసరించాం. సీతారాం జీవితం నుంచి నేర్చుకున్న మొదటి పాఠం ఏమిటంటే, కమ్యూనిస్ట్ కావాలంటే మార్క్సిజం, లెనినిజం భావజాలాన్ని పూర్తిగా అంగీకరించాలి. దానిని మన జీవితంలో, పార్టీ పనిలో వర్తింపజేయాలి" అని ప్రకాశ్‌కరత్ అన్నారు.

మన వర్గ పోరాటం మన దేశానికే పరిమితం కాదన్న విషయాన్ని కమ్యూనిస్టు, మార్క్సిస్టు దృక్కోణంలో సీతారాం అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. మన పోరాటం కూడా అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా ఉండాలని స్పష్టం చేశారు. సీపీఐ(ఎం) మార్క్సిజం-లెనినిజం కోసం మాత్రమే కాక, ప్రపంచం మొత్తం మీద సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, నయా వలసవాదానికి వ్యతిరేకంగా ఎక్కడ పోరాటం జరిగినా, ఆ పోరాటాలన్నింటితో సీపీఐ(ఎం) ముడిపడి ఉందని, వాటికి సంఘీభావం తెలిపామని ఆయన అన్నారు. "ప్రపంచ కార్మికులారా ఏకం కావాలి" అనే నినాదాన్ని అమలు చేయడంలో సీతారాం అంతర్జాతీయవాదానికి గొప్ప కృషి చేశారన్నారు. హరికిషన్ సింగ్ సూర్జిత్ తరువాత, సీతారాం పార్టీ అంతర్జాతీయ విభాగ బాధ్యతలు నిర్వర్తించారని, ప్రపంచంలోని అన్ని కమ్యూనిస్ట్ పార్టీలతో, అన్ని విప్లవ ఉద్యమాలతో, సామ్రాజ్యవాద వ్యతిరేక, సీపీఐ(ఎం) సంబంధాన్ని పెంపొందించిన ఏకైక నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు.

"ఆయన మరణానికి సంతాప సందేశాలు ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ, విప్లవ, ప్రగతిశీల సంఘాల నుంచి చాలా వరకు వచ్చాయి. అయితే అన్ని సంతాపాల్లోని ఒక సాధారణ అంశం ఏమిటంటే సీతారాం పార్టీతో, ఉద్యమంతో సన్నిహిత సంబంధాలను పెంచుకున్నారు. ఆయన మృతితో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాం. అమెరికా సామ్రాజ్యవాదంపై పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు క్యూబా వెళ్లినట్టే, ఇజ్రాయిల్ ఆక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు వెస్ట్ బ్యాంక్‌కు కూడా వెళ్లారు. సీతారాం నిజమైన కమ్యూనిస్టుగా జెండాను ఎగురవేశారు" అని ఆయన అన్నారు.

"సీతారాం ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ పాత్రను చాలా త్వరగా అర్థం చేసుకోగలిగారు. అందుకే ఏచూరి పార్టీ రాజకీయ వ్యూహ రేఖ, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా పోరాడే రేఖను రూపొందించారు. గత దశాబ్ద కాలంగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన ఈ రాజకీయ వ్యూహాన్ని అమలు చేసేందుకు శాయశక్తులా ప్రయత్నించారు. పార్టీ రాజకీయ అవగాహనలో ఇతర లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నింటినీ ఏకం చేయగల పార్టీ సామర్థ్యంతో నిరంకుశత్వం, హిందూ మతవాదానికి వ్యతిరేకంగా సమగ్ర వేదికను రూపొందించడంలో సీతారాం సహకారాన్ని అన్ని లౌకిక ప్రజాస్వామ్య శక్తులు గుర్తించాయి. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, హిందుత్వ మతతత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా విశాల ఐక్యత, సామూహిక ఉద్యమాన్ని నిర్మించేందుకు సీతారాం ఎంతో కృషి చేశారు" అని ప్రకాశ్‌కరత్ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు మాణిక్ సర్కార్ మాట్లాడుతూ ఏచూరి గురించి తన అనుభవాలను పంచుకున్నారు. దేశంలో నియంతృత్వ పోకడలపై ఏచూరి అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అలాగే ఆయన త్రిపురలో శాంతిభద్రతల పరిస్థితిని "నాగరికతకు అవమానం, ప్రజాస్వామ్యానికి దెబ్బ" అని అభివర్ణించారు. ప్రజల అవసరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టేలా ప్రజా ఉద్యమాలు నిర్వహించడమే ఏచూరికి మనమిచ్చిన ఘనమైన నివాళి అని అన్నారు. ఈ సంస్మరణ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చెపాక్ ఎర్రమట్టి పిచ్‌పై నాలుగు రోజుల పాటు పదునైన పేస్, మంచి బౌన్స్ లభించగా.. కాన్పూర్‌లో సంప్రదాయ స్పిన్ పిచ్‌కు రంగం సిద్ధమైంది. భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టుకు గ్రీన్‌పార్క్ క్యూరేటర్ నల్లమట్టి పిచ్‌ను తయారు చేస్తున్నారు. దీంతో బౌన్స్ తగ్గుముఖం పట్టి.. బంతి గింగిరాలు తిరగనుంది!. భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టు శుక్రవారం నుంచి ఆరంభం కానుంది.

ఇక స్పిన్ సవాల్!

కాన్పూర్‌లో నల్లమట్టి పిచ్ సిద్ధం
ఇరు జట్లు ముగ్గురు స్పిన్నర్లకు మొగ్గు

నవతెలంగాణ క్రీడావిభాగం

ఎర్రమట్టి పిచ్.. నల్ల మట్టి పిచ్‌గా మారనుంది. పిచ్ లభించే బౌన్స్, అదనపు పేస్ తగ్గుముఖం పట్టనుంది. తొలి రోజు నుంచే సూపర్ టర్న్ చూడకపోయినా.. మ్యాచ్ సాగుతున్న కొద్దీ తిరిగే బంతిని ఎదుర్కోవటం బ్యాటర్లకు సవాల్ విసరనుంది. చెపాక్‌లో పేస్ సవాల్‌లో తిరుగులేని విజయం సాధించిన టీమ్ ఇండియా టెస్టు సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. శుక్రవారం నుంచి భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టుకు కాన్పూర్‌లోని గ్రీన్‌పార్క్ మైదానం వేదిక కానుంది. తొలి టెస్టులో పేస్ ప్రతాపం కనిపించగా.. కాన్పూర్‌లో పూర్తి స్పిన్ స్వర్గధామ పిచ్ సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

ముగ్గురు స్పిన్నర్లతో! : కాన్పూర్ టెస్టులో ఇరు జట్లు అదనపు స్పిన్నర్‌ను తుది జట్టులోకి తీసుకునేందుకు మొగ్గు చూపనున్నాయి. చెపాక్ పిచ్ స్వభావం దృష్ట్యా అక్కడ ముగ్గురు పేసర్లతో ఆడగా.. ఇక్కడ పిచ్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ముగ్గురు స్పిన్నర్లతో ఆడనున్నారు. భారత శిబిరంలో యువ పేసర్ ఆకాశ్ దీప్ స్థానంలో కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లో ఒకరు ఆడనున్నారు. బంగ్లాదేశ్ తరఫున తైజుల్ ఇస్లాం, నయీమ్ హసన్‌లు మూడో స్పిన్నర్ రేసులో ఉన్నారు.

నల్లమట్టి పిచ్ : కాన్పూర్ పిచ్ సంప్రదాయంగా స్పిన్‌కు అనుకూలం. ఇక్కడ అందుబాటులో ఉన్న అన్ని పిచ్‌లు నల్ల మట్టితో తయారు చేశారు. నల్ల మట్టి పిచ్‌లు సూర్య కాంతి కాస్త ఎక్కువ పడగానే.. పగుళ్లు ఏర్పడుతుంది. పగుళ్లు తేలిన పిచ్‌పై స్పిన్నర్లు మాయజాలం సృష్టిస్తారు. ఇదే సమయంలో పేసర్లకు ఆశించిన బౌన్స్, పేస్ దక్కదు. వికెట్ల వేటలో పేసర్లు సహనంతో ఉండాల్సిందే. ఇదే సమయంలో తొలి రెండు రోజుల్లో పిచ్ బ్యాటర్లకు గొప్పగా సహకరించనుంది. పిచ్‌పై పగుళ్లు అప్పటికే రావు. దీంతో ఇటు పేస్, అటు స్పిన్‌ను సమర్థవంతంగా



ఎదుర్కొని భారీ స్కోరు చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది.

షకిబ్‌కు గాయం : బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ గాయపడ్డాడు. ఎడమ చేతి బొటనవేలి గాయంతోనే తొలి టెస్టులో ఆడిన షకిబ్.. బ్యాటింగ్ చేస్తుండగా మరింత ఇబ్బంది పడ్డాడు. దీంతో కాన్పూర్‌లో అతడు ఆడేది అనుమానంగా ఉంది. అతడి స్థానంలో నయీమ్ హసన్ తుది జట్టులోకి రానున్నాడు. షకిబ్ అల్ హసన్ ఆడినా.. మూడో స్పిన్నర్‌గా తైజుల్ ఇస్లాం జట్టులోకి రానున్నాడు.



సింధు కోచ్‌గా శ్రీధం

యూరోప్ సీజన్ వరకు ఒప్పందం!

హైదరాబాద్ : భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు మరోసారి వ్యక్తిగత కోచ్‌ను మార్చివేసింది. 2016, 2020 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన పి.వి సింధు 2024 ఒలింపిక్స్‌లో నిరాశపరిచింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో కఠోర సాధన చేస్తున్న సింధు యూరోపియన్ సీజన్ కోసం అనూప్ శ్రీధర్‌ను వ్యక్తిగత కోచ్‌గా ఎంచుకుంది. పారిస్ ఒలింపిక్స్‌తో ఇండోనేషియా కోచ్ ఆగస్ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. శ్రీధర్ పర్యవేక్షణలో సెప్టెంబర్ తొలి వారం నుంచి శిక్షణ పొందుతున్న సింధు.. అక్టోబర్‌లో ఫిన్లాండ్, డెన్మార్క్ ఓపెన్‌లో బరిలోకి దిగనుంది. యూరోపియన్ సీజన్ అనంతరం సమీక్ష చేసుకుని వ్యక్తిగత కోచ్ అంశంపై నిర్ణయం తీసుకుంటామని సింధు తండ్రి రమణ తెలిపారు.

దీప్తికి రూ.కోటి అందజేత



హైదరాబాద్ : పారాలింపిక్స్ పతక విజేత, తెలంగాణ అమ్మాయి దీప్తి జీవాంజికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1 కోటి నగదు బహుమతి అందజేసింది. మంగళవారం సీఎం నివాసంలో జరిగిన కార్యక్రమంలో రూ. 1 కోటి చెక్‌ను దీప్తికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాట్ చైర్మన్ కే. శివసేనారెడ్డి అందజేశారు. దీప్తి కోచ్ నాగపురి రమేశ్‌కు సైతం రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకం అందించారు.

26 నుంచి గోల్ఫ్ టోర్నీ



హైదరాబాద్ : హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ వేదికగా ఈ నెల 26 నుంచి తెలంగాణ గోల్ఫ్ మాస్టర్స్ టోర్నీ ఆరంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో 126 మంది గోల్ఫర్లు పోటీపడుతున్నట్టు నిర్వాహకులు మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. తెలంగాణలో గోల్ఫ్ టూరిజం వృద్ధి చెందేందుకు ఈ టోర్నీ ఉపయుక్తంగా ఉంటుందని పీజీటీఐ సీఈవో ఉత్తమ్ సింగ్ తెలిపారు.


సుధీర్‌బాబు

రెండు భిన్న ప్రపంచాలతో జటాధర

సుధీర్ బాబు కథానాయకుడిగా రూపొందుతున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్ బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది శివరాత్రి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుండి సెకండ్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు.

సూపర్ నేచురల్ శక్తితో అదరగొట్టే లుక్‌లో కనిపిస్తున్న సుధీర్ బాబు తీరు సినిమాపై అందరిలోనూ మంచి క్యూరియాసిటీ ఏర్పడేలా చేసింది.

ఈ సందర్భంగా హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ, 'ఫస్ట్ లుక్ పోస్టర్‌కు వచ్చిన ఆదరణ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత గొప్ప స్పందన రావడం హ్యాపీగా అనిపించింది. ఈ సినిమా లోకి అడుగు పెట్టటం అనేది ఓ సరికొత్త ప్రపంచాన్ని నాకు పరిచయం చేసింది. నాకు ఇది ఎప్పటికీ మరచిపోలేని అనుభవం. శాస్త్రీయత, పౌరాణిక అంశాల కలయికతో స్క్రిప్ట్ రాశారు. ఈ రెండు జోనర్స్‌కు చెందిన ప్రపంచాలను ఆడియెన్స్ వెండితెరపై చూస్తున్నప్పుడు ఓ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని పొందుతారు. ఏ సినిమా సక్సెస్‌కైనా కారణం బలమైన స్క్రిప్ట్. దీనికి మంచి టీమ్ తోడైతే అది మంచి సినిమాగా ప్రాణం పోసుకుంటుంది. మా సినిమా విషయంలో అదే జరుగుతుంది. ప్రేరణ అరోరా బెస్ట్ టీమ్‌తో ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. ఆమెతో కలిసి ట్రావెల్ చేయటం గొప్ప అనుభూతి. విజువల్‌గా, ఎమోషనల్‌గా ఓ అద్భుతమైన సినిమాను ఆమె తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన సెకండ్ పోస్టర్ పౌరాణిక ప్రపంచాన్ని తెలియజేస్తుంది. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉండే అంశాలు ఎన్నో ఈ సినిమాలో ఉండబోతున్నాయి. వాటి గురించి తెలియజేయటానికి, ప్రేక్షకులు ఈ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఎలా ఎంజాయ్ చేస్తారో చూడాలని నేను ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను' అని అన్నారు.

భారీ బడ్జెట్‌తో అంచనాలను మించేలా ఓ అద్భుతమైన సరికొత్త చిత్రాన్ని రూపొందించటానికి నిర్మాతలు ప్రేరణ అరోరా, శివిన్ నారంగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ అహర్నిశలు కష్టపడుతున్నారు. సినిమాలో హీరోయిన్‌గా ఓ ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ నటించనుంది. అలాగే ప్రతినాయకి పాత్రలో మరో బాలీవుడ్ స్టార్ నటించనుంది. ఆ వివరాలను మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.

అవన్నీ సర్‌ప్రైజ్ చేస్తాయి


హసిత్ గోలి

శ్రీవిష్ణు, డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 4న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ హసిత్ గోలి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- ఇది ఒక వంశానికి సంబంధించిన కథ. దీని కోసం డిఫరెంట్ జనరేషన్స్‌ని టచ్ చేశాం. ప్రతి జనరేషన్‌లో విష్ణు క్యారెక్టర్ ఉంటుంది. సింగా క్యారెక్టర్ ప్రెజెంట్ జనరేషన్. అలాగే 90కి సంబంధించిన క్యారెక్టర్ ఉంటుంది. దాని కంటే ముందుకు వెళితే 70కి సంబంధించిన క్యారెక్టర్ ఉంటుంది. ఇంకా ముందుకెళ్తే.. మూల పురుషుడికి సంబంధించినంత వరకు వెళ్దాం అనే ఆలోచనతో చేసిన స్క్రిప్ట్ ఇది. రాజులకు సంబంధించిన క్యారెక్టర్ గురించి చెప్తున్నప్పుడు ఇంగ్లీష్ అవసరం ఉండదు. అక్కడ స్వచ్ఛమైన తెలుగు ఉంటుంది. ఇందులో అచ్చ తెలుగు విషయాలే ఉన్నాయి. అలాగే రూటేడ్ కల్చర్ ఉంది.
- ఆడ- మగ.. ఎవరు గొప్ప అనే గొడవ ఎప్పటి నుంచో ఉంది. ఎప్పటికీ ఉంటుంది. ఎప్పటికీ ఉండేది వంశం. ఈ రెండింటిని లింక్ చేసినప్పుడు చాలా ఎగ్జైటింగ్‌గా కనిపించింది. మాతృస్వామ్య వ్యవస్థ అనేది అక్కడక్కడ కనిపిస్తుంది. దాన్ని ఎక్స్‌ప్లోర్ చేయడం ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. సందేశం కాదు గాని.. తరతరాలుగా మగ, ఆడ గొడవ అనేది ఎలా మారుతూ వచ్చింది?, ఇప్పటికి దాని రిలెవెన్స్ ఏంటి అనే ఆలోచనతో చేసిన కథ.
- ఇందులో నాలుగు క్యారెక్టర్లకి సేమ్ ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆ నాలుగు క్యారెక్టర్స్ కలిసి ఎలాంటి కథ చెప్పబోతున్నారనేది చాలా ఇంట్రెస్టింగ్. ఈ క్యారెక్టర్లు, ఇంటర్వెల్ బ్లాక్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తాయి. స్క్రీన్ ప్లే చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది.
- విష్ణు నుంచి కోరుకునే ఫన్ ఇందులో పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా ఆయన వేసిన డిఫరెంట్ గెటప్స్, ఆ కాల పరిస్థితుల నుంచి ఆర్గానిక్‌గా వినోదం జనరేట్ అయ్యింది. దీన్ని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు. రీతూవర్మ, మీరా జాస్మిన్ నటన, వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి హైలెట్‌గా నిలుస్తాయి.

నవచిత్రం

మీ మనసులకు నచ్చే సినిమా



కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న చిత్రం 'సత్యం సుందరం'. '96' ఫేమ్ సి. ప్రేమ్‌కుమార్ దర్శకుడు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మించారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈనెల 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

హీరో కార్తీ మాట్లాడుతూ,'అందరికీ పర్సనల్‌గా కనెక్ట్ అయ్యే స్క్రిప్ట్ ఇది. డైరెక్టర్ ప్రేమ్ కుమార్ చాలా ప్లాన్డ్‌గా షూట్ చేశారు. 'ఖైదీ'లాగే నైట్ షూట్ ఉండే కథ ఇది. అరవింద్ స్వామి ఇందులో చాలా కొత్తగా కనిపిస్తారు. గోవింద్ వసంత బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. అమ్మానాన్నలు, బ్రదర్స్ సిస్టర్ల ఎమోషన్స్‌ని చూశాం. కానీ ఇప్పటివరకు కజిన్స్ ఎమోషన్‌ని చూడలేదు. ఈ సినిమా చూశాక ప్రతి ఒక్కరూ వాళ్ల కజిన్స్‌కి ఫోన్ చేసి మాట్లాడుతారు. ఫ్యామిలీతో కలిసి ఈ సినిమా చూసినప్పుడు చాలా ఎంజాయ్ చేస్తారు. 'ఊపిరి' నాకు చాలా స్పెషల్ సినిమా. ఆ సినిమా తర్వాత ఈ సినిమా చాలా స్పెషల్' అని చెప్పారు.

'తెలుగు ఇండస్ట్రీ నాకు చాలా స్పెషల్. 'ఆర్య', 'జగడం' సినిమాలతో నా కెరీర్‌ని ఇక్కడే స్టార్ట్ చేశాను. తర్వాత షిఫ్ట్ అయ్యాను. ఈ సినిమా మీ అందర్నీ తప్పకుండా అలరిస్తుంది' అని డైరెక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, "96' నాకు వెరీ స్పెషల్ ఫిల్మ్. ఇందులో కూడా ఆ ఎమోషన్ ఏంటో చూడాలనే ఎగ్జైట్‌మెంట్ నాలో ఉంది. చాలా హార్ట్ ఫుల్‌గా తీసిన సినిమా ఇది. డాక్టర్ ప్రేమ్ కుమార్‌కి నా అభినందనలు. ఇది గ్రేట్ ఫిలిం కాబోతుంది' అని అన్నారు.

భయాన్ని గౌరవించాలని చెప్పే దేవర



'ఎన్టీఆర్‌తో జర్నీ ఎప్పుడూ నాకు స్పెషలే. ఏ విషయం అయినా ఆయనతో డిస్కస్ చేసినప్పుడు బాగున్నా, బాగోలేకపోయినా ఓపెన్‌గా మనసులో ఉన్న భావాన్ని చెబుతారు. 'దేవర' లైన్ చెప్పినప్పుడు ఆయన స్పందించిన తీరుతోనే సినిమాని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్ళాలని నిర్ణయించుకున్నాం' అని దర్శకుడు కొరటాల శివ చెప్పారు.

ఎన్టీఆర్ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వంలో నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మించిన ఈ చిత్రం ఈనెల 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అవుతోంది.

ఈ సందర్భంగా దర్శకుడు కొరటాల శివ మీడియాతో సంభాషించారు. ఆ విశేషాల సమాహారం..

మితిమీరిన ధైర్యం కరెక్ట్ కాదు

'దేవర' కథ అంతా ఫిక్షనల్. ఎక్కడా నిజ ఘటనలను ఆధారంగా చేసుకోలేదు. మనిషికి మితిమీరిన ధైర్యం కూడా కరెక్ట్ కాదు. అది మూర్ఖత్వం అవుతుంది. మనకు తెలియకుండానే మనలో ఓ భయం ఉంటుంది. దాన్ని గౌరవించాలని చెప్పటమే 'దేవర' కథ. భయం మనిషికి ఎంతో అవసరం.. మంచిది కూడా. అదే నేను 'దేవర' సినిమాలో చెప్పాను. జవాబుదారీ తనం కూడా ఓ భయమే. ఇలాంటి భయం ఉండటం వల్ల మనం చేసే పనిని చెక్ చేసుకుని మంచి రిజల్ట్ పొందుతాం.

'ఆచార్య' ఆశించిన స్థాయిలో ఆడలేదు. 'ఆచార్య' తర్వాత ఈసారి నువ్వు ఇంకా గట్టిగా హిట్ కొడతావంటూ మెసేజ్ పెట్టిన మొదటి వ్యక్తి చిరంజీవి. అలాంటి ఆయనకు, నాకు మధ్య తేడాలెందుకుంటాయి?. ఈ సినిమాకు ఇంకా బాగా ప్రిపేర్ అయ్యాను. 'ఆచార్య' రిలీజైన 20 రోజుల్లోనే ఈ సినిమా మోషన్ పోస్టర్ పనిలో పడ్డాను.
- దర్శకుడు కొరటాల శివ

దేవరకు మించి వర పాత్ర..

'దేవర'..ఎన్టీఆర్ పాత్ర చుట్టూ తిరిగే కథ. కథ రాసుకునేటప్పుడే రెండు పాత్రలకు ఎన్టీఆర్‌ని అనుకునే రాసుకున్నాను. దేవర కొడుకు వర పాత్ర ఆయన్ని మించేలా ఉంటుంది. దేవర రెండు భాగాల్లోనే పూర్తయ్యే సినిమా. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో తీయాల్సిన సినిమా కావడంతో చాలా హోమ్ వర్క్ చేశాం. లక్కీగా ఈ సినిమాకు సాబు శిరిల్, రత్నవేలు, శ్రీకర్ ప్రసాద్, అనిరుధ్ వంటి టాప్ టెక్నీషియన్స్ కుదిరారు. ఎవరికీ స్పూన్ ఫీడింగ్ ఇవ్వాల్సిన పని లేదు. అందుకనే వాళ్ల ఐడియాస్‌తో వర్క్ చేసుకుని వచ్చారు. అందరూ మంచి టెక్నీషియన్స్ కాబట్టి మంచి ఇన్‌పుట్స్ ఇచ్చారు.

కన్నుల పండగలా ఉంటుంది

దేవర, వరగా ఎన్టీఆర్ భిన్న రూపాల్లో అత్యద్భుతంగా నటించారు. జాన్వీ కపూర్ శ్రీదేవి కుమార్తె అని కానీ.. ప్రతి విషయం ఎంతో జాగ్రత్తగా నేర్చుకుని మరీ చేసింది. ఫస్ట్ డే షూటింగ్‌లో ఆమె నటించిన సీన్ కాగానే ఎన్టీఆర్ ఫెంటాస్టిక్ అంటూ చేయి చూపించారు. సైఫ్ అలీఖాన్‌ని 'ఓంకార' సినిమాలో చూసినప్పుడు భైర పాత్రకు సరిపోతాడనిపించింది. అవుట్‌పుట్ చూసినప్పుడు భైర ఎలా ఉండాలని అనుకున్నానో ఆయన అలాగే ఉన్నారు. అనిరుధ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా అందరికీ ఓ కన్నుల పండగలా ఉంటుంది.

తండ్రీ కొడుకుల అనుబంధానికి ప్రతీక



శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, ఏ.రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో వస్తున్న సినిమా 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్). ఎస్.పి.చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. మణిశర్మ సంగీతం సమకూరుస్తున్న ఈ సినిమా షూటింగ్ మంగళవారంతో పూర్తయింది. అతి త్వరలో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

దర్శకుడు పవన్ కేతరాజు మాట్లాడుతూ, 'కొడుకు బాధ్యత తీర్చేందుకు తండ్రి పడే ఆరాటం, తండ్రి కోసం కొడుకు చేసే పోరాటమే ఈ సినిమా. కథ అంతా కాశీ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతూ శివతత్వాన్ని చూపించే ప్రయత్నం చేశాం. ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తీస్తున్నాం. మణిశర్మ ఇచ్చిన మ్యూజిక్ సినిమాకి హైలెట్‌గా నిలుస్తుంది' అని తెలిపారు.

'సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. డైరెక్టర్ పవన్, సినిమాటోగ్రాఫర్ శ్యామ్ పనితనం, మణిశర్మ మ్యూజిక్ ఈ సినిమాకి బాగా ప్లస్ అవుతాయి. దైవత్వంతో పాటు తండ్రీ కొడుకులు మధ్య ఉన్న బంధాన్ని కూడా చూపిస్తున్నాం. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది అని నమ్మకంతో ఉన్నాం' అని అన్నారు. హీరో శ్రీహర్ష మాట్లాడుతూ,'తండ్రిని ప్రేమించే కొడుకు కథగా ఈ సినిమా అందర్నీ అలరిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని చెప్పారు.


'ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కి కృతజ్ఞతలు. డైరెక్టర్ పవన్ చెప్పిన కథ చాలా బాగుంది. మంచి కథతోపాటు కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే సినిమాగా ఇది ప్రేక్షకులను అలరిస్తుంది' అని హీరోయిన్ కషిక కపూర్ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఓటీటీల స్వర్ణయుగం ముగిసిందా?

కేబుల్ టీవీ కథలా విషాదాంతం అవుతుందా?

- చేతిలో సొమ్ము లేదు... కొత్త ప్రాజెక్టులూ లేవు
- అంతా రొటీన్...కానరాని కొత్తదనం
- చుట్టుముడుతున్న వివాదాలు... ప్రభుత్వ నిర్బంధాలు
- విధిలేక విలీనాల వైపు అడుగులు
- చితికిపోతున్న కళాకారులు



న్యూఢిల్లీ : దేశంలో ఓటీటీ పరిశ్రమ తిరోగమనంలో పయనిస్తోంది. ఒకప్పుడు కొత్త ముఖాలు, సాహసోపేతమైన స్క్రిప్టులతో ఓ వెలుగు వెలిగిన ఈ పరిశ్రమను ఇప్పుడు బాలీవుడ్‌కు బీ-టీమ్‌గా భావిస్తున్నారు. గత సంవత్సరం నుంచి ఈ పరిశ్రమ కళావిహీనంగా మారిపోయింది. ఏ ఓటీటీ వేదిక చూసినా పాత నటీనటులే కన్పిస్తున్నారు. పాత కథలకే కొత్త సొబగులు అద్ది వండి వారుస్తున్నారు. నిర్మాణం ఐదో వంతు పడిపోయింది. ఒకప్పుడు వారాంతంలో 17 షోలు, చిత్రాలు విడుదలయ్యేవి. ఇప్పుడు నెలకు ఒకటి విడుదల కావడమే గగనమవుతోంది.

ఒక్క మాటలో చెప్పాలంటే ఓటీటీల స్వర్ణయుగం ముగిసిపోయింది. ఒకప్పుడు ఒరిజినల్, ఆఫ్‌బీట్ కంటెంట్‌కు పెద్దపీట వేసిన ఓటీటీ వేదికలు...ప్రతిభావంతుల కోసం ఎదురు చూసిన ఓటీటీ వేదికలు ఇప్పుడు థియేటర్లలో ఆడిన సినిమాల విడుదలకే ఎక్కువగా పరిమితమవుతున్నాయి. అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్ వేదికలను 'గేమ్‌ఛేంజర్లు'గా పిలిచి ఎంతో కాలం కాలేదు. ఎందుకంటే వాటి స్క్రిప్టులు పకడ్బందీగా ఉండేవి. నటీనటుల ప్రదర్శన అద్భుతంగా ఉండేది. అయితే గత రెండు సంవత్సరాలలో నటులు పెరిగారు కానీ నటన తగ్గిపోయింది. 90వ దశకంలో ఓ ఊపు ఊపిన కేబుల్ టీవీ కథ ఎలా ముగిసిందో ఇప్పుడు ఈ వేదికల పరిస్థితి కూడా అలాగే తయారైంది.

నేరాల చుట్టూ తిరుగుతున్న కథలు

ఇప్పుడు ఓటీటీ వేదికలన్నీ స్టార్ల పైనే ఆధారపడ్డాయి. మాస్ ఫాలోయింగ్ ఉన్న వారి వెంట పడుతున్నాయి. స్క్రిప్టుల విషయానికి వస్తే వాటి నిండా రాజకీయాలు, వివాదాలే. అవి మహిళలను కేంద్రంగా చేసుకొని రూపొందిస్తున్నవే. ప్రముఖ బాలీవుడ్ స్టార్ దొరికితేనే కొత్తదనం కోసం అన్వేషిస్తున్నారు. నేరాలు, గూఢచర్యం చుట్టూ కథలు అల్లుతున్నారు. చారిత్రక డ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఫ్యామిలీ డ్రామాలు కూడా తగ్గిపోతున్నాయి. ఇప్పుడు 20 ప్రాజెక్టులు నిలిచిపోయాయని ఓ నిర్మాత వాపోయారు. ప్రతివారూ ప్రొడక్షన్‌ను ప్రారంభించాలని చూస్తున్నారు. మరోవైపు ఓటీటీ వేదికలు స్వీయ సెన్సార్‌షిప్ విధించుకొని ఆచితూచి అడుగులు వేస్తున్నాయి.

కానరాని సృజనాత్మకత

ప్రతి పది ఓటీటీ వేదికల ఎగ్జిక్యూటివ్‌లలో తొమ్మిది మంది వ్యాపారంలో సృజనాత్మక కోణం గురించి ఆలోచించడం లేదు. వారు ఎలాంటి రిస్కు తీసుకోవడం లేదు. టాప్ టెన్ స్టార్ల వైపు పరుగులు తీయడం ఒక్కటే వారికి తెలిసింది. ఓటీటీ వేదికల వద్ద ఇప్పుడు కేవలం కొన్ని ప్రాజెక్టులు మాత్రమే మిగిలి ఉండడంతో రచయితలు, సాంకేతిక నిపుణులు, నటులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. అనేక నిర్మాణ సంస్థలు, పలువురు నిర్మాతలు కేవలం బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నారని, వారు ఓటీటీ ఛానల్స్, స్టార్స్ మధ్య ఒప్పందాలు కుదర్చడానికే పరిమితం అవుతున్నారని దర్శకుడు రాహత్ జైన్ చెప్పారు. ఇప్పుడు ఎవరి చేతిలోనూ సొమ్ము కన్పించడం లేదని, రిస్క్ తీసుకునేందుకు ఎవరూ సిద్ధంగా లేరని, అందుకే కొత్త ప్రాజెక్టులేవీ కన్పించడం లేదని ఆయన తెలిపారు.

వివాదాల సుడిగుండంలో...

దీనికితోడు ఇటీవలి కాలంలో ప్రభుత్వ సెన్సార్‌షిప్ భయం పెరిగిపోయింది. అనేక ఓటీటీ సిరీస్‌లు వివాదంలో చిక్కుకున్నాయి. తాండవ్, విశాల్ భరద్వాజ్‌కు చెందిన ఐసీ 814 హైజాక్ సిరీస్, అన్నపూరాని, మహారాజ్, అనుభవ్ సిన్హాకు చెందిన ఐసీ 814 : కాందహార్ హైజాక్ వంటివి వీటిలో కొన్ని. అమెజాన్ ప్రైమ్ వీడియో 'తాండవ్' (2020)తో వివాదాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థి రాజకీయాలకు సంబంధించిన ఈ థ్రిల్లర్ సిరీస్ మతపరమైన భావాలను గాయపరుస్తోందని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సమన్లు జారీ చేసింది. నిర్మాతలు క్షమాపణ చెప్పినప్పటికీ ఈ షో రెండో సిరీస్‌పై వేటు వేశారు. రాజకీయ పరమైన విషయాలు ఉన్నాయన్న కారణంతో 'హైజాక్ సిరీస్' అటకెక్కింది. బ్రాహ్మణుడైన చెఫ్ మాంసాన్ని వండుతున్నట్లు ప్రదర్శించిన ఓ పోస్టర్‌పై హిందూ శక్తులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో 'అన్నపూరాని' కూడా నిలిచిపోయింది. 'మహారాజ్'లో మతపరమైన సన్నిత భావనలు ఉన్నాయంటూ వేసిన ఓ పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు తోసిపుచ్చడంతో అది ప్రదర్శనకు నోచుకుంది. ఉగ్రవాదుల కోడ్ నేమ్స్‌ను ఉపయోగించారంటూ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడంతో 'ది కాందహార్ హైజాక్'లో మార్పులు చేశారు.

ఎదురు చూపులతో సరి

మూడు పరిణామాల కారణంగా ఓటీటీలు నిలిచిపోయాయని నిపుణులు తెలిపారు. దేశంలో అధికార మార్పిడి జరుగుతుందేమోనన్న అంచనాతో ఎన్నికల వరకూ నిర్మాతలు ఎదురు చూశారు. ఆ తర్వాత నూతన ప్రసార బిల్లు ఎలా ఉంటుందో చూడాలని భావించారు. బడా సంస్థలు (సోనీ-జీ విలీనం, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌ను జియో చేజిక్కించుకోవడం) విలీనమవుతాయేమోనని ఆశించారు.

దూసుకుపోతున్న అమెజాన్ మినీటీవీ

ప్రకటనల ఆధారిత అమెజాన్ మినీటీవీ ఇప్పుడు వేగంగా దూసుకుపోతోంది. ఇది చిన్న చిన్న, ఆసక్తికరమైన ప్రదర్శనలను అందిస్తోంది. ఇవి చాలా చౌకగా అందుబాటులో ఉంటున్నాయి. వీటిని చాలా త్వరగా నిర్మించవచ్చు. ప్రకటనల ద్వారా ఆదాయం కూడా వస్తుంది. ఇది 18-34 సంవత్సరాల మధ్య వయస్కులను లక్ష్యంగా చేసుకుంది. అమెజాన్ వినియోగదారులందరికీ ఉచితంగా కంటెంట్ అందిస్తోంది. ఇప్పటి వరకూ ఓటీటీ వేదికలు గ్రామీణ ప్రాంత ప్రేక్షకుల వైపు పెద్దగా చూడడం లేదు. అమెజాన్ మినీటీవీ ఆ దిశగా అడుగులు వేస్తోంది.

కడుపు నింపని రచనలు

ఓటీటీ వేదికలు బడా స్టార్లపై ఖర్చు పెడుతుంటే ప్రాంతీయ, స్వతంత్ర ప్రాజెక్టులకు గ్రహణం పడుతోంది. రాష్ట్ర, జాతీయ అవార్డులు పొందిన చిత్రాలు సైతం పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది. తక్కువ బడ్జెట్‌తో నిర్మించిన, విమర్శకుల ప్రశంసలు పొందిన ప్రాజెక్టుల నిర్మాతలు ఓటీటీ నిర్వాహకులతో ఎడతెగని మంతనాలు జరుపుతుంటారు. అయినా పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. స్టార్‌డమ్ కలిగిన నటీనటులపై ఓటీటీ వేదికలు డబ్బు వెదజల్లుతున్నప్పటికీ వారు కూడా విఫలమవుతూనే ఉన్నారు. ఓటీటీల తిరోగమనం కారణంగా అధికంగా నష్టపోతోంది రచయితలే. పని దొరకడమే కష్టంగా ఉంది. ఒకవేళ దొరికినా చెల్లింపులు ఆలస్యమవుతున్నాయి. రచనలు పొట్ట నింపడం లేదని, అందుకే వేరే ఉపాధి వెదుక్కున్నానని ఫిల్మ్ అండ్ టీవీ ఇన్‌స్టిట్యూట్ పట్టభద్రుడు, స్క్రీన్ రైటర్ ఒకరు చెప్పారు. ఓటీటీ వేదికల దీనావస్థకు ఇంత కంటే నిదర్శనం ఏముంటుంది?.

'మసాలా' ఫార్ములాల కోసం వేట

గత సంవత్సరం ఓటీటీ వీక్షకుల సంఖ్య 13.5 శాతం పెరిగింది. దేశంలో 48 కోట్లకు పైగా ప్రజలు ఓటీటీలను చూస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలు, చిన్న చిన్న పట్టణాలలో ఓటీటీలు వీక్షిస్తున్న వారి సంఖ్య 23 శాతంగానే ఉంది. ఇక్కడ సమస్య ఏమిటంటే ఏదైనా ఒక చిత్రం హిట్ అయితే ఓటీటీ వేదికలన్నీ దాని వెర్షన్లను రూపొందించడం పైనే దృష్టి సారిస్తున్నాయి. అర్థవంతమైన కంటెంట్ కోసం ఎవరూ పెద్దగా ప్రయత్నించడం లేదు. కంటెంట్‌ను రూపొందించే వారికి మన ఇతిహాసాలు, సాహిత్యంపై అవగాహన ఉండడం లేదు. 'మసాలా' ఫార్ములాల కోసం ఎగబడుతున్నారు. మూడు ప్రాజెక్టుల కోసం యష్ రాజ్ ఫిల్మ్స్‌తో నెట్‌ఫ్లిక్స్ ఒప్పందం కుదుర్చుకుంది. అమెజాన్ ప్రైమ్ కూడా ఈ సంవత్సరాన్ని హై-ప్రొఫైల్‌తో ప్రారంభించింది. అయితే పోలీసు దళాలను చులకన చేయడం విమర్శలకు దారితీసింది. మంచి స్క్రిప్టులు, కొత్త ముఖాలతో రూపొందించిన చిత్రాలు ఇటీవలి కాలంలో బాగా ఆదరణ పొందుతున్నాయి.

డబ్బే ప్రధానం

థియేటర్లలో విడుదలైన చిత్రాలను కొంత కాలం తర్వాత ఓటీటీలలో విడుదల చేయడం ఇప్పుడు ఓ ట్రెండ్‌గా మారింది. గత సంవత్సరం సూరజ్‌ఖాన్ 'పఠాన్'తో ఇది మొదలైంది. చిత్ర నిర్మాణం ఇప్పుడు ఓ వ్యాపారంగా తయారైందని, ఇది పరిశ్రమను నష్టపరుస్తోందని నిర్మాత ప్రకాష్ ఝా చెప్పారు. 'అజయ్ దేవగన్ లేదా అక్షయ్ కుమార్ వంటి నటులకు ఉపగ్రహ ఛానల్స్ రూ.400 కోట్లు ఇవ్వజూపుతున్నాయి. దీంతో డబ్బే ప్రధానమైంది. ఇతర భాషా చిత్రాలను కొనుగోలు చేయడం మొదలు పెట్టారు. ఆ దర్శకులను కూడా తీసుకుంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా, టర్నోవర్ ఒత్తిడితో చిత్రాలను నిర్మిస్తున్నారు' అని వివరించారు. ఓటీటీలలో వచ్చిన కేజీఎఫ్ 2, జవాన్, సాలార్, లక్ష్మి, భుజ్ : ది ప్రైడ్ ఆఫ్ ఇండియా చిత్రాలు వంద కోట్ల రూపాయల క్లబ్‌లో చేరాయి. హీరామండి, రుద్ర : ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్, మేడ్ ఇన్ హెవెన్, సాక్రెడ్ గేమ్స్, ది ఫ్యామిలీ మ్యాన్ వంటి ఓటీటీ సిరీస్ భారీ బడ్జెట్‌తో రూపొందుతున్నాయి.

విలీనాలపై దృష్టి

థియేటర్లలో విడుదలవుతున్న చిత్రాల ప్రభావం ఓటీటీ వేదికలపై కూడా పడుతోంది. గతంలో థియేటర్లలో విడుదలైన చిత్రాలను శాటిలైట్ టీవీ కొనుగోలు చేసేది. ఇప్పుడు ఆ పాత్రను ఓటీటీలు తీసుకున్నాయి. అయితే ఓటీటీ వేదికలు భారీ బడ్జెట్, భారీ తారాగణంతో కూడిన చిత్రాలను కొనుగోలు చేసినప్పుడు రాబడి తగ్గి నష్టాలు వచ్చే అవకాశాలే అధికంగా ఉంటాయి. పెద్ద మొత్తం ఖర్చు చేసి, అక్షయ్ కుమార్ చిత్రాలను కొనుగోలు చేసిన ఓటీటీ వేదికల వద్ద ఇప్పుడు తదుపరి ప్రాజెక్టులకు సొమ్ము లేదు. పెరుగుతున్న ఖర్చులను తట్టుకోవడానికి, పోటీని ఎదుర్కోవడానికి జియో సినిమా, హాట్‌స్టార్ వంటి వేదికలు విలీనం అవుతున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

బిజినెస్

అందనంత స్థాయికి అపరంజీ



న్యూఢిల్లీ : బంగారం సామాన్యుడు కొనలేని స్థాయికి చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధానాలతో ప్రపంచ మార్కెట్‌లో అపరంజి ధర అందనంత స్థాయికి ఎగుస్తోంది. మంగళవారం అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 0.22 శాతం పెరిగి 2658.30 డాలర్లకు చేరి ఆల్‌టైం గరిష్ఠ స్థాయిని తాకింది. ముందుముందు వడ్డీ రేట్లను మరింత తగ్గిస్తామని యూఎస్ ఫెడ్ రిజర్వు ప్రకటించడంతో పసిడిపై పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో ధర పెరుగుతోంది. సోమవారం ఔన్స్ బంగారం 0.04శాతం పెరిగి 2647.30 డాలర్లుగా చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లోనూ మంగళవారం 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.210 పెరిగి ఏకంగా రూ.76,510కి చేరింది. 22 క్యారెట్లపై రూ.200 పెరిగి రూ.70,150గా నమోదయ్యింది. కిలో వెండి ధర రూ.93వేలకు ఎగిసింది. అమాంతం ఎగిసిన బంగారం, వెండి ధరలు ప్రస్తుత పండగ సీజన్‌లో వినియోగదారులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయి.

మివి నుంచి టీడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్‌ల ఆవిష్కరణ



హైదరాబాద్ : దేశీయ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి ఆడియో పరికరాల పరిశ్రమలో తనదైన శైలీలో 'హియర్ క్లియర్' క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. అదే విధంగా సూపర్‌పాడ్స్ ఇమ్మర్సియో టిడబ్ల్యూఎస్‌ను ఆవిష్కరించినట్టు పేర్కొంది. తమ తాజా ఫ్లాగ్‌షిప్ శ్రేణి టిడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్‌లు, సూపర్‌పాడ్‌లను విడుదల చేయటంతో, ప్రీమియం టీడబ్ల్యూఎస్ కేటగిరీలో 10 శాతం మార్కెట్ వాటాను సాధించాలని మివి లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సంస్థ సహ వ్యవస్థాపకులు, సిఎంఒ మిధులా దేశభక్తుని తెలిపారు. తమ ఉత్పత్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ లభ్యమవుతాయన్నారు.

ఎగిసి.. పడిన మార్కెట్లు

ఇంట్రాడేలో 85 వేల మార్క్‌కు సెన్సెక్స్

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు ఆల్‌టైం రికార్డ్‌లను కొనసాగిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మంగళవారం ఇంట్రా ట్రేడింగ్‌లో సెన్సెక్స్ తొలిసారి 85 వేల మార్క్‌ను అధిగమించింది. ఆల్‌టైం గరిష్ఠ స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో తుదకు 14.57 పాయింట్ల నష్టంతో 84,914 వద్ద ముగిసింది. ఉదయం 84,861 వద్ద ప్రారంభమైన సూచీ.. ఇంట్రాడేలో 85,163 గరిష్ఠాలను నమోదు చేసింది. ఇదే బాటలో నిఫ్టీ ఇంట్రాడేలో 26,011.55 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి ఒక్క పాయింట్ లాభంతో 25,940 వద్ద ముగిసింది. సూచీలు రోజంతా ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టైటాన్ షేర్లు అధికంగా నష్టపోయాయి.

నిధుల సమీకరణలో ఎవెక్సియా లైఫ్‌కేర్

హైదరాబాద్ : ఎఫ్ఎంసీజీ కంపెనీ ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్ కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా నిధులను సమీకరించాలని యోచించింది. ఇందుకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. 24 కోట్ల కన్వర్టబుల్ వారెంట్లను రూ.3.60 చొప్పున జారీ చేయడం ద్వారా రూ.86.40 కోట్ల నిధులు సమీకరించాలని నిర్ణయించింది. దీనికి రెగ్యులేటరీ సంస్థల ఆమోదం లభించాల్సి ఉంది. ఇంతక్రితం చివరిసారిగా 2022 జులై 9న జరిగిన ఏజీఎంలో విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్ల జారీతో నిధులు అందుకుంది.

---

27 నుంచి మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్



హైదరాబాద్ : ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ మీషో ప్రస్తుత పండగ సీజన్ సందర్భంగా సెప్టెంబర్ 27 నుంచి మీషో బ్లాక్ బస్టర్ సేల్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటిం చింది. ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు అనేక సరసమైన ఎంపికలను అందించడానికి దీన్ని ఏర్పాటు చేసినట్టు పేర్కొంది. 30 కేటగిరీలలో 20 లక్షల మంది విక్రయదారులు దాదాపు 12 కోట్ల ఉత్పత్తులను తమ వేదికపై విక్రయానికి అందుబాటులోకి తెస్తున్నారని తెలిపింది.

అగ్రి చెయిన్‌లో 20 లక్షల మహిళలకు మద్దతు

కోర్టెవా అగ్రిసైన్స్ వెల్లడి

న్యూఢిల్లీ : వచ్చే 2030 నాటికి దేశంలోని వ్యవసాయ రంగం వాల్యూ చెయిన్‌లో 20 లక్షల మంది మహిళలకు మద్దతును ఇవ్వనున్నామని కోర్టెవా అగ్రిసైన్స్ పేర్కొంది. ఇందుకోసం బోల్డ్ న్యూ ప్రోగ్రాం పేరుతో మహిళలను రైతులు, పరిశోధకులు, ఔత్సాహికులుగా తీర్చిదిద్దాలని నిర్దేశించుకున్నట్లు పేర్కొంది. ఇది ఆహార భద్రతను పెంచుతుందని కోర్టెవా అగ్రిసైన్స్ దక్షిణాసియా ప్రెసిడెంట్ సుబ్రోటో గీడ్ పేర్కొన్నారు. మెరుగైన వ్యవసాయ పద్ధతులు, విద్య, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచనున్నామన్నారు.

పలు గెలాక్సీ సిరీస్‌లపై ప్రత్యేక తగ్గింపులు

గుర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎస్, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్లపై ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తున్నట్టు తెలిపింది.గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఈ అసలు ధర రూ.54,999 కాగా.. దీన్ని రూ.27,999కు అందిస్తున్నట్టు పేర్కొంది. గెలాక్సీ ఎస్ 23 ధరను రూ.74,999 నుంచి రూ.37,999కి తగ్గించినట్టు తెలిపింది. రూ.1,09,999 గెలాక్సీ ఎస్23 అల్ట్రాను రూ.69,999కే అందుబాటులో ఉంటుందని పేర్కొంది. గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా అసలు ధర రూ.1,29,999 కాగా ఇప్పుడు కేవలం రూ.1,09,999కు అందుబాటులో ఉంటుందని తెలిపింది.

ఏపీలో 20 నామినేటెడ్ పోస్టులు భర్తీ

- 16 టీడీపీ, మూడు జనసేన, ఒకటి బీజేపీకి



అమరావతి : టీడీపీ కూటమి ప్రభుత్వం మంగళవారం 20 కార్పొరేషన్లకు నామినేటెడ్ ఛైర్మన్లు, మెంబర్లను ప్రకటించింది. ఈ జాబితాలో 16 టీడీపీకి, మూడు జనసేనకు, ఒకటి బీజేపీకి ఛైర్మన్ పోస్టులు దక్కాయి. వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఎపి ఛైర్మన్‌గా (శాప్) అనిమిని రవినాయుడు, ఎపి హౌసింగ్ బోర్డు ఛైర్మన్‌గా బత్తుల తాత్యబాబు, ఎపి షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సహకారం (ఎపి ట్రైకార్) బొరగం శ్రీనివాసులు, ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా దామచర్ల సత్య, సీడ్ ఎపి (ఉపాధి కల్పన అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్‌మెంట్ సొసైటీ) దీపక్‌రెడ్డి, 20 సూత్రాల పాయింట్ ఫార్ములా ఛైర్మన్ లంకా దినకర్ (బిజెపి), ఎపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా కర్రోతు బంగార్రాజు, ఎపి స్టేట్స్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా మన్నె సుబ్బారెడ్డి, పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి సంస్థకు నందం అబద్దయ్య, ఎపి టూరిజం డెవలపమెంట్ కార్పొరేషన్‌కు నూకసాని బాలాజీ, ఎపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్‌గా కొనకళ్లనారాయణ, వైస్ ఛైర్మన్‌గా పిఎస్ మునిరత్నం, ఎపి అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు పీలా గోవింద సత్యనారాయణ, లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు పిల్లి మాణిక్యాలరావు, ఎపి రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలికి పీతల సుజాత, ఎపి మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన), రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్‌కు తోట మెహర్ సుధీర్ (జనసేన), ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎపిటిపిసి) వజ్జాసుబ్బారావు, ఎపి టౌన్ షిప్ మౌలిక సదుపా యాల అభివృద్ధి కార్పొరేషన్ (ఎపి టిడ్కో) ఛైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్ (జనసేన)లను నియమించారు. రెండో లిస్ట్ ఈ నెల 25, 26న వెలువడే అవకాశముంది.

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై

సిట్ చీఫ్‌గా సర్వశ్రేష్ఠ త్రిపాఠి



అమరావతి : తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు అవశేషాలు వున్నాయని ఏకంగా సిఎం చంద్రబాబు నాయుడే ఇటీవల ప్రకటన చేయడంతో ఈ అంశంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. టిటిడి తయారు చేసే లడ్డూ, ఇతర ప్రసాదాల తయారీలో కల్తీపై విచారణకు ప్రత్యేక విచారణ బృందం (సిట్)ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమించింది. అలాగే సిట్‌లో విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్‌జెట్టి, కడప ఎస్‌పి హర్షవర్ధన్‌తో పాటు మరికొందరు డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు సభ్యులుగా వుండనున్నారు.

ఓడిన వ్యక్తులను చేరదీయొద్దు

- వేం నరేందర్‌రెడ్డికి పీఆర్టీయూ తెలంగాణ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల్లో విజయం సాధించిన వారిని కాకుండా ఓడిపోయిన వ్యక్తులను చేరదీయొద్దని పీఆర్టీయూ తెలంగాణ కోరింది. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్దుల్లా కలిసి వినతిపత్రం సమర్పించారు. సంఘం ఎన్నికల్లో ఓడిన వ్యక్తులను చేరదీసి నమ్మొద్దని కోరారు. ఈ సమస్యను పరిష్కరించి నిజమైన వ్యక్తులను గుర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.

కార్మికులను శ్రమదోపిడీకి గురిచేసే కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి

- సంఘటితంగా పోరాడితేనే హక్కులు కాపాడుకుంటాం : సంగారెడ్డి క్లస్టర్ స్థాయి దీక్షలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేష్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులను శ్రమ దోపిడీకి గురి చేసే కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేష్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, నాన్ పర్మినెంట్ ఉద్యోగ, కార్మికుల సమస్యలపై చేపట్టిన క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం సంగారెడ్డి క్లస్టర్ పరిధిలో దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో 1.80 లక్షల మంది కార్మికులున్నారని, అందులో 1.60 లక్షల మంది వరకు కాంట్రాక్టు కార్మికులేనని తెలిపారు. పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగుల్లోనూ ఆఫీస్ సిబ్బందే ఎక్కువ మొత్తంలో ఉన్నారన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, నాన్‌పర్మినెంట్ కార్మికుల్లోనూ అత్యధికులు ఉత్తర భారతదేశం నుంచి వలస వచ్చిన కార్మికులే ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ కార్మికుల్ని పెట్టుకుంటే నెలకు రూ.60 వేల జీతం ఇవ్వాల్సి వస్తుందని, వారి స్థానంలో కాంట్రాక్టు కార్మికులకు రూ.12 వేల జీతమిచ్చి పని చేయించుకుంటూ పరిశ్రమల యజమానులు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1971 కార్మిక చట్టం ప్రకారం కాంట్రాక్టు కార్మికులు నేరుగా ఉత్పత్తిలో పాల్గొన కూడదని, కానీ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లలో మాత్రం కాంట్రాక్టు కార్మికులు నేరుగా ఉత్పత్తిలో పాల్గొనే అవకాశం కల్పించబడిందన్నారు. లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇక నుంచి పర్మినెంట్ అనేది ఉండకుండా పోతుందని వాపోయారు. కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరిగి పర్మినెంట్ కార్మికుల సంఖ్య తగ్గిపోవడం వల్ల వేతన, ఇతర సదుపాయాల కోసం ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేని ప్రమాదకర పరిస్థితులు రాబోతున్నాయన్నారు. 8 గంటల కంటే ఎక్కువ పని గంటలు డ్యూటీ చేస్తే అదనపు వేతనం కట్టిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, కానీ నార్త్ ఇండియా నుంచి పెద్ద ఎత్తున వలస కార్మికుల్ని తీసుకొచ్చి 12 గంటల పాటు పనిచేయించుకుంటున్నారని తెలిపారు. లేబర్ కోడ్‌ల్లోనూ 12 గంటల పని విధానం అమలు గురించి పేర్కొనబడిందన్నారు. మరో పక్క ధరలు విపరీతంగా పెరుగుతున్నా కార్మికుల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. రాష్ట్రంలో 2014 నుంచి 2024 వరకు కనీస వేతనాల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి జీవోల్ని ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో ఇచ్చినా కార్మికులకు పైసా వేతనం పెరగకుండా జీవో ఇచ్చి కార్మిక లోకాన్ని మోసం చేసిందన్నారు. లేబర్ కోడ్‌లను అమలు చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం, కనీస వేతనాలు పెంచని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్ని తిప్పికొట్టేందుకు దేశ వ్యాప్తంగా చేపట్టిన పోరాటంలో కార్మికులు పెద్ద ఎత్తున కదలాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28న కలెక్టరేట్ల ముట్టడి, 30న లేబర్ కమిషనర్ కార్యా లయం ఎదుట నిర్వ హించే ధర్నాను జయ ప్రదం చేయాలని కోరారు.

లేబర్ కోడ్‌ల వల్లే అదనపు పనిభారం

ఈ దీక్షా కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, జిల్లా నాయ కులు మల్లేశం, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, దయానంద్, సురేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.